వేంకటకృష్ణకవి, కొటికలపూడి

దిలీపచరిత్ర

ఏలూరు, 1902

Record no. 348

Vēṅkaṭakr̥ṣṇakavi, Koṭikalapūḍi

Dilīpacaritra

Ēlūru, 1902

Record no. 348

Bibliographic Record Target

వేంకటకృష్ణకవి, కొటికలపూడి.

దిలీపచరిత్ర / ఇది కొటికలపూడి వేంకటకృష్ణకవిచే రచియింపంబడినది ; edited by Raja M. Bhujangarau Bahadur. - 1. కూర్పు.- ఏలూరు : మంజువాణీముద్రాక్షశాల, 1902.

6, 216 p. ;18 cm.

Record no. 348

Vēṅkaṭakṛṣṇakavi, Koṭikalapūḍi.

Dilīpacaritra / idi Koṭikalapūḍi Vēṅkaṭakṛṣṇakavicē raciyimpambaḍinadi ; edited by Raja M. Bhujangarau Bahadur..- 1. kūrpu.- Ēlūru : Mañjuvāṇīmudrākṣaśāla, 1902.

6, 216 p. ;18 cm.

Record no. 348

Manjuvani Series

Delepa Charitra.

BY

VENKATA KRISTNA KAVI.

Author of Meghaduta, Swatachalamahatym, Vignaneswareyam, & Kurmamahatym, &c. &c.

EDITED BY

Raja M. Bhujanga Rau,

BAHADUR, ZAMINDAR.

ELLORE.

Re-printed from the Manjuvani.

THE MANJUVANI PRESS.

1902.

Price 12 As.

Printed — N. Chalapati Rau.

దిలీపచరిత్ర

కొటికలపూడి వేంకటకృష్ణకవిచే

రచియింపఁబడి

మంజువాణినుండిపునర్ముద్రితమయ్యెను.

ఏలూరు

మంజువాణీముద్రాక్షరశాల.

మొదటికూర్పు 500 ప్రతులు.

1902

 [Price 8 Annas.

దిలీపచరిత్ర కవిచరిత్రాదులు

ఈసత్కవి విశాఖపట్టణ మండలమునందలి బొబ్బిలిదరి కొండాపురము అగ్రహారమున శాలివాహన శ॥ ౧౭౪౮ అతీతమగు తారణ సంవత్సర శ్రావణబహుళ ౫ఱు నాఁడు (అనఁగా నేటికి ౧౩౨ సంవత్సరముల క్రిందట) జన్మించెను. వీరు వెలనాటి వైదికబ్రాహ్మణులు. హరితసగోత్రులు. ఆపస్తంబసూత్రులు. యజుశ్శాఖీయులు. తండ్రి వేంకటరామశాస్త్రి. తల్లి వెంకమాంబ. ఈకవియును, వీరిపూర్వికులును. వీరి తదనంతరపురుషులును, నేటికిని శ్రీబొబ్బిలి సంస్థానాస్థాన పండితులుగ నుండుటయగాక తత్సంస్థాన ప్రభువర్యుల పురోహితులుగఁ గూడనున్నారు.

ఇక్కవిశిఖామణింగూర్చి యప్పటి విద్వత్ప్రభువగు శ్రీ రాయడప్ప రంగారాయప్రభువీ క్రిందరీతిగాఁ దమ సంకల్ప సూర్యోదయమునందు స్తుతించిరి.

సీ. బహుసంస్కృతాంధ్రప్ర-బంధనిర్మాణవి,
చక్షణుండతిశుభ-లక్షణుండు।
సద్గ్రంథత్రయాన్విత-జ్యోతిషజ్ఞానవి,
భ్రాజితుండవనీశ-పూజితుండు।
సత్యయుతాఖిల జనసన్నుతప్రియ,
భాషణుంశుదయావి-భూషణుండు।
కోటికెలపూడిస-త్కులపయోరాశిసు,
ధాకరుండుచిత గు-ణాకరుండు।
గీ. మైధిలీవల్లభాంఘ్రిత-మరసబంభ।
రాయమానసమగ్రాంత-రంగుఁడగుచు।

నలరు వేంకటకృష్ణాహి-తాగ్నిమత్పు।
రోహితునిసన్ను తింతుని-రూఢమతిని॥

ఇందుంబట్టి యిక్కవి బహుసంస్కృతాంధ్ర ప్రబంధరచనా ధురంధరుఁడనియు, జ్యోతిషమునందసమాన ప్రజ్ఞఁ గలవాఁడనియు, శ్రీరామోపాసకుఁడనియుఁ, బురోహితుఁడనియు, జెప్పఁబడియున్నది. మఱియు, వీరిప్రపౌత్రపౌత్రులేమి, ప్రపౌత్రిపుత్రులేమి నేటికిని జ్యోతిషమునందసాధారణ పాండిత్యము కలవారైయున్నారు.

ఈకవి, అప్పటిసంస్థానాధిపతులగు శ్రీవేంకట రంగారావు బహద్దర్ వారివలన శా॥స॥ ౧౭౨౨ గతమగు రౌద్రి సం॥ ఆషాఢ శు॥ ౧౦ బుధవాసరమున "రామునివలస" యనునొక గ్రామమును, సంకల్పసూర్యోదయ గ్రంధకర్తలును ప్రభువులునగు శ్రీరాయడప్ప రంగారావు బహద్దరు వారివలన శా॥సం॥ ౧౭౪౮ వ వ్యయవత్సరభాద్రపద శుద్ధ ౧౨ బుధవాసరమున "సుభద్ర" యను మరియొక గ్రామమును బహుమాన రూపకముగఁ గైకొనెను.

మఱియు, శా॥శ ౧౭౫౨ వ ప్రమోదూత వత్సరమున అగ్నిష్టోమమాచరించి సోమయాజిపదమునందెను.

ఇట్లుకీర్తికాముఁడై ప్రకాశించిన వేంకటకృష్ణ సోమయాజికి పుత్రులు ఏడుగురు. పుత్రికలిద్దరు. అందుఁ జతుర్థతనయుఁడగు కోదండరామకవి సంస్కృతాంధ్ర కవిత్వమునం బ్రథమగణ్యుఁడై యనేక గ్రంధరాజముల విరచించి మించె. వీరి చరిత్రమంతయు విపులముగ 'విశాఖపట్టణ మండల కవిచరిత్రము'' న వ్రాయఁబడియుండుటచే నిట వివరింపఁబడదయ్యె.

పూర్వజన్మ సుకృతపరిపాకమునంజేసి వేంకటకృష్ణకవికి బాల్యమునందె కవితాలతాంకురము హృదయక్షేత్రమునం జనించి వేదాధ్యయనాద్యంతరాయాదులను వాడక, కావ్యపఠనాది దోహదంబు

చే దైనందిన ప్రవర్థమానంబై కొనసాగి రాణించుటంబట్టి తానుపిన్ననాడు చదువుచువచ్చిన కావ్యత్రయమునకుఁ బొందికగాఁ బద్యములు వ్రాయుచువచ్చెను. వానిలో నిపుడు మేఘసందేశముమాత్రము లభించినది. తక్కిన రెండుగ్రంథములును నామమాత్రావశేషము లయ్యెనని తోచుచున్నది. మఱియు.

౧ శ్వేతాచలమాహాత్మ్యము

౨ విజ్ఞానేశ్వరములను తెనిగించెను.

3 ప్రబోధచంద్రోదయనాటకమును శ్రీరాయడప్పరంగారాయప్రభువు సంకల్పసూర్యోదయమును తెనిగించిన పిమ్మట మూడాశ్వాసముల పద్యకావ్యముగా రచించెను.

ఈకవికిని [వీరివంశస్థులకందరికిని] శ్రీరామమూర్తి యిష్టదైవముగుటంజేసి యీతండు రచించిన గ్రంథములన్నియు స్వామికే సమర్పించి శాశ్వతపదవిందొంది యానందించుచున్నవాఁడు. కావున వేంకటకృష్ణసోమయాజి తన నిర్యాణకాలమగు శా॥ శ॥ ౧౭౬౦ గతమగు విళంబివత్సర పుష్య బ॥ ౧౧ నాడు యీక్రిందరీతిగా భగవంతునకు విజ్ఞాపనమొనర్చుచు పరమపదించెను.

శ్లో॥ యాతాస్సప్తతివత్సరాస్సముచితా ధర్మార్థకామాఃకృతాః।
విద్వాంసోనతిరస్కృతాస్సముదితా దేవర్షిపిత్రాదయః।
కింత్రైస్తావక మందహాసవిలసద్వక్త్రేందు సందర్శనా।
దన్యేచ్ఛాఃక్రమశఃక్షశంతిక్రుపయా తేరామచంద్రప్రభో॥

శ్లో॥ ఆధావేవదశేంద్రియస్ఫుటశిరో దీవ్యన్మనోరాత్మకం।
హాత్వామత్ప్రతిభావిదేహతనయా కళ్యాణయత్నంమరు।
ప్రత్యాసన్నసుఖంనలంఘ్యమితిమా చింతామహీజావిభో।
లక్ష్మీదీర్ఘవియోగదుఃఖజననా దేహావిలంబవ్యథా॥

ఎట్టి మహాపురుషులకేని ప్రాణోత్క్రమణ సమయమందిట్టి విజ్ఞానసహితమగు జ్ఞాపకశక్తిజనించుటత్యాశ్చర్యమగుటంజేసి వీని నిట సకౌతూహలముగా లిఖించితిమి.

కవితాశైలిం దెలియుటకై వేంకటకృష్ణకవి విరచిత గ్రంథముల నుండి రెండేసిపద్యములిట వ్రాయఁబడెను.

౧ మేఘసందేశము. ప్ర॥

మ. మహితాసారనివాసి వాటవిశిఖి-స్వార్గ్రశ్మమార్త్తిన్ నినున్।
విహరించుచుండలనాగ్రమకూటమువిభా-స్వచ్ఛానువౌ చుందమః।
పిహితుండైనమిత్రునాదిసుకృతా-పేక్షుండలందాల్పఁగా।
మహినిన్నున్నతుఁడీవగోత్రముఁడుస-న్మానింపఁడే వేఁడుకన్॥

ద్వి॥

చ. కరమునమంజులాబ్జ[illegible]-కంబునఫుల్లనవీనమల్లికో।
కురవము, ముఖంబునందధవళి-తందగులోధ్రరజంబు, కొప్పునం।
గురువశ్చుం, జెవిన్ దళుకుఁ-గుల్కుశిరీషము, పాపిటంభవ।
తక్కరుణజనించునీప మొగిఁ-దాల్చి చెలంగుదురింతులప్పురిన్॥

౨ విజ్ఞానేశ్వరము. ప్ర॥

శా. తాంబూలంబొసరింపుమన్ జనపదా-ధ్యక్షోత్తమానీతవి।
త్తంబుల్ ద్రవ్యగృహంబులంబ్రబలయ-త్నంబొప్పఁగాదాఁచిరా।
పంబుల్ మార్చఁగ నేర్పుగారతతితో-భాషించితత్తత్ప్రకా।
రంబుల్ మంత్రులకేర్పడందెలిపికా-ర్యస్ఫూర్తిఁజింతింపుమన్॥

చ. తనతనయప్పుదీర్చినవి-ధంబున పుత్త్రుఁడునున్నతండ్రిచే।
సినఋణముల్ సమృద్ధిగన-శేషముదీర్పవలెం ; దదీయనం।
దనునకుఁదీర్పఁగావలసి-నన్మొదలిచ్చినఁజాలు యుత్తమ।
ర్ణునకధమర్ణపాత్రుఁడని రుద్ధుఁడువృద్ధికిమాత్రమెయ్యెడన్॥ ౨॥

3 ప్రబోధచంద్రోదయము.

శా. గ్రీవానల్పనినాదముల్ చెలఁగఁ దీ-క్ష్ణార్తిప్రభావోన్నతుల్।
గ్రానాంచత్కరికుంభకూటకుహరా-క్రాంతాదిదేశంబులన్।
దీవింబాడుదురుగ్రరాక్షసవధూ-టీహస్తసంస్ఫాలనన్।
యావల్గన్నృకపాలతాళరవవృ-త్యచ్ఛాకినీఢాకినుల్॥ ౧॥

ఉ. కేవలవిష్ణుభక్తియె య-కల్మషవృత్తిఁ జెలంగిమోక్షవి।
ద్యావిభవంబొసంగుసఖుఁ-డైనమనోజునిఁ బాసిధర్మ్యుఁడా।
దేవినిగొల్వనేగనఁట ? - తీర్పరియైవిమలాంగిశ్రద్ధత।
త్సేవయొనర్పుచుండునఁట ! - చిత్రగతుల్ వినవయ్యనేటికిన్॥

శ్వేతాచలమహాత్మ్యము.

శా. ఆమాటల్విని భూవిభుండునిజభా-ర్యన్ సద్వ్రతాసక్తికిన్।
శ్రీమన్మాధవభక్తికిన్ బొగడిధా-త్రిన్ మూఢచిత్తుండనై।
భామారత్నము పాటిబుద్ధిగణుతిం-పంబూనఁగాలేకయా।
సోమార్కాంబపకీర్తిపాలయితినం-చున్ లోనఁజింతిల్లుచున్॥

ఉ. చేరికభూనరాత్మజుఁడు-విద్రుమగుచ్ఛమురత్నకంకణో।
దారకరారవిందమునఁ-దాల్చెలతాంగినున్వరించిన్।
భూరిశుభక్రమాకలన-బోఁటిపదాంబుజమీఁ తెఱంగునన్।
గూరిమితోడఁబట్టుకొనఁ-గోరెదనంచును దెల్పుకైవడిన్॥

శా. జంబాలుండనుమానికొన్నిదినముల్-జాయాన్వితుండైతదు।
ర్విoబుణ్యస్థితినుండిగర్భవతినా-రింబాసిస్వర్గంబుచే।
రంబోవంగశమీసమీపమునగ-ర్భస్థార్భకుం బెట్టెనె।
య్యంబొప్పారఁగఁజేసెఁదత్తరుణిదా-నగ్నిప్రవేశంబొగిన్॥

కృతిపతి యగు రాయణప్పరంగరాజు తనను గూర్చి పల్కిన క్రింది పద్యము లుదాహృతములై యున్నవి.

చ. హితులు మదన్వవాయజుల-కెల్లఁ బురోహితు లార్యలోకపా।
లిత కవితాప్రకల్పిత ది-లీపచరిత్రముఖోజ్జ్వలప్రబం।
ధతతులు హారికాగ్రణు లు-దారగుణాన్వితచిత్తులస్మదా।
శ్రితులు సమస్తసూరినుత-శేముషు లెన్నఁ దరంబె మిమ్ములన్

సీ. ధీరత మేఘసం-దేశంబు తెనిఁగించి,
ప్రీతి దిలీపచరిత్ర మనెడు।

గొప్ప ప్రబంధంబుఁ-జెప్పి శ్రీరాముల,
కర్పించితివి మున్ను-నేర్పు మీఱ।
గార్త్తాంతికులు మెచ్చఁ-గా శ్రీపతిగ్రంథ,
గతిని మామకజాత-కము లిఖించి।
మా కొసంగిత విప్ర-డేకాగ్రచిత్తత,
నంచితంబుగఁ దెని-గించుమన్న।
గీ. కూర్మమాహాత్మ్య మొసఁగుము-కూర్మిమాకు।
రమ్యచారిత్ర వేంకట-రామపుత్త్రి।
కీర్తినౌదార్య వేంకట-కృష్ణమార్య।
యనుచు బహుమతిచేయ నా-హ్లాదముసను॥

ఈ సత్కవి కవిత్వము ద్రాక్షాపాక విలసితమై, అలంకారపటిమ గలిగి, పండితప్రకర్ష నెల్లడించుచు మిక్కిలినొప్పియున్నది.

ఈగ్రంథకర్త రచియించిన గ్రంథములన్నింటిలోను దిలీపచరిత్ర మిక్కిలి ప్రౌఢముగానున్నది.

వర్ణనాంశములనేమి, కథాసందర్భము నేమి, శయ్యాదుల నేమి యెక్కువ ప్రజ్ఞతో చక్కఁగా నిర్వహించెను.

సంస్కృతమందసమానప్రజ్ఞ కలదనుటకును, కల్పనాసామర్థ్యంబు వ్యక్తీకరించుటకును యీగ్రంథము మిక్కిలి దక్షమై యొప్పుచున్నది.

ఇందలి దిలీపుని కథ ప్రాచీనమేయైనను అక్కడక్కడ కొన్ని మార్పులు యథోచితముగా చేయఁబడినవి

ఈదిలీపచరిత్ర గ్రంథము మాత్రుక నొసంగుటయగాక అనేక విధముల మాపత్త్రికాభివృద్ధిఁ గోరు మహారాజశ్రీ నిడదవోలు సుందరం పంతులుగారికి మామనఃపూర్వకవందనము లాచరించుచున్నారము

ఇట్లు,

రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు
జమీందారు.

శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

దిలీపచరిత్రము.

(ప్రథమాశ్వాసము.)

శ్రీసీతాతటిదుజ్జ్వలుండఖిలధా-త్రీభృచ్ఛిరోభూషణుం। బాసన్నాహితరాజహంసభయదుం-డక్షీణశోభాన్వితే। ప్స్వాస్సుండాప్తమయూరసేవ్యుఁడనుకం-పాసారసంపూర్ణుఁడౌ। కౌసల్యాసుతుఁ డన్ఘనుండు రసయు-క్తన్ మత్కృతిం జేయుతన్॥

సీ. బంధురాలంకార-పటిమభాసిల్లంగ,
విశ్వసన్నుతమైన-వృత్తి వెలయ।
శుభలక్షణంబుల-విభవంబు రాజిల్లఁ,
జైనైనరీతులు-వన్నెకెక్క।
మృదుపదన్యాససం-పదసొంపు వాటింప,
యతివిచిత్రాకార-మతిశయిల్ల।
మహితసల్లాపచ-మత్క్రియల్ దనరార,
శృంగారరసపుష్టి-రంగుమీఱ।

గీ. బలుకుపలుకునకమృతంబు-లొలుకరాఘు।
వాఖ్యనారాయణునితోడ-ననుదినంబుఁ।
గ్రీడఁగావించులక్ష్మీమ-త్కృతికిఁదనదు।
సరససారూప్యపదవియొ-సంగుఁగాత॥ ౨॥

మ. శ్రుతులున్నాలుగునాల్గునెమ్మొగముల-న్శోభిల్లఁగాభారతీ।
సతియుంబట్టపురాణియైచెలఁగఁగా-సర్వప్రపంచంబుస।
మ్మతితోడన్సృజియించునల్వకృతిని-ర్మాణంబుసేయంగహ్రు।
చ్ఛతపత్రంబునఁగోరునాకుఁగృపతో-సాహాయ్యముం జేయుతన్

మ. క్షితిలోనేసతికింగుచంబులయిసం-గీతంబుసాహిత్యము।
న్నతివిఖ్యాతివహించెనాస్యములనే-నారీమణిందాల్చితాఁ।
జతురాస్యుండుకృతార్థుఁడైతనరెభా-స్వత్కీర్తియాభారతీ।
సతినానాలుకనుండుఁగాతమృదువా-క్చాతుర్యసంధాత్రియై॥ ౪॥

మ. తలపైనుండుమృగాంకునింగనఁగమ-ద్వక్షోజముల్ బట్టెదా।
భళియంచుందనకేలుగౌరిప్రియమొ-ప్పంబట్టికాళోదరో।
జ్వలపూత్కారభయంబునన్విడువఁగా-సంప్రీతితోనవ్వుకుం।
డలిరాట్కంకణుడిందుశేఖరుఁడువే-డ్కందామముంబ్రోవుతన్

ఉ. నలినభవాంగనాదిసుర-నారులనారతిమున్భజింపఁగా।
సలలితశంకరార్ధతను-సౌధమునన్విహరించుసర్వమం।
గళగిరిరాజపుత్రిత్రిజ-గజ్జనయిత్రిశుభాంగిసర్వమం।
గళములువేడ్కతోనొసఁగుఁ-గాతమదుజ్వలకావ్యకన్యకున్॥ ౬

ఉ. శైలముజన్మభూమిప్రప-శంకరమౌళికలాపపేటిపా।
తాళముసాహిణంబువసు-ధాబిలమంబుధిమాతులాలయం।
బాలువిరక్తిరచ్చనిగ-మాంతముగాఁదనరారునట్టిశుం।
డాలముఖుండువిఘ్నముల-డంచికృపంగనుఁగాతమత్కృతిన్॥ ౭

మ. లవణాంభోనిధిదాటిదానవఘనో-ల్లాసంబుమాయించివై।
శ్రవణోద్యానముమాపిలంకదహన-జ్వాలాళికర్పించిభూ।
భువనోత్కృష్టమహాబలాఢ్యుఁడనిస-ద్బుద్ధుల్గణింపన్మనో।
జవసత్వంబులనొప్పునప్పవనజు-న్సంప్రీతితోఁగొల్చెదన్॥ ౮॥

శా. గాయత్రీఘనవర్ణయుగ్దశశత-గ్రంథాదిపద్యంబులై।
తేయారాత్యవతారసల్లలితమా-దిత్యాన్వయాఖ్యానధా।
రేయంబైతనరారుకావ్యముబుధ-శ్రేణుల్వినోదింపఁబ్రి।
జ్ఞాయత్తంబుగఁజేయుపూర్వకవికి-న్సంప్రీతితోమ్రొక్కెదన్॥

సీ. అఖిలాగమార్థవి-న్యాసువేదవ్యాసు,
ఘనకల్పనోల్లాసుఁ-గాళిదాసుఁ।
బ్రబలపాండిత్యశో-భారవిభారవి,
సరసకవిత్వవి-చారుఁజోరు।
భారతీకారుణ్య-భవభూతిభవభూతి,
సకలవిద్వజ్జన-శ్లాఘుమాఘుఁ।
గాకవీశ్వరభుజం-గమమయూరుమయూరు,
మృదుపదరచనాఢ్యు-రీణుబాణు।

గీ. రసికజనగేయుఁబండిత-రాయుఁగావ్య।
బహులఘటనాసముత్కర్ష-భట్టహర్షు।
భూరివిద్యాప్రచండుల-భోజరాజు।
మల్హణమురారిదండుల-మదిఁదలంతు॥ ౧౦॥

సీ. చతురాస్యవాగను-శాపనుసమధిక,
పండితత్వాహీనుఁ-గుండలీంద్రు।
మృదుపద్యాచ్ఛాదిత-త్రిభువనుశ్రీనాథు,
ధరణిసర్వజ్ఞతఁ-బరగుభీము।

సన్మార్గఘటనావి-చక్షణుభాస్కరు,
నమితకళావంతుఁ-డైనసోము।
ధర్మిధర్మజ్ఞతఁ-దగురామభద్రుని,
విశ్వవిఖ్యాతుఁడౌ-వీరభద్రు।

గీ. నభినుతించెదమత్కావ్య-మనెడుకన్య।
కాయురారోగ్యమాత్సక్య-మతిశయంబు।
మహిమచల్లదనంబుదాం-పత్యసుఖము।
శత్రువిజయంబుఁ బ్రేమనొ-సంగుకొఱకు॥ ౧౧॥

సీ. హరితగోత్రపవిత్రుఁ-డగుకృష్ణపండితుం,
డేమహామహునిపి-తామహుండు।
సకలవేదాంతవి-శారదుండగువల్ల,
భార్యుఁడేధైర్యజి-తాద్రితండ్రి।
పరమపాతివ్రత్య-నిరతయాలింగమ్మ,
వినుతింపనేవేద-విదునితల్లి।
వనధిజాధరణుల-కెనయగుజగ్గమ్మ,
చిన్నమ్మలేగుణాం-చితునిసతులు।

గీ. ధారుణీమండలాధిష్ఠా-స్థానములను।
సన్నుతివహించెశివరామ-శాస్త్రియనఁగ।
నేతపోధికుఁడతనిసా-హిత్యభోజు।
మతిపితామహుమత్పితా-మహుఁదలంతు॥ ౧౨॥

చ. హరితసగోత్రుసూరినుతు-నాగమవేదితపోధికుఁ గామహే।
శ్వరచరణాంబుజద్వయని-షక్తమధువ్రతచిత్తుధారుణీ।
సురుశివరామశాస్త్రిఁబరి-శుద్ధచరిత్రుఁబవిత్రుధైర్యమం।
దరధరుమత్పితామహుఁబి-తామహసన్నిభుసంస్మరించెదన్॥ ౧౩॥

చ. కొటిగలపూడివంశమణి-కోవిదువేంకటరామువిస్ఫుర।
త్పటుతరసాహితీసహితుఁ-బార్థివపూజితుజ్యోతిషేజ్యునిన్।
ఘటితమహాప్రబంధుమురఘు-స్మరసంస్మరణానురక్తువి।
స్ఫుటవిభవేంద్రుమజ్జనకు-భూరిగుణాఢ్యునిఁగొల్తువేఁడుకన్॥

క. ఘనపాతివ్రత్యజితాం।
బునిధికుమారీపులోమ-పుత్రీగిరిరా।
ట్తనయాసావిత్రిన్మ।
జ్జనయిత్రిన్వేంకమాంబ-సన్నుతిఁజేతున్॥ ౧౫॥

సీ. భాగీరథీపయః-పరిశుద్ధదేహుండు,
సప్తసంతానసం-స్థాపకుండు।
కన్యాప్రదానవి-ఖ్యాతచారిత్రుండు,
నిరతాన్నదానవ-ర్ణితగృహుండు।
హరిహరనామసం-స్మరణప్రగల్భుండు,
బాంధవముఖపద్మ-భాస్కరుండు।
సూరిజనస్తుతా-చారధురీణుండు,
దేవరాతసగోత్ర-దీపకుండు।

గీ. మంగిపూడికులాబ్ధిందు-మండలంబు।
నరసమాంబాకళత్రుఁడ-ర్ణవగభీరుఁ।
డనుచుజనులెన్నఁదనరుపే-రనసమాఖ్యు।
ఘనునిమామకమాతామ-హునిఁదలంతు॥ ౧౬॥

సీ. కొన్నికల్పనలొక-కొలఁదియాననెడువా,
రాంధ్రభాషావృతం-బనెడువారు।
స్వారస్యమెఱుఁగక-సంశయించెడివారు,
విశ్రమస్థానముల్-వెదకువారు।
చెల్లఁగిదుశ్శంకలు-సేయఁజూచెడువారు,
పూర్వకావ్యంబులఁ-బొగడువారు।

ప్రాచీనరచననిర్ణ-యమిదియనెడువా।
ర్థగుంభనచాల-దనెడువారు।

గీ. గారెకాకవిపుంగవుల్-గానవార।
లున్న సభలోనసత్క-వియొక్కఁడున్నఁ।
జెడుమహత్త్వంబుబకముల-నడుమనున్న।
రాజహంసంబునకునుగౌ-రవముగలదె॥ ౧౭॥

క. సుకవికవితాచమత్కృతి।
కుకవులమదికింపుగాదు-కుంభినిలోనన్।
సకలజనసమ్మతంబగు।
పికనాదముకాకములకుఁ-బ్రీతియొసఁగునే॥ ౧౮॥

వ. అనియిష్టదేవతావందనంబును సుకవిగురుజనాభినందనంబును కుకవినిందనంబునుగావించి యొక్కప్రబంధంబు రచియింపం బూనియున్న సమయంబున. ౧౯.

సీ. సీతామనఃపయో-జాతప్రభాతప్ర,
భాకరుండరిలోక-భీకరుండు।
ధృతహారరత్నకి-రీటకేయూరాది,
భూషణుండుచితసం-భాషణుండు।
శ్యామాభ్రనిభదేహ-చంచలాయితకాంచ,
నాంబరుండురుగుణా-డంబరుండు।
కరుణాకటాక్షవీ-క్షణరక్షితాఖిల,
సేవకుండఘదారు-పావకుండు।

గీ. మందహాసామృతాంచిత-సుందరాస్య।
మండలుండునతాబ్జజా-ఖండలుండు।
కన్నగవసఫలతఁజెందఁ-గరుణనాదు।
స్వప్నముననొక్కవాఁడుసా-క్షాత్కరించె॥ ౨౦॥

వ. ఇట్లు సాక్షాత్కరించిన ౨౧॥

ఉ. పెన్నిధిఁజేరువంగనిన-పేదవిధంబునసద్గుణాఢ్యు నా।
పన్నశరణ్యురాఘువుగృ-పాజలధింజనకాత్మజాధిపుం।
గన్నులఁగాంచిలేచికర-కంజములెత్తినమస్కరించినన్।
నన్ననుకంపఁగన్గొనియు-నధ్వనినిట్లనిపల్కెవేడుకన్॥ ౨౨॥

మ. అమలస్వాంతుఁడుమాసమేతుఁడుశతాం-గాంగీకృతాంగీకృతా।
ర్యమనీహారకరుండుభక్తసులభుం-డశ్వీకృతస్వీకృతా।
గముఁడీశానుఁడనంగభాసిలుశివా-ఖ్యబ్రహ్మకర్పించెశీ।
లమునుయుష్మత్ప్రపితామహుం డెలమివ-ల్లంభట్లువిజ్ఞానిదై॥ ౨౩॥

శా. విఖ్యాతుండుభవత్పితామహుఁడుని-ర్విఘ్నంబుగాఁదారకో।
పాఖ్యానంబుమదీయచర్యనయమొ-ప్పన్ద్వాదశీసద్వ్రత।
వ్యాఖ్యానంబొనరించిశంకరునికు-ద్యల్లీలనర్పించితా।
ముఖ్యుండైపరగెంగవిప్రతతిస-మ్మోదంబుతో నెన్నఁగన్॥ ౨౪॥

క. అగణితమతిమీజనకుం।
డగువేంకటరాముఁడద్భు-తాభిజ్ఞుండై।
జగతిన్సుకవులలోపలఁ।
దగెఁదారలలోఁదుషార-ధాముని రీతిన్॥ ౨౫॥

క. మృదుపదరచనాచాతురి।
విదితార్థసమృద్ధిగలక-విత్వమునీయం।
దుదయించెనువచనామృత।
విదళితకవిసంశయోష్ణ-వేంకటకృష్ణా॥ ౨౬॥

చ. జపములనన్నదానముల-సత్క్రతులంగుడుదేవపూజలన్।
విపులకుచిత్వసంపదల-వేదశహాస్యములన్నవంబులం।
దపములనన్నిశంకరునిఁ-దావకపూర్వులుసంతసించఁగా।
నిపుణతఁజేసినిల్పిరవ-నిన్నిజకీర్తిసుధాంశురోచులన్॥ ౨౭॥

శా. పూర్వాచారముఁ దప్పనీక సుగుణాం-భోరాశివై నీవుమ।
త్పూర్వుం డైనదిలీపువర్తనము వి-స్ఫూర్తిం బ్రకాశింపఁగా।
నుర్విం గావ్యముఁ జేసి మాకొసఁగు వి-ధ్యుక్తంబుగాఁ దత్కృతిన్।
సర్వాభీష్టఫలప్రదంబగు మదా-జ్ఞన్ మీఱరాదేరికిన్॥ ౨౮॥

క. కృతి మాకు నొసఁగి నీవును।
గృతివై శాశ్వతముగాఁగఁ-గీర్తిజ్యోత్స్నల్।
క్షితి నిలుపుమ నితటాలున।
నతఁ డంతర్ధానమయ్యె-నాశ్చర్యముగన్॥ ౨౯॥

గీ. మేలు మేలొకొంచితి నటంచు-మేలుకాంచి।
కలదె మహి నింతకంటె భా-గ్యంబు కృతిప।
తిత్వమా రామభద్రుఁడ-ర్థించి వచ్చె।
ననుచు బ్రముదితహృదయుఁడ-నైతి నెలమి॥ ౩౦॥

సీ. ఏ దేవుపదపద్మ-మెలమి గౌతమమునిఁ,
పతినిగ్రమ్మరను స-భార్యుఁ జేసె।
నే దేవువాత్సల్య-మినతనూభవు నకె,
ప్పటి రీతి కపిరాజ్య-పటిమ నొసఁగె।
నే దేవుసంపూర్ణ-కృపవిభీషణునకు,
మగుడ లంకాస్థితిఁ-దగ నొసంగెఁ।
నే దేవుభుజశక్తి-యు భుసమూహమునకు,
మరల హవిర్భాగ-నిరతి నొసఁగెఁ।

గీ. బ్రజలకే దేవు భూపరి-పాలనంబు।
కృతయుగోత్కృష్టధర్మసం-తతుల నొసఁగె।
నట్టి శ్రీజానకీమనో-హరునకే ను।
గావ్యకన్యక నర్పించి-ఘనతఁ గాంతు॥ ౩౧॥

ఉ. ఆదికవుల్ విశేషకృతు-లర్పణ సేయఁ జెలంగు మేటిల।
క్ష్మీదయితుండు మత్కవితఁ-జేకొనునా యని సంశయింపఁగా।
రాదను రక్తిఁ గజ్జమధు-రం దను జేరనసూనవిభ్రమా।
చ్ఛాదితరూపసౌష్ఠవము-సంగికవుం గిటగారవింపఁడే॥ ౩౨॥

సీ. ప్రీతితో రమ్మని-పిలిచినఁ బోవఁడే,
మొదల విశ్వామిత్ర-మునిముఖంబు।
దోర్బలంబున నుదై-త్యుల మించి కావఁడే,
దండకాటవిలోని-తాపసులను।
భక్తి నాతిథ్యమ-ర్పణ సేయఁ జూపఁడే,
శబరికి నపవర్గ-సౌఖ్యసరణి।
శరణార్థియగు విభీ-షణునికొసంగఁడే,
కరుణతో లంకాధి-కారగరిమ।

గీ. శమనసదనంబునకుఁ జేర-జనిన భూమి।
సురకుమారుని బ్రతికించి-సురుచిరముగ।
నిలుపఁడే కీర్తిజగములు-నిండ నహహా।
మైథిలీధవు నెన్న బ్ర-హ్మకును వశమె॥

సీ. కలితవేదాంతవీ-థులకు నెవ్వని పరి,
పూర్ణప్రభావంబు-భూషణంబు।
పంకజసంభవ-ప్రముఖుల కెవ్వని,
పదపద్మరజము సం-పత్ప్రదంబు।
సనకాదియోగుల-మనముల కెవ్వని,
దివ్యస్వరూపము-దీపకంబు।
గిరిరాజపుత్రికిఁ-బరికింప నెవ్వని,
నామమంత్రంబు సం-తతము జప్య।

గీ. మసురసంపత్తి కెవ్వని-యతిశితోగ్ర।
శరపరంపర పరలోక-సౌఖ్యజనక।

మట్టికోటీరకేయూర-హారకుండ।
లాదిభూషణభూషితు-నాశ్రయింతు॥ ౩౪॥

మ. శరధింగోలకుఁదెచ్చెజాతినిసరో-జాతాననంజేసెద।
వ్వరుగంజిమ్మెనుదుందుభిప్రబలదే-హంబేకబాణంబునన్।
ధరపైఁగూలిచెఁదాళసప్తకముమం-దస్ఫూర్తితోఁబజ్క్తికం।
ధరునింగీటణఁగించెరామవిభుఁడే-తన్మాత్రుఁడేచూడఁగన్॥ ౩౫॥

సీ. తనభుజాపాటవం-బునకుఫాలాక్షుని,
ఘనధనుర్దండమిం-ధనముగాఁగ।
దనచరణాంగుష్ఠ-మునకుదుందుభిదుర్భ,
రకళేబరంబుకం-దుకముగాఁగ।
దనబాణసామర్థ్య-మునకుఁబారావార,
మరసిచూడఁగముత్తి-యంబుగాఁగ।
దనప్రతాపానలం-బునకుదశానన,
ప్రముఖదైత్యులుశల-భములుగాఁగ।
గీ. దనకృపాలోకనమునకు-వనజసంభ।
వాదిదేవపురందరా-ద్యమరసముద।
యంబుపాత్రంబుగాఁగనొ-ప్పారుసౌఖ్య।
దాయకుండుమహీసుతా-నాయకుండు॥ ౩౬॥

మ. తనవామంబునసీతవెన్కనుసుమి-త్రానందనుండగ్రిమం।
బునసామీరికెలంకులన్భరతశ-త్రుఘ్నుల్ప్లవంగాధిరా।
డ్దనుజేంద్రాంగదజాంబవంతులుజగ-త్ప్రాణాధికోణంబులం।
దనరంగద్దియనొప్పురాముఁదలఁతున్-ధారాధరశ్యామునిన్॥ ౩౭॥

సీ. ఆదరింపఁడెశర-ణాగతంబగువాయ,
సంబునుశరముప-సంహరించి।
విడిపింపఁడేకీర్తి-వెలయబందీకృత,
సురసుందరులదశా-స్యునివధించి।

బ్రతికింపఁడేరణ-క్షితిఁబడ్డకీశుల,
గురుతరామృతవృష్టిఁ-గురియఁజేసి।
పాలింపఁడేతన-ప్రతినలంకాపురీ,
సామ్రాజ్యమునవిభీ-షణునినిలిపి।

గీ. వెంటఁబట్టుకచనఁడెస-ద్వృత్తినున్న।
మునిసమూహంబునకునుజే-కొనఁగరాని।
పరమపదవికిసాకేత-పురిజనముల।
దాశరథివంటిభక్తవ-త్సలుఁడుగలఁడె॥ ౩౮॥

సీ. అవతరించినచక్రి-కనితోఁడుపడఁజెంతఁ,
జేరినచక్రావ-తారములనఁ।
గుండలీకృతసము-ద్దండకాండాసన,
భీకరోద్యత్ప్రతి-బింబములన।
దానవుల్బడగ్రుంగు-ధరయనిమింటికి,
నిలనంటఁగట్టిన-వలయములనఁ।
బతదుగ్రరాక్షస-భటదళితాంతరో,
ద్దామార్కమండల-భూమికలనఁ।

గీ. దనరధరవ్రచ్చిపాతాళ-మునకుఁబోయి।
మరలవేఱొకత్రోవపై-కరుగుదెంచి।
గగనగతివచ్చిదోనసుండు-కౌసలేయ।
శితశరావళులఘుములఁ-జెండుగాత॥ ౩౯॥

చ. మునిహృదయాంబుజాతములు-మోదమునొందనిశాటకోటిసె।
మ్మనమునభీతిగుందగరి-మన్శ్రితచక్రము వేడ్కఁజెందభూ।
జనములనేత్రముల్సఫల-సంపదనొందధరిత్రిలోపలం।
దనకులకర్తయౌరవివి-ధంబునభాసిలురాముఁగొల్చెదన్॥ ౪౦॥

షష్ఠ్యంతములు.

క. ఏవంవిధ నానాసుగు
ణావితసత్కీర్తిచంద్రి-కామోదితరా
జీవభవప్రముఖామర
జీవంజీవునకు శేము-షీజీవునకున్ ॥ ౪౧॥

క. సీతాసమేతునకు ఖ
ద్యోతాన్వయజాతునకు స-ముజ్జ్వలశౌర్యో
పేతునకు నిశాచరసం
ఘాతసముద్ధర్తృసాయ-కవ్రాతునకున్ ॥ ౪౨॥

క. మాయాదైత్యభయంకర
సాయకపరివారునకును-సంసారాధ్వ
వ్యాయామశ్రాంతజన
చ్ఛాయాసహకారునకు న-చలధీరునకున్ ॥ ౪౩॥

క. వీరునకు భానుకులవి
స్తారునకు ధనుఃకళాప్ర-చారునకు మహో
దారునకఘదూరునకున్
మారాకారునకు భక్త-మందారునకున్ ॥ ౪౪॥

క. మౌనిమనోంబుజభీకర
దానవసైన్యాంధకార-దళనసమర్థా
నూనశరకిరణలక్ష్యస
మానాతీతప్రతాప-మార్తాండునకున్ ॥ ౪౫॥

క. ఖరదూషణాదిరాత్రిం
చరపీనోరఃప్రదేశ-సంస్థాపితభీ
కరవిశిఖజయస్తంభో
త్కరునకు రక్షితనిజాశ్రి-తప్రకరునకున్ ॥ ౪౬॥

క. చండాహికల్పబాహా
దండునకుం గుండలీకృ-తప్రస్ఫుటకో
దండవినిర్యన్మార్గణ
ఖండితదశకంఠకంఠ-కరకాండునకున్ ॥ ౪౭॥

క. రామునకు నీలమేఘ
శ్యామునకు దివాకరాన్వ-యాంభోధిసుధా
ధామునకు సకలసుగుణ
స్తోమునకుం బ్రణమితాజ-సుత్రామునకున్ ॥ ౪౮॥

క. శ్రీవైదేహీముఖరా
జీవార్యమబింబునకు వ-శీకృతనానా
దేవనికురుంబునకుఁ బా
రావారమనోభయంక-రకలంబునకున్ ॥ ౪౯॥

క. శ్రీరామునకంకితముగ
నేరచియించిన దిలీప-నృపతిచరిత్రో
దారప్రబంధమునకుం
బ్రారంభించినకథాక్ర-మం బెట్టిదనన్ ॥ ౫౦॥

కథాప్రారంభము.

క. పూగసహకారచాంపే
యాగరుజంబీరచంద-నార్జునమధుపు
న్నాగతమాలామలకము
ఖాగశరణ్యమగు నైమి-శారణ్యమునన్ ॥ ౫౧॥

శా. సూతుం గన్గొని శౌనకాదిమునుల-స్తోకప్రభావుండు కం
జాతాప్తాన్వయరత్నమాశ్రితసుర-క్ష్మాజంబు భాస్వద్గుణ
వ్రాతుం డైన దిలీపభూపతిచరి-త్రంబింపుగాఁ దెల్పవా
క్చాతుర్యంబున మాకటన్న నతఁడు-త్సాహంబుతో నిట్లనెన్ ॥ ౫౨॥

సీ. గ్రహతారకానేక-ఘంటాపథీకృత,
ప్రాకారశాఖాంత-రస్థలంబు।
చతురశ్రవాంగనా-వక్షోజలిప్తస,
ద్గంధబంధురపరి-ఖాజలంబు।
మహనీయగగనతా-మరసమోహప్రద,
సౌధాగ్రనిహితకాం-చనఘటంబు।
ధారాధరప్రభా-స్థగితశాతక్రత,
వోపలప్రఘటిత-గోపురాగ్ర।

గీ. మలఘుతరకేతనాగ్రదీ-వ్యత్పటాగ్ర।
జనితవాతూలవారిత-స్వర్నదీత।
టాగ్రసంచరదమరీస-మగ్రమదన।
కదనఘూర్ణంబయోధ్యాన-గరవరంబు॥ ౫౩॥

క. సుగుణాళిసమేతంబై।
జగతిన్విభవావహప్ర-శస్తంబై చూ।
డఁగసుమనోహృద్యంబై।
తగుసాకేతంబనంగ-ధర్మోజ్జ్వలతన్॥ ౫౪॥

ఉ. చందనగంధులందముగఁ-జల్లనివెన్నెలలుల్లసిల్లమి।
న్నందినమేడలంబతుల-నంగజకేళులఁదేల్చినిద్దురం।
జెందవభోనదీనవకు-శేశయగర్భకుటీరనిర్యదిం।
దిందిరబృందనాదములఁ-దెల్పఁబ్రభాతములందువారలన్॥ ౫౫॥

ఉ. మేలిపసిండిసౌధముల-మీఁదనిజాంశుకరాజిఁబెట్టిస్వ।
ర్బాలికలంబుకేళికిసు-పర్వనదింజొరఁగాస్వనాయికా।
చేలములంచుబోఁటులవి-చేకొనిదాపఁగఁబోవవారికా।
కీలెఱిఁగించిపంజరశు-కీతతివారణసేయునప్పురిన్॥ ౫౬॥

మ. అరయండత్పురలక్ష్మికిందివిజప-ద్మాస్యల్ నివాళింపనం।
బరమార్గంబునఁబట్టుదీపికలన్-భాసిల్లుభాస్వత్పురం
దరరత్నోజ్జ్వలసౌధభాగఘటితో-ద్యద్ధేమపాంచాలికా।
కరదీవ్యద్ఘనపద్మరాగమణిరే-ఖల్ ధూతతామిస్రలై॥ ౫౭॥

సీ. గగనమధ్యవిలాస-గరిమచేఁగొమ్మల,
గమిగోటకొమ్మల-గమివెలుంగుఁ।
గమలాకరత్వవి-ఖ్యాతిచేసరసుల,
బృందంబుసరసుల-బృందమమరుఁ।
గ్రీడితాఖిలభోగి-రేఖచేఁగేళీవ,
నంబునుబరిఖావ-నంబుఁదనరుఁ।
బూర్ణకుంభప్రభా-స్ఫూర్తిచేవారణ,
నివహంబుఁదోరణ-నివహమొప్పు।

గీ. నురుతరమహాహవక్రియా-హూతజంభ।
శాసనాద్యఖిలాదిత్య-సమితిజేత।
రాజరాజియుసద్విజ-రాజరాజి।
దనరుఁదత్పట్టణమునసం-తసమునిగుడ॥ ౫౮॥

మ. పరిఖామార్గములన్నిశీధినులస-ర్పశ్రేణులేతెంచినా।
గరికత్వంబునఁగోటకొమ్మలకువే-గంబ్రాకిస్వర్గౌకసై।
ఖరులెల్లంగనిక్రమ్మరంజనునిజా-గారంబులంజెందఁద।
త్పురమందున్నజనంబువేఁగిననుద-మ్ముంగాంచునంమన్వడిన్॥ ౫౯

సీ. సుమనస్సమూహభా-సురవైభవముగల్గి,
తనరువాసవరాజ-ధానిపగిది।
హరికిశోరప్రభా-వాభిరామతగల్గి,
రాజిల్లుయామ్యపు-రంబురీతి।

సేవితాతనువాహి-నీశరాశులుగల్గి,
కన్పట్టువరుణన-గరముభంగి।
గురుతరాహీనస-త్కోశరాసులుగల్గి,
వెలయువైశ్రవణుని-వీఁటికరణి।

గీ. చారుతరరాజహంససం-సక్తిగలిగి।
తగుఁగనుంగొనవిష్ణుప-దంబురీతి।
ననుచుజనులెల్లవినుతింప-నలరునొక్క।
రూపమునఁదత్పురంబుఁబు-రోపవనము॥ ౬౦॥

సీ. సాధులైయీశ్వర-శోధసేయరుగాని,
పెనుతురుసర్వజ్ఞ-తనుమహేశు।
వలవనివైరంబు-వాంఛసేయరుగాని,
కలఁతురుదపమున-గాధిసుతుని।
సభలోనబ్రహ్మవం-చనయొనర్పరుగాని,
తప్పింతురజునివే-దములలోన।
స్వర్గభోగంబుల-త్స్యంబుసేయరుగాని,
సాధింతురింద్రుని-సవనసమితి।

గీ. ననుచుజనులెల్లవినుతింప-నప్పురమున।
శమితతామసగుణులుమా-త్సర్యరహితు।
లగణితానందులపరిమి-తార్థవాధ్యు।
లైవెలుంగుదురెలమిభూ-దేవమణులు॥ ౬౧॥

ఉ. మానధనుల్విపక్షబల-మర్దనులాప్తసుధర్ములన్సదా।
దానగతుల్మహాహవశ-తవ్రతులన్యకుభృద్భయంకరుల్।
మానితవైభవాఢ్యులస-మానబలుల్సుమనోనురాగసం।
ధానులుఁదత్పురీవరము-నందనరారునరేంద్రులెన్నఁగన్॥ ౬౨॥

ఉ. కోటిసువర్ణనిష్కముల-కున్మనమొక్కొకపెక్కమున్నకో।
వాటికిఁబర్వనెత్తినద్ధు-వంబుగఁగాలమెఱుంగనేరికిన్।
వాటముగాదటంచుఁబురి-వైశ్యులునిల్పిరికోటికోట్లక।
చ్చోటనొకొక్కకేతనము-చొప్పునసంఖ్యనతిక్రమించఁగన్॥ ౬౩

ఉ. అద్రులుధీరతంగరధ్ర-తాద్రులనూనదయాసమృద్ధిసా।
భద్రులుశౌర్యశక్తిబల-భద్రులుబాహుబలంబుపెంపునన్।
రుద్రులుసద్విభూతినిమ-రుద్గిరులుదానగతింగణింపన।
క్షుద్రులనంజెలంగుదురు-శూద్రులుతత్పుటభేదనంబునన్॥ ౬౪॥

శా. ఆవీటంగలమత్తసామజసమూ-హంబుల్సదాదానధా।
రావర్షంబులచేనిరంతరముగో-త్రాతాపనిర్మోచన।
ప్రావీణ్యంబులుజూపుచున్నభమునన్-భాసిల్లుమేఘంబులన్।
వేవేగంజెదరంగఁదోలుశ్రవణా-విర్భూతవాతంబులన్॥ ౬౫॥

చ. సరసగుణంబులేకనహి-చర్వితమైఘననిందితాకృతం।
దిరుగుచుబంచభేదనిర-తింగుటిలంబగుమారుతత్వమా।
దరమునఁబూనిసాగెడుస-దాగతిమాగతినేగతిందిర।
స్థిరణముఁజేయునంచునగు-సైంధవముల్పురిఫేనదంభతన్॥ ౬౬॥

చ. అరిహృతఘోటకప్రకర-మాదృతభీమదురంతవాహినీ।
శ్వరముఘనావరోధయుత-చక్రముమ్రుణ్మయమంచుఁజంద్రశే।
ఖరునిరథంబనారతముఁ-గన్గొనితత్పురిఁదేరులెప్పుడుం।
బరిహసనంబుసేయుధ్వజ-బద్ధసితాంశుకకైతవంబునన్॥ ౬౭॥

ఉ. శ్రీహరిదివ్యపాదసర-సీరుహసంస్మరణానురక్తిభీ।
మాహవరంగరంగదహి-తావనిభృద్ఘనగర్వభంజనో।

త్సాహసమగ్రశక్తివసు-ధాసురభాసురభక్తిధర్మ
గ్రాహితసాత్త్వికతత్పరిభ-టావళికింగలదుర్వి నెన్నఁగన్॥ ౧౮॥

గీ. నిమ్నములలోనమిక్కిలి-నిమ్నమైన
నగరిపరిఖనువెయినోళ్ళఁ-బొగడఁదరమె
యున్నతంబులలోనన-త్యున్నతమగు
వరణమొగివేయుఁగన్నుల-నరయవశమె॥ ౧౯॥

గీ. మేడఁగట్టనిలోగిఁట-మెలఁగువాఁడు
మానికములేనితొడవుమై-నానువాఁడు
పూనిముత్తెపుసున్నంబు-లేనివిడెము
వేయువాఁడొక్కఁడైనన-వీఁటలేఁడు॥ ౨౦॥

సీ. గంభీరవేదులు-గానినాగములునా,
జానేయములుగాని-సైంధవములఁ
గమలాకరంబులు-గానిసరంబుల,
నుద్యానములుగాని-యుపవనముల
వేదగర్భులుగాని-విప్రులాదితేయుల,
నార్యులుగానివై-శ్యప్రవరుల
సుందరుల్ గానిపూ-ర్ణేందుబింబాస్యల,
లబ్ధవర్ణులుగాని-లౌకికులను॥

గీ. చంద్రశాలలుగానిని-శాంతములను
దానశౌండులుగానివ-దాన్యమణుల
నైచికులుగానిగోవుల-నలువకైనఁ
దరమెపరికింపఁదత్పురీ-వరమునందు॥ ౨౧॥

చ. చనుఁజనుబంతులిమ్మనుచుఁ-జయ్యనఁగేల్బలుమారుసాతువె
ట్లనఁదగుముందుగాసరము-లన్నియుఁజిక్కనరింపఁజూతువా

వెనుకరసోచితంబుగను-వేమరుమాటలఁబొద్దుఁబుత్తువం
చునువిటులంజమత్కృతులఁ-జొక్కఁగఁజేతురుపుష్పలావికల్॥

సీ. పదనఖవిక్షేప-పాటవంబునఁగొంత,
తారామనోహర-త్వమ్ముఁజిమ్మి
కరికరాకారోరు-కమనీయదీప్తుల,
రంభావిజృంభణా-రంభమణఁచి
చంచలాపాంగప్ర-సారవిభ్రమముల,
హరిణీమనోజ్ఞవై-ఖరులగెలచి
తనులతాచ్ఛవిసము-ద్యత్ప్రరోహంబుల,
హేమాతిశయలక్ష్మి-నెగ్గుపరచి

గీ. కలితగానాభినయచమ-త్కారములను
లాస్యసమయాంగహారవి-లాసములను
మరులుకొలుపుదురెంతటి-మానుసులను
వారకామినులప్పురీ-వరమునందు॥ ౨౩॥

ఉ. అచ్చపుముత్యసర్లుగల-వంచునుగంచెలఁగప్పియుండఁగా
నిచ్చనుగట్లపైనడతు-రేమరుపాటునఁజేలమీఁదికిం
జెచ్చెరఁగేలుసాతురిటు-సేయఁగవచ్చునెయంచుఁబాంథులన్
మచ్చికమాటలాడిపలు-మారుఁగలంతురుశాలిపాలికల్॥ ౨౪॥

ఉ. చందనభూమిభృద్విపుల-సౌరభసారధురంధరంబులై
నందునజాహ్నవీప్రవిమ-లాంబుసముత్తరణాలసంబులై
నందునఁదత్పురాంతికస-మగ్రవిహారవనాంతికంబునన్
మందగతింజరించుఁబవ-మానకిశోరములింపునింపుచున్॥ ౨౫॥

మ. ఘనసౌధాగ్రచరత్సరోజనయనా-కందర్పసంగ్రామసం।
జనితాయాసమమర్త్యలోకతటినీ-సంజాతసంఫుల్లకాం।
చనకంజాతసమగ్రసౌరభభర-శ్రాంతాతిహృద్యానిలం।
బునవెన్వెంటఁదొలంగ జేతురరరం-బుల్ విప్పిభోగుల్ పురిన్॥ ౭౬

మ. పరమానందకరోర్మికానికరశో-భాప్రాభవంబుల్ భృతాం।
బురుహంబుల్ తరుణారుణోత్పలదళ-స్ఫూర్తుల్ చలత్కంకణా।
కరముల్ గచ్ఛపమత్స్యపద్మదరచ-క్రశ్రేష్ఠరేఖామనో।
హరకాంతుల్ కమలాకరంబులు పురో-పాంతంబునన్ భాసిలున్॥

క. ఆనగరిచెంతఁదగుసర।
యూనదికమనీయసార-సోత్పలమకరం।
దానూనమాధురీస।
న్మానితరోలంబయైజ-నంబులువొగడన్॥ ౭౮

మ. సురసాలాంచితతీరయైయనిమిష-స్తోమాంచితద్వీపయై।
సరసాళిస్తవనీయనూతనలస-త్స్వర్ణనాళీకయై।
సరయూనిమ్నగ వీఁటిచెంతఁదనరున్-స్వర్లోకమందొప్పని।
ర్ఝరకల్లోలినిపోలికంబరమహాం-సశ్రేణిమోదింపఁగన్॥ ౭౯

క. క్షితిలోనుత్పలమాలాం।
చితనిఖిలకవిజనచక్ర-సేవితయైపూ।
రితనవరసయైసత్కృతి।
గతిఁదగుసరయూస్రవంతి-ఘనుతెన్నంగన్॥ ౮౦

శా. ఆకేళీవనవాటులాస్ఫటికహ-ర్మ్యశ్రేణులాకాంచన।
ప్రాకారాగ్రములాసముజ్జ్వలసరో-రాజంబులామందురా।
నీకంబాగజశాలలావిపణులా-నృత్యాలయవ్రాతమా।
లోకోత్కృష్టవిలాసమన్వపురినా-లోకింపఁగాఁగల్గునే॥ ౮౧

వ. ఇవ్విధంబున సకలజనంబులకు నయనానందంబు గావించుచు సుజనహృదయంబునుంబోలె మాలిన్యరహితంబై, పుష్పవనంబునుంబోలె సరసాళిసన్నుతంబై, వైకుంఠపురంబునుంబోలెదుర్జనశూన్యంబై, పాతాళపురంబునుంబోలె బహు నాగ సమాకీర్ణంబై, మేరునగంబునుంబోలెఁ గళ్యాణభరితంబై, పారావారంబునుంబోలె లక్ష్మీజనకంబై, పార్వతీవిలాసంబునుంబోలె సర్వజ్ఞమనోహరంబై, శ్వేతద్వీపంబునుంబోలెఁ బురుషోత్తమనివాసంబై, పురందరపురంబునుంబోలె సుమనస్సందోహ సుందరంబై, సర్వేశ్వరశరీరంబునుంబోలె సర్వమంగళాలంకృతంబై, గగనతలంబునుంబోలెఁ గవి బుధ గురు కళానిధి కలితంబై, మంగళోపేతంబైయహీనప్రాభవంబై సద్గుణపరివృతంబై, ప్రావృట్కాలంబునుంబోలెఁ బ్రబలఘనోన్నతంబై సర్వతోముఖ సమృద్ధంబై, ప్రభాతంబునుంబోలె ననల తరణికిరణమసృణంబై ముదితాప్తచక్రంబై రాకానిశాసమయంబునుంబోలె రాజమండలరాజమానంబై యాహ్లాదప్రదంబై, శారదావిగ్రహంబునుంబోలె సత్యకలితంబై చతురాననాధారంబై, యలకాపురంబునుంబోలె ధనదాశ్రయంబై సార్వభౌమసహితంబై, వరుణనగరంబునుంబోలె బహు వాహినీ పరివృతంబై రత్నాకరరమణీయంబై, భీరువిరహితంబైయును భీరువిలసితంబై, పుణ్యజనాగమ్యంబైయును బుణ్యజనోపేతంబై,

మంగళోపేతంబైయును నవక్రవిక్రమాతిశయంబై, కంటక రహితంబైయును బరిపంథిజనాగమ్యంబై, యభంగంబైయును రత్నాకరంబై, బంధంబులురతులయందును, భయంబపకీర్తివలనను, బాష్పంబులానందంబువలనను, చాతిత్యంబు క్రీడాకందుకంబునందును, గామంబుకీర్తియందును, క్రోధం బసత్యంబువలనను, లోభంబు సద్వర్తనంబునందును, మోహంబు నిద్రవలనను, మదంబు గజంబులందును, మాత్సర్యంబు సదాచారంబులయందును, బదచ్ఛేదంబు పద్యంబుల యందును, వాదంబులు శాస్త్రంబుల యందును, గల్పనలు కావ్యంబులయందును, గాఠిన్యంబు కాంతాకుచంబులయందును గానితనయందుఁ గలుఁగదననొప్పి సకల సంపత్కరంబై దుందుభిప్రముఖ వాద్యఘోషంబులను, వివిధవేదనాద విశేషంబులను, బ్రబలశాస్త్ర ప్రసంగంబులను, కాదంబినీభ్రాంతిప్రద చంద్రశాలాసముద్గత కాలాగరుధూపధూమమాలికాసందర్శన సముత్థితోత్సాహ చంద్రకితసమూహ కేకానాదంబులను, వెలవెలందులనాట్యవినోదంబులను, మకరంద పానతుందిల చలదిందిందిర బృందగరుత్సమీరసముద్ధూత పరాగపరంపరా విలసిత పల్లవిత కోరకిత కుసుమిత ఫలిత బహుపాదప పరివృతంబులగు తోటలను, బాలికామణులపాటలను, సామంతాంతరంగ ధైర్యలతికాదళన కృపాణాయమాణ గారుత్మత రత్న రారాజ్యమానవేదికాసమీప సంఘటిత కాయమాన కలితస్తంభోపాంత్య విజృంభితార్ధ తనూవిలాస వారరమణీ రమణీయంబులగు రచ్చలను, గోపానసీకలితంబులగు పచ్చలను, గీర్వాణాలి వేణీ వాగ్ధోరణీశ్రవణ మనోహారి కీరశారికా పరివార విరాజమాన మహోన్నతాగ్రంబులగు మేడలను, చిత్రితసురాసుర సంగర విలసితంబులగు బంగరుగోడలను, నిందీవరారవింద కదంబనిర్యన్మరంద బిందుసందోహ వాసనావాసిత పరిపూర్ణపయఃపూరితంబులగు బావులను, మృగమదమిళితోదక సిక్తంబులగు తావులను, శృంగారంబులకు శిరోగృహంబై, విభ్రమంబులకు వేశ్మంబై ప్రాభవంబులకు భవనంబై, వైలక్ష్యంబులకు వాసంబై, సంపదలకు సదనంబై, మంగళంబులకు మందిరంబై, సౌఖ్యంబులకుసద్మంబై, సత్యంబునకు శరణంబై, దానంబునకు ధామంబై యప్పురంబు భూదేవికి భూషణంబు పోలికం బొలుచునయ్యెడ. ౮౨॥

శా. ఏలుందత్పురమంబుజాప్తకులవా-ర్ధిందుండమిత్రావనీ।
పాలవ్రాతనఖాగ్రసంక్షుభితరం-భామేనకాముఖ్యనా।
నాలేఖాబ్జముఖీపయోధరధరేం-ద్రద్వంద్వుఁడభ్యర్చిత।
శ్రీలోలుండుదిలీపుఁడాశ్రితజన-క్షేమంకరాకారుఁడై॥ ౮౩॥

సీ. సూర్యచంద్రప్రభా-చౌర్యధౌరంధర్య,
శౌర్యకీర్తిద్వయీ-సంగ్రహుండు।
ద్వీపాంతరాగతో-ర్వీపాలనివహాని,
త్యోపాత్తవివిధర-త్నోపదుండు।
చండదోర్దండకో-దండనిర్యత్కాండ,
ఖండితోద్దండారి-మండలుండు।
భద్రదానోదక-విద్రావితసముద్ర,
ముద్రితక్ష్మాతలో-పద్రవుండు।

గీ. జైత్రయాత్రావసరసము-జ్జనితభేరి।
కాభయంకరచటులభాం-కారదళిత।
వనజగర్భాండుఁడర్థిహృ-ద్వాంఛితార్థ।
దాయకుండుదిలీపభూ-నాయకుండు॥ ౫౪॥

సీ. తనకలాపస్ఫూర్తి-తనకలాపస్ఫూర్తి,
కరణిదివ్యాంబకా-కరముగాఁగఁ।
దనసత్రసంఘంబు-దనసత్రసంఘము,
ట్లఖిలద్విజావృతం-బై చెలంగఁ।
దనదానవిభవంబు-దనదానవిభవంబు,
గతిసరసాళిస-న్నుతివహింపఁ।
దనపురాకారంబు-దనపురాకారంబు,
పగిదిబలోత్కృష్ట-పటిమఁబూనఁ॥

గీ. దనదుదోర్దండమండితో-ద్దండమండ।
లాగ్రఖండితచండాహి-తావనీశ।
దళితమార్తాండమండలాం-తరుఁడమోఘ।
పాయకుండాదిలీపభూ-నాయకుండు॥ ౫౫॥

మ. సవనాహూతపురందరాదిసుమన-స్సంఘంబుచేమండలా।
గ్రవినిర్భిన్నసపత్నభూరమణసం-ఘాతంబుచేధారుణిం।
దివిరీతింద్రిదశాలయంబవనిరీ-తిం జేసెమేల్మేల్ దిలీ।
పవిభుండద్భుతచర్యుఁడాతనిగణిం-పన్వచ్చునేయేరికిన్॥ ౫౬॥

సీ. ఏరాజుసంతత-మింపుపుట్టఁగనిష్క,
ళంకుఁడైచక్రపా-లనమొనర్చె।
నేభోగియసహాయుఁ-డైభుజాగ్రంబున,
భరియించెధారుణీ-భారమెల్ల।
నేఘనుండనుదినం-బీప్సితార్థంబులఁ,
జంచలుఁడైద్విజ-సమితికిచ్చె।
నేసార్వభౌముఁడ-హీనదానోదకం,
బులనింపెసకలది-గ్వలయములను।

గీ. ఏజగద్బంధుఁడగణిత-తేజమునను।
సద్గుణంబులఁబాలించి-సకలకువల।
యప్రమోదమొసంగెసు-రాధినాథ।
విభవుఁడైనదిలీపభూ-విభుఁడెకాక॥ ౫౭॥

శా. లోకాలోకమతిక్రమించితెరవా-లోకించుభీతారిగో।
త్రాకాంతాళులకంధకారజనిత-త్రాసంబణంగించెన।
స్తోకాలోకనిజప్రతాపతపనాం-శుశ్రేణిచేనంచునా।
కౌకస్సంఘములెన్నభాసిలెదిలీ-పోర్వీశుఁడత్యున్నతిన్॥ ౫౮॥

సీ. తనభుజార్గళమద్రి-దంష్ట్రికచ్ఛపనాగ,
నాగంబులకుఁబురో-భాగిగాఁగఁ।
దనశాసనంబుస-ప్తద్వీపసంచర,
జ్జనసంతతికివతం-సంబుగాఁగఁ।
దనతనూసౌందర్య-మనిమిషస్త్రీలోచ,
నంబులకాసేచ-నకముగాఁగఁ।
దనవితరణముచిం-తామణిసురధేను,
కల్పకంబులకక్షి-గతముగాఁగఁ।

ఆ. దనకరాగ్రరాజి-తస్ఫురచ్ఛాయాసి,
ఫుత్రిభీకరారి-గాత్రజీవ।
పటలములకుఁదావి-భాగపత్రికగాఁగఁ।
దనరునిలదిలీప-మనుజవిభుఁడు॥ ౭౯॥

సీ. బొంకనేరనివానిఁ-బోషించుటయెకాని,
బహుభాషియైనఁగో-పంబులేదు।
శరణుఁజొచ్చినవానిఁ-గరుణించుటయెకాని,
పగతుఁడైననుగొంచె-పరచలేదు।
దురితాత్ముఁడగువాని-దూషించుటయెకాని,
నిగమాంతియైనమ-న్నింపలేదు।
తప్పుజేసినవాని-దండించుటేకాని,
విహితుఁడైననుజేర-విడువలేదు।

గీ. తరమెవినుతింపదశదిశా-స్థగితకీర్తి।
చారుతరసాంద్రచంద్రికా-సముదితార్థి।
జనచకోరకలాపభా-స్కరకులప్ర।
దీపభాస్వత్ప్రతాపది-లీపమహిని॥ ౮౦॥

సీ. విబుధసమూహసే-వితుఁడుమహాబలా,
న్వితుఁడువిద్యాధర-వినుతయశుఁడు।
ఖండితారాతిబ-లుండుసుధర్మైక,
నిరతుండుసహజవ-ర్ణితగుణుండు।
గురుభక్తుఁడాదిత్య-కులదీపకుఁడుసదా,
దానప్రవర్తన-తత్పరుండు।
దివ్యాంబకసహస్ర-దీపితుండధ్వర,
శతనుతుఁడరిపుభృ-చ్ఛాసనుండు।

గీ. రాజరాజకిరీటవి-రాజమాన।
రత్ననీరాజితాంఘ్రినీ-రజుఁడటంచు।
జనులువినుతించెదరుదిలీ-పునిమహేంద్ర।
సన్నిభుఁడుగాఁజెపొగడఁద-జ్జనవిభుండు॥ ౮౧॥

సీ. పృథులసదున్నత-పృథ్వీభరణశక్తి,
పురుకుత్సునిమహావి-భుత్వగరిమ।
నలునితనూసము-జ్జ్వలవిలాసముహరి,
శ్చంద్రునిసత్యవా-క్చతురిమంబు।
కార్తవీర్యునిపరా-క్రమసముత్సేకంబు,
శిబివదాన్యత్వవి-శేషమహిమ।
సగరునిధర్మాను-సరణవర్తనముమాం,
ధాతృనిప్రబలభా-గ్యాతిశయము।

గీ. దుందుమారునిదుస్సహా-దోఃపటుత్వ।
మంబరీషునిసద్వ్రతా-డంబరంబు।
దనరనీతనియందని-జనులుపొగడ।
నెగడెమిగులదిలీపావ-నీవరుండు॥ ౮౨॥

మ. అవనీమండలమాదిలీపనృపసిం-హంబంబరీషున్నృగున్।
యువనాశ్వన్భరతున్భగీరథువిదే-హుంగార్తవీర్యంబురూ।
రవుమాంధాతృనలుంగకుత్సనహుషున్-రామున్హరిశ్చంద్రునిన్
ధ్రువురంతిన్సగరున్సహోత్రఁబురుకు-త్సుంబోలిపాలింపఁగన్॥

క. కకుబంతంబులనారా।
జకుమారునివైరినృపుల-స్వాంతంబులఁబో।
దుకొనినఘనగర్వమనా।
మకమైచెదఁగనుశరత్స-మయమునపుడలరెన్॥ ౮౪॥

శా. జీవంజీవపురాకృతోజ్వలతపః-శ్రేణీకమానీతతా।
రావర్గోజ్జ్వలమవ్యయైందవరుచి-వ్రాతంబుశుభ్రీకృతాం।
భోవాహంబునిరస్తకర్దమముసం-ఫుల్లారవిందోత్పల।
శ్రీవాసంబుశరత్సమాగమమునం-జిల్లెన్మహీమండలిన్॥ ౯౫॥

క. శరదాగమమెఱిఁగింపఁగ।
నరుదెంచుమరాళములకు-నబ్దేవతలా।
దరముననిడుపీఠములనఁ।
బరఁగెసరోవరములందుఁ-బంకరుహంబుల్॥ ౯౬॥

సీ. రాజహంసలకును-రాజహంసలకును,
ధారాధరావరో-ధంబణంగె।
సన్మార్గసీమల-సన్మార్గసీమల,
నత్యంతనైర్మల్య-మధిగమించె।
శరకలాపములందు-శరకలాపములందు,
గణనమీఱినరుచుల్-గానవయ్యె।
భూదేవమణులకు-భూదేవమణులకు,
సాంద్రమహాహవో-త్సవముఁబుట్టె।

గీ. ధరణిఁగాంతారములునుగాం-తారములును।
సరసభావంబుఁగాంచిప్ర-శస్తికెక్కెఁ।
గోవిదారప్రసూనప్ర-భావిభాస।
ఘనమైనశరత్కాల-మహిమఁదోప॥ ౯౭॥

మ. జలదంబుల్ధవళప్రభందనరెఁగా-శశ్రేణిపూచెన్ధరా।
తలమందాఱెనుపంకమాకసమునం-దారాసమూహంబులు।
జ్జ్వలశోభాతిశయంబునందనరెస-స్యంబుల్సవించెన్విని।
ర్మలనీరంబులతోనదీనదములున్-రాజిల్లెనానత్తఱిన్॥ ౯౮॥

చ. చెలఁగిబిసాళిఁజెంచువులఁ-జించిభుజించివినిర్మలామృతం।
బులుపోలుపొందఁద్రావిపరి-పూర్ణముదంబుననంచలాపగా।
పులినతలంబులన్రజత-భూధరపాదములంజెలంగుసి।
ద్ధులవలెహృద్యతామయవి-హారములైతనరారెనత్తఱిన్॥ ౯౯॥

సీ. శరదబ్జముఖిపేర్మిఁ-జతురతనలదిన,
ఘనసారసహితచం-దనమనంగఁ।
బ్రావృడ్వియోగతా-పంబుచేమెయినుద్భ,
వంబైనప్రబలపై-వర్ణ్యమనఁగ।
నిర్మలామృతదాన-నిపుణత్వముననాఁగ,
తంబైనయజహద్య-శంబనంగఁ।
జాతకంబులఁబోవఁ-జాలకనీరస,
త్వమునఁబూనినవెల్లఁ-దనమనంగ।

గీ. భావికలహంబులరయనం-బరమునందుఁ।
గార్తితోనున్ననారదుఁ-గొలచియతని।
వలనఁగైకొన్నశుద్ధస-త్వంబనంగఁ।
దనరెధావళ్యమభ్రవి-తానమునను॥ ౧౦౦॥

క. ఘనునివిడనాడివడిమే।
దినిపైవిహరించుమెఱుఁగుఁ-దీగెలునామో।
హనరూపంబులతోడనుఁ।
గనుపట్టిరిశాలిపాలి-కలుచూపులకున్॥ ౧౦౧॥

గీ. పథికసముదయమతనుతా-పమునుఁజెంది।
చేరవచ్చినలోనికిఁ-జేరనిచ్చి।
వారిఁగేళులఁదేల్చిశై-వలినులలరె।
దారకాంతలగతిశర-ద్వాసరముల॥ ౧౦౨॥

గీ. జలజబాంధవకిరణప్ర-సారమునను।
బుడమిగతపంకయై మోద-మునఁ జెలంగె।
నతనుశరజాలనిర్మగ్న-లైనసతుల।
కినకరస్పర్శనం బెన్న-హితముగాదె॥ ౧౦౩॥

మ. హరినిద్రారతిమానెనం చుశరద-బ్జాక్షీశిరోరత్నము।
ర్వరకున్రాజమరాళయానమునఁ జే-రన్వచ్చి కీరోక్తిచే।
నెఱిగింపన్ఘనవేదనారహితయై-యింపొందెభూదేవిసుం।
దరులామోదముఁ జెందరేదయితుల-న్యాసక్తివర్జించిరన్॥ ౧౦౪॥

మ. ఘనకుంభంబులతోఁ బయోధిజలమా-త్మాంత్యంబునం దెచ్చిగో।
బ్బనఁ ప్రావృట్టటిదుజ్వలాంగివసుధాం-భోజాక్షికుద్యద్రజ।
స్తనుమాలిన్యమణంచిపోవఁదడిరో-త్తుంగాశరత్కాంతదే।
చ్చినచాకింటిమణంగులోయనఁగ రా-జిల్లెన్వళక్షాభ్రముల్ ౧౦౫॥

శా. నాళీకోత్పలవిభ్రమద్భ్రమరికా-నాదంబు క్రౌంచాఖ్యకు।
త్కీలాభ్యాగతరాజహంసమిథున-క్రేంకారముంగీరవా।
గ్జాలంబుల్ నలుదిక్కులం జెలఁగఁగా-సర్వంబునున్ లోఁగొనెన్।
శాలిప్రాంతచరత్సరోజనయనా-సల్లాపచాతుర్యముల్॥ ౧౦౬॥

క. చెన్నలరెదినములభ్ర।
చ్ఛన్నంబులు గాకనపుడు-శౌరిసదయుఁడై।
కన్నులుఁ దెరచికనుంగొన।
సన్నగిలెవెదుర్దినప్ర-సక్తభయంబుల్॥ ౧౦౭॥

సీ. మధుకరాతిథులకు-మకరందమొసఁగంగఁ,
బద్మినులెత్తిన-పాణులనఁగ।
జాగరూకుండైన-శౌరికిఁ బ్రేమన,
బ్బేనతలిడినదీ-పికలనంగ।

విమలాంబుబింబిత-విష్ణుపదంబును,
సేవింపవచ్చిన-సిద్ధులనఁగ।
నీరసత్వమునమం-దీకృతాకృతినప్పు,
లడఁగవచ్చినబలా-హకములనఁగ।

గీ. శారదాగమవేళఁ గా-సారసీమ।
లందుఁదనరారెఫుల్లార-విందతతులు।
రక్తకైరవకలికలు-రాజహంస।
లసితశైవాలవల్లికా-విసరములను॥ ౧౦౮॥

చ. అమలినమైప్రదగ్నితది-గంబరమైశరజన్మధామమై।
ప్రముదితహంసమైవిశద-రస్మితంబయిసర్వమంగళా।
స్నమదభిరామమైబుధగ-ణస్తుతమైశుకసేవ్యమైశర।
త్సమయమురాజిలెన్రజిత-శైలవరంబుతెరంగుఁదోఁపఁగన్॥

ఉ. అంబుధివారిఁగొంచెముగ-నాచమనంబొనరించిమింటఁగ।
ర్వంబలరంగగర్జిలిని-రంతరముర్వివిషంబుఁ జిల్కమే।
ఘంబులువెల్వెలంబడఁగఁ-గంధినశేషజలంబుఁ గ్రోలిలో।
కంబులుమెచ్చభాసిలున-గస్త్యుఁడుదానుదయించెనత్తఱిన్॥

సీ. చాతకంబులకతి-క్షామప్రదర్శక,
మంబుజాతములకు-నయకరంబు।
జలదసంఘమునకు-చ్చాటనమంత్రంబు,
పురుషోత్తమునికిఁ బ్ర-బోధకంబు।
కీరంబులకుఁ బురా-కృతపుణ్యఫలరూప,
ముత్పలంబులకు భా-గ్యోదయంబు।
రాయంచలకువిచా-రగ్రంథిదళనంబు,
బర్హిణంబులకు వా-గ్బంధకంబు।

గీ. బుతువతంసంబుచంద్రికా-వితచకోర।
గణముకుంభోద్భవోదయ-కారణంబు।
కాశధవళితమపగత-కలుషసలిల।
భాసురముభాసిలెనుశర-ద్వాసరంబు॥ ౧౧౧॥

చ. లలితసరస్సభాంతరము-లన్ సరసాళులుచేరికొల్వఁగా।
జలరుహచారుపీఠముల-సంతసమొప్పఁగనున్న రాజహం।
సలకుఁబటప్రకల్పితవి-శాలవితానములైచెలంగెను।
జ్వలరుచితోడనత్తరిని-శారదనీరదముల్ నభంబునన్॥ ౧౧౨॥

సీ. పరివృతహంసమై-బ్రహ్మంబుగతిఁబంక,
హీనమైయోగీంద్రు-హృదయమట్లు।
విషధరభయదమై-వినతాత్మజునిరీతి,
శారదోపేతమై-సత్యమట్లు।
సన్మార్గలలితమై-స్వర్గంబుగతివిమ,
లామృతభరితమై-యబ్ధికరణిఁ।
గాశభాసురమైయె-హీశలోకముపోలెఁ,
గమలాభిరామమై-కైటభారి।

గీ. పగిదిఁగువలయహృద్యమై-పాండురాంశు।
మండలముచందమునవృష-మహితమగుచు।
నందనవనంబురీతిఁజె-న్నొందెనపుడు।
భాసురంబైనయాశర-ద్వాసరంబు॥ ౧౧౩॥

చ. వితతమరందతైలరస-వృద్ధములైపతదుత్పతన్మధు।
వ్రతసముదగ్రధూమపరి-వారములైరుచిరంబులైకుము।
ద్వతులుజలాధిదేవతకు-దంచితవృత్తినొసంగుదీపికా।
తతులనరక్తకైరవవి-తానములొప్పెసరోవరంబులన్॥ ౧౧౪॥

చ. చికురములంబుదమ్ములను-సేముషినాఁగునెమళ్ళఁగాంచిత।
ప్పకనిడుహస్తతాళములఁ-బాంధులుపోల్తురుభ్రాంతిఁగీరవా।
రకములటంచుఁదోలుదురె-క్రమ్మరఁజిల్కలశాలిపాలికా।
లికుచకుచల్ కుచద్వితయ-లిప్తససాంకవగంధసారలై॥ ౧౧౫॥

క. తెల్లముగనాడుఁగ్రమ్మర।
హల్లకయుతశాలిపాలి-కాబ్జముఖీధ।
మ్మిల్లములఁగనిశిఖులువి।
ద్యుల్లతికాంచితఘనాఘ-నోద్యద్భ్రాంతిన్॥ ౧౧౬॥

మ. జలముగ్భ్రామికలోయనన్మగుడహం-సల్జూచిభీతిల్లఁగా।
విలసద్బృంహితగర్జితంబులసదా-విర్భూతదానాంబుధా।
రలదంతచ్ఛవిచారుచంచలలనిం-ద్రప్రస్తరచ్ఛాయలం।
జెలఁగెన్ మత్తమతంగజంబులుసము-త్సేకంబుతోనత్తఱిన్॥

ఉ. ఆసమయంబునందువసు-ధాధిపశేఖరుఁడొక్కనాఁడుకై।
లాససమున్నతంబయిచె-లంగువిధూపలసౌధమందును।
ల్లాసముతోఁడనాప్తులుకె-లంకులనుండమణీమయోరుసిం।
హాసనమందమందవిభ-వాతిశయంబునసన్నివిష్టుఁడై॥ ౧౧౭॥

ఉ. ప్రీతిజయేందిరంగుణగ-రిష్ఠుఁడవౌచునుసాంపరాయసం।
కేతమునందుఁగైకొనిసు-ఖింపఁగరమ్మనిపిల్వవచ్చుత।
ద్దూతికరీతిఁదెల్లముగ-దోఁచినశారదవేళఁగాంచిశౌ।
ర్యాతిశయంబుపెంపునన్నృ-పాగ్రణిమంత్రులఁజూచివేఁడుకన్॥

మ. సమదస్ఫూర్తినరాతిభూపతులపై-సైన్యంబుతోసేగఁగా।
సమయంబయ్యెదిగంతరంబులజయ-స్తంభంబులాచంద్రతా।
రముగానిల్పవలెంబ్రయాణమయిరా-రమ్మంచుఁగన్నాకులన్।
సముదగ్రంబుగఁబిల్వఁబంపుడనియా-జ్ఞాపించిచిత్తంబునన్॥

చ. తలఁచెనరుంధతీధవును-దారచరిత్రుఁబవిత్రవర్తనుం।
గులగురుసూనిపుంగవున-సంతతతేజుగుణాధికుందపో।
బలపరివేష్టితుంబరమ-పావనమూర్తివసిష్ఠసంయమిం।
జెలువగుజైత్రయాత్రకువి-శేషముహూర్తమునిర్ణయింపఁగన్॥

ఉ. సకలకళాకలాపములు-చారుకలాపములైచెలంగఁగాఁ।
బ్రకటతపోబలంబుచతు-రంగబలంబయికాఁగఁగామహః।
ప్రకరమఖండవైభవవి-భాసురలక్షణమైవెలుంగఁగా।
నికటమునందునిల్చెనుము-నిప్రవరుండుతలంచునంతటన్॥ ౧౨౨

చ. ఘనుఁడువసిష్ఠసంయమిశి-ఖామణిమోదముతోఁడనీగతిం।
దననికటంబునన్నిలచి-నంగనిలేచిభయంబుభక్తియున్।
మనమునఁదొట్రిలంగనృప-మౌళినమస్కృతిఁజేసికాంచనా।
సనమునసుంచియర్ఘ్యమిడి-చాలసపర్యలొనర్చినెమ్మితోన్॥

గీ. తదనుమతమునధారుణీ-ధవుఁడుతనదు।
హేమసింహాసనాసీనుఁ-డైమునిప్ర।
వరునిఁగనుఁగొనివినయపూ-ర్వకముగాఁగఁ।
బలికెనిట్లనిగంభీర-భాషణముల॥ ౧౨౪॥

ఆ. భద్రమెమీకుంబ్రజలకు।
భద్రమెభవదాశ్రమమునఁ-బ్రత్యహముఁదపో।
ముద్రాముద్రితులైనిరు।
పద్రవముననున్నవారె-పరమమునీంద్రుల్॥ ౧౨౫॥

సీ. మీరున్నపర్ణకు-టీరవాటికలలో,
పలనుబుట్టదుగదా-జ్వలనభయము।
జీవనోపాధియౌ-నీవారసస్యంబు,
మేసిపోవదుగదా-మృగచయంబు।

భవదాశ్రమోపాంత-పాదపశ్రేణికి,
రాదుగదామరు-దాదిబాధ।
స్నానాదులకుయోగ్య-మైనమీకోలఁకుల,
కడకుఁజేరవుగదా-గహనకరులు।

గీ. కుశసమిత్పుష్పఫలముల-కునునిరంత।
రంబుద్రిమ్మరుమునికుమా-రప్రతతినిఁ।
జేరరావుగదావ్యాఘ్ర-సింహవృశ్చి।
కాజగరపన్నగాదులు-యతివరేణ్య॥ ౧౨౬॥

మ. భవదీయాశ్రమమందునెప్డుమునులభ్యస్తాగమాంతార్థగా।
రవులైయుండిమఖాళిసేయఁగహవి-ర్భాగార్థమింద్రాదిదే।
వవితానంబరుదెంచిమీపనుపున-స్వర్గంబునేదుష్టదా।
నవవీరార్థముయుష్మదుజ్వలతపో-నాశంబుగాకుండఁగన్॥ ౧౨౭

చ. ఘటములనీరుమోచిముని-కన్యకలాశ్రమమందునున్నస।
ద్విటపిలతావితానమును-వేమరుఁబ్రోదియొనర్చుచున్సము।
త్కటమునఁబెంతురేపెరిగి-తద్ద్రుమవల్లులుసంతతంబుసం।
ఘటనముసేయునేమునిశి-ఖామణివారలకీప్సితార్థముల్॥ ౧౨౮॥

చ. మునులుముదంబుతోఁజొరక-మున్నెసరోంబువులన్
మరాళము।
ల్గొనవుగదాతపోనిధులు-గోయకమున్నెయళుల్సుమంబులం।
గనవుగదాబుభుక్షులైరపిఁ-గాంచిభుజింపకమున్నెకీరము।
ల్దినవుగదాఫలంబులుయ-తిప్రవరాభవదాశ్రమంబునన్॥ ౧౨౯॥

శా. ద్వైతాద్వైతములన్నితాంతనిగమాం-తప్రోక్తమార్గజ్ఞతా।
ఖ్యాతిన్భాసిలుశారికాశుకముల-న్యోన్యంబులంగూడిలో।
కాతీతోక్తులుపూర్వపక్షమునుసి-ద్ధాంతంబునభ్యాగత।
వ్రాతంబుల్వెరఁగొందఁజేయునెభవ-ద్వాసస్థలిన్సంయమీ॥

శా. ఆఖేటార్థము దంతివాజిముఖసై-న్యశ్రేణితో వచ్చి గో।
త్రాఖండంబుననున్న క్షుద్రనృపతు-ల్దర్పంబునం దావకీ।
నాఖండాశ్రమమందు సంతతతపో-వ్యావృత్తిచే నున్న భూ।
లేఖశ్రేణుల రాపుసేయరుగదా-లేశంబునన్ సంయమీ॥ ౧౩౧॥

కరులు సింగముల చెం-గటను వర్తించునే,
తిరుగునే పులులతో-ధేనుతతులు।
కాకులలోఁ గల-కంఠంబులుండునే,
నిలుచునే శిఖులలో-పలను ఫణులు।
విహరించునే లేళ్ళు-వృకములతోడ మే,
కలు సంచరించునే-కపులలోన।
మెలఁగునే జవ్వాది-మెకములలోఁ జిల్క,
లాడునే శ్వములను-గూడి కిటులుఁ।

గీ. హృదయముల జాతివైరంబు-లూదవకుండ।
నైకకంఠ్యంబున నుభవ-దాశ్రమమున।
మను సెమిగిలిన వనజంతు-మండలములు।
సంయమీశ్వరజనములా-శ్చర్యమంద॥ ౧౩౨॥

మ. అనిధాత్రీధవశేఖరుండు మృదువా-గ్వ్యాపారమే పారఁబ।
ల్కెనఁ దానిట్లనె మూని నీవు ధరఁ బా-లింపన్ సమస్తావనీ।
జను లెల్లన్ నిరుపద్రవోన్నతసుఖో-త్సాహంబుతో నున్నవా।
రనఘా వేరె వచింప నేటికి మదీ-యక్షేమలాభంబులన్॥ ౧౩౩॥

క. నరవర ననుఁ దలఁచిన పని।
ధర దివ్యజ్ఞానసంప-దం దెలసెను నీ।
వరులం గెలువఁ బ్రయాణం।
బరుగఁ దలఁచి సన్మహార్థ-మడుగుటకనుచున్॥ ౧౩౪॥

సీ. ఏకవింశతిదోష-హీనస్వరూపంబు,
నపహృతస్వల్పదో-షాంకురంబు।
కవికళానిధిసుతా-క్రాంతచతుర్థంబు,
శుభగ్రహాంశసహితమే-షూరణంబు।
షష్ఠపదస్థిత-క్ష్మాజార్కితనయంబు,
విక్రమసహితార-విందహితము।
దివిజేంద్రగురుసమ-ధిష్ఠితలగ్నంబు,
చంద్రతారాబల-సలలితంబు।

గీ. నిఖిలకార్తాంతికస్తవ-నీయమైన।
ఘనముహూర్తంబు నీభాగ్య-గౌరవమునఁ।
గలిగె రేపటిరేయి భూ-కాంతతిలక।
జైత్రయాత్రయొనర్పు త-త్సమయమునను॥ ౧౩౫॥

ఉ. మంచిది సింహలగ్నమను-మానము మానున్న పాలయెల్లి రే।
యంచితవృత్తి రోహిణిఘ-నాయనమధ్యమమందు మించివ।
ర్తించుత దింజనంగవలె-దిగ్విజయంబుఁ బ్రతాపమొప్పఁగా।
వించికరంబులం గొనిభు-విన్నుతికెక్కఁ దవశ్రమంబునన్॥ ౧౩౬

వ. అనిపల్కి యమ్మహీధవు మంగళపరంపరాభివృద్ధిగా నాశీర్వదించి వసిష్ఠుండంతర్హితుండయ్యె నాసమయంబున నెల్లి ప్రయాణం బని భటులకు మనవీఁటఁ జాటంబనుపుఁడనుచు మంత్రులకాజ్ఞాపించి యభ్యంతరంబునకరిగి సమయకృత్యంబులం బ్రవర్తించి హంసతూలికా తల్పంబున ననల్పసుఖ సుప్తిం జెందె నయ్యవసరంబున. ౧౩౭॥

ఉ. రాజులనంత మీఁదరణ-రంగములో భుజవిక్రమంబునం।
తేజమణంపఁ బూనె జగ-తీధవుఁడైన దిలీపుఁడాతఁడు।

వ్యాజతనింకనిద్రిఁదెలి-యంగలఁడంచుఁదొలంగెనోయనన్।
రాజపుడేగెఁబశ్చిమధ-రాధరసీమకునిర్గతాంశుఁడై॥ ౧౩౮॥

చ. రవియనురాముఁడంపసుక-రంబుగఁదత్సమయాంజనేయుఁడు।
త్సవముననేగుదెంచిహిమ-ధామనిశాటహృతావలేపగా।
రవయుగుపద్మినీజనక-రాజకుమారికకింపుపుట్టబాం।
ధవమునఁజూపుమద్రికయ-నందగవేగురుచుక్కతూర్పునన్॥

చ. రవిచనుదెంచినంతనదు-రశ్మలణంగునటంచుఁబశ్చిమా।
ర్ణవమునకీశుఁడేగగగ-నంబుననుండఁగనోడిభీతితో।
నవనికిడిగ్గెమానవగృ-హంబులడాగినతారలోయనన్।
ధవళిములైనిశాంతమునఁ-దప్పకనొప్పెనిశాంతదీపముల్॥ ౧౪౦॥

మ. తరిజాలారితమోంబుపూరితసము-ద్యత్ప్రక్రియాశ్రీచీమహీ।
ధరతీరాంచదజాండశైవలినిలోఁ-దారార్షుషవాశ్రితముల్।
దియగంగన్గొనిపాశ్రిక్తటంబునసము-త్సేకంబుతోనుండిముం।
దరదావైచినరక్తజాలమనసం-ధ్యాకాంతిపాశ్రిచిందగన్ ౧౪౧॥

లయగ్రాహి.—కమ్మవిలుకానిసమ-రమ్మునరథాంగవిహ-
గమ్ములువిశాలపులి-నమ్ములనుసమ్మో।
దమ్మునను దేలెమధు-పమ్ములుసరోజనిచ-
యమ్ములమరందముల-సమ్మతినిగ్రోలెన్।
నెమ్మినిశకుంతనివ-హమ్మునుగులాయసద-
నమ్మునుబాసిగగ-నమ్మునవేడ్కం।
ద్రిమ్మరుచుమోసెసర-సమ్ముగఁబటీరవిపి-
నమ్ములఁజరించుపవ-నమ్ములరుదెంచెన్॥ ౧౪౨॥

చ. వెలవెలఁబారెఁగల్వలర-విందములించుకత్రోవఁజూపలో।
పలమునుజిక్కియున్నమధు-పప్రకరమ్ములకంతకంతకుం।

దెలివిఁజెలంగెఁదారకల-దృశ్యతలయ్యెదినేశుఁడింకరాఁ।
గలఁడనిచీకువాల్మొరయుఁకైవడిఁబుంజులుగూసెనయ్యెడన్॥

గ. చలువలువేడ్కమీఱవెదఁ-జల్లుచువేఁకువమందచందనా।
చలపవమానముల్సరభ-సంబుగసోరనగళ్ళవీవఁగాఁ।
బాలయలుకల్త్యజించివిరి-బోణులునెమ్మదిఁదల్లడిల్లనా।
ఘులభుజవల్లులంబ్రియము-తోడనుగాఁగిటఁజేర్చిరయ్యెడన్॥

చ. కువలయపీడసేయఁగను-గొంకకచల్లనిరాజరశ్మలం।
దివిరిహరింపఁబంకజత-తింబ్రమదంబునఁదెల్పఁగోరితా।
నవిరళదీప్తఁజండకరుఁ-డల్లనవచ్చుసటంచుభీతితో।
నవలికిఁబోయెనోయనఁగ-నప్పడదృశ్యములయ్యెఁదారకల్॥

శా. కాలజ్ఞస్వనమంతకంతకునుది-గ్భాగంబులంగ్రమ్మఁగా।
నాలోలోఁగొనెనారదానియుపబా-హాబంధనిర్ముక్తము।
గ్ధాళీకంకణనిక్వణాంచితకరా-బ్జాకర్షితపోశ్రిల్లస।
త్కేళీగేహగరుత్కవాటజనిత-క్రీంకారముక్కమ్మడిన్॥ ౧౪౬

ఉ. చెంగలువల్ముణుంగసర-సీరుహముల్విరియంగజారత।
న్వంగులుభీతిలంగగుహ-లందుఁదమిస్రసమణంగఁదారకల్।
నింగిదొలంగజక్కవల-నిండ్వరతింగవలైచెలంగనా।
శాంగణముల్వెలుంగనలి-నాప్తుఁడుచూడఁగనొప్పెఁదూర్పునన్

క. అంతకుమునువందిజనా।
త్యంతసుధామధురవాగ్వి-తానమువలనన్।
స్వాతంబలరథరిత్రి।
కాంతలలామంబుమేలు-కాంచిముదమునన్॥ ౧౪౮॥

గీ. కాల్యకరణీయములుశాస్త్ర-గతినిఁదీర్చి।
ధారుణీసురులకుబహు-ధనములొసఁగి।

రాజయోగ్యంబులైనట్టి-రత్నఖచిత।
భూషణంబులు దాల్చి-బుధులు వొగడ॥ ౧౪౯॥

సీ. రమణీయతనులిప్త-రక్తచందనచర్చ,
సంజకెంజాయతో-సరసమాడ।
మస్తకవిన్యస్త-మాణిక్యమకుటంబు,
భానుబింబంబుతోఁ-బంతగింపఁ।
పైవల్లెవాటుగాఁ-బరఁగుబంగరుసాలు,
బాలాతపస్ఫూర్తిఁ-బరిహసింపఁ।
గర్ణాంతవిశ్రాంత-కమనీయనేత్రముల్,
వికచాంబుజములతో-వియ్యమంద।

గీ. ధారుణీపతిసముపాగ-తప్రభాత।
చారుసారూప్యసౌభాగ్య-సరణిఁదనరి।
బంధుజననేత్రములకుసా-ఫల్యమబ్బ।
ముదముతో వచ్చె నాస్థాన-సదనమునకు॥ ౧౫౦॥

చ. కవులొకచోట నొక్క-యెడ గాయకులాశ్రితులొక్క-వైపు బాం।
ధవులొకచాయఁ బండితవి-తానములొక్క-దెసం బ్రధానపుం।
గవులొకవంక సద్భటని-కాయము వేఱొకచక్కి నుండిగా।
రవమునఁ గొల్వ నప్పుడతి-రంబుగ గద్దియనుండి వేడుకన్॥ ౧౫౧॥

సీ. వందిజనస్తుతి-వ్యాహారములును ప్రా,
సంగికుల్ సేయుప్ర-సంగములును।
సచివశేఖరులవా-క్చాతుర్యములను బ్రా,
బంధికుల్ జదువుప్ర-బంధములను।
సాటిబాంధవులాడు-సల్లాపములను బౌ,
రాణికుల్ సెప్పుపు-రాణకథల।

గాయకగళసము-ద్గతగానరసములఁ,
బరిహాసకులవక్రి-భాషణముల।

గీ. వేదవేదాంతవిద్యావి-నోదములను।
మోదమును జెందిఝల్లరీ-నాదవిదిత।
భోజనావసరుండయి-భూవిభుండు।
మరలనభ్యంతరంబున-కరిగినపుడు॥ ౧౫౨॥

క. నవపల్లవములకన్నను।
వివరింపఁగ మృదువులగుచు-విలసిల్లుమహీ।
ధవునిచరణాంబుజంబులఁ।
బవడపుజిగిపావలొక్క-బాలిక దొడఁగెన్॥ ౧౫౩॥

ఉ. అంతట నొక్క-కాంత దర-హాసము మోమున నంకురింపఁగా।
దంతరుచుల్ వెలింబడఁ బ-దంపడిముత్తెపునత్తు మోవిపై।
గంతులిడంగఁ బయ్యెదఁ-దగన్ సవరింపుచు విన్నవించె భూ।
కాంతునకయ్యెవేళ జల-కంబునకంచుఁగలస్వనంబునన్॥ ౧౫౪॥

చ. మురువుగ వేత్రముల్ గొనుచు-ముందరఁ గొందఱు సుందరుల్ బరా
బరులొనరింపఁగా నుభయ-పార్శ్వములందును పూగశాఖదో।
త్కరములనీడ నేగ నొక-తన్వి కరాంబురుహంబు వేడ్కతోఁ।
గరమునఁ బూని భూవరశి-ఖామణి మజ్జనశాలలోనికిన్॥ ౧౫౫॥

క. చనిగారుత్మతపీఠ।
మ్మున నుండఁగఁ బసిఁడిపళ్లె-మున నొకవనజా।
నన మకుటప్రముఖాఖిల।
ఘనభూషణములు సడల్చి-గ్రక్కున నిడియెన్॥ ౧౫౬॥

మ. కరముల్ మిక్కిలి జేవురింపఁ గుచముల్-కంపింప ఘర్మాంబుసీ।
కరముల్ మైనుదయింపఁ గంకణఝుణ-త్కారంబు రాణింపనె।

త్తరులోలిం బ్రభవింపనూర్పులతిసాం-ద్రస్ఫూర్తి రెట్టింపఁగా।
నరనాథాగ్రణికంటఁబైలమొక కాం-తారత్నముత్కంఠచేన్॥

చ. కనకఘటంబుతోడనొక-కాంతనతామ్రసాభిషేకమొ।
య్యనన్నపమాళిమాళినిహా-యల్దగఁజేయఁగనొక్క-పద్మలో।
చనతనచేతులంజికుర-జాలమువిప్పివిదల్చికూర్చెనే।
ర్పునమునిగోళ్ళనూనెపస-బోవఁగదువ్వెవినమ్రమహస్తయై॥ ౧౫౮॥

చ. కొమరుగఁగొందఱంగనలు-గుంపులుగూడికవోష్ణవారికుం।
భములొసఁగంగనొక్క-నవపల్లవపాణికరంబులెత్తిక।
క్షపులచుమల్ బయల్పడఁగ-జారుకుచంబులునిక్కఁజెల్వమై।
సమరనెరుల్ విడజ్జలక-మార్చె నృపాలునకింపునింపుచున్॥ ౧౫౯

సీ. తడియొత్తెనొక చెల్వ-ధవళాంశుకంబున,
నొక కాంతకరములఁ-జికురమార్చెఁ।
గట్టంగనొక లేమ-పట్టుపుట్టములిచ్చెఁ,
గట్టబొందునవొక్క-కలికికొప్పు।
నిల్వుటద్దముదెచ్చి-నిల్పెనొక్కలతాంగి,
తిలకమొక్క వెలంది-దిద్దెనుదుట।
మంచిచందనమొక్క-మగువమేననలందె,
వీవెననొక నీల-వేణివిసరెఁ।

గీ. జల్లెఁబన్నీరుప్రైనొక-చంద్రవదన।
తొడవెఁదొడవులుమైనొక-తోయజాక్షి।
కూర్చెనొక చెలిగళమునఁ-గుసుమదామ।
మొకపయోజాస్య పాదుక-లుంచెనెదుట॥ ౧౬౦॥

ఆ. ఈవిధంబున న్న-హీనవరుండంగనా।
జనకృతోపచార-సహితుఁడైన।

తారకాకృతోప-చారభాసురుఁడైన।
చందమామతోటి-సాటిగాంచె॥ ౧౬౧॥

క. ఆతరువాత మహీతల।
నేతహితవాగ్మితమలర-నిర్మలహృత్కం।
జాతుఁడు భుక్తిగృహమున।
కాతతగతినరిగికల్పి-తాసనుఁడగుచున్॥ ౧౬౨॥

క. ఈచందంబున సమ్మో।
దాచరితాహారుఁడగుచు-నంబువులొకరా।
కాచంద్రవదన బోయఁగ।
రాచూలిచెలంగికృతక-రక్షాళనుఁడై॥ ౧౬౩॥

క. అనిపెద్దనమందిరంబున।
మునుపుభుజించినద్విజోత్త-ములనునిజనికే।
తనములకుదక్షిణలతో।
వెనువెంటనెకప్పురంపు-విడెములొసఁగుచున్॥ ౧౬౪॥

క. అంబురుహమిత్రకులర।
త్నంబైనదిలీపుఁడివ్వి-ధంబునసమ్మో।
దంబునఁదేలుచుచర్విత।
తాంబూలుండైనిజప్ర-ధానానుమతిన్॥ ౧౬౫॥

క. పురవరణజనపదాంతః।
పురరక్షణములకుఁదగిన-పురుషులనుసమా।
దరముననునిలిపిధరణీ।
శ్వరుఁడయ్యెడఁగొంతతడవు-వారుందారున్॥ ౧౬౬॥

గీ. ప్రమదముననుండియాంగిక-ప్రముఖభావి।
జయనిమిత్తంబులకుసము-త్సాహియగుచు।

భేరి వేయించెదిక్కరుల్ - భీతిబెదరఁ।
బృథ్వికంపింపగగనంబు - బీటవార॥ ౧౬౭॥

క. అనవినిమనమున మోద।
మ్మునఁ దేలుచు శౌనకాది - మునివర్యులు సూ।
తునిఁగనుఁగొనియవ్వలికథ।
వినయముదళుకొత్తమాకు - వినుపింపుమనన్॥ ౧౬౮॥

శా. సూతద్యోతమకణ్వకశ్యపఘటీ - సూనాత్మభూజాతభూ।
జాతాచారతటిల్లతావృతవిరా - జన్నీలజీమూతజీ।
మూతాగారవిరించిముఖ్యసురసం - పూజ్యాంఘ్రికంజాతకం।
జాతాప్తాన్వయదుగ్ధవారిధిశర - త్సంపూర్ణజైవాతృకా॥ ౧౬౯॥

క. సాకేతపురవరప్రియ।
లోకస్తుతముదితజనక - లోచనకల్యా।
ణాకరసన్నుతవర్యా।
శ్రీకాంతాంశాభిరామ - సీతారామా॥ ౧౭౦॥

మాలిని. వినుతగుణకలాపా - వీతదైత్యావలేపా।
వనధిభయదకోపా - వర్ధితోద్యత్ప్రతాపా।
ఘనతరచరశాపా - ఖండితాశేషపాపా।
మనునృపకులదీపా - మైథిలీహృద్యరూపా॥ ౧౭౧॥

గద్య — ఇది శ్రీజానకీరమణ చరణార్పిత మనశ్శతపత్ర హారితసగోత్ర పవిత్ర కొటకలపూడి వేంకటరామపుత్రవిద్వద్విధేయ సరస కవితాధేయ వేంకటకృష్ణనామధేయ ప్రణీతంబైన దిలీపచరిత్రంబను మహాప్రబంధంబునందుఁ ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

దిలీపచరిత్రము.

దిలీపచరిత్రము. ద్వితీయాశ్వాసము.

శ్రీరఘుకుమారసరసవి।
చారామేరునగధీర - శశ్వత్సారా।
వీరాధివీరసారా।
చారానీరదశరీర - త్స్మాజాజారా॥ ౧॥

గీ. అవధరింపుము శౌనకా - ద్యఖిలమునుల।
తోడనిట్లనిపలికెసూ - తుండుపద్మ।
జాండమీగతినిండిన - యవనివిభుని।
విజయభేరీనినాదంబు - వినిముదమున॥ ౨॥

ఉ. అంబరసీమరాంకవసు - ధారుణదీప్తులలంకరింపదా।
నాంబుపులుర్వపైబహుళ - మైప్రవహింపరదద్యుతుల్ దిగం।
తంబులఁదెల్పులీనఘన - తంగనిమావతులోలిఁడోలవ।
చ్చెంబురవీథులంగులవి - శేషములేర్పడఁగాముదేభముల్॥ ౩॥

ఉ. ఆకసమందుఁ గేతనప-టాంచలముల్ చలియింపఁ బగ్గముల్।
గైకొని సారథుల్ నొగలఁ-గ్రాలరథుల్ శరచాపపాణులై।
భీకరవృత్తితో నడుమఁ-బెంపువహింపఁ దురంగమంబుల।
స్తోకజవంబునన్ నడలఁ-జూపరథంబులు వచ్చెఁ జెచ్చెరన్॥ ౪॥

చ. గతులు సదాగతిం దెగడఁ-గా ఖురనిర్దళితావనీరజః।
ప్రతతులు వానితండ్రిపయిఁ-బర్వ ఖలీనములూని సాదులు।
న్నతిఁ బయినొప్పఁ గన్గొనుజ-నంబుల కంబకపర్వమై తగం।
జతురత మీఱ నయ్యెడకు-సైంధవముల్ జనుదెంచెఁ బెంపునన్॥ ౫॥

ఉ. ప్రాసగదాపరశ్వథకృ-పాణశిలీముఖపాతకుంతబా।
ణాసనభిండివాలపరి-ఘాంకుశతోమరముద్గరాదిసం।
త్రాసదసాధనంబులుక-రంబులఁ బూనిపదాతులాహవో।
ల్లాసములాననంబులఁ జె-లంగఁగ వచ్చిరి పేర్చియార్చుచున్॥ ౬॥

సీ. కూర్చికట్టినపట్టు-కుచ్చులచాలు సం,
క్రందనకార్ముక-ప్రభలనీన।
డోలాంతరాంతర-కీలితరత్నముల్,
శక్రగోపములతో-సరసమాడ।
ఘాంకవపరివృతా-గ్రచలత్సువర్ణక,
లాపముల్ విద్యుద్వి-లాసమొసఁగ।
జతురవాహకముఖాం-చద్భిమహుంకృతుల్,
గర్జారవంబుల-గతిఁ జెలంగ।

గీ. వెలయుచారుతరాందోళి-కలనుసన్ని।
విష్టులై వాహినీపతి-వృద్ధులు ఘనతే।
దోపజనుదెంచిరా ప్తక-లాపులలర।
విమత రాజమరాళముల్-వెతను దెరల॥

ఉ. ఔదలలందు శోణసిచ-యంబులు గట్టిలతాంతమాలలా।
హ్లాదముతోడఁ జుట్టియొర-లన్ మరలం దెరలించినట్టిబల్।
కైదువులెత్తిపట్టిశమ-కంబున జేసురుబొట్టుబెట్టివ।
స్వాదులువచ్చి రాహవవి-శారదులై పరువడ్డద్రొక్కుచున్॥ ౮॥

మ. నవరత్నాంకితహేమవేత్రములు సం-ధ్యాకాంతులం జిమ్మఁగా।
తవపుష్పాంకితకంచుకంబులుదుయు-క్తద్యోమతం దాల్పఁగా।
ధవళోష్ణీషములద్భుతంబుగను జ్యో-త్స్నల్ గాయ నానాచమూ।
ధవులెన్నం జనుదెంచిరయ్యెడకును-త్సాహంబుతోఁ గంచుకుల్॥

శా. శోణశ్మశ్రుసమావృతాతిభయదా-స్యుల్ కాననోర్వీధర:
క్షోణీసంచరణప్రవీణలసితాం-కల్పాపబాణస్ఫుర।
త్ప్రాణుల్గండకఖడ్గకాసరమదే-భవ్యాఘ్రకంఠీరవ।
శ్రేణీభీకరులేగుదెంచిర మిత-ప్రీతిం గిరాతుల్దగన్॥ ౧౦॥

మ. కరమొప్పారుమణీమయోరువలయ-గ్రైవేయకాద్యుజ్వలా।
భరణశ్రేణులఁ దాల్చి పైఁడియొరలన్-భాసిల్లుకుంతాదిభీ।
కరశాతాయుధముల్ధరించి సుముద-గ్రస్ఫూర్తితో లోనికిం।
కరులేతెంచిరి పల్లవస్ఫురదశో-కక్ష్మారుహాకారులై॥ ౧౧॥

శా. కాలవ్యాళములట్లు మూపులపయిం-గౌక్షేయకంబుల్దగన్।
బాలేందుప్రభనుత్తమాంగములపై-భాస్వత్సితోష్ణీషము।
ల్గ్రాలం జిత్రదుకూలముల్మెయి నివా-ఘ్రిత్వగ్రుచిన్ భాసిలన్।
ఘాలాత్కౌకృతులొప్ప వచ్చిరెలమిం-బాశ్చాత్యులుద్యద్గతిన్॥

చ. తనచతురంగసైన్యసము-దాయము లీగతి నేలయీనిన।
ట్లనుపమరీతి రానరవ-రాగ్రణి కన్నులఁ గాంచి వేడ్కనె।
మ్మనమున నిండి పారఁగ స-మగ్రగతిం జరపించెఁ గ్రమ్మరన్।
వనజభవాండముద్భుతర-వంబున బీటలు వారదుందుభిన్॥ ౧౩॥

శా. ఆ భేరీరవమాత్మగహ్వరముల-న్వ్యాపింపఁ గాఁగాంచెనో।
ర్వీభృన్మందరముఖ్యసర్వశిఖరి-శ్రేణుల్ జనుల్మెచ్చున।
ట్లాభూభర్తసత్ప్రియత్నఘటితా-నంతోజ్జ్వలద్భేరికా।
లాభోత్సాహములం బ్రతిధ్వనులదే-లం జేసెనో కుక్షిడిన్॥ ౧౪॥

శా. పౌరుల్ జానపదుల్ తనూన్నతులవి-భ్రాంతాత్ములై చూడ ఘం।
టారావంబులదిక్కరుల్ బెదరఁగుం-డాశీకరాక్రాంతమై।
తారామార్గము రాజిలన్ మహిమదా-ర్ద్రింబ్రైప్రకాశింపనం।
జారీపట్టపుటేనుగుల్ విభవమొ-ప్పన్ వచ్చెనచ్చోటికిన్॥ ౧౫॥

చ. తరగలపోలెఁ ఫేనసము-దాయములన్ ఖగరాజుపోలెఁబ।
క్కెరలనుపక్షయుగ్మములఁ-గేవలలంఘనసైపుణిన్ మృగో।
త్కరములపోలెఁబాదదళి-తక్షితిధూళులగాడ్పుపోలెసు।
స్థిరముగఁ దెల్పుచున్ జులుమ-తీలవిమావులువచ్చెఁ జెచ్చెరన్॥ ౧౬॥

మ. విలసత్కాంచనకింకిణీరవములా-విర్భూతనేమిధ్వనిం।
గలయన్ వాజిఖురోద్ధతక్షితిపరా-గంబుల్ ధ్వజశ్రేణితో।
జలముక్పద్ధతినంటసారథులయు-త్సాహంబుతో సైంధవం।
బులు రారత్నమయంబులైనయరదం-బుల్ దోచెనత్యున్నతిన్॥

గీ. తనకధిష్ఠింపఁదగినము-తంగజములు।
సైంధవంబులురథములీ-చందమునను।
నికటమునవచ్చినిలచిన-న్పాతిమాళి।
శుభముహూర్తావసరమున-విభవమెసఁగ॥ ౧౭॥

శా. భేరీముఖ్యవిశేషవాద్యరవముల్-పృథ్వీసురాశీర్వచ।
స్స్వారస్యంబులువందిపుంగవులవా-క్చాతుర్యముల్వాజిహే।
షారావంబులిభేంద్రబృంహితములు-త్సాహంబుపుట్టింపఁగాఁ।
ధీరెక్కెన్ నరనాయకుండుచితరీ-తిన్ సైన్యముప్పొంగఁగన్॥

సీ. చటులారిమదతమగ్గి-పటలంబులుదొలంగ,
బుధలోచనోత్పలం-బులు చెలంగ।
భటచకోరములుతా-పమునుబాసికణంగ,
వైరిచక్రములగ-ర్వంబణంగ।
కీర్తిచంద్రికలుది-గ్దేశంబులఁ జెలంగఁ,
బ్రజలుసమ్మోదినీ-రధిమునుంగఁ।
బరివృతవాహినీ-శ్వరులుపొంగఁదొణంగ,
మూర్ఖమనగ్గిపద్మ-ములుముణుంగఁ।

గీ. బండితస్తుతమైనిజ-మండలంబు।
ఖాళిలంగనుబూర్వాద్రి-పైనిదనరు।
చందురునిపోలె-సుందర-స్యందనమున।
నధివసించినరాధిపు-డలరెనపుడు॥ ౨౦॥

మ. హరిదీశుండనిదిగ్గిగీషుతనుగాం-డాళిన్ననుంగెల్చిమ।
ద్వరరాజ్యంబునిజప్రతాపశిఖికీ-తండిచ్చునోయంచుభూ।
వరునిన్వహ్నియనేకరూపములఁగొ-ల్వన్వచ్చివాఁడోయనం।
గరదీపంబులుతేరుచుట్టునసం-ఖ్యఖ్యాతితో భాసిలెన్॥ ౨౧॥

ఉ. సారసలోచనల్ గనక-సౌధములెక్కఁగవాక్షపద్ధతిం।
గోరికమీరఁజూడనను-కూలగతింజయభేరిమ్రోయహే।
షారవబృంహితధ్వనుల-సైన్యములుత్సవమందవేడ్కతో।
సారథితేరుమందగతి-సాగఁగనిచ్చెఁబురంబులోపలన్॥ ౨౨॥

మ. మతిదోషాకతులైనరాజులవధిం-పంబూనియేతెంచుభూ।
పతినోజం బలిభిక్షుకైయనుసరిం-పన్వచ్చునక్షత్రసం।
తతులట్లింతులుమేడలెక్కి-చెలువం-దంజల్లుముక్తాఫల।
ప్రతతుల్ లాజలుకోరకావళులుఁబు-ష్పవ్రాతముల్ భాసిలెన్॥

చ. గమనరయంబయత్నముగఁ-గట్టినగ్రంథిసడల్పఁజన్నులం
దమరినకంచుకాంచలము-లాడుచునుండనృపాలుఁజూడఁపా
ర్శ్వముతుదకొక్క-బోటిజన-నచ్చటికొమ్మలుజూచి యెక్కలం
దముగధరించివచ్చెనని-నవ్వరియవ్వరిబోడినయ్యెడన్॥ ౨౪॥

ఉ. పెట్టియుఁదత్తరంబునను-బెట్టనికాటుకలోచనంబులం
జుట్టియుసంభ్రమంబునను-జుట్టనిపూవులదండకొప్పునం
గట్టియుజారకుండఁగను-గట్టనిచేలమెయింజెలంగఁగా
గుట్టసియాడుచుండనొక-కోమలివచ్చెనరేశుఁజూడఁగన్॥ ౨౫॥

శా. మంజీరధ్వనికైమరాళములుస-మ్యక్ప్రీతితోవచ్చినీ
యంజంజుట్టుకొనంగఁజొచ్చెఁగనుగొ-మ్మంచున్వచోనైపుణిన్
ముంజేతందగుచిల్కదెల్పఁదెరవా-మోదంబుతోఁజూచుచుం
గంజాతాననయేగనొక్కతెమహీ-కాంతున్విలోకింపఁగన్॥

మ. తమకాసేచనకంబులౌటఁబురకాం-తారత్నముల్ధారుణీ
రమణాగ్రేసరుసింహసంహననతల్-రాగంబుతోఁజాలమా
ర్గములంగన్నులఱెప్పపాటులతిదూ-రంబైచనంజూచిరు
త్తములంజూచినమాత్రతో ననిమిష-త్వంబబ్బదేయేరికిన్॥ ౨౬॥

చ. శయములఁజేటలాజలను-జల్లుచురాగముతోడనొక్కక
న్నియఘనసౌధజాలసర-ణిన్ధరణీశుతనూవిలాసనం
చయములఁజూచిచిత్రవిల-సత్ప్రతిమాకృతినుండెసాత్వికో
దయసమయంబునందితర-తంత్రములన్మతిసంచరించునే॥ ౨౭॥

శా. సంజాతప్రమదంబుతోనపుడుభా-స్వన్మల్లికామంజరీ
పుంజంబుల్గురుమౌక్తికంబులుఁగరాం-భోజంబులంజల్లి వే
డ్కంజూచెంగనకాంగియొర్తుధరణీ-కాంతేందునిన్నేత్రజీ
వంజీవంబులుతృప్తిఁజెందనితర-వ్యాపారముల్మానుచున్॥

ఉ. మొల్లముగాఁబ్రసూనములు-మందరఁగొందరమందరాగలై
హల్లకపాణులిందుమణి-హర్మ్యములెక్కియశేషమున్మహీ
వల్లభుమీఁదఁజల్లమగు-వల్మతిఁగొందఱువచ్చికన్నులం
జల్లిరిలేవుపువ్వులని-సందియమందకచూపుకల్వలన్॥ ౩౦॥

చ. శకునముగాదురాజుకని-సందియమందఁగనేలనీకుఁదా
పకకరదీప్తిచేనరుణ-వర్ణములీ ననలయ్యెమారుఁడై
ప్పకవినుమంచునెచ్చెలిజ-పాస్ఫటికంబులరీతిఁదెల్పఁగా
నొకచెలిముగ్ధగావునన్ప-పోత్తముపైనొగిఁజల్లెఁగ్రొవ్విరుల్॥ ౩౧॥

క. లలనామయంబులైచె
న్నలరారెన్సౌధసముద-యంబులుసేనా
కలితములైపురవీధులు
వెలసెన్నృపమౌళిదండు-వెడలినవేళన్॥ ౩౨॥

సీ. గజతురంగంబులఁ-గనిభీతిమరలిన,
కామినులకువ్రజ-త్కాముకులకు
పేనఁదప్పకచూచు-మానవులకుఁదద్భ,
జములూతఁగొనిచూచు-జవ్వనులకు
అధిపుఁజూడఁబరస్ప-రాంగమేళనముగాఁ,
జనుదెంచుజారిణీ-జారులకును
కాయంబులొక్కటి-గావచ్చిగట్టిగ,
భిత్తిఁబెనగువీటి-విటజనులకు

గీ. రహిని భావప్రబోధకా-రణము లైన।
¶స్పృష్టకము §విద్ధకంబును-‡ఘృష్టకంబు।
*పీడనంబను సంజ్ఞలఁ-బ్రథివిఁ బరఁగు।
గాఢపరిరంభములు చెల్లెఁ-గోర్కె లలర॥ ౩౩॥

ఈయాలింగనములకు లక్షణము.

¶క. ఎదురై మానిని దేహం।
బెదురై యొకవంకపనికి-నేగెడు పురుషుల్।
గదిసి తొలంగుట స్పృష్టక।
మదియని చెప్పుదురు రసికు-లాలింగనముల్॥

§క. ఒకవంకఁ జూచి విభునో।
ర్వక డగ్గిరి కాఁగిలించు-వనితను వాఁడో।
డక కాఁగలించు నదివి।
ద్ధకమను నాలింగనంబు-దానై వెలసెన్॥

‡*క. యానోత్సవతిమిరంబుల।
మేనులు సోకుటయుఁ బతికి-మెలఁతకు ఘృష్టం।
బైనగ డెగోడ నెత్తిం।
గానదియే పీడనాఖ్యఁ-గౌఁగిలి యయ్యెన్॥

శా. వాతోద్ధూతసమున్నతధ్వజపట-వ్రాతంబరాతిక్షమా।
నేతృప్రోజ్జ్వలరాజ్యలక్ష్ములసము-న్మేషంబుతోఁ బిల్వసం।
ఖ్యాతీతాహవభీకరప్రబలనా-నానీకముల్ గొల్వఁగం।
జాతాప్తాన్వయరత్న మేఁగెఁ దొలుతం-జంభారిగుప్తాశకున్॥ ౩౪॥

చ. ఇలచతురంగభారము స-హింపఁగ లేననితా జలానలా।
నిలములతోడఁ గర్త యగు-నింగికిఁ జెల్పఁగ నేగెనో యనం।
జెలఁగెఁ బరాగ మయ్యెడ న-శేషగజోత్కరశీకరాసిరు।
క్చలదురుకేతనాంశుకల-సత్పవనంబులతో నభంబునన్॥ ౩౫॥

చ. తురగఖురోద్ధతం బగుచు-ధూళి క్రమంబున నాకసంబుపై।
కరిగిన నేలదాఁ బలచ-నై చెడునంచుఁ గృపం బరాగము।
ప్పరిజనియింపకుండఁ దడు-పం జను దెంచుఘనాళులో యనం।
బరఁగెను సేనమత్తగజ-పఙ్క్తులు వర్షితదానవారులై॥ ౩౬॥

శా. క్ష్మానాథుం డరికోటి నింద్రపురికం-పంబూని నిర్గించు సా।
పానవ్రాతములో యనంగ నునభస్థ-పర్యంతమంతంతకున్।
నానావైఖరులం గ్రమక్రమత వి-న్నాణంబుగా భీషణా।
జానేయోరుఖురోద్ధతక్షితిరజ-శ్చక్రంబు లొప్పెం గడున్॥ ౩౭॥

సీ. మదవాసనాగత-మధుకరశ్రేణుల,
సమధికంబైన వ-సంతగుణము।
వితతనిశ్వాసమా-రుతసముద్ధతపరా,
గములభీకరమైన-ఘర్మగుణము।
ధారాధరాసితో-దారదేహములచే,
ర్మికిఁ జల్లనైన వా-ర్షికపుగుణము।
విశదదంతచ్ఛవి-విమలచంద్రికలను,
రమణీయమైన శా-రదపుగుణము।

గీ. కరసముద్ధూతశీకరో-త్కరతుషార।
గతుల హేమంతగుణము మాం-గల్యగతుల।
శిశిరగుణ మొగిఁ దమయందుఁ-జెన్ను మీర।
నడచె మాతంగఘటలు సై-న్యములలోన॥ ౩౮॥

చ. ఘను చెడ దుందుభిప్రబల-భాంకృతిబీటలు వారకుండ నా।
కసమునకున్ స్ఫురత్ఖురని-కాయసముద్ధతధూళిపూతగా।
నొసఁగుచు ధారుణీపతిచ-మూదధిలోపల సైంధవాఖ్యలు।
ల్లసిలఁగ ఫేనదీప్తులఁ జె-లంగెఁ దురంగతరంగసంఘముల్॥ ౩౯॥

ఉ. ఆకసమందుఁ గేతనప-టాగ్రసముద్భవమారుతాహతిన్।
నాకధునీసువర్ణనలి-నవ్రజచారుపరాగముల్ సము।
త్సేకముతోడఁబర్వనడ-చెన్ రథముల్ పరిపంధిలోకహృ।
ద్భీకరతం బదాతులువి-ధేయగతి న్వెనువెంట నేగఁగన్॥ ౪౦॥

ఉ. భానుకులీనుఁడీగతి న-పారబలంబులతో మహానదీ।
కాననభూమిభృద్విషమ-కంటకదుర్గమమార్గసీమలం।
దానపుడప్రయత్నసము-దంచితవృత్తినతిక్రమించుచున్।
సేనలకెల్లఁ దెల్లముగఁ-జేసెనమానుషసైజసైపుణిన్॥ ౪౧॥

ఉ. మానవనాథశేఖరుఁడు-మార్గసమీపపురస్థితావనీ।
జానులచేనమూల్యమణి-సంఘములం దపనీయరాసులం।
గానుకగాఁగఁగొంచుఁగ్రము-కప్రముఖద్రుమషండమండితాం।
భోనిధితీరభూములఁజ-మూయుతుఁడై విడిసెన్ముదంబునన్॥ ౪౨॥

చ. తురగతరంగసంఘముల-తోడరథోడుపపఙ్క్తితోడసిం।
ధురధరణీధరప్రతతి-తోడఁబదాతిసమూహవాగ్రవో।
త్కరములతోడశౌర్యరస-గర్వితమైప్రవార్ధిరీతిభూ।
వరునిబలంబుభాసిలెను-వారిధితీరసమీపభూములన్॥ ౪౩॥

క. రంగత్తుంగతరంగతు।
రంగంబులతోడశరప-రంపరలలరన్।
సంగరమునకంబుధినృప।
పుంగవుపైఁబ్రతిఘటించు-పోలికదనరెన్॥ ౪౪॥

సీ. ధరణీధరాధిప-తనయాభిరామమై,
తారాద్రికైవడిఁ-దనరుదాని।
మకరకులీరాది-మహితమైనీరదా,
యనముచందంబున-నలరుదానిఁ।

బ్రబలానిమేషప-రంపరాభరితమై,
విబుధలోకమురీతి-వెలయుదాని।

సర్వతోముఖమహా-సంపత్సమృద్ధమై,
యలకాపురముపోల్కెఁ-జెలఁగుదానిఁ।

గీ. బ్రస్ఫురత్కంకణోర్మికా-భాసమాన।
మగుచులక్ష్మీకరంబట్లు-తగినదాని।
వారిరాశినిజాచిభూ-వరునితోడ।
నలరుచునర్మసచివుఁడి-ట్లనియెనపుడు॥ ౪౫॥

చ. హరునకుఁదూణమయ్యెశయ-నాలయమయ్యెను శౌరికిందిరా।
తరుణికిశీతరశ్మికమృ-తంబునకుద్భవభూమియయ్యెను।
ర్వరకుదుకూలమయ్యెమణి-రాసులకాకరమయ్యెనాపగో।
త్కరములకీశుఁడయ్యెవసు-ధావరకన్గొనుమీమహోదధిన్ ౪౬॥

శా. గాంగేయాంబుజషండమండితసమ-గ్రవ్యోమగంగాపరి।
ష్వంగార్థోర్ధ్వతలప్రసారితసర-స్వద్బాహువిభ్రాంతిక।
ద్రంగత్తుంగతరంగసంఘసముదీ-ర్యత్కంకణంబుల్ నభ।
స్సాంగత్యంబువహించిచెన్నలరున-ఙత్రస్వరూపంబులన్॥ ౪౭॥

క. తరమేవినుతింపనరే।
శ్వరతావకపూర్వులైన-సగరసుతులచే।
ధర్మన్నభివృద్ధిం జెందిన।
శరధిమహీపరిధినిగమ-సైంధవశరధిన్॥ ౪౮॥

క. పర్వములందీజలనిధి।
నిర్వక్రగతిన్ మునింగ-నేనియునరుఁడా।

సర్వంసహాభ్రముగనుసు।
పర్వంబైయుండుదివిజ-పతిలోకమునన్॥ ౪౯॥

క. వినఁడీవననిధిమునిఁగిన।
మనుజాఁడుదిననాథతనయ-మత్తమహిషకం।
తనిబద్ధాయసజగతీ।
జనభీకరగంటికావ్ర-జధ్వనులన్నృపా॥ ౫౦॥

క. పాకాసురారివజ్రముఁ।
గైకొనిరోషంబుతోన-గంబులరెక్కల్।
బోకార్చుసమయమునమై।
నాకాద్రినిగాచెనీవ-నధిమనుజేంద్రా॥ ౫౧॥

క. పరమపవిత్రములైమహిఁ।
బరఁగినతటినీప్రవాహ-పటలంబులకా।
కరమీరత్నాకరమని।
హరిరమతోనుండునిందు-నతిమోదమునన్॥ ౫౨॥

క. నాళీకాప్తాన్వయపా।
తాళంబుననుండిధరకు-ధరనుండియుఁబా।
తాళంబునకేగభుజం।
గాళులకీజలధిమార్గ-మైవిలసిల్లున్॥ ౫౩॥

క. ఒకదెసఁ గమఠము లురగము।
లొకదెసనొకదెసను ఝషము-నొకదెస నసురుల్।
మకరములొకదెస బాడబ।
మొకదెసఁబీడింపనీప-యోధిసహించున్॥ ౫౪॥

క. జనులెన్నమహీతాపం।
బనుకూలంబైనవృష్టి-నణఁగింపుచుఁదా।
ఘనతంగనెమేఘుండీ।
వనధిపయఃపానపటిమ-వలన నృపాలా॥ ౫౫॥

క. గాంభీర్యంబున శమమున।
శుంభత్కారుణ్యమునను-శుచితను గణనా।
రంభమునకుఁ బ్రథమంబీ।
యంభోనిధిదీనిసాటి-యవనింగలదే॥ ౫౬॥

క. నరవర బహుజీవుల కా।
కరములయి చెలంగుచున్న-కాండములు నిజో।
దరముననుండఁగ దాపో।
దరునిగతిందగుపయోధిఁ-దర మెనుతింపన్॥ ౫౭॥

చ. అనిపచియింప నర్మసచి-వాగ్రణిఁజూపులయాదరించి య।
జ్జనవరమాళి కొన్నిదివ-సంబులు తజ్జలరాశితీరభూ।
మినివసియించి సుహృన్నల స-మిద్ధరణిం దెరలించి వార్ధిచేఁ।
గనకదుకూలరత్నములు-గైకొనెఁ[illegible]నభయంబొసంగుచున్॥

క. అతరువాత నసుహ్న।
క్ష్మాతలపతిదర్శితాగ్ర-మార్గుఁడగుచు ఖ।
ద్యోతాన్వయమణి సేనా।
న్వీతుండైచనియె వంగ-విషయంబునకున్॥ ౫౮॥

క. జనవరుఁడీగతిజని రయ।
మునవొకరమ్యప్రదేశ-మునఁబ్రబల పతా।
కినితోడవిడిసి వంగా।
వనినాయకుకడకు భాను-వంశ్యుండెలమిన్॥ ౬౦॥

క. చారుతరవచనరచనా।
పారీణుం డైనదూతఁ-బనిచిన నుచితా।
కారుం డైయతఁ డావసు।
ధారమణునిపాలికరిగి-తగనిట్లనియెన్॥ ౬౧॥

చ. రిపుఘనగర్వభంజన ధు-రీణతనొప్పు మహాబలంబుతో।
విపులపరాక్రమాన్వితుఁడు-వీరవరుం డసహాయశూరుఁ డా।
నృపమణియాదిలీపుఁ డవ-నింగలరాజులగెల్చి కప్పముల్।
నిపుణతతోడఁ గైకొనఁగ-నెమ్మదియందుఁదలంచి గ్రక్కునన్॥

చ. నిజనగరంబుఁ గావఁ దగు-నేర్పరులన్నియమించి వాజి సా।
మజరథవీరపుంగవ స-మాజముగొల్వఁగ మార్గమధ్య భూ।
భుజుల ననింజయింపుచు వి-భుత్వముమీరఁగ వారిచే మణి।
వ్రజముకరంబుగాఁగొనుచు-వచ్చి భవన్నగరంబుచెంగటన్॥

క. డంబుగ వసించె నొకర।
మ్యంబైనప్రదేశమున మ-హాసైన్యముతో।
నంబరతలచుంబిసము।
గ్రాంబరగృహధవళితాఖి-లాశాంతరుఁడై॥ ౬౪॥

క. భీకరభేరీపటహర।
వాకర్ణనమున మహీస-మగ్రపరాగా।
లోకనమునమీరన్న వి।
వేకించితిరింక విన్న-వింపఁగ నేలా॥ ౬౫॥

క. ఆయవనిపుఁడప్రతిహత।
సాయకుఁడై రాజనీతి-సరణిం బ్రథమో।
పాయంబున నీచేతను।
పాయనములుగొనఁదలంచి-పంపెనునన్నున్॥ ౬౬॥

గీ. సంగరమురిత్తబహుజన-క్షయమునకును।
గారణంబని నన్ను మీ-కడకుఁబనిచె।
నలవియే వానిదిగ్విజ-యంబునకును।
సైన్యములతోడనడువ సా-మాన్యునకును॥ ౬౭॥

క. ఆరాజమౌళి యుగ్రా।
కారుండై భీషణాంబ-కస్ఫురదమలో।
దారజ్వాలల శాత్రవ।
వీరాతనుగర్వమణఁచి-వెలయుటయరుదే॥ ౬౮॥

వ. కావున. ౬౯॥

ఉ. ఆమనుజేంద్రచంద్రుఁడుబ-లాఢ్యుఁడుతామసమాత్తఁబూని సం।
గ్రామముఁజేసినం జయము-గల్గదు పాయనమిచ్చి వేడినన్।
క్షేమమునీకగున్ భువి న-జేయపరాక్రములైనవైరులు।
ద్దామతనెత్తివచ్చినఁ బ్ర-దానము దానముగాదె స్థాయికిన్॥ ౭౦॥

ఉ. అంబురుహారితిగ్మకరు-లావరనాయకమౌళికీర్తిశౌ।
ర్యంబులకుం గరంబులు క-రంబులుగాఁగనొసంగి విష్ణుపా।
దంబె శరణ్యమంచు సత-తంబుఁజరింపుచునుండ వారివం।
శంబులఁబుట్టినట్టి నృప-సత్తములాతనియొత్తువత్తురే॥ ౭౧॥

మ. అనిపల్కన్ వినిభానుమంతుఁడు సము-ద్యత్క్రోధుఁడై మానవే।
శునకుం దక్కినరాజులట్ల ధనరా-సుల్ దెచ్చి కైకొమ్ము పా।
యనమంచుం బలుకంగఁజాల విను శ-స్త్రాస్త్రంబులే మాకిలన్।
ధనముల్ రేపవితెచ్చియిచ్చెదము సి-ద్ధంబేగుమీ నీవిఁకన్ ౭౨॥

ఉ. భావిపరాభవంబుఁ దన-భావములోఁదలపోయలేక వం।
గావనినాయకుండు దుర-హంకృతిసంయుతుఁడై దిలీపగో।
త్రావిభుతోడమార్కొని దు-రంబొనరింపఁగ నిశ్చయించె గ।
ర్వావిలుఁడైనమర్త్యుఁ డుచి-తానుచితంబు లెఱుంగనేర్చునే॥

క. ఆనరపతిమాటలువిని।
భానుకులోద్భవునిఁజూడఁ-ఖండనమునఁ గీ।
డౌనని తెలపినవినఁ డీ।
మానవనాయకుఁడటంచు-మరలిరయమునన్॥ ౭౪॥

క. వినిపించెదూత వంగా।
వనివల్లభుఁడాడినట్టి-వాక్యము లెల్లం।
దనకధిపతియైన దిలీ।
పునకందరువినఁగ రోష-భూషితుఁడగుచున్॥ ౭౫॥

క. నికటనివిష్టచమూనా।
యకులంబకములనుబూని-రరుణిమ నీపో।
లిక రిపురక్తములమదం।
బకములుననిశోణరుచులఁ-బరఁగుననుగతిన్॥ ౭౬॥

శా. ఆమాటల్ విని భానువంశజుఁడు సా-హంకారుఁడై రేపు సం।
గ్రామక్షోణిని భానుమంతుని సమ-గ్రస్ఫూర్తిమాయించి సు।
త్రామాదిత్రిదశుల్ నుతింపఁగ నితాం-తప్రీతితోఁ దద్యశ।
స్స్తోమంబెల్లను మద్వరూధినుల కి-త్తున్ వీరపాణంబుగన్॥ ౭౭॥

క. కావునమీరుబలంబుల।
తోవేగమె సమరమునకు-దోర్బలమెసఁగన్।
రావలెననుచు నిజధ్వజి।
నీవరులకుఁదెలిపి ధారు-ణీవరుఁడంతన్॥ ౭౮॥

శా. లోకాలోకకుభృద్గుహాంతరశయా-ళువ్యాఘ్రసింహంబు ల।
స్తోకవ్యగ్రతఁజెందికుందఁగహరి-చ్ఛుండాలముల్ భీతితో।
నాకంపింపుచునుండ నంబురుహగ-ర్భాండంబు భేదిల్ల ను।
ద్రేకంబాత్తఁజలంబుజెందఁ జరిపిం-చెన్ భేరి సక్రోధుఁడై॥

క. ఆదుందుభిసుమహాధ్వని।
మోదముతో విని చమూస-మూహము గర్జా।
నాదంబాలించిన కా।
కోదరభుక్తిగతిని స-ముత్సుకమగుచున్॥ ౮౦॥

శా. హేషారావములం దెసల్ బగుల న-క్షీణక్షురప్రోద్గమ।
జ్వాలాజాలములన్ నభంబునెర సం-జందాల్పఁ బాదాహతిన్।
భూలోకంబు చలింపు మండఁ బ్రళయాం-భోరాశిపోల్కెన్ సము।
ద్వేలంబైయరుదేర నాబరిని ధా-త్రీనాధుఁ డీక్షింపుచున్॥ ౮౧॥

సీ. నవరత్నకీలిత-నానాప్రదేశము,
జ్జ్వలబాలభానుమం-డలనిభంబు।
దృఢతరచక్రాగ్ర-దేదీప్యమానము,
ప్రతిహతశస్త్రాస్త్ర-భాసురంబు।
కాంచనకింకిణీ-గణరవోపేత ము,
త్తమసితానేకసైం-ధవయుతంబు।
ఘటితసింహధ్వజ-గండూషితాభ్రమా,
యసయుగదండోస-మంచితంబు।

గీ. విజయలక్ష్మీప్రదంబరి-వీరలోక।
భీకరంబఖిలాయుధా-భేద్య మతుల।
తంబు రథచోదకాలంకృ-తంబునైన।
తేరధిష్ఠించెమనువంశ-దీపకుండు॥ ౮౨॥

శా. ఆకారంబులుపూనితోడుపడు శౌ-ర్యవ్రాతమో నా నిజా।
నీకాధీశ్వరులుత్తమాశ్వరథ దం-తిశ్రేణులం దెక్కి యు।
స్తోకస్ఫూర్తులతోడఁదోనరుగ వం-దుల్ మాగధుల్ నైజవి।
ద్యాకౌశల్యములన్ స్తవంబునకు ను-త్సాహంబు రెట్టింపఁగన్॥ ౮౩॥

సీ. శంఖ మృదంగ ని-స్సాణ వీణా వేణు,
        కాహళఘనరవా-కర్ణనమున।
దక్షిణాంచద్భుజా-దండవిలోచన,
        గండస్థల స్తన-కంపనమున।
మాతంగ వారాంగ-నాతురంగము మఱియు,
        కోశకన్యాగోని-రీక్షణమునఁ।
బ్రిబలాభియాతి ని-ర్దళనకౌతూహలా,
        లంకృతధ్వజనీశ-లపనములను।

గీ. శశ్వదనుకూలవాయుసం-చారములను।
భూసురాశీర్వచోబల-స్ఫురణములను।
వామభాగవ్రజ త్పక్షి-వరునివలన।
నిశ్చితాత్రశమవిజయుఁడై-నెగడిచనియె॥ ౭౪॥

క. చనిచని యొకవనభూమిని।
మనుజేశుఁడువిడిసె బలస-మాజముతోఁ జ।
ల్లనిగాడ్పులు మార్గాటన।
జనితాయాసములనణఁప-సమరోన్ముఖుఁడై॥ ౭౫॥

క. చారులవలన దిలీపా।
త్మారమణునిరాకవినుచు-సంగరమునకుం।
బోరాదని నిజమంత్రులు।
వారింపఁగ వినక కినుక-వంగాధిపుఁడుం॥ ౭౬॥

మ. చతురంగంబుల నాయితంబగుచు రాఁ-జాటించి నానాచ్ఛమూ।
పతులంబిల్వఁగబంచి బాంధవులతో-బద్ధాంగుళిత్రాణ తూ।
ణతనుత్రాణకృపాణుఁడై దురభిమా-నంబాత్మనుప్పొంగ ను।
ద్ధతుఁడౌచుం రథరాజమెక్కి-చనె యు-ద్ధక్షోణికిం గ్రక్కునం॥

క. చూడఁగవచ్చిన పౌరుల।
తోడను జానపదతతుల-తోడం గడిమిం।
గూడుకొనిపోగడఁదగి యా।
మేడితమైవంగభూప-రిపుఁడనిసేనల్॥ ౭౭॥

చ. బెడిదముగాగభేరి జరి-పించుచు సంగరకౌతుకంబునం।
బుడమివణంకునట్లుగను-భూరిబలంబరుదేర వంగరా।
జెడనెడదుర్నిమిత్తము ల-నేకవిధంబులఁదోచుచుండఁగాఁ।
బొడఁగనియుం దిలీపనృప-పుంగవుపైనటులేగ వేగునం॥

క. విభవమునఁబ్రీతిఘటింపఁగ।
నుభయబలంబులు సమిత్స-ముత్సుకతఁదగం।
నభమవియఘూర్ణిలుచునుభ।
ప్రభూదయంబుననుబొంగు-పాథోధులనం॥ ౭౮॥

సీ. మత్తమాతంగస-ముత్తుంగనగముల,
        రంగత్తురంగత-రంగతతుల।
గాంగేయఘటిత శ-తాంగోడుపంబుల,
        విక్రమాన్వితభట-నక్రములను।
దివ్యాస్త్రబాడబ-హవ్యభుగ్జ్వాలల,
        శాతకృపాణ భు-జంగమముల।
వరవళక్షధ్వజ-వస్త్రఫేనముల మ,
        హోహవౌత్సుక్య ప్ర-వాహములను।

గీ. జూడఁదనరారి యొండొంటి-తోడనప్పు।
డుభయసైన్యంబులుద్వేల-రభసమునను।
మార్కొనెలయావసర జృంభ-మాణపూర్వ।
పశ్చిమోద్యత్పయోధుల-పగిదిఁగణఁగి॥ ౭౯॥

క. శివికయ్యెడవడి నెగసిన।
వివిధబలోద్ధతపరాగ-వితతులు వేడ్కన్।
బవరముఁ గనవచ్చిన వా।
సవముఖ్యామరుల కనిమి-షత్వము మాన్పెన్॥ ౯౨॥

క. మహిసమరోద్ధతిసర్వం।
సహయయ్యును దాసహింపఁ-జాలక దివికిన్।
బహుముఖములఁ జనుచోయన।
రహినెగసెన్ భూరజగ్గిప-రంపర లెలమిన్॥ ౯౩॥

క. భానుఁడు మహీరజస్స్వ।
ర్భానునిచేఁ బొదువఁబడి ప్ర-భాచ్యుతుఁడైనన్।
సైనికులు సాంపరాయాం।
భోనిధిలో నోలలాడఁ-బూనిరికణఁకన్॥ ౯౪॥

క. రౌతును రౌతు పదాతిఁ బ।
దాతిని రథికుండు దాము-దంబున రథికున్।
మాతంగారోహకునిని।
మాతంగారోహకుండు-మార్కొని రాజిన్॥ ౯౫॥

మ. స్ఫురదూరుద్వయసంఘ్జలన్ ధరణి సం-క్షోభంబులం జెంద ఖే।
చరులెల్లన్ వెరఁగొంద నాశ్వికులొగిన్-సవ్యాపసవ్యంబుగా।
హరులం ద్రిప్పుచు ఖేటకంబులసమా-యాతాసిఘాతంబులన్।
మరలం జేయుచుఁ బోరి రాహవకలా-స్వాదంబు రెట్టింపఁగన్॥

ఉ. కెంపువిలోచనంబులను-గీల్కొనసంగరకౌతుకంబు రె।
ట్టింపఁగ ఘోటకంబుల న-టింపఁగఁ జేయుచు రౌతులందరుల్।
దెంపున వాఁడికైదువులు-ద్రిప్పుచుఁ బోరిరి యంత్రిధారుఁ డా।
డింపఁగ నాడుబొమ్మల క-డింది మగంటిమిఁ బూనియుంపునన్॥

మ. తురగారూఢులకయ్యెనయ్యెడ రణో-ద్యోగంబు భగ్నేతరే।
తరకేయూరకిరీటకంకణతను-త్రాణోరుహారంబుగా।
క్షురదన్యోన్యకఠోరఖేటకగదా-ఖడ్గంబుగా శోణితా।
త్యరుణీభూతపరస్పరావయవలి ప్తాశేషలేపంబుగన్॥ ౯౮॥

క. గిరులతెరంగున వృషముల।
కరణినిఁ బులులవలె మత్తకరులగతిన్ భీ।
కరులై పోరిరి మింటను।
సురలాశ్చర్యంబునొంది-చూడఁ బదాతుల్॥ ౯౯॥

క. ఊరుస్పందంబనిమిష।
వారవధూటులకుఁ బొడమ-వసుధ చలింపన్।
భోరున నెత్తురులొలుకఁగఁ।
బోరిరుభయసైన్యములను-బొలుచు పదాతుల్॥ ౧౦౦॥

చ. శరములఁ గప్పికప్పి పెలు-చన్ముసలంబుల మోది మోది ము।
ద్గరములఁ జిమ్మిచిమ్మి పరి-ఘంబుల హుమ్మని వ్రేసి వ్రేసి తో।
మరముల భిండివాలముల-మర్మములంటఁగ రొప్పిరొప్పి వి।
స్ఫురితమదాతిరేకమునఁ-బోరెఁ బదాతిసమూహమయ్యెడన్॥

ఉ. ఖండితచాపుఁడై పుని-ఖండమునం బొడువంగ దాసము।
ద్దండతఁ దచ్ఛిరంబు నిశి-త ప్రహరంబునఁ దున్మివీరుఁడో।
క్కండునుతించుమిత్రులమొ-గంబులఁ గన్గొనమోముఁ ద్రిప్పుచో।
ఖండనసీమఁ దొల్లిఁ ఘటిక-బంధము పైఁబడి వ్రచ్చెనాతనిన్॥ ౧౦౨॥

ఉ. ఆడుకబంధముల్ వరద-లైవసుధం బ్రవహించు రక్తముల్।
గాడుశిలీముఖంబులుద-కంబులొ సంగుఁడటుంచుమిత్రులన్।

వేదుఁ బ్రణార్తులం జెవికి - వేఁదుకఁ గంఠము లెత్తి గీతముల్
బాడు పిశాచముల్ గలిగి - ఖండనమయ్యెడఁ జెల్లె నెల్లెడన్ ॥౧౦౩॥

మ. సమరారంభమునందు వీరుఁ డొకఁడ - స్వప్నత్వమందంగ మ
భ్రమణుండై తఁడితండు మద్వరుఁడు మ - త్కాంతుండితండంచు నా
కమునం దచ్చరలెల్లఁ జేయఁదగు వా - క్సంగ్రామమంతంతకున్
శమితంబయ్యెనొ డల్లు దాచక పుడి - చ్చెం బోరు వీరాళి చేన్ ॥౧౦౪॥

క. కదనము బోటరులపుడు
న్మదవృత్తిం జేయుదివము - నన్ సురవేశ్యల్
మదనకథనాభిలాషను
బదనంబులు పానపులును - సవరింతురొగిన్ ॥ ౧౦౫॥

చ. పుడమిపదాహతిం గదల - ఘోరునఁ గన్నులవిస్ఫులింగముల్
వెడలభుజంబులుబ్బుచును - వీసులు దాటముఖంబులం బొమల్
ముడివడ దంతపీడనల - మోవులు గందఁగఁ గుంతహస్తులై
పొడుపొడుమంచుఁ బోటరులు - పోరిరమర్త్యులు జూచి
మెచ్చఁగన్ ॥ ౧౦౬॥

ఉ. వారణముల్ మహాసమిద - వారణముల్ బహు నూనితోన్నతా
ధోరణముల్ విభుత్వగృహ - తోరణముల్ విజయేందిరాసమా
ధారణముల్ రిపూత్కర వి - దారణముల్ దిగిభోపమానతా
కారణముల్ గణింగిరణ - కాంతఁ బరస్పరముబ్బి మార్కొనెన్ ॥

భూతలము ద్రువఁగ నీగతిఁ
జేతోమోదమున నుభయ - సేనలలో జీ

మూతాకారము లెలగు
ఘాతంగములొక టికొకటి - మార్కొనిమతియున్ ॥ ౧౦౭॥

శా. కుండాదండము లెత్తి మోదుచు రదా - స్తోక ప్రహారంబులం
గండల్ నెత్తురులొల్కఁ జేయుచు నఘీం - కారంబులం బద్ధగ
ర్జాండం బెల్లఁ బగల్చుచుం బెనఁగిని - ర్యద్రక్తధారోజ్వల
చ్ఛుండాలంబులు నిర్ఝరాంచిత గిరి - స్తుత్యంబులై భాసిలెన్ ॥

ఉ. ఒండొరు మీదఁ గొండలస - ముద్ధత పద్ధతి నొందు మత్తవే
దండములన్ రయంబున ను - దగ్రకరాంకుశ సంజ్ఞలన్ సము
ద్దండత మీరదీకొలిపి - దారుణతోరణపఙ్క్తి నెత్తురుల్
ఖండనభూమిఁ గాల్వలయి - పారఁగఁ బోరిరి జోదులయ్యెడన్ ॥

మ. చటులానేక పబృంహిత స్వనములా - జానేయ హేషల్ రవో
త్కట నేమీరవముల్ భటస్ఫుట నినా - దంబుల్ సముద్యద్రజః
పటలాభ్రింబులు చేయు గర్జవలది - స్పష్టంబుగా ధాత్రి పి
క్కటిలెన్ భూతభుజంగభుగ్విత తికా - త్యంత్యంబు వాటింపుచున్

శా. కోదండంబులు శక్రచాపములుగాఁ - గోటీరకాంతుల్ తటి
ద్రూపదుర్భావముగా రథోద్ధతిఘనా - రంభంబుగా సింజినీ
నాదంబద్భరవంబుగా రథులు జ - న్యక్షోణిఁ బర్జన్యమ
ర్యాదం గప్పిరనేక భంగులసము - ద్యత్కాండవర్షంబులన్ ॥

ఉ. మేటి శరంబులొండొరుల - మేనులఁ జాపములెత్తి నొవ్వఁగా
నాటని గుచ్చుచున్ మెఱుఁగు - సారసముల్ రథచోదకాళికిన్
ఘోటకపఙ్క్తికాయములఁ - గున్ ధ్వజకోటికిఁ దాకకుండఁగా
నాటిమగుచ్చుచుం బెనఁగఁ - జొచ్చిరి యుద్ధమహిన్ మహారథుల్ ॥

చ. సమరము సెల్లుచుండెఁ బెలు-చుఁ రథచిత్రగతుల్ వెలుంగఁగాఁ।
గ్రమమునఁ గుండలాకృతులఁ-గార్ముకముల్ గనుపట్టఁగాఁ దా।
స్త్రములపరంపరల్ దెసలఁ-గ్రమ్మనఁ బులనప్సరస్సమూ।
హములు ముదంబునందగ మ-హారథమాళులకుం గ్రవైఖరిన్॥ ౧౧౪॥

ఉ. చండగతిన్ రథుల్ రణము-సల్పుచునుండఁగఁ గుండలీకృతో।
ద్దండతదీయకార్ముకవి-తానములం గని వేడ్కఁ దోడమా।
ర్తాండుఁ డుతాఁ దదాకృతిని-దాల్చెననందగ సంగరావనీ।
ఖండపతద్భటప్రవర-కల్పితమండలమధ్యమార్గుఁడై॥ ౧౧౫॥

లయగ్రాహి. చంగునను సాదులుతు-రంగములఁ దోలి భట-
పుంగవులు మారొకఁ-నఁగ-ణంగినఁ దదీయో।
త్తుంగరణగర్వములు-భంగపడఁ జేయుచు మ-
తంగజవితానముఁగ-నుంగొనుచు వేడ్కన్।
సింగములపోలికఁ జె-లంగి నఖరాసులఁ గ-
ణంగుచును గుంభ మణు-లంగడిమితోనే।
లంగలయఁ జేసి సర-థాంగరథికాళిగళ-
తాంగములఁ గూలిచిరి-నింగి సురలెన్నన్॥ ౧౧౬॥

మహాస్రగ్ధర. భటసందోహంబు లెల్లం-బటుతరపరశు-
ప్రాసకుంతాది నానా।
చటులాద్యస్త్రాయుధంబుల్-సరభసమున హ-
స్తంబులం బూని శౌర్యో।
త్కటులై పోరంగఁ గూలెం-గరిఘటలు హయల్
ఖండితాంగంబులయ్యెం।
దుత్రుటితాకారంబుఁ జెందెం-దొడరిన రథసం-
దోహమశ్వాన్వితంబై॥ ౧౧౭

మత్తకోకిల. స్యందనస్థులు భీషణాంబక-జాలముల్ వరఁగింపఁగా।
మందవిక్రమతన్ మహింబడి-మానితాశ్వకబృందముల్।
గొందలంబున నేలఁ గూలిరి-కుంజరస్థులు సద్భటుల్।
కందముల్ పెనుగాలిఁ గూలిన-క్రైవడిం జనిరందరున్॥ ౧౧౮.

ఉత్సాహము. వారణంబు లపుడు దాన-వత్వమందిభీకరో।
దారపాదనిహతులం బ-దాతులన్ హరింపుచుం।
ఘోరదంతహతుల వాజి-కోటులం వధింపుచుం।
బోరఁ దొనర్చి రథుల చేని-పోటులం దెరల్చుచున్॥ ౧౧౯.

వ. వెండియుం గుండలీకృత సముద్దండ కోదండ ధారాధరమండలవినిర్యత్కాండ ధా) పరంపరలం దెరలక కీలాలనిర్ఝర విరాజితంబులై పెనుగొండలరీతి నిశ్చలంబులై యుండు మత్తశుండాలంబులును। దండధర దండాయమాన మహోద్దండ శేదండ శుండాదండ చూర్ణీకృతరథరథ్యధ్వజరథచోదకప్రముఖ పరికరులై కరవాలంబులు కరంబులఁ గీలించి కుపితంబులగు కంఠీరవంబుల కరణిఁ దదీయ కుంభస్థలంబులకు నురుకు రథికులును విజయలక్ష్మీలక్షిత సముత్తుంగ తురంగ సవ్యాపసవ్య భ్రమణంబులఁ దద్వారోహకుల తర్జనభర్జనఁ గావింపక తురంగసముదయంబుల తాకున కోర్చి నిలుచు చెలియలగట్లతెరంగున నిల్చు పదాతులును। పరిపంథిభయంకర బహుల పదాతి నికరకరాగ్రవిరాజమాన పరశుపట్టిసప్రాసపరిఘాంకుశ ముసల ముద్గరతోమర గదాఖడ్గ ప్రముఖాయుధప్రహరణంబుల భగ్న వాహనులగుచుఁ దారును బదాతులై బవ

రంబు సేయు రథికాశ్వికసింధురారోహకులును। కోదండంబులు తుండంబులైన వేఱొండుకాండాసనంబులం గొని ఖండనంబు సేయు మహారథులును। సారథులు మూర్ఛిల్లిన సారథ్యంబులు జరిపించుకొనుచు సంగ్రామంబు సేయుచుఁ జలింపనియతిరథులును। పరస్పరప్రదరవిదారితపతాకాశ్వరథరథ్యసారథిధనుర్దండులయి ధరకురికి గదాదండంబులం బోరు సమరథులును। గదాదండంబు లొండొంటిఁ దాకి విడఁదరిగిన చందంబున ఖండితంబులైనఁ గచాకచిం బోరువారును। బోరి పోరి సోలయువారును। సోలసి తెలియువారును। తెలసి నిలుచువారును। నిలచిక్రమ్మర సన్నద్ధులగువారును। సన్నద్ధులై సమరంబుఁ జేయువారును। సమరంబు సేయఁజాలక తిరుగువారును। తిరిగి తిరగఁజాలక మరలనభిముఖులై సింహనాదంబు సేయువారును। సింహనాదంబులు సేసి తమవారలకడ్డపడువారును। కూలినకుంజరంబులును సమసినసైంధవంబులును బడలుపడినపదాతులును ఖండితంబులైన కార్ముకంబులును విరిగిన వెలిగొడుగులును, విడినవింజామరలును, విరథులైనవీరులును, విదళితంబులైనరథాంగంబులును, విస్రస్తంబులైనకేతనంబులును, విగళితంబులైనరక్తంబులు, వికీర్ణంబులైనసాధనంబులును, విచ్ఛిన్నంబులైన కచంబులును, భగ్నంబులైనఖేటకంబులును, గలిగి కేశశైవాలంబుల ధవళాతపత్ర పుండరీకంబుల భూషణచూర్ణ పులినంబుల రథాంగకూర్మంబులఁ జామరఫేనంబులఁ గొత్తేయక కాకోదరంబు

లఖండితకరికరజలూకలముద్గరమత్స్యంబులఁ బలలపంకంబులం బరిఢవిల్లి ప్రవహించు రక్తతరంగిణులనోలలాడు భూతడాకినీ ప్రముఖ పిశాచంబుల నతిభీషణంబులై మేదోభక్ష్యంబులను, మాంసభోజ్యంబులను, మస్తిష్కలేహ్యంబులను, శోణితచోష్యంబులను, మదపానీయంబులను, చర్మభాజనంబులను కపాలపాత్రికలనుఖడ్గోపకరణంబులం గనుపట్టుచు మృత్యుదేవత మహానసంబుకైవడి భయంకరంబై కమలాకరంబునుంబోలె కబంధబంధురంబై కైలాసంబునుంబోలె భూతపరివృతంబై పారావారంబునుంబోలెఁ గీలాలపూరితంబై కాలకంధరంబునుంబోలెఁ గపాలాక్రాంతంబై మరునిశరీరంబునుంబోలె భీమాంబకజ్వాల జర్ఝరితంబై కాంతారంబునుంబోలె దుర్గమంబై దావానలంబునుంబోలె హేతివ్రాతాన్వితంబై యమ్మహాహవంబుచూచు ఖేచరులకు వెక్కసంబును వెఱఁగుపాటునుం బొడమ బీభత్సభయానకరసంబుల కాస్పదంబై చెల్లెనయ్యెడ॥ ౧౨౦॥

ఉ. చిత్రముగాఁగ నిట్లుభయ-సేనలు శౌర్యరసంబునన్ సమి
ద్ధాత్రిఁ బెనంగ వంగవసు-ధాపతి సారథిఁ జూచి వ్రేల్మిడిన్।
శాత్రవసైనమే నురభ-సంబునఁ గూల్తు జగంబులోపలన్।
క్షత్రియుఁడీతఁ డేయనుచు-సన్నుతి లోకులు సేయుచుండఁగన్॥

క. కావుననరదము వేగమె।
పోవఁగ నిమ్మను మసమర-పుస్వేడుకనా।

భూవరుఁడువలుకనటులం
గావించెదననుచుఁబరపెఁ-గంఖాణములన్ ॥ ౧౨౨॥

క. తేరీరీతినిసారథి
వైరులపైనడపనపుడు-వంగపతిఘనా
కారుండైకురిసెశరా
సారముగుణనాదమురుమ-చందమునఁదగన్ ॥ ౧౨౩॥

శా. కంజాతప్రభవాండభాండమవియం-గావిల్లుమ్రోయన్ హితుల్
రంజిల్లన్ రుధిరంబుకాల్వలయిపా-రన్ శాత్రవానీకముల్
పుంజీభూతములైరహింబడశరం-బుల్ భానుమంతుండుదాఁ
బింజల్ గాడఁగనయ్యెడన్వడిమహా-భీలంబుగానేయఁగన్ ॥ ౧౨౩

క. విలయాభ్రముగురిసెడుపిడు
గులగతిదగవంగవిభుని-కోలలుదాకన్
నిలువఁగలేకదిలీపుని
బలములునల్గడలవిరిగి-పారెభయమునన్ ॥ ౧౨౫॥

క. పాతకశూరతఁగొందరు
వీరులుపైఁబడినవారి-విశిఖవితతిచే
వారేచితరుచిరామర
వారవధూటీకటాక్ష-వశులంజేసెన్ ॥ ౧౨౬॥

శా. నాళీకాప్తకరాహతిం దిమిర సం-తానంబు జంఝాప్రవా
తూలపోద్ధతిచే మహాజలద సం-దోహంబాగింబంచ బం
గాళంబైనగతిన్నిజధ్వజిని వం-గక్ష్మాతలాధీశ్వరో
ద్వేలాస్త్రంబులఁదూలినన్మనుకులా-ధీశుండురోషంబునన్ ॥ ౧౨౭

ఉ. సారథిఁగాంచితేరు రథ-సంబునఁదోలు మదీయసేనలం
బారఁగఁజేసివంగపతి-భాసిలుఁబావకరీతిమచ్ఛరా
సారములందదీయ పరు-షచ్ఛవిదుర్చెదనంచుఁబల్కినన్
బీరముతోడవాఁడు నడ-పెన్ రథమాతనితేరుచెంతకున్ ॥ ౧౨౮॥

శా. క్రోధజ్వాలలుకన్నుదోయివెడలం-గోదండటంకారము
ల్వేధోండంబుఁబగుల్పధారుణి రథో-ద్వేగంబునంబ్రుంగవం
గాధీశుండగుభానుమంతుని సము-ద్యద్విక్రమంబొప్పఁగా
యోధాగ్రేసరుఁడాదిలీపుఁడ సమా-నోద్వృత్తిఁదాకెన్వడిన్ ॥

క. ఆతఁడువేగదిలీప
క్ష్మాతలపతి రథమునకును-సమ్ముఖుఁడైజీ
మూతముశరధారల జీ
మూతమ్మునుముంచురీతి-ముంచెములుకులన్ ॥ ౧౩౦॥

ఉ. ఆపగిదిన్మితాస్త్రనిచ-యంబులవంగ మహీవిభుండు దో
ర్నైపుణితోడఁగప్పఁగ ఘ-నంబగుకోపముతో దిలీప ధా
త్రీపతిభాస్కరుండు నిజ-దీప్తులమించునణంచుపోలి కం
జాపవిముక్తశాత శర-జాలములన్నరలించెగ్రక్కునన్ ॥ ౧౩౧॥

శా. తూణీరాస్త్రపరిగ్రహంబు ఘటనా-స్తోకోత్సవంబాశ్రవః
శోణాకర్షణమున్విమోచనము చ-క్షుర్గోచరంబైతగన్
బాణాసంబులు కుండలీకృతములై-భాసిల్లఁగాఁబోరి ర
క్షీణప్రాభవమొప్పవంగపతి సా-కేతాధినాథుండొగిన్ ॥ ౧౩౨॥

చ. ఇతనికితం డెజోడితని-కీతఁడె సామ్యమటంచు ఖేచర।
ప్రతతులు ప్రస్తుతింపఁ బటు-బాణపరంపరలం బరస్పరో।
ద్ధత రథరథ్యసారథుల-దైన్యము నొందఁగఁ జేయు మందరం।
బతులితరీతిఁ జేసిరి ర-యంబునఁ దద్ధరణీశులిర్వురున్॥ ౧౩౩॥

చ. కడిమి దిలీపుఁ డేయు శిత-కాండపరంపర లద్భుతంబుగా।
నెడనెడఁ దున్మి వంగధర-ణీశ్వరుఁ డామనుజేంద్రు తేరుపైఁ।
బడగ పయిం దురంగముల-పై రథచోదకు పై రయంబున।
న్వడఁద శరంబు లేసె దివి-వేల్పులు సన్నుతిఁ జేయుచుండఁగన్॥

చ. కడువడి వంగభర్త నిజ-కార్ముక కౌశల మొప్పఁ గ్రమ్మరం।
దడయక మూఁడు బాణములఁ-దానలు గుల్ములఁగంగ నేసిన।
న్వెడలె నొగిన్ దిలీపపృథి-వీపు నెదన్ రుధిరంబు గంట్లవెం।
బడి నభివృద్ధమై వెలికిఁ-బారిన లోపలి కోపమో యనన్॥ ౧౩౫॥

ఉ. నొచ్చి మదిం జలింపక య-నూనపరాక్రముఁడై గురుండు ము।
న్నిచ్చిన భీషణాహిశర-మేయఁ దదస్త్రిజ పన్నగేంద్రముల్।
చెచ్చెర నేగి వంగనృప-శేఖరు మీదికి నాజిఁ దోడ్పడన్।
వచ్చె నొకో దిలీపునకు-వాసుకిముఖ్యఫణిప్రజంబనన్॥ ౧౩౬॥

క. గరుడాస్త్రిమేసె వంగే।
శ్వరుఁ డొగి నాత్మీయులైన-వాహిను లెల్లం।
బరితోషమందిచూడఁగ।
నురగాళుగ గర్వమణఁచి-యొప్పంగ డిమిన్॥ ౧౩౭॥

మ. ప్రకటీభూతునిఁ జేసె నందఱకు హృ-త్పద్మస్థిత క్రోధపా।
వకు నాగ్నేయశరప్రయోగ చతుర-త్వస్ఫూర్తి సాకేతనా।
యకుఁడా వంగవిభుండు నైజఘన శౌ-ర్యప్రోద్ధతుల్వారుణాం।
బక శక్తిం దెలియంగఁ జేసె సమర-ప్రావీణ్యమేపారఁగన్॥ ౧౩౮॥

మ. భరితాత్మీయమనస్తమంబుఁ బ్రకటిం-పన్భానుమంతుండు భీ।
కరుఁడై తామసబాణమేయ నణఁగం-గాఁ జేసె వేవేగఁ ద।
చ్ఛరసంభూత మునంధకారవితతిన్-సౌరాస్త్రవిస్ఫూర్తిచే।
నరవిందాప్తకులోద్భవుండు నిజవం-శౌన్నత్యమేపారఁగన్॥

ఆ. ధరణిరాజనంగఁ-దగు వంగపతి నిశా।
చరశరంబు వైవ-మరలఁ జేసె।
రాజమౌళి యనఁగ-రాజిల్లెడు దిలీపుఁ।
డతులలీల శాంభ-వాంబకమున॥ ౧౪౦॥

క. దాక్షిణ్యకదంబము ర।
క్తాక్షుం డైయితఁడు విడచె-ననఁగా విజయా।
పేక్షన్ యామ్యశరము వం।
గక్షోణీవిభుఁడు విడచెఁ-గాకుత్స్థుని పైన్॥ ౧౪౧॥

క. రాజత్కౌబేరాశుగ।
రాజము చేనణఁచె రాజ-రాజఖ్యాతిన్।
రాజిలు దిలీపభూవిభుఁ।
డాజనవరుఁ డేసినట్టి-యామ్యశరమ్మున్॥ ౧౪౨॥

మ. జలజాస్త్రంబు గణంగి వంగవిభుఁడు-త్సాహంబుతో నేయఁగా।
నలుకన్భానుకులుండు వారిఘన శౌ-ర్యస్ఫూర్తి మాయన్మహా।
బలసంపన్నుఁ డితండటంచు ముని లిం-పక్షేణు లెన్నన్సము।
జ్జ్వలుఁడై వాయుశిలీముఖంబునఁ దద-స్త్రప్రోద్ధతుల్మాన్పుచున్॥

ఉ. శేనగవాననంబునఁ ద-లిర్ప దిలీపవిభుండు వంగభూ।
జాని మొగంబుఁ జూచి రభ-సంబున నిట్లనె దుర్మదంబునం।
గానక మున్ను దూతవినఁ-గాఁ బలుపంత ములాడి నీవు బ।
ల్మాని సిరీతి వచ్చితివి-మమ్ము మహాహవభూమిఁ గెల్వఁగన్॥ ౧౪౪॥

క. నీబాహుబలము పెంపును।
నీబంటుతనంబు సొంపు-నీనిపుణతయున్।
నీబాణాసనవిద్యా।
ప్రాబల్యముఁ జూపుదడయ-రాదిఁక ననుచున్॥ ౧౪౫॥

గీ. ఐంద్రమాదిగ పెక్కు-దివ్యాస్త్రములు పు।
రందరాదిసురల్వైర-గంది చూడ।
భీషణాకృతి నేయఁగఁ-బెంపు చెడక।
భానుమంతుండు మరలించెఁ-బ్రతిశరముల॥ ౧౪౬॥

చ. ఖలునకుఁ జేయుసత్కృతుల-కైవడినూషర భూమిఁ జల్లు వి।
త్తులగతిఁ బూదెలోనియతి-తోనిడు హవ్యములట్ల లోభికిం।
దెలిపిన ధర్మపద్ధతుల-తీరుననంగ మహీశుపైని ను।
జ్జ్వలతరదివ్యబాణములు-వ్యర్థములైన దిలీపుఁ డల్కతోన్॥ ౧౪౭॥

శా. ఎల్లన్ సారథిఁ జక్రరక్షకుల నే-కైకోగ్రబాణంబులన్।
డొల్లం జేయుచు వాజులం దశశరా-టోపంబులం దున్మచున్।
భల్లద్వంద్వమునన్ ధ్వజంబు ధరణీ-భాగంబునం గూల్చుచు।
న్విల్లర్ధేందుశరంబునం దునిమె దో-ర్వీర్యంబు రెట్టింపఁగన్॥ ౧౪౯

చ. ఘనమగు పుణ్యమో జడరు-గంగఁ దదీయవిశేషశేషముం।
గొని దివినుండి వేగ ధర-కుంజను దెంచు మహాత్మపోలికం।
దనజవనాశ్వసారథి ర-థధ్వజకార్ముక ముఖ్యముఖ్య సా।
ధనములు రూపరం దుమికె-ధాత్రికిఁ బాణిఁ గృపాణిఁ బూనుచున్॥

క. ఈవిధమున వంగ ధరి।
తీవ్రవిభుఁ డభిమానమూని-తెరలక నిలువన్।
వే వేగఁ బెక్కుతునియలు।
గావించెఁ గృపాణమష్ట-ఘనకాండములన్॥ ౧౫౦॥

క. విదళితకరవాలుండై।
కదనక్షితి దైన్యరసము-గన్పట్టని రా।
స్పదతన్ నిలచినఁ గన్గొని।
సదయుండై యా దిలీప-జనపతి పలికెన్॥ ౧౫౧॥

క. దురమునఁ గైదువు వదలినఁ।
బరిపంథుల నేయ ననుచుఁ-బ్రతిబలికితి నీ।
పురికిప్పుడేగి రాఁదగుఁ।
దిరుగన్ సమరమున కలుకు-దీరిన పిదపన్॥ ౧౫౨॥

గీ. సంగరము సేయ నోపిక-చాల దేని।
కరమొస్గంగు వినయపూర్వ-కమ్ముగాఁగ।
శరణుఁ జొచ్చినరిపునైనఁ-గరుణ లేక।
చెరుతురే భానువంశజు-ల్వైరవ నేల॥ ౧౫౩॥

క. అనిపల్కి న్వినివంగా।
వనివరుఁడు హతావశేష-వాహినిఁ గొలువం।
జనె మందాక్షాక్రాంతా।
ననుఁడై తనపురికి సాటి-నరవరులు నగన్॥ ౧౫౪॥

గీ. విజయలక్ష్మీసమేతుఁడై-విడుదులకు ది।
లీపభూపతిచని యొబ-లిం జయించి।
సురలు గొనియాడ నిజపురి-కరుగుపాక।
శాసనుని పోల్కె సైనికు-ల్సన్నుతింప॥ ౧౫౫॥

సమరమున దిలీపక్ష్మా।
రమణుఁడు చేసిన మహాప-రాక్రమమునకుం।
బ్రమదమును జెందిశక్రా।
ద్యమరులు తమమందిరముల-కపుడరిగిరొగిన్॥ ౧౫౬॥

ఉ. సంగరరంగమందుజల-జప్రియవంశ్యనిచేతనీగతిన్।
భంగముఁజెందిపోయిమద-భారమణంగినసాధువైనమా।
తంగమురీతిమంత్ర్యభిమ-తంబునసోపదపాణిపద్ముఁడై।
వంగమహీశుఁడేగె హిత-వర్గముతోడదిలీపుపాలికిన్॥ ౧౪౭॥

క. చని కాంచనరత్నోపా।
యనములుమున్నిచ్చినమ్రుఁ-డైనదిలీపా।
వనినాయకుఁడనుకంపా।
వనధియైయాదరించె-వంగాధిపతిన్॥ ౧౪౮॥

క. ఈకరణిభానుమంతుని।
లోకులువినుతింపరణము-లోనగెలచిగం।
గాకూలంబుననిలిపెన।
నేకజయస్తంభములుజ-యేందిరవెలయన్॥ ౧౪౯

శా. ఆతర్వాత దిలీపభూపుఁడొక పు-ణ్యాహంబునన్భీషణో।
త్థాతక్రీడలడస్సియున్నమదమా-తంగంబురీతిన్విా తా।
న్వీతుండైపరిశుద్ధజహ్నుతనయో-ద్వేలప్రవాహంబునం।
బ్రీతస్నానముఁజేయువేడుకమదిం-బాటిల్లఁగానేగుచున్॥

మ. కనదుత్తుంగతరంగనాశ్రితజనౌ-ఘవ్రాతభంగంబయో।
జనటద్భృంగనుసర్వతోముఖచర-చ్చక్రాదినానావిహం।
గనుసంతుష్టవృషాధినాయకతురం-గంబుణ్యమార్గానుషం।
గనుగంగన్విమలాంతరంగఁగనియెం-గాకుత్స్థుఁడుత్కంఠియై॥

సీ. రహిభగీరథుమనో-రథముఁదీర్పఁదలంచి,
శంకరుమౌళిన-లంకరించి।
శక్రాదిసకలని-ర్జరులసన్నుతిమించి,
యవనీతలంబున-కవతరించి,

జహ్నునికృపఁబున-ర్జన్మంబునఁజరించి,
నదులలోపలమహో-న్నతివహించి।
వీక్షింపజనముల-వృజినంబులహరించి,
కడిమిలోకములఁబ్ర-ఖ్యాతిఁగాంచి।

గీ. సగరపుత్రులకపవర్గ-సరణిఁజూపి।
భక్తసముదాయమునకుఁదా-పంబుఁబాపి।
తనరుభాగీరథీనది-మనుజవిభుఁడు।
వినయమునఁజూచియిట్లని-వినుతిఁజేసె॥ ౧౫౨॥

మ. జయపుణ్యాపగజహ్నుకన్యదివిష-త్సంపూజ్యవారాంనిధి।
ప్రియకల్లోలవతీమతల్లికరుణో-పేతాసమస్తాశ్రితా।
భయదావిష్ణుపదోద్భవాత్రిపథగా-భాగ్యప్రదావర్జితా।
మయఘాలాక్షశిరోమణీప్రవిమలాం-భఃపూరభాగీరథీ॥ ౧౫౩॥

క. భవదమృతముఁజూచినమా।
నవుఁడమరుండగుచు నంద-నవనంబునవా।
సవునిగతిన్రంభాద్యమ।
రవధూటులతోనిరంత-రముఁగ్రీడించున్॥ ౧౫౪॥

క. కలితామృతప్రవాహం।
బులనధికమైనయత్న-మునఁబ్రతిదివసం।
బులమర్త్యులనెల్లనమ।
ర్త్యులఁజేసెదుతల్లినీకుఁ-దోయధిసమమే॥ ౧౫౫॥

ఉ. మానవుఁడొక్కనాఁడుతన-మౌళినిఁదావకకంకణంబులం।
బూనఁదలంచెనేని సుర-పూజితుఁడై సతతంబువీనులం।
దానుసుజామరాంచితక-రామరవారవధూవతంస స।
న్మానితరత్నకంకణ ఝు-ణం ఝుణనాదములన్ముదంబునన్ ౧౫౬॥

సీ. వల్లులలోఁ గల్ప-వల్లిచందమున ర,
త్నములలోపలను జిం-తామణిగతిఁ
గళలలో విజ్ఞాన-కళ తెఱంగునను వి,
హంగమంబులలోన-హంసిపగిదిఁ
బల్లవాధరులలో-పలను భారతిభంగి,
శాలలలోఁ జంద్ర-శాలరీతి
వేళలలో శర-ద్వేళపోలికను ధే,
నువులలోఁ గామధే-నువువిధమున
గీ. మూర్తివితతులలో శంభు-మూర్తికరణి
దీప్తిసమితులలోఁ జంద్రి-దీప్తిసరణి
వాహినులలోన విఖ్యాతి-వడసితీవు
శక్యమే నిన్ను వినుతింప-జహ్నుతనయ॥ ౧౬౭॥

క. అనుచు దిలీపుఁడు మాధవు
తనయను గొనియాడి తత్సు-ధామధురజలం
బున నోలలాడి విప్రులఁ
దనిపె ధనపరంపరలను-దానపరుండై॥ ౧౬౮॥

ఉ. ఈకఁణిన్ మహీధవుఁడ-నేకవిధంబుల రౌప్యకాంచనా
నేకపధేనుఘోటకమ-ణిప్రముదాదిసమస్తదానముల్
లోకులు మెచ్చుచుండ మది-లో ముదమందుచుఁ జేసి దిక్కులం
బ్రాకఁగఁ జేసె సాంద్రముగ-భవ్యతరోజ్జ్వలకీర్తివల్లులన్॥ ౧౬౯॥

క. ఆతర్వాత సమీప
క్ష్మాతలమునఁ జంద్రకాంత-మణిమయమగుచున్
శ్వేతావనీధరేంద్రము
రీతిం దగు దేవళంబుఁ-బ్రీతిం జూచెన్॥ ౧౭౦॥

క. చూచి మదిన్ముదమొదవఁగ
సాచీకృతముఖతనర్మ-సచివునితోడన్
రాచూలితనదువాచా
వైచిత్ర్యము వెలయఘనర-వంబునఁ బలికెన్॥ ౧౭౧॥

క. ధావళ్యరుచుల నీనుచు
దేవళమచ్చోట నొకటి-దీపించు మహా
దేవాంచిత కైలాస
గ్రావము కైవడిని విబుధ-గణసేవితమై॥ ౧౭౨॥

క. శంకరుని భక్తలోకవ
శంకరుని శివంకరుని బి-శాచరగణనా
శంకరుని దుష్టమనుజభ
యంకరుని మదిన్ స్మరింప-నఘములుగలవే॥ ౧౭౩॥

మ. నగజాలంకృతవామభాగుహితమం-దారాగుహారాయితో
రగరాడ్భోగుసుపర్వలోకతటినీ-రాజజ్జటాభోగు భ
క్తగణవ్యాప్తమనోనురాగుదళితో-ద్యద్దక్షయాగున్ సమ
స్తగుణోద్యోగు శివుందలంచినఁ బున-ర్జన్మంబు లేదేరికిన్॥ ౧౭౪॥

చ. పురహరుఁ డీశ్వరుండు శిత-భూధరగేహుఁడు శైలరాట్సుతా
వరుఁడు గుణార్ణవుండు హిత-వత్సలుఁ డాఢ్యుఁ డఘోన్నమత్తమః
ఖరకరుఁ డంధకాద్యసుర-కంధరఖండనలోలుఁ డున్నత
స్ఫురణఁ దగున్ హరిప్రముఖ-పూజ్యులలోపల నగ్రగణ్యుఁడై ౧౭౫॥

త్ర్యర్థి-మ. శరదభ్రాజితమూర్తులవ్యయనివా-సస్ఫూర్తులార్యార్చితుల్
కరుణాంభోధులహీనభూషితులుమా-కాంతుల్శివాఖ్యార్జితా
సురశార్దూలులు భాస్వదబ్జరుచిరా-క్షుల్ శ్రీయుతుల్ పార్వతీ
పరమేశుల్ జగదుద్భవస్థితిలయో-పాయజ్ఞులౌటబ్రమే॥ ౧౭౬॥

హరిహరబ్రహ్మసూర్యపక్షకందద్వయము.

క. శ్రీయుక్తునకున్సత్యా।
ధేయునకంబుజవరస్తు-తిప్రియునకు గాం।
గేయనుతాకృతికినతా।
త్రేయునకవిరక్తునకు వి-ధేయుఁడనగుదున్॥ ౧౭౭॥

క. శ్రితచక్రిప్రియకరునకు।
నతసుమనోగణునకును ధ-నంజయగురుస।
న్నుతిపాత్రునకున్వృషక।
ర్ణితతేజునకేనమస్క-రింతుముదమునన్॥ ౧౭౮॥

క. శివుఁడుభవుఁడభవుఁడగజా।
ధవుఁడునతాంబురుహభవుఁడు-దళితాఖిలదా।
నవుఁడపవర్గదపదప।
ల్లవుఁడు జగత్కారణతఁ జె-లంగఁగఁదగఁడే॥ ౧౭౯॥

చ. హరుఁడుపరుండుశంభునిఁబ్రి-యంబునఁగొల్వవలెంబినాకిచే।
సిరులభివృద్ధియౌనతులు-జేసెదశర్వునకైజగంబుమా।
వసువలనంజనించు స్మర-వైరికిఁదుల్యుఁడులేడు ధీయుతుం।
డరయ మనంబుశంకరుని-యందిడిసాంబయనన్శుభంబగున్॥

సీ. మునిసితాపాంగ జీ-మూతలోకాతీత,
భక్తజనాంగణ-పారిజాత।
నతపురుహూతవం-దితమునివ్రాత ప,
ద్మాసనార్చితచర-ణాంబుజాత।
భూతగణాన్విత-పోషితభువనసం,
ఘాత పర్వతకన్య-కాసమేత।
గజదైత్యగర్వాంధ కారఖద్యోతభ,
వాంబుదవాత మా-యాకిరాత।

గీ. భువనవిఖ్యాతసద్గుణ-పూతయనుచు।
సంతతముసన్నుతించు స-జ్జనులకెల్ల।
నైహికాముష్మికము లనా-యాసముగను।
గలుఁగఁజేయును చంద్రశే-ఖరుఁడుప్రీతి॥ ౧౮౧॥

క. కావున వేగమె మనమా।
కోవెలకుంజని శ్రితాను-కూలుఁడగు మహా।
దేవుని వేడుకతోడన్।
సేవింపఁగవలెనటంచుఁ-జెప్పిన నతఁడున్॥ ౧౮౨॥

క. విరు లక్షతలును ఫలములు।
పరిచారకవితతిచేతఁ-బట్టించి మహీ।
వరుని వెనువెంట నేగెను।
సరసాగ్రణియైన నర్మ-సచివుఁడుప్రీతిన్॥ ౧౮౩॥

గీ. నర్మసచివుఁడు వెనువెంట-నడువఁ బాద।
చారియై భూవిభుండు ప్రా-కారగోపు।
రోపవనతోరణముల స-ముజ్జ్వలాకృ।
తులకు విస్మయమంది లో-పలకుఁజనియె॥ ౧౮౪॥

క. బంగారముగను పేదగ।
తింగాసారంబుఁజూచు-తృష్ణార్తగతిన్।
లింగాకృతిఁ దగుశివునిఁ గ।
నుంగొని ముదమందెవిభుఁ డ-నూనప్రీతిన్॥ ౧౮౫॥

క. ఈచందంబున నృపుఁడా।
సేచనకంబయి చెలంగు-శివలింగమ్మున్।
జూచి కరంబులుమోడ్చుచు।
వాచాలతవెలయ భూమి-వరుఁడిట్లనియెన్॥ ౧౮౬॥

సీ. శ్రీమన్నగేంద్రక-న్యామానసాంభోరు,
హ భ్రమరాయతు-భ్యం నమోస్తు!
బ్రహ్మాదిసుర శిరో-రత్ననీరాజిత,
పాదపద్మాయతు-భ్యం నమోస్తు!
కరుణాకటాక్షవీ-క్షణ పరిరక్షిత,
భక్తలోకాయతు-భ్యం నమోస్తు!
సకలజగత్సర్గ-సంస్థితిప్రళయ ప్ర,
బలకారణాయతు-భ్యం నమోస్తు!

గీ. పరమముక్తిప్రదాయతు-భ్యం నమోస్తు!
పాలితాదిశిజాయతు-భ్యం నమోస్తు!
భద్రసంధాయకాయతు-భ్యం నమోస్తు!
ప్రమథగణనాయకాయతు-భ్యం నమోస్తు॥ ౧౨౭॥

సీ. దండంబుపార్వతీ-మండితవామాంగ,
దండంబు సకలాబ్జ-జాండనాథ।
దండంబు వహ్నిమా-ర్తాండేందులోచన,
దండంబు మేరుకో-దండహస్త।
దండంబు నాగేంద్ర-కుండలాలంకృత,
దండంబు దళిత వే-దండదనుజ।
దండంబు ధారుణీ-మండలస్యందన,
దండంబు శుభ్రాంశు-ఖండభూష।

గీ. దండమంభోజసంభవా-ఖండలనుత।
దండమమరారిభీకరా-ఖండతేజ।
దండమబ్జాక్షసన్నుతో-ద్దండచరిత।
దండమంధకభయదప్ర-చండశూల॥ ౧౨౮॥

గండకము.

శ్రీమత్తుషారావనీభృత్కుమారీ మణీపీనవక్షోరుహద్వంద్వనిస్తంద్రలిప్తోజ్జ్వలచ్చంద నామోద సంతుష్టహారాయితాశీవిషేంద్రోత్తమాంగస్ఫురద్రత్న నీరాజితోరః ప్రదేశా। మహేశా। సరోజా సనాంభోజనాభామరేంద్రాది నానాది వౌకశ్శిరోభాగ భాస్వత్కిరీటాగ్రనిక్షిప్త పౌరందరగ్రావ మత్తద్విరేఫోత్కరాస్వాది తప్రోజ్జ్వలత్పాద పంకేరుహద్వంద్వ దత్తాపవర్గామృతామోదితోత్కృష్టభక్తా। విరక్తానురక్తా। శరన్నీరదైరావణాకాశగంగా మరాళేందుమందార కుందోరగాధీశపాటీర కర్పూరనీహార హారావళీహీరతారావనీభృత్ప యస్సాగరప్రోజ్జ్వలత్కీర్తిమూర్తి ద్యుతివ్రాతసంపూరితాజాండభాండా। పినాకస్ఫురద్బాహుదండా। నిశాతత్రిశూలాది దివ్యాయుధానీకజాజ్వల్యమాన ప్రభాపూరవిధ్వస్త దుష్టేభదైత్యాదినక్తంచరవ్రాత గాఢాంధకార స్ఫుటీభూత భాస్వత్ప్రతాపార్కబింబప్రహృష్టేంద్ర ముఖ్యాదితేయాంతరంగాంబుజాతా। భవానీసమేతా। శిరస్సంచలద్వ్యోమకల్లోలినీవీచికానేకరేఖాయితాత్మీయచూడామణీభూత బాలోడురాట్సన్నిభాకారదీపా।చిత్ప్రపంచీకృతస్వ స్వరూపా స్ఫురద్విశ్వసద్భావనాంత ప్రవీణాబ్జగర్భాచ్యుతేశాన సంస్తూయమానప్రభావా। మహాదేవదేవా। భవద్దివ్యలీలావిశేషంబులెన్నన్ వర్ణాద్రిముఖ్యాగముల్ చిత్రసేనాది గంధర్వులున్ రాజరాజాదియక్షుల్ విదేహావనీశాది విజ్ఞానులున్ శేషముఖ్యోరగుల్ కుంభజన్మాదిభక్తుల్ మహేంద్రాదిదిక్పాలకుల్ పద్మగర్భాదిమౌనుల్ సనందాదియోగీశ్వరుల్ జాలరే నెంతవారల్ మహాభూత్రితేకైతగన్ వేదముల్ వాజులైయుండ మార్తాండజైవాతృకుల్ చక్రరూపంబునుం జెంద వాణీమనోభర్త పారథ్యముం జేయ వారాశితూణీరమై యొప్ప హేమాద్రిబాణాసనంబై వెలుంగన్ భుజంగేంద్రుఁడు ద్యద్గుణంబై చెలంగన్ముకుందుండు బాణాకృతింబూ

నలోకంబులం జాలఁ బీడించుచుం జక్రహస్తాజసంక్రందనాసాధ్యులై బాహుగర్వంబుచే నెందు దుర్వారతన్ మీఱు శశ్వత్పురత్రయభుగ్వీరులం గూల్పవే వ్రేల్మిడి న్నిర్జరుల్ దానవుల్ వేడ్కతో, మందరాగంబు కవ్వంబుగావించి నాగాధిపుం ద్రాఁడుఁగాఁ జుట్టి దుగ్ధాంబురాశి న్మథింపం జగద్భీకరంబై నిజజ్వాలలన్ లోకముల్ గాల్చుచున్వచ్చు హాలాహలోద్వృత్తి సైరింపఁగాలేక శక్రాదులెల్లన్ భయభ్రాంతులై రాజతాహార్యరాజంబుపై నెక్కి రక్షింపు రక్షింపుమంచున్నుతింపం గృపాశాలివై కేలఁ గీలించి యా కాలకూటంబునుం గంఠవీథిన్నిరోధింపవే భీషణాకారుఁడై యష్టదిక్పాలురన్ సంగరక్షోణి నోడించి దుర్వారుఁడై యున్న యా యంధకాఖ్యాసురున్ శూలధారన్ విదారింపవే దక్షయాగంబు భగ్నంబుఁగావింపవే భక్తులన్నిత్యమున్ సత్కృపం బ్రోవవే శాత్రవశ్రేణులన్ ధాత్రిపైఁ గూల్పవే। మన్మథున్ లోచనాగ్ని స్ఫురజ్జ్వాలలం గాల్పవే। క్రమ్మరం దత్కళత్రంబు నిన్వేడినం బూర్వరూపంబుగాఁగాము నిన్నిల్పవే నీవు పూర్వంబున న్నిర్గుణఖ్యాతిఁ జెన్నొందియు న్యోగమాయానుషంగంబునన్ వేగ సత్త్వాదులం గూడి పంకేజగర్భుండవై పంచభూతాత్మకంబైన సర్వప్రపంచంబుఁ జిత్రంబుగా శక్తి దీపింప నిర్మింపవే। చక్రముఖ్యాయుధశ్రేణులం బూని విష్ణుండవై దుష్టదైతేయులం బట్టి పల్మారు శిక్షింపుచున్ సాధుసంఘంబుల న్వేడ్కఁ రక్షింపుచుం బెక్కు దివ్యావతారంబులన్ ధాత్రి దీపించుచున్ వైదికాచారతంత్రంబుల న్వృద్ధిఁ బొందింపుచుం దత్ప్రపంచంబునుం బ్రోవవే రుద్రరూపంబునం గేలశూలంబుఁ గీలించి కల్పావసానంబునం జంగమస్థావరోపేతమై యున్న తద్విశ్వమెల్లన్ లయం బందఁగాఁ జేసి జ్యోతిస్స్వరూపంబునం బ్రాజ్ఞసంజ్ఞోన్నతిన్ సర్వమున్నీవయై యొంటి దీపింపవే భేదవాదుల్ భవత్తత్త్వముం గానఁగాలేక జీవుండొకం డీశ్వరుండొకఁడుం డీప్రపంచంబు సత్యంబు సాయుజ్యసౌఖ్యంబు లేదేరికిన్

ద్వైతమార్గంబె సద్గ్రాహ్యమంచుం గుతర్కోక్తులన్ లౌకికాచారరీతిన్ వివాదింతు రీవిశ్వమెల్లన్ భవద్బింబితం బంచు వేదాంతులెల్లన్ శరీరాభిమానంబు వర్జించి సర్వజ్ఞులై సచ్చిదానందసంజ్ఞం బ్రకాశించు నీయందు నిత్యంబును న్నామరూపంబులం బాసి క్రీడింతురీశా మహేశా జగత్కారణా శంకరా చంద్రమౌళీ పినాకీ శివా శర్వ పాథోధితూణా భవా భర్గ సర్వజ్ఞ భక్తామరక్ష్మారుహా నందివాహా హరా ధూర్జటీ దేవదేవా త్రిశూలాయుధా వామదేవా మృడా కాలకంఠా కపర్దీ మహాదేవ కైలాసవాసా గిరీంద్రాత్మజామానసాంభోజమిత్రా సుధాధామపాథోరుహాప్తాగ్నినేత్రా భుజంగాదిరాడ్భూషితప్రాంశుగాత్రా సనందాదియోగిస్తుతోద్యచ్చరిత్రా జటాజూటభాస్వత్పయోదాధ్వగంగానిశానాథభాస్వద్రథాంగా శుభాంగా ధరిత్రీశతాంగా కరాంచత్కురంగా కుబేరానుషంగా విశుద్ధాంతరంగా ధృతానేకమార్తాండదీప్యత్కిరీటా ప్రతాపానలోద్ధూతదుష్టారికీటా సితాహార్యకూటా నతేంద్రాదిఖేటా శ్రుతివ్రాతఘోటా ప్రపశ్యల్లలాటా హృతారాతివీరావలేపా నమస్తే సువర్ణాచలాధీశచాపా నమస్తే సముద్యత్ప్రతాపా నమస్తే నమస్తే సమస్తస్వరూపా నమస్తే నమస్తే నమస్తే.

పాదగోపనచంపకమాల.

చ. పురహరహీరకుందహిమ-పూతశరీరవిపక్షశిక్షకా।
సరసబలాకరాఫలద-సాహసవర్గవినోదశిక్షితా।
సురరథిహంససూత పరి-శుద్ధగుణాతిశయాస్తుతాశ్రితా।
హరహితరక్షకాసకల-హర్షయుతారసపద్ధతిస్తుతా॥ ౧౯౦॥

బహువిధత్రికందగర్భితసీసము.

సీ. శారదనీరద-పారదనారద,
మందారచందన-మహితకీర్తి।

హర మృణాళ మృ-గాంకసుధారస,
తారాద్రిరాజిత-ధవళమూర్తి!
వారిజసంభవ-వాసవనీరజ,
నయనాదిసురముని-చయనుతాఖ్య!
తారణరాక్షస-వారిదమారుత,
విద్యావిదుత్తమ-విపులసౌఖ్య!

గీ. భూరికరుణాసమేతని-వారితభవ!
బంధగిరిశవరదపశు-పతిపినాకి!
మేరుగిరిచాప సత్యవి-చార సకల!
కారణాలసదమలదీ-క్షామహేశ!! ౧౯౧॥

నాగబంధచంపకమాల.

చ. శివహరలోకమోదకర-సేవకవత్సలశైలధీర దా!
నవహరధూతనిర్జరగ-ణప్రణుదాంధకదర్పనిశ్చల!
స్తవపరశంకరా హరిను-తానుతిమన్మనిలోకచోదకా!
రవినిభలక్ష్యవర్ణరణ-రక్షణగౌరవధూభవచ్ఛివా॥ ౧౯౨॥

చక్రబంధశార్దూలము.

శా. విశ్వామిత్రమునీంద్రసన్నుత జగ-ద్విఖ్యాతచారిత్ర వే!
దశ్వాశక్రిముఖామరార్చితశివా-దైత్యాంతకాశంకరా!
విశ్వాకారమహాగుణాంచితభవా-వీరారిభూభృత్పవీ!
విశ్వేశావిధినందనూనువినుతా-వేద్యాహరాభారవీ॥ ౧౯౩॥

చతుర్విధకందగర్భితచంపకము.

చ. హరవనజాక్షులాలసగు-ణాంబునిధీపరమేశశూలిభూ!
ధరశరణాహిమాచలసు-తాహృదయాంబుజభృంగధైర్యము౦!
దరవనజారిపద్మజను-తామునిపాకరుణాసమేతనో!
దరసరతామహేశసత-తంబుకృపంగనిబ్రోవుమొక్కెదన్॥

షోడశవిధకందము.

క. శూలజితకాలపశ్య!
త్ఫాలాత్రైలోక్యమూల-పండితపాలా!
కైలాసలోకపాణిక!
పాలాలీలావిశాల-పాపవిఘాలా॥ ౧౯౫॥

క. హరతరుణామృతకిరణా!
భరణాకరుణాపయోధి-పర్వతశరణా!
శరణాగతవత్సలనీ!
చరణములకుమ్రొక్కెదం బ్ర-సన్నుఁడవగుమీ॥ ౧౯౬॥

శా. పుత్రజ్యేష్ఠజఘన్యపుత్రదివిష-త్పణ్యాపగాంభోజజా!
గాత్రస్వాంతశిరశ్శరీరహరణో-గ్రత్కాంతాంబుధిస్థేక్షణ!
శ్రోత్రాధీశ్వరతల్పనోపదహనో-ద్యద్భ్రాంతికృత్కాలకూ!
టత్రాసంకరశంకరాకరుణతో-డంబ్రోవుమీ మ్రొక్కెదన్॥

గీ. ఛందములలోనఁ బ్రణవంబు-చందమునను!
భూతములలోన గగనంబు-పోల్కెఁ గేశ!
వాబ్జగర్భాదిసురలలో-నాద్యుఁడైన!
ఫాలలోచనునీరీతిఁ-బ్రస్తుతించి! ౧౯౮॥

క. భూరమణుఁడు శ్రుతివిహితా!
చారముదగ షోడశోప-చారంబులగా!
రీరమణుఁదనిపిచనిరొను!
శ్రీరంజిలుచుండనాత్మ-శిబిరంబునకున్॥ ౧౯౯॥

క. సేనలతో నరపతిబ!
ద్ధానేకపసేతుమార్గఁ-డైకాళింగు!
స్నానసమున బెదరఁగఁగపి!
శానదిఁదదనంతరమున-సరభసవృత్తిన్॥ ౨౦౦॥

క. తరియించిమహేంద్రమహీ।
ధరనికటస్థలమునందుఁ-దగవిడిసిసమి।
ద్ధరణింగళింగమనుజే।
శ్వరునిందెరలించికరము-వడిఁగైకొనియెన్॥ ౨౦౧॥

క. వంగక్షితినాయకునిఁగ।
ళింగోర్వవల్లభునిది-లీపుఁడుగడిమిన్।
సంగరముననిర్జించిన।
సంగతులుక్రమక్రమునఁ-జారముఖమునన్॥ ౨౦౨॥

క. వినిదుర్జయుండుహరిహర।
వనరుహగర్భాదిదివిజ-వర్గంబులకీ।
మనవంశోద్భవుఁడనుచున్।
మనమునఁదలపోసివేగ-మంత్రులతోడన్॥ ౨౦౩॥

సీ. నాటభోజాంధ్రక-ర్ణాటమహారాష్ట్ర,
మరహాటమత్స్యాంగ-మగధపతులు।
కాశ్మీరకాంభోజ-గాంధారకరహాట,
కోసలకేకయ-కుతలపతులు।
చోళపాంచాలనే-పాళబర్బరగౌళ,
బంగాళమలయాళ-పార్థివులును।
ద్రావిడద్రవిడవి-దర్భవిదేహబా,
హ్లీకనావీరధా-త్రీశమణులు।

గీ. యవనసౌరాష్ట్రసింధుమా-ళవకిరాత।
ఘూర్జరదశార్ణటేంకణ-కోంకణకురు।
పాండ్యకుంతలసింహళ-పౌండ్రశూర।
సేనహూణాదిసకలభూ-జానులెల్ల॥ ౨౦౪॥

క, వినయముదళుకొత్తనుపా।
యనములుగొనిదిక్పతులుబ-లారినిగొలువం।

జనుదెంచుతెరంగునన।
వ్వనజాప్తాన్వయునిఁగొల్వ-వచ్చిరివేడ్కన్॥ ౨౦౫॥

క. వచ్చితమరథ్యాపద్ధతిఁ।
దెచ్చినరత్నోపదలువి-ధేయులగుచుము।
న్నిచ్చినిజపురులకరుగఁగఁ।
బుచ్చుకొనిరనుజ్ఞమగధ-భూపతిదక్కన్॥ ౨౦౬॥

శా. వంగేంద్రుండుకళింగభూవిభుఁడుదు-ర్వారప్రతాపుల్ రణో।
ర్వంగామాంతకునైనలెక్కఁగొనరా-వీరుల్ తృణప్రాయులై।
భంగంబందసముద్రముద్రితమహీ-భర్తల్ భయంబందిసా।
రంగాశ్వప్రముఖోపదల్ గనకుఁజే-రన్ వచ్చియర్పించుటన్॥

గీ. అవనినాయకుఁడనధికా-యాసలబ్ధ
సకలదిగ్విజయాగతై-శ్వర్యధుర్యుఁ,
డగుచుమితపరిజనముతో-నమ్మహేంద్ర।
పర్వతోపత్యకారామ-పద్ధతులను॥ ౨౦౮॥

క. హల్లకవాసనలన్ వెదఁ।
జల్లెడుచల్లనిమరుద్వి-సరములవసుధా।
వల్లభుఁడుమోదమందుచుఁ।
బల్లవితాగములనీడఁ-బంచరించునెడన్॥ ౨౦౯॥

క. చేతులుమొగిడిచినిజవా।
క్చాతుర్యమువెలయునర్మ-సచివాగ్రణిసం।
జాతప్రమదంబునవసు।
ధాతలనాయకునితోడఁ-దగనిట్లనియెన్॥ ౨౧౦॥

మ. సుమనోవాసితవల్లికాక్షితిరుహా-స్తోమాద్భుతాధిత్యకా।
భ్రమదభ్రభ్రమకృన్మదభ్రమరశో-భాపూరసందష్టమ।
త్తమయూరామితచిత్రనర్తనసము-ద్యద్రంగసీమాయితో।

త్తమరత్నాంచితసానుసాంద్రము మహేం-ద్రంబీనగేంద్రం
బిలన్॥ ౨౧౧॥

మ. చమరీవాలజవాయుకంపితవిరా-జద్వల్లికాప్రస్తవ
ప్పమరందార్ద్రిసమున్నతోపలసమీ-పక్రీడనాగ్రేమేడితో।
త్తమమత్తేభవిభాసమానకటకో-ద్యద్వ్యాసనాహూతనా।
కమహీజాతచలద్ద్విరేఫమగుచుం-గన్పట్టుభూవల్లభా॥ ౨౧౨॥

సీ. శృంగారతిలకవా-సితమైనముఖముతోఁ,
జందనాస్తోకవా-సనలతోడ।
మణికటకప్రభా-మహితపాదములతోఁ,
జామతోపేతపా-ర్శ్వములతోడ।
సరసాళిసన్నుత-సౌమనస్యంబుతో,
భరితకాంచనకలా-పములతోడ।
ప్రబలంబులైనధై-ర్యస్థైర్యములతోడఁ,
బరభయంకరఖడ్గ-పటిమతోడ।

గీ. హరులతోభీకరోన్మత్త-కరులతోడఁ।
దనరిభూభృచ్ఛిరోమణి-త్వమువహించె।
ధరణినీపోల్కె-నీమహీహేం-ద్రముదిలీప।
భానువంశప్రదీపదీ-వ్యత్ప్రతాప॥ ౨౧౩॥

చ. పులులుజవాదిపిల్లులుఁగ-పుల్శరభంబులులేళ్ళుగండకం।
బులుచమరుల్కిరుల్గవయ-ముల్నకులంబులుఖడ్గముల్వృకం।
బులుశశముల్మదద్విరద-ముల్మహిషంబులుభల్లుకంబులే।
దులుహరులీగిరింబలిమి-దోపఁజరించుననేకభంగులన్॥ ౨౧౪॥

చ. అతనుమహోహవేచ్ఛలతి-కాయులసీమలఁగామినీమణీ।
ప్రతతులతోడఁద్రిమ్మరుకి-రాతులకోషధులీమహేంద్రప।

ర్వతమునరేలుదీపికలు-వైఖరివేడుకసేయువేకువం।
బతగపతత్రవారములు-శాప్రఁదదీయవతాంతఘూర్ణముల్॥ ౨౧౫॥

మ. మనచేరత్నముఖోపహారచయమీ-మార్తాండవంశుండుగా।
కొనమేలైకొనవీకుతారిగృహమీ-గోత్రంబుదీనిన్మనం।
బునశంకింపకచూడఁగలైననిస-మ్మోదంబుతోఁగ్రమ్మరం।
జనిరాత్మన్నినుమెచ్చుచున్వినతులై-చప్పన్నదేశాధిపుల్॥ ౨౧౬॥

క. ధరనీదోర్దండముచే।
ధరియింపంబడినశిఖరి-తతిచేనీభూ।
ధరముబుసుపోకనింగిని।
ధరియించెననంగనున్న-తస్ఫూర్తిఁగనున్॥ ౨౧౭॥

సీ. గైరికధాతుని-కాయంబువిద్యుద్వి,
తానంబుపోలికఁ-బూనియరయ।
వరవరాహోద్ధూత-వంశమౌక్తికములు,
పడువడగండ్లకై-వడివెలుంగ।
నిర్మలినానేక-నిర్ఝరదారులు,
వరవర్షధారల-కరణిఁజెలఁగ।
శరభాదివనజంతు-జాలనినాదముల్,
గర్జారవంబులగతివహింప।

గీ. భిల్లహృద్గయమయూరముదు-బ్రీతినొంద।
మేచకచ్ఛవులుడువీధి-మెండుకొనఁగఁ:
దనరుఘనవృత్తినీమహేం-ద్రంబుదీని।
కబ్బెజీమూతనామమ-న్వర్థమగుచు॥ ౨౧౮॥

మ. కిరియంచున్నృపభిల్లుఁడొక్కఁడిషువా-ఖేటేచ్ఛనచ్ఛోభయుం।
కరభల్లూకముపైనిగుడ్చఁదియా-క్రందించెఁదోడ్తోడన।

ద్దరులాక్రందనమాచరించెఁ బ్రతిశా-దస్ఫూర్తిచే నాశ్రితుల్।
పరితాపంబును జెందధీరతవహిం-పన్వచ్చునే యేరికిన్॥ ౨౧౯॥

ఉ. భిల్లుఁ డొకండు పెంచితన-పెంపుడు లేడిని బట్టనంచుఁ జే।
బల్లెముఁ బూని పెద్దపులి-పైకిఁ జనంజన నీకమోముజా।
బిల్లిఁ బటాగ్రమానివిల-పించెఁ దదంగన కీరశారికా।
పల్లవభుఙ్మయూరమధు-పస్వరసోదరమాధురీధ్వనిన్॥ ౨౨౦॥

క. మానవవరచూడుము గిరి।
కాననమున నొక్క పల్లి-కామిని దిరుగన్।
దానికరంబు నగతిఁగడు।
దానితొడల్ దానిగతులె-దానిగతులగున్॥ ౨౨౧॥

చ. తరిమి కిరాతుఁ డొక్కఁడుగ-దందన పెంపుడు రావి గుంపుపై।
కరుగు మతంగజంబును న-హంకృతి మోదఁగఁ దద్గజంబుత।
త్తరమునఁ బారి తామరలఁ-దత్తరువాటికిఁ బోవు ధాత్రియం।
దరయఁగ గల్గునే విశద-మైన వివేకము మందబుద్ధికిన్॥ ౨౨౨॥

క. అనుచుం బెక్కు విధంబులఁ।
జనవున వచియించు నర్మ-సచివునితోడన్।
మనుజేంద్రుం డురహాస్యం।
బున నిట్లని పల్కె విజయ-మోదితుఁడగుచున్॥ ౨౨౩॥

సీ. సకలదేశస్థులు-చతురంగబలముల,
సందడి చేఁ బీడ-జెందకుండ।
వంగకళింగభూ-వరుల నోడించిన,
పగిది నన్యులనోడు-పరచకుండ।
వీరజనక్షయ-కారణంబైనసం.
గరమనవరతంబు-జరుగకుండ।

మనసైనికులు పెక్కు-దినములు పరదేశ,
గురుపరిశ్రమమునఁ-గుందకుండ।

గీ. మత్తమాతంగసైంధవ-మణిసువర్ణ।
ముఖ్యవివిధోపధలున్నృప-ముఖ్యులిటకు।
వచ్చి ప్రియపూర్వకంబుగా-నిచ్చి చనిరి।
కంటి దిగ్విజయాగత-ఘనయశంబు॥ ౨౨౪॥

చ. కరమనురక్తుఁడై యొసఁగెఁ-గాని నిజాలయసీమనంగ భూ।
వరనివహంబులో మగధ-వర్యుఁడనుజ్ఞకు రాకతక్కనీ।
వెరిఁగినఁ దెల్పుమాతనియ-భీష్టమటంచు వచింప మేదినీ;
వరుని మొగంబు నర్మసచి-వప్రవరుండొగిఁ జూచి యిట్లనున్॥ ౨౨౫

క. సగరుండాదిగ మీవా।
రగుదురు బంధువులు వారికది హేతువుగా।
మగధోర్వీనాథుఁడు తన।
నగరికి మిముఁ దోడుకొనిచ-నఁగఁ దలఁచెన్నృపా॥ ౨౨౬॥

మ. మిగులం బంధువుఁ డుత్తమోత్తముఁడు నీ-మే లెప్పుడుం గోరుధ।
ర్మగుణోపేతుఁడు సత్యసంధుఁ డమితౌ-దార్యుండు సద్వంశుఁడీ।
మగధక్ష్మావరుఁ డీతఁ డాత్మనగరీ-మార్గంబునన్ వేడ్కరాఁ।
దగునంచుం బిలువంగఁ గాదనుటబాం-ధవ్యంబె భూవల్లభా॥

క. కావున మీరా మగధో।
ర్వీవిభుపురికేగి పిదప-విచ్చేయవలెన్।
భూవల్లభ సాకేతపు।
రీవరమునకనినఁ బలికె-నృపుఁడాతనితోన్॥ ౨౨౭॥

ఉ. చెచ్చెర నీవు మాగధుని-చెంతకు వేడుకతోడ నేగి తా।
వచ్చు మదీయ భూపతిభ-వన్నగరంబునకెల్లియంచు బెం।

పచ్చుపడంగఁ జెప్పి తెలి-యంగను జాటఁగఁ బంపురే పురా।
జిచ్చటనుండి పుష్పపురి-కేగునటంచును సేనకున్నతిన్॥ ౨౨౯॥

చ. అనివచియింపవర్మ సచి-వాగ్రణిమానవసాధుఁడాన[illegible]।
చ్చిన తెరఁగంపతయున్మగధ-సింహునకేర్పడఁ దెల్పి తగ్గవా।
తినివడిఁ బంపె సేనలకు-రేపున రేంద్రుఁడు పుష్పపట్టణం।
బునకరుఁగందలంచెనని-భూరిరవంబున చాటి చెప్పఁగన్॥ ౨౩౦॥

ఉ. ఆమరునాడు సైనికచ-యంబులు దేవగణంబులెల్లను।
త్రామునిఁ జేరవచ్చిన తె-రంగలరందన వెంటరాసము।
ద్దామవిభుత్వమొప్పమగ-ధస్తుతుఁ డైరవివంశవార్ధిరా।
కామృతధాముఁడేగనుర-యంబునఁ బుష్పపురంబు చెంతకున్

మ. మనుజాధీశుఁడు జూచెఁ బుష్పనగరిన్-మత్తద్విపేంద్రావళీ।
ఘనకర్ణవ్యజనానిలోద్ధతమగు-త్కల్లోలినీక్రమకాం।
చనకంజాతపరాగవాసితసమం-చత్సౌధవీధీచర।
ద్వనితాగానరసప్రమోదితసుప-ర్వన్నేత్రపర్వంబుగన్॥ ౨౩౧

సీ. ప్రాకారరత్నశా-ఖాకాంతులుడువీథిఁ,
గంకణగ్రహణవై-ఖరులఁ బూన।
సౌధాగ్రనిహితకాం-చనకుంభరుచిమిన్న,
వాకతమ్ములకుఁ బై-వన్నెయొసఁగ।
జలదుమధ్వజపటా-నిలము నందనఖేల,
దమరదంపతులకాహ్లాదమొసఁగ।
గోపురాగ్రస్థవజ్రోపలచ్ఛవులభ్ర,
కరిమేనికాంతులఁ గలసిమెలఁగ।

గీ. చైత్రరథసన్నిభారామ-సరసకుసుమ।
సమితిసౌలభ్యలహరిని-ర్జరమహీజ

చరదళులవిందునకుఁ బిల్వఁ-బరగు పుష్ప।
పురము నేత్రోత్సవము జేసె-భూమిపతికి॥ ౨౩౩॥

సీ. చంద్రకాంతోన్నత-సౌధవీథులను శా,
తక్రతవాశ్మవి-తర్దికలను।
విలసిల్లు గరుడప-చ్చలరచ్చలను విద్రు,
మస్తంభఘనకాయ-మానములను।
వైడూర్యవర్ణిత-ద్వారబంధములను,
గోమేధికాంచిత-కుట్టిమములఁ।
గలితకార్తస్వరా-గారరాజంబుల,
మరకతసోపాన-మార్గములను।

గీ. ప్రబలతరవజ్రఖచితగో-పానసులను।
రత్నదీపికలను పుష్య-రాగతోర।
ణములమౌక్తికసితవితా-నములదనరు।
మగధభూపతినగరమా-మనుజవిభుఁడు॥ ౨౩౪॥

క. చూచ్చెన్నిజసౌందర్యస।
ముచ్చయములు జూచి మోద-మునను లతాంగుల్।
మెచ్చికరపల్లవంబుల।
విచ్చలవిడి మేడలెక్కి-విరులొగిజల్లన్॥ ౨౩౫॥

శా. కాకుత్స్థాన్వయదుగ్ధవారినిధిరా-కాచంద్రునిం గాంచిన।
ప్రాకారాంచితమై చెలంగు విపుల-ప్రాసాదసీమన్సము।
త్సేకంబొప్పగ నిల్పి మాగధుఁడు మం-త్రిశ్రేణితో నిత్యమ।
స్తోకప్రీతి భజించువజ్రిసురయు-క్తుండైయు పేంద్రిన్ బలెన్॥

మ. భయమున్ భక్తియుఁ గల్గి మాగధుఁడు స-న్మానింపఁ దన్మంత్రిసం।
చయమెల్లంగను సౌజ్ఞతో మెలఁగ వై-చక్షణ్యమొప్పం బురీ।
నయవిద్వృందము వందులట్లు బొలుపొం-దం జేరి కీర్తింపదు।
ర్జయశౌర్యుండు దిలీపుఁడుం డెను సము-త్సాహంబుతో నప్పురిన్॥

శా. పారావారభయంకరానమితదృప్యచ్చాపశృంగారశృం
గారాంచత్పదధూతమానిలలనో-గ్రప్రస్థరాకారరా
కారాతీశ్రసదృగ్యశోహృతతమః-కల్పక్షమాభారమా
భారత్యద్రిసుతావరాదిదివిజ-ప్రస్తూయమానాకృతీ॥ ౨౩౮॥

క. వామాంకనివిష్టమహీ
జామూర్ధకలాపకాంతి-సంయుతవిలస
ద్వామభుజాంగదవంచిత
వామేతరబాహులగ్న-వరకేయూరా॥ ౨౩౯॥

మణిగణనికరము.

దినకరకులజల-ధితుహినకిరణా
వనరుహభవసుర-వరనతచరణా
దనుజసముదయహృ-దయభయదరణా
ఘనతరహితముని-గణభవహరణా॥ ౨౪౦॥

గద్య—ఇది శ్రీజానకీరమణచరణార్పిత మనశ్శతపత్త్రి హరిసగోత్ర
పవిత్ర కొటకలపూడి వేంకటరామపుత్త్ర విద్వద్విధేయ సరస
కవితాధేయ వేంకటకృష్ణనామధేయప్రణీతంబైన దిలీప
చరిత్రంబను మహాప్రబంధంబునందు
ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీమార్కండేయస్వామినేనమః.

దిలీపచరిత్రము.

తృతీయాశ్వాసము.

శ్రీమద్వైదేహీహృ
త్తామరసమిళిందనతశ-తక్రతుముఖనా
నామర్త్యబృందనిశితో
ద్ధామాస్త్రసమీరదళిత-దానకవందా॥ ౧॥

గీ. అవధరింపుము శౌనకా-ద్యఖిలమునుల
తోడనిట్లనిపలికెసూ-తుండుమగధ
మనుజనాయకకులమున-మనుకులీను
డాప్తతతితోడవసియించె-నతిముదమున॥ ౨॥

ఉ. అంతవసంతకాలమల-రారెసమస్తవియోగిమానినీ
స్వాంతదురంతకృద్భ్రమర-సంఘగరుత్స్వరుదుచ్ఛలద్వనో

ఫాంతనితాంతనూతనల-తాంతపరాగపరంపరాసమా
క్రాంతదిగంతరాంచదతి-కాంతరసాలనవప్రవాళమై॥ ౩॥

మ. సుమగుచ్ఛస్తనపాళితో మధుకర-స్తోకాలకశ్రేణితో
రమణీయారుణపల్లవాధరముతో -రాజన్మరాళేంద్రయా
నముతోఁ గాంచనకాంతితోఁ బికవధూ-నాదంబుతో సేవితో
త్తమవల్లీప్రమదాళితోఁ దగవసం-తశ్రీధరామండలిన్॥ ౪॥

శా. కాంతారాంతరసీమలన్దరుచుగాఁ-గన్పట్టెవల్లీమహీ
జాంతప్రస్థలతాంతసంతతివసం-తాశాంతకంఠీరవా
త్యంతక్రూరపలాశకోరకనఖా-గ్రానీకనిర్భిన్నసా
మంతానేకపకుంభనిర్గళితశుం-భన్మౌత్తికప్రక్రియన్॥ ౫॥

సీ. కలకంఠనాదంబు-కాహళధ్వనిగాఁగ,
దగుమరందము వసం-తంబుగాఁగఁ
జిలుకపల్కులుద్విజా-శీర్వాదములుగాఁగ,
వ్రాలుపూవులుదలఁ బ్రాలుగాఁగ
దుమ్మెదల్ హోమాగ్ని-ధూమరేఖలుగాఁగ
లతలు పుణ్యాంగనా-తతులుగాఁగ
వెలయుఁ లేఁజిగురుటా-కులునివాళులుగాఁగఁ,
గుసుమరజంబుభ-గ్గుండిగాఁగ

గీ. స్థలసరోజాతతతులుగం-ధచషకములు
గాఁగ మీనధ్వజుఁడుయాజ్ఞి-కతవహించి
కడిమి మీఱఁగఁ గావించె-ఘనవివాహ
విధులు మాధవవనరమా-మిధునమునకు॥ ౬॥

మ ధరణీభాగమునన్వసంతుఁడనువృ-త్రిధ్వంసికోపించిభీ
కరవాతూలపవిత్రహారములవృ-క్షక్ష్మాధరశ్రేణికిం
గరమొప్పారెడుపండుటాకులను బె-క్కల్ద్రుంపఁదోఁ తెంచునె
త్తురుబోట్లోయన బాలపల్లవముల-స్తోకప్రభన్భాసిలెన్॥ ౭॥

సీ. సలలితచందనా-చలకూటములయందుఁ,
బలుచందములఁ గ్రీడ-సలిపిసలిపి
సాలతమాలకం-కేళీపలాశాది,
నిఖిలాగములనీడ-నిలచినిలచి
కలితమాకందకం-దళగళన్మకరంద,
ధారాజలంబులఁ-దడసిదడసి
మల్లికాదిలతాం-తల్లికావళులందు,
బాగుగానుయ్యాల-లూగియూగి

గీ. యఖిలసరసులయందీత-లాడియాడి
పుష్పాదులదిన్నియలయందుఁ-బొరలిపొరలి
మందగంధవహార్భక-బృందమిపుడు
సంచరించును వనులవ-సంతములను॥ ౮॥

క. దక్షతహేమంతహిర
ణ్యాక్షోగ్రజుఁ బ్రచ్చి వెలయు-నట్టిమధున్నృహ
ర్యక్షునినఖరములోయన
వీక్షింపపలాశముకుళ-వితతులు దనరెన్॥ ౯॥

శా. వచ్చెన్భాస్కరుఁడుత్తరంబునకుఁ గ-ర్వస్ఫూర్తితోఁ గూయఁగా
జొచ్చెం గీరములున్పికంబులునహ-స్తోమంబులుద్వృత్తిచే
హెచ్చెం గెంజిగురాకు బాకుఁగొని పు-ష్పేషుండుదుర్వారుఁడై
వ్రచ్చెం బాంథమనస్సరోజములుస-వ్యంబైనయయ్యామనిన్॥ ౧౦॥

మ. తరుణాపుష్పితకింశుకంబులమరం-దస్నేహసాంద్రంబులై
చరదిందిందిరకజ్జలోజ్జ్వలములై-ఛాయాసమాచ్ఛాదిత
స్ఫురదంఘ్రిస్థలులై దిగంతరనట-చ్ఛోభాతిహృద్యంబులై
కరదీపంబులవంగనయ్యెడఁ దగెం-గాంతారభాగంబులన్॥ ౧౧॥

శా. కీరంబుల్ మృదువైనశబ్దములుగు-ల్కింపంబికంబుల్ మనో।
జ్ఞారావంబునఁ జాడమందపవనుం-డత్యాదరస్ఫూర్తిఁ జె।
న్నారన్దీరికలెల్లదిద్దగనుమ-త్తాళుల్ ప్రశంసింపక।
న్నారన్నారుఁడుజూడనాడిరిలతా-జ్ఞాస్యల్ మనుప్రీతిగన్॥

మ. అరుణాస్తోకపలాశదర్శితసము-ద్యత్సాంధ్యరాగంబుభా।
సురరోలంబగరుత్ప్రకల్పితతమ-స్తుత్యంబుసత్కోరకో।
త్కరనక్షత్రసమేతమైతనరెకాం-తారంబకాలత్షప।
న్వరుసంగోకిలసచ్చకోరతతికా-నందంబుగావింపుచున్॥ ౧౩

సీ. ప్రసవితాశోకస్మ-రప్రతాపోజ్వల,
జ్వలనంబులకుధూమ-సమితులగుచుఁ।
గమనీయమల్లికా-కాంతోపకంఠసీ,
మలకునీలాచ్ఛధా-మంబులగుచుఁ।
బ్రవహితనవపుష్ప-రసతటినీప్రక,
రంబులకిందీవ-రంబులగుచుఁ।
గాననలక్ష్మీము-ఖప్రదేశములకు,
ఘనతరకుటిలాల-కంబులగుచు।

గీ. విరహిణీమానసంబులు-గరుగపంచ।
శరునికీర్తింపుమనుసము-త్సాహమునను।
సకలవనములనెప్పుడు-సంచరించు।
సమదషట్పదచయములా-సమయమునను॥ ౧౪॥

చ. అనుమతుఁడైవసంతుఁడుర-యంబునవచ్చెనటంచుఁదత్తరం।
బునమకరందగంధజల-పూరముకుంజగృహంబులన్వనాం।
గనలాగిచల్లితీర్చెవని-గారపుముత్తెపుముగ్గులోయనం।
గనదగునయ్యెడన్ మలయ-గంధవహచ్యుతపుష్పబృందముల్॥

మ. కలితోరుస్తబకస్తనాగ్రములభృం-గంబుల్ నవేంద్రోపలో।
జ్వలధామచ్ఛవిభాసిలంగిసలయో-ష్ఠంబుల్ చలింపన్ మరు।
చ్చలదుత్కృష్టలతాంగనామణులులా-స్యక్రీడలం దేలిరిం।
పలరారంగవికస్వరోచ్ఛవనవా-ట్యాగారభాగంబునన్॥ ౧౬॥

మ. తిలకాంచన్ముఖసంచరద్భ్రమరకో-త్సేకంబుతోగుబ్బగు।
త్తులపైపల్లవకంచుకాంచలములాం-దోళింపఁ జెల్లంబుగా।
వలపుల్ మీరవసంతునిన్ రతులకే-వం దేల్చుచున్నానన।
స్థలినిట్టూర్పునిగుడ్చెనోయనజగ-త్ప్రాణంబువీచెన్గడున్॥ ౧౭॥

మ. తలపన్భూమిరుహంబులత్తరినిని-స్తంద్రంబుగాఁబువ్వతే।
నెలువర్షింపరజోమలీమసతచే-నిర్యుక్తయైపల్లవా।
మలహస్తంబులపుష్పజాలకతతిం-బ్రాపించునీరార్పుచున్।
బిలుచున్నాథునింబికస్వరముతోఁ-బ్రీతిన్ వనశ్రీఁజగన్॥ ౧౮॥

మ. కలకంఠీరవమొక్కచోటనొకవం-కన్సారికాబాలికా।
కలనాదంబొకచెంతమత్తమధులి-ట్గానంబువేఱొక్కచో।
విలసత్కీరవధూవచోవిభవము-ర్వన్ భాసిలెంబాంధులన్।
గెలువన్వచ్చినశంబరాంతకచమూ-ఢక్కాశానినాదంబులై॥ ౧౯॥

మ. సుమనర్గపల్లవజాలభూషితములై-సొంపొందిహేమాభిరా।
మ్యములజ్జారుతరేంద్రవైభవముల-న్మందారకల్పోత్తమ।
ద్రుమసౌరభ్యపరంపరోన్నతిమరు-త్సోమప్రచారంబులం।
గమనీయాతనుసంపదంగనియెస్వ-ర్గస్ఫూర్తినారామముల్ ౨౦॥

చ. తనయునివైభవోన్నతిము-దంబునఁజూచుచుదక్షిణాశనే।
ననయముసంచరింపఁబ్రియు-లైనసరోజినులన్ గ్రమక్రమం।
బునఁగృశియింపఁజేయహిమ-పుంజమటంచురథంబుద్రిమ్మరన్।
దినమణిద్రిప్పెనోయనను-దీచికిరాదొణగెన్ రయంబునన్॥ ౨౧॥

చ. వనరుహబాంధవుండు హిమ-వర్గములన్విదళింపనుత్తరం
బునకరదంబు విక్రమస-ముజ్జ్వలులై నడిపింపమారుడు
న్దవదగు తేరుదీర్చికిను-దగ్గగ తిన్నడిపించు నోయనం।
గొనగొని వీచె బాంధులెదఁ-గుందఁగఁ గందపుఁగొండగాడ్పొగిన్॥

ఉ. కేళిసరంబులన్మదన-కేళులు దేలురథాంగదంపతుల్।
తాలిమిలేక సాంధ్యసము-దంచితరశ్ములటంచుఁ జూడఁగం।
కేళులుకర్ణికారములు-కింశుకముల్ మహీనుల్లసిల్లెహో।
రాశులుగా బహుప్రసవ-రక్తరుచిస్థగితాంబరంబులై॥ ౨౩॥

ఉ. కోరకదంతపఙ్క్తులను-గుచ్ఛకుచంబుల బాలపల్లవో।
ద్గారరదాంశుకంబులను-దంచితపుష్పరుచిస్మితంబులన్।
భూరివసంతయౌవనవి-భూతిమదభ్రమరాలకంబులన్।
సారసపత్త్రిలోచనల-చందములన్గనుపట్టెమల్లికల్॥ ౨౪॥

శా. పూచెం గింశుకకింకిరాతవిటపుల్-పూదీవెలల్లాడఁగా।
వీచెంజందనశైలమారుతములు-ద్వృత్తిన్ ధనుర్గపాణియై।
లేచెం బాంధులనేచదర్పకుఁడుప్రా-లేయాంబుసంహారియై।
కాచెందమ్ములనుత్తరాభిముఖతం-గంజాప్తుఁడయ్యామనిన్॥ ౨౫॥

క. ఈరీతి వసంతము జగ।
దారాధ్యత దనరసార-సాననమగధ।
క్ష్మారమణసుత సుదక్షిణ।
నారీమణి కేళికావ-నంబున కెలమిన్॥ ౨౬॥

చ. తనసుకుమారరూపలలి-తద్యుతులన్ బ్రియపూర్వకంబుగాఁ।
గనుఁగొనియూడిగంపుచెలి-కత్తెలు నెమ్మది సంతసిల్లఁగాం।
జనసిబికన్ వసించి పెలు-చన్జనియెన్ మధులక్ష్మి జూడఁగా।
ననుమతి నేగు సావయవ-యైనమనోజునిమాయయో యనన్॥ ౨౭॥

క. ఈకరిణిం జనిచనినా।
ళీకాననహేమసిబిక-లీలావనిసు।
త్సేకమునడిగ్గరత్నఁతు।
లాకోటినినాదములు జె-లంగంగడిమిన్॥ ౨౮॥

గీ. అందలము డిగ్గి గురుతరా-నందమునను।
గామినీమణి గోస్తనీ-కాయమాన।
సలలితచ్ఛాయ నిలిచె నె-చ్చెలులుదాను।
సురుచిరారామవిభవంబుఁ-జూచుచుండ॥ ౨౯॥

చ. ఇరుదెసలం జెలంగెడుమ-హీజములన్ వసియించు నీడజో।
త్కరములమంజులార్భటులు-దారగతిం దనరారెఁగాననేం।
దిరలుసమీపమందనుమ-తిన్మగధాత్మజ సంచరింపఁగా।
వరుసనొనర్చు తత్కుశల-వార్తలొకో యనుచుండనయ్యెడన్॥ ౩౦॥

ఉ. పల్లవపాణిపైయుభయ-పార్శ్వలతల్ పవనప్రయుక్తలై।
తెల్లని క్రొవ్విరుల్ గొడమ-తేఁటుల పాటలు నీటుఁ జూపుచుం।
జల్లెలతాంగులీకరణి-సమ్మతిభావివివాహవేళల।
న్దెల్లముగాఁగఁ జల్లుదురు-దీవనప్రాలని తెల్పుకైవడిన్॥ ౩౧॥

క. వీకన్జెలికత్తెలతో।
నీకరణిం జిత్రగతిమ-హిం దనరెడుకే।
ళీకాననమున నవనా।
ళీకాననముదముమదిఁద-లిర్పం దిరుగన్॥ ౩౨॥

చ. చికురము జారనిక్కియిరు-జేతుల గేదగి పువ్వు లింపుగా।
నొకచెలి గోయుచుండి గళ-హుంకృతిఁ బల్లవబింబబంధుజీ।
వకుసుమశేముషిం దనదు-వాతెరపై కదుదెంచుచున్నయా।
పికశుకబంభరావళుల-బెగ్గిలఁ జేయును మాటిమాటికిన్॥ ౩౩॥

ఉ. బాలరసాలభూరుహము-పైకెగఁ బ్రాఁకిన మల్లికాలతం।
గేలటు సాచి వేఱొకస-ఖీమణి పువ్వులు గోయుచుండ వా।

చాలతనొప్పఁ గోయిలల-సద్గతిపల్లవమంచు వచ్చియా।
కేలుపయిన్బడన్విదల-కించెను కంకణపఙ్క్తి మ్రోయఁగన్॥ ౩౪॥

శా. నాళీకాయతలోచనాహృతలతాం-తంబైన కంకేళిను।
త్కేళిం దాచిలతాంగియోరుతనుర-క్తింబువ్వు దేరంగమ।
త్తాళుల్ క్రైరవబుద్ధిఁ గన్నుఁగవ డా-యన్నా సతత్పువ్వు లి।
ట్టాళింబారఁగఁ దోలె గంధఫలిసా-భ్రాత్రంబు వాటింపుచున్॥

ఉ. చెన్నుగ వేడ్కతో నిరవ-శేషము గామగుపల్ల వేరువుం।
గ్రొన్ననలన్నియున్నెదకి-కోయఁగ నందొక కాంతనవ్వియా।
పొన్న నెఱ్ఱొవ్విరుల్ మరలఁ-బుట్టఁగఁ జేసెను బువ్వుఁ జేరఁగాఁ।
గన్నియలన్య భూరుహని-కాయము చెంతకుఁ బోవకుండఁగన్॥

చ. అతివలతోడ నొక్క జల-జాననయీ తిలకావనీరుహం।
చితకుసుమంబులన్ నిరవ-శేషము జేసెదనంచు పంతముల్।
కుతుకముతోడఁ బల్కి వడిఁ గోయఁగఁ జొచ్చెను బువ్వులాత్మద్రు।
గ్వితతులనంతకంతక భి-వృద్ధము లౌటయెఱుంగ దక్కటా॥ ౩౭॥

గీ. అభినవప్రసవశ్రేణు-లాత్మపాణి।
పల్లవస్పర్శనమునను-ద్భవము జెందఁ।
గామినీమణు లెల్లమా-కందములను।
గోయఁజొచ్చిరి వేడ్కతోఁ-గుసుమములను॥ ౩౮॥

క. ఒక చెలియ శేషముగఁ జం।
పకమునఁ గ్రొన్ననలఁ గోసె-మధుజృంభణమా।
మకముఖరాగము పేక్షిం।
పక పూసెనటంచుఁ గోప-పడెనో యనఁగన్॥ ౩౯॥

క. వనలీభూమిరుహంబున।
ఘనముంగల్లు మియకుండ-మాధవు నిక్రుపన్।
జనియించె ననుచుఁ గోసిరి।
వనితారత్నములు విరులు-వకుళమునందున్॥ ౪౦॥

క. తరుణులు వసంతలక్ష్మీ।
పరిరంభితమగుచు మిగుల-భాసిల్లు లస।
త్కురవకమునఁ గోసిరి మృదు।
కరములు గ్రొన్ననలు తనువు-గందక యుండన్॥ ౪౧॥

గీ. పలుకులనుకర్ణికారముల్-పాటలను బ్రి।
యాళువుల్ సింధువారము-లాస్యపవన।
ములనపేక్షింపక వ్వేళఁ-బూచెననుచుఁ।
గొమ్మలందంద పువ్వులఁ-గోసిరిట్లు॥ ౪౨॥

రగడ.

కన్నెరమ్ము మా-కందము నీడకుఁ।
బొన్నపువ్వులా-బోటిని వేఁడకు।
ముదమునఁ జక్కని-మొగ్గలు గోయుము।
మదషట్పదముల-మరలఁగఁ జేయుము।
కేలుఁ జాచి కం-కేళిని ముట్టకు।
బాలనెలంతుక-పాదము మెట్టకు।
కుందజాలముల-కుం జెలుఁ జూపుము।
మందయానరో-మగుడుపు కోపము।
దూరము పోకిఁక-దొరకదు కీరము।
వారిజాస్య నీ-వంకనె నేరము।
కొండగోఁగులవి-గోయకు మిక్కిలి।
కొండెము జెప్పను-కొట్టకు మిక్కిలి।
పుష్పమిత్ములా-బోటిక సంగము।
గడునుతనంబడి-కాదు దొలంగుము।
చానవేగఁ జను-సంపఁగి తీగకుఁ।
దేనెవానలా-తెరవున నేగకు।
వారిజాస్యమన-వారినిఁ జేరుము।

కోరిమల్లికా-కుసుమము లేరుము।
ఇందువదననీ-వెంచకు నేరము।
కందె మొగంబే-గకుకడుదూరము।
కోరకంబులవి-గోయుటఁగూడదు।
మారువల్క కా-మానినిబాడదు।
మోవిబింబమని-మొగిసెను కీరము।
మావిగున్న కిఁక-మానువిచారము।
బాలకింశుక-ప్రసవము లేటికి।
కేలుసాఁచియొసఁ-గెదవాబోటికిఁ।
బోగడపువ్వులా-బోటికిఁజూపకు।
మిగులదొరకెనం-పెఁగలీతేపకు।
సింధువారముల-శేషముగోయను।
బంధుజీవములు-బహుళములాయెను।
కలికికబ్బెతిల-కంబునఁబువ్వులు।
మొలక లెత్తె మో-మునఁజిఱునవ్వులు।
పసరుమొగ్గలా-పజ్జకుఁబోవకు।
ప్రసవరజమునీఁ-పైఁబడు లేవకు।
గరితప్రియాళువు-గాదదిబోకుము।
కురువకంబులవి-గోయఁగరాకుము।
వకుళాగమునకు-వడినాళొమ్మను।
పకపకనగకీ-బాటనుబొమ్మను।
బొండుమల్లెలా-పొలఁతినివేఁడకు।
నిండుమూటలివి-నెలఁతుకవాడకు॥ ౪౩॥

క. లలనామణులీరీతిని।
బలుకుచుఁబువ్వంటు లేరి-పరమప్రీతిన్।
జలకాకరమునకేగిరి।
నలిలక్ష్మీడేచ్ఛమాన-సంబులఁబొడమన్॥ ౪౪॥

మ. స్వనదున్మత్తమధువ్రతోత్కరగరు-త్సంభూతవాతోన్నమ।
ద్ఘనపాథోజపరంపరోజ్జ్వలపరా-గచ్ఛన్న తీరంబుకో।
కనదోత్కృష్టవిభారుణీకృతకన-ద్గంభీరవాఃపూరమం।
గనలెల్లన్ జనిచూచిరత్తరినిత-త్కాసారముత్కంఠచేన్॥ ౪౫॥

చ. లలితలతాంతరేణుపట-లస్థగితావయవాభిరామలై।
పొలఁతుకలందఱుంబటిక-బూసినభర్మశలాకలన్ శర।
జ్జలధరలేశసంవృతని-శాకరరేఖలఁగేణి సేయుచున్।
నిలిచిరితత్సరోవరవి-నిర్మలతీరమునస్మదంబునన్॥ ౪౬॥

ఉ. ఆసమయంబునం బ్రియవ-యస్యసుదక్షిణఁజేరిపల్కెను।
ల్లాసముతోడఁజూడుకమ-లచ్యుతమంజుమరందబృందసం।
వాసితశీతలప్రబల-వాఃపిహితైకమహాప్రదేశమై।
భాసిలుఁజక్రవాళగిరి-పద్ధతినీసరసీతటంబిలన్॥ ౪౭॥

మ. అరవిందంబులుతావకాననవిలా-సావాప్తికైయీసరో।
వరమధ్యంబునభానుగూరిచితపో-వ్యావృత్తిచేనిల్చెవై।
ఖరిఁగన్పట్టుభవన్నిశారమణసం-కాశాస్యమెచ్చోటతా।
మరలెచ్చోటఖరాంశుఁడెచ్చటనసం-బంధంబుబింబాధరా॥ ౪౮॥

చ. లలనవినమ్రకంజముకు-ళంబులువాఃప్రతిబింబితంబులై।
కలితభవత్పయోధరయు-గచ్ఛవిఁబూనఁదలంచెఁగానసీ।
సలలితపాదపల్లవము-సాటికిరాదగవంచుఁదోఁచుఁగే।
వలమగుసౌమనస్యవిభ-వంబిటమీఁదటఁగల్గకుండినన్॥ ౪౯॥

క. కులవిరాజత్కుంజర।
సాలాశోకమయిభరిత-జలజోత్పలమై।
బాలామారునితూణము।
పోలికనేతత్సరంబు-పొలుపొందుఁజుమీ॥ ౫౦॥

మ. రమణిత్వత్పదచ్ఛవింబరగుకూ-ర్మంబుల్ భవన్నేత్రవి।
భ్రమతన్భాసిలుమీలుతావకకుచ-ప్రత్యర్థులౌచక్రివా।

కములత్యంతవినీలయుష్మదలక-ఖ్యాతంబులౌ పుప్పలి।
ట్సముదాయంబులు గల్గియీకొలను నీ-చందంబునన్ రాజిలున్।

చ. లలితగతిన్ జెలంగు సలి-లభ్రమసన్నిధి నొప్పు బాలశై।
వలలత వీచికాతతుల-వక్రతఁ గైకొని నాభిచెంగటం।
బొలుపగు నీదు నెత్తురుల-భుగ్నతఁ బూని నరోమరాజితోఁ।
గలికి సమానమై తనరెఁ-గన్గొను నెమ్మిగ మెత్తియద్దెసన్॥ ౫౨॥

కం. అంబుధినీరమతిత్షా।
రంబను చన్నోసియీస-రస్సునకామో।
దంబునఁ జను దెంచిన కా।
దంబినియను నీలకుముద-తతిరుచి దనరున్॥ ౫౩॥

క. ఏతత్కాసారజలో।
ద్భూతంబగు శైవలంబు-భువి తావక జీ।
మూతశ్యామలకచ వి।
ఖ్యాతిం జెన్నారు వికసి-తాంబుజవదనా॥ ౫౪

ఆ. అనుచుఁ బ్రియవయస్య-యగు సుభాషిణి బల్క।
విని ధరాధినాథ-తనయ మెచ్చి।
చెలులతోడఁ గూడి-వెలిపావడలు గట్టి।
శయములందు శృంగ-సమితిఁ బూని. ౫౫॥

క. ఆతరువాతం గడఁగి గృ।
హీతపరస్పరకరద్వ-యీభాసురలై।
నాతులు మత్తమరాళుల।
రీతిఁ జలములలోనఁ జొచ్చి-క్రీడించిరొగిన్॥ ౫౬॥

మ. అకలంకేందునిభాస్యలీకరణి నా-హ్లాదంబుతో నిర్మలో।
దకకేళీనిరతిన్ జెలంగఁ గనుద-ద్వక్షోజహస్తాస్యదృ।
క్చికురామ్రేడితకోకకోకనదరా-జీవాళిశైవాలవ।
ల్లిక మైపంకరుహాకరంబు విలసి-ల్లెం బెంపు రెట్టించుటన్॥ ౫౭॥

ఉ. నీరములోన నొక్కతరు-ణీమణి గ్రుక్కనమున్గి తేలిశృం।
గారముగాఁగఁ గొప్పకర-కంజములెత్తి విదల్చుచుండ యా।
కారసపత్రలోచనక-చంబుఁ గనుంగొని పారఁ జొచ్చె కా।
సారము రాళముల్ చినుకు-సాగినమేఘమటంచు భీతితోన్॥ ౫౮॥

ఉ. వేరొకబాల కేలనర-విందము గ్రుక్కనఁ బూని మున్ను నీ।
హారకరోజ్జ్వలంబగు ని-జాస్యముపై సలిలంబు చల్లరం।
భోరుపరంపరం బటుత-రోద్ధతి బెగ్గిలఁ జేయుదృక్తతిం।
జారుతరోరుకాంతి పెలు-చం బెదరించు మెఱుంగుపోలికన్॥ ౫౯

శా. వారిన్వేఱొకవారిజాస్యచతుర-త్వంబొప్పఁగా మున్గి కేల్।
పైరం జిల్లఁగఁ జేయ వేఱొకతెత-త్పాణిన్నిరీక్షించిక।
హ్లారభ్రాంతిని లాగలాగు నెడన-య్యబ్జాస్య పూఁబోళ్ళకుం।
బారావారసముద్ధతేందిరగతిం-బ్రత్యక్షమై రాజిలెన్॥ ౬౦॥

చ. పొలఁతుకలందఱొక్కవిరి-బోణి మొగంబు పయింగరంబులం।
దిలకముఁ జారజల్లుకమ-నీయజలంబలరారెపద్మిమల్।
లలితసరోరుహంబులక-ళానిధిపై సహజన్ముఁడౌటలోఁ।
పలఁగ సుపట్టుమచ్చవిడఁ-బారఁగఁ జల్లుమరందమోయనన్॥ ౬౧॥

ఉ. బాలులు గట్టియొండొరుల-పైలతికాంగులు జల్లులాడు కా।
సారపయఃకణంబులొగి-సారసపత్త్రములందు నిల్చి పా।
ల్పారెసుదక్షిణాముఖసు-ధాంశుని వేడుకతోడఁ జూడఁగాఁ।
జేరఁగ వచ్చియచ్చట వ-సించినచక్కనిచుక్కలోయనన్॥ ౬౨॥

క. ఒకరంభోరువు పైపై।
ఱొకమదగజయాననీర-మొగిజల్లినఁ జా।
లక యా బాలిక తావే।
ఱొకకేసరిమధ్య చెంత-కొయ్యనఁ జనియెన్॥ ౬౩॥

చ. శిరమున కల్వరేకొకతె-జేర్చి భవానిగతిం జెలంగఁగా।
మరసము కేలఁ బూనియొక-మానిని భార్గవిరీతి భాసిలెన్।

సరసిజసంభవేందుముఖి-చందమునన్ విలసన్మరాళికా
పరివృతయౌచు వేఱొకతె-భాసిలె తజ్జలజాకరంబునన్॥ ౬౪॥

ఉ. చేడియలయ్యెడం గనక-శృంగము లెత్తి జలంబు మీఁదికిన్
వేడుకతోడఁ జిమ్మ వినువీధికి తత్సలిలంబు పోవుచుం
జూడఁగ నొప్పెఁ గాంత లిటు-చొచ్చి కలంపక నందు నిల్వఁగా
నోడి సుపర్వలోకనది-కొయ్యనఁ గాఁపుర మేగు కైవడిన్॥ ౬౫॥

సీ. ఒకహంసయాన వే-ఱొక బిసభుజ మీఁద,
సుదిరిఱొమ్మున నీరు-బోదివిజల్ల
నొకకీరవాణి వే-ఱొక్క బింబాధరి,
నంబుజాతమున వే-యంగ నరుగ
నొకయళివేణి వే-ఱొక పువ్వుబోఁడితోఁ,
జెలఁగి వాక్కలహంబు-సేయుచుండ
నొకపికకంఠి వే-ఱొక పల్లవాంఘ్రినిఁ,
దెంపున నీటిలో-ముంపఁబోవ

ఆ. నొకపయోదవేణి-యొక సాంకవామోద
యొక్క కాంచనాంగి-యొక్క రామ
వలదటంచు వారి-వారి నివారింప
వారి వెడలె మగధ-వరతనూజ॥ ౬౬॥

క. పేలవమగు కౌనుకుచా
భీలోన్నతి వణఁక బిసదు-పెంపు వహింపం
బాలక పదములు దొట్రిల
బాలిక యొక చెలియ కేలి-పైఁ గేలిడుచున్॥ ౬౭

వ. ఇవ్విధంబున నీరధారాసమావృతయై ధారాధరమండలంబు వెలువడి విలసిల్లు క్రొక్కాఱు మెఱుంగు తెఱంగున తారకలనుసరింప తరణికిరణావరోధంబు పరిహరించి రంజిల్లు సాకారయగు శాకారజనిపోలిక సామాన్యవల్లికావేల్లితయై సంక్రందనవనంబుననుండక

వెలికరుగుదెంచి కనుపట్టు జంగమకల్పలతిక కైవడి శర పరంపరలతోఁ దరకసంబుననుండక బైకెక్కిన పంచబాణుని కృపాణిక పగిది నచ్చరవువ్వుఁబోండ్లు గొలువ పాలకడలి వెడలి వెలుంగు వెలిదమ్మియింటి వెలందిచందంబునఁ బ్రియవయస్యలతో జలజాకరంబు వెలువడి పులిగడిగిన ముత్తియంపు వడువున మెఱుంగు దోమిన కనకశలాక కరణి మార్తాండమయూఖలాలసయగు పద్మినిభంగి సానఁబట్టిన మానికంబు రీతి, శరదాగమంబునఁ జూపట్టు చంద్రరేఖ సరణి, సావయవయగు శంబరారాతిమాయ తీరున, మత్స్య కచ్ఛపమకరకుళీరాది జలజంతుసముల్లసితంబై పంచబాణప్రతాపపావకసముద్ధితధూమమాలికావిరాజమాన రక్తరాజీవరాజీసముద్గత సమదషట్పదరేఖాసమంచితంబై బాలశైవాలవల్లికాపరివృతంబై గంగ త్తరంగ డోలికాందోళిత మరాళ రథాంగ విహంగాది సకలసలిలాండజ కోలాహలమనోహరంబై కనుపట్టు నిజవారిపూరంబు నిరీక్షించ నేతెంచిన జలాధిదేవతయనన్ దీపించుచు కాసారతటంబున నిలువ నమ్మత్తకాశిని యనుంగు చెలియలు శరచ్చంద్రచంద్రికా ధవళంబులగు మణుంగుచీరలఁ దడియొత్తి నఖరంబులఁ జికురంబుల చిక్కువాపి చందనాగురుధూప ధూమంబులఁ గ్రొవ్వెద నీరార్పుచుఁ గొప్పువెట్టి కుసుమదామంబులు జుట్టి నిటలతటంబున దిలకంబుఁ దీరుగాఁ బెట్టి చందనంబందంబుగా మేన నలంది మణిమయాఖిల మహనీయభూషణంబులఁ దత్తదుచితప్రదేశంబుల నలంకరించి బంగరుచెఱంగులఁ జెలంగు చెంగావిరంగు మెఱుంగుదువ్వలువ లొసంగఁ దదీయాంశుకాభిరామయై మగధరాజనందన మనోహరాకారయై పల్లవితవల్లికలనుల్లంఘించు తెఱంగున సంధ్యారాగ సమంచిత శశాంకరేఖ నాక్షేపించు కైవడి బాలాతప విభాసమానయగు పద్మిని నుల్లసంబాడు వడువున వెలుంగుచు సఖీజన పరివృతయై కార్తస్వరగోపానసీఖచితవజ్రోపల మాలికా ప్రతిబిం

బద్ధ్వగుణీకృత మౌక్తికరంగవల్లికావేల్లిత మరకత మణిమయ సోపానమార్గంబును, కస్తూరికాకర్దమస్థగితగోమేధిక కుట్టిమంబును, ప్రాగ్ద్వారప్రాంతవిభాసమాన శాతకుంభకుంభగుంభిత విధుశిలామయ వితర్దికోపరి విలంబమానవిద్రుమ పంజరబద్ధకీర శారికా కలరవమందీకృత పరిచారికాప్రాగల్భ్యంబును, చిత్రితసుర సంగరసమంచిత భిత్తికాభిరామంబును, గారుత్మతశిలాకల్పిత గవాక్షమార్గసమాగత కాలాగురుధూపధూమమాలికామలినీకృత వితానప్రాంతవిలంబమాన విమలముక్తాఫలగుళుచ్ఛంబును, కటాస్తరణ రారాజ్యమాన మధ్యప్రదేశంబును, స్ఫటికస్తంభసంఘటిత కాంచనపాంచాలికాంచితకరాగ్రవిరాజమాన మహితమాణిక్య దీపికానికాయతిరోహిత తమిస్రపటలంబును, తళత్తళాయమాన తపనీయాదర్శదర్శనీయంబును, శృంగారరసతరంగిత వైడూర్యవలభివర్ణితంబును నైన తదారామాంతరంబునఁ దనరారు మహనీయమందిరంబుఁ బ్రవేశించి సమంచితప్రదేశంబున సుఖాసీనయై వీణావినోదంబునఁ బ్రొద్దుపుచ్చుచుండెనయ్యవసరంబున. ౭౮॥

ఉ. వైరిధరాధినాథమద-వారణకేసరియై ధరిత్రిఁ జె
న్నారుదిలీపునర్మసచి-వాగ్రణి తత్ప్రమదావనంబుఁ గ
న్నారఁగఁ జూడ వచ్చి మధు-రాయితమైన తదీయచారువీ
ణారవమాలకింపు మన-నంబున సంతసమందెఁ గ్రక్కునన్॥ ౭౯॥

ఉ. అందములుల్లసిల్లఁగ స-మంచితవృత్తులనట్లు వీణ సే
కెందలిరాకుఁబోఁడి పలి-కించు నొపీనులకయ్యె వింతగా
విందిపుడాతలోదరిని-వేగమె చూతునటంచుఁ బోయివా
కందము మాటు నన్నిలిచి-కన్గొనె నత్తరుణీలలామమున్॥ ౮౦॥

క. కనుఁగొనె నితఁడు జగజ్జన
వినుతములగు తద్విలాస-విభవంబులనున్।

మనమున వెఱగందితలం
చెను మహికరుదెంచె వేల్పు-జేడియ యంచున్॥ ౮౧॥

వ. తదనంతరంబ. ౮౨॥

క. అనిమేషత్వము లేదీ
కనకాంగికి సుపర్వకాంత-కాదూహింపన్।
మనుజాంబుజదళాక్షియె
యనుచు న్నిర్ణీతబుద్ధి-యై యా వెనుకన్॥ ౮౩॥

చ. సురుచిరరూపసంపదల-శోభిలుటన్ వరసౌకుమార్యవి
స్ఫురణ చెలంగుటన్ బ్రబల-భూపులు దాల్చుట భామినీమణీ
పరివృతయౌటయూ మగధ-పార్థివపుట్టియు కాఁదలంచి తా
నరిగనిజావనీపతిబృ-థాగ్రణి చెంతకు వింతఁ దోఁపఁగన్॥ ౮౪॥

క. ఈకరణి నరిగి శక్రశి
లాకల్పితమగు సముజ్జ్వ-లస్థలి చిత్రా
లోకనపరుఁ డగు తద్ధర
ణీకాంతునిఁ జూచి యిట్లు-నెన్వేడుక తోన్॥ ౮౫॥

చ. నరవర యీపురాంతికము-నన్ దపరారెడు పువ్వుఁదోఁటకే
నరిగి సుధారసంబు గల-యం బ్రవహించిన రీతి వల్లకీ
వరరవముల్లసిల్లఁ జెలు-వంబుగ నిట్టు విపంచిమీటు సుం
దరి శోబగట్టిదో కనుగొ-నన్వలెనంచుఁ దలంచి చెచ్చెఱన్॥ ౮౬॥

క. చనితొక మాకందము చెం
తను పొంచి తదీయరూప-తారుణ్యములం
గని వెఱగందుచు నీకున్
వినుపింపఁగ వచ్చితిని వి-వేకధురీణా॥ ౮౭॥

క. నరకిన్నర విద్యాధర
గరుడోరగ సిద్ధసాధ్య-గంధర్వులు।

త్తరుణీమణులాబింబా।
ధరికిన్ సరి రారుచారు-తరరూపమునన్॥ ౮౮॥

సీ. అంకురితత్రపా-సంకలితస్మితం,
బతిసితాపాంగలా-లితవిలాస।
మసదృశాభ్యుదితరో-మావళీతారుణ్య,
మత్యంతసౌకుమా-ర్యాస్పదాంగ।
మసమసాయకవికా-రాక్రాంతమానసం,
బనుదినసంవర్ధి-తాభిరామ్య।
మాలోకనీయస్థ-నాతిశయోదయం,
బపహృతబాల్యచే-ష్టానుమోద।

గీ. మభ్యసితమితచతురవా-గమృతసార।
మంచితాగణ్యలావణ్య-మతులరమ్య।
మఖిలలోకైకసంస్తుత్య-మగుచుఁబొడమె।
నభినవంబైనయౌవనం-బబ్జముఖికి॥ ౮౯॥

క. వరచైత్రంబునదగులత।
సరణిందోలకరినిదనరు-చంచలరీతిన్।
శరదాగమమునదగుహిమ।
కరకళగతిజవ్వనమునఁ-గలికిచెలంగెన్॥ ౯౦॥

చ. తరగలఁబాగఁదోలునుస-దావళులౌరసదావళిందిర।
స్ఫురణముసేయునెప్పుడున-ఖద్యుతిఖద్యుతికొనుకొప్పుకో।
ప్పురువడిఁగాంచుకంధరస-మున్నతికంధరయుజ్వలాకృతిం।
దరముదరంబునుందరమె-తత్తరుణీమణిరూపమెన్నగన్॥ ౯౧॥

ఉ. తమ్ములుపాదముల్ మధుహి-తమ్ములుపల్కులుగండుతేఁటిమొ।
త్తమ్ములుముంగురుల్ సునిశి-తమ్ములుచూపులుచక్రవాకపో।
తమ్ములుచన్నులచ్ఛలలి-తమ్ములుకన్నులుమల్లికాలతాం।
తమ్ములులేఁతనవ్వులమి-తమ్ములుతత్తరుణీవిలాసముల్॥ ౯౨॥

గీ. హంసగమనోజ్వలఖ్యాతి-నలరునడలు।
కలితకమలాభిరామవిఖ్యాతిఁగాంచుఁ।
గన్నుగవనీలకంధర-ఖ్యాతినొప్పు।
కచమువినుతింపవశమెయ-కాంతసొబగు॥ ౯౩॥

చ. దరఘనశేషవాశ్చరమ-తంగజపంచకమాలతాంగికం।
ధరకచరోమరాజినయ-నద్వయమానములంజయింపఁగా।
తరతనువేఱువేఱుగఁబ-దంబులఁగానుకఁగాఁగనిల్పినం।
బరగినతేటముత్తెముల-పఙ్క్తియనన్ నఖరాజిభాసిలెన్॥ ౯౪॥

క. వదనాబ్జంబునసోముని।
మదమణఁగింపకుమతండు-మాధవుఁడనుచున్।
మదవతిపదములపైఁబడి।
కదలనితారకలవన్న-ఖంబులుదనరున్॥ ౯౫॥

ఉ. ఆరమణీలలామకులి-శాంకుశకార్ముకచక్రముఖ్యరే।
ఖారుచిరంబులైనపద-కంజములన్ మధుమత్తతన్మొన।
ర్థీరినపల్లవంబులమ-దింపఁగఁబోలటుగానఁబోదనన్।
బేరునశింపఁగానవిత-పింపఁగనేటికిమాటిమాటికిన్॥ ౯౬॥

క. సుమనఃకదంబసన్నుత।
కమనీయరుచింజెలంగి-కంతునితూణీ।
రములతెఱంగునవినుమా।
కమలాననకలితజంఘి-కలుగనుపట్టున్॥ ౯౭॥

క. పొరలఁబెనంగాడుకదలీ।
తరువులుసతతంబుచపల-తంగదలుహరి।
త్కరికరములుచేఁజిక్కిన।
కరభంబులుసమమెకంబు-కంఠితొడలకున్॥ ౯౮॥

మ. విలసద్యౌవనవార్షికాగమమునన్-వేమారులావణ్యధా।
రలుతత్కేశపయోధరంబులుసమ-గ్రస్ఫూర్తివర్షింపని।

శ్చలమూలంబయి నిల్వ దూరు కదళీ-స్తంభద్వయం బంచుపూ
విలుతుం డెత్తినదీ వెనా జఘనము-ద్వృత్తిం దగెం దన్వికిన్॥ ౬౯॥

క. రోషమునఁ జక్రవర్తుల
వేషము గైకొని యఖండ-విభవమున మహిం
బోషించు కలికి కటితో
ద్వేషింపఁగ వశమె యిసుక-దిన్నెల కెల్లన్॥ ౭౦॥

మ. అవికల్ప స్తనభూరిభారజనితా-యాసార్తినో జవ్వనం
బవమానింప సహింప లేక తనక-త్యంతావనం బైనశై
శవమంతర్హితమాటనో మదనదీ-క్షాదీక్షితం బాటనో
యవలగ్నం బు క్రమక్రమంబున గృశం-బయ్యెన్ సరోజాక్షికిన్॥

సీ. అతులనిశ్వాసమా-రుతమాననాభికా,
బిలము వెల్వడి వచ్చు-చిలువయనఁగఁ
దలకు దేనియఁ గ్రోలఁ-దలచి మెల్లనఁ,
బరతెంచు చీమల-బారనంగఁ
గౌను మిన్నననుండి-ఘనకుచాద్రుల రెంటి,
మధ్యంబుఁ జేరిన-మబ్బనంగ
లావణ్యనిర్ఝర-లలితవళీభంగ,
ములనాడు బాలశై-వలమనంగ

గీ. హృదయపద్మంబులకు వచ్చు-కొదమతేఁటి
జాలనంగ వియోగుల-చలము ణంపఁ
జాలుమారుని మేలైన-వాలనంగఁ
దలిరుబోణికి నూగారు-దనరు నధిప॥ ౭౨॥

గీ. బాలికామణిపొక్కిలి-బావి చెంత
నలరు సోపానములరీతి-వళులు దనరుఁ
దదుపరిస్థలిఁ దగు చక్ర-దంపతులన
వలుదగుబ్బలు దనరారు-వసుమతీశ॥ ౭౩॥

చ. ప్రకటవయోమదంబున నురస్థలి వే బెకలించి లోననుం
డక వెలికేగుదెంచు చుదఁ-టాలునఁ బొక్కిలిఁ గాంచి నిల్చెదీ
ర్ఘికయనుబుద్ధి దప్పిగొని-కేలటు జాచు మనోజకుంభికుం
భకరము లోయనం జెలికి-భాసిలెఁ జన్నులరోమరాజియున్॥ ౭౪

చ. సలలితమౌక్తికాభరణ-సంయుతమై మృదునాదమాధురీ
విలసితమై సువర్ణరుచి-వేష్టితమై తనరారుచున్న య
చ్చిలుకలకొల్కి కంధరరు-చింగయికొందునటంచు వచ్చి దా
వెలవెలబోవఁ జొచ్చెఁ బ్రధి-పీస్థలిలోన దరంబు భూవరా॥ ౭౫॥

చ. పొలఁతుకసోయగంబసెడు-పూవిలుదాల్పవనంబులోన భా
సిలు గళపూగపార్శ్వములఁ-జెన్నలరారు మెఱుంగుసోగదీ
గెలు భుజముల్ నిజంబుపరి-కించుటకుం గనుపట్టునేమొ హా
జ్వలరుచి జవ్వనంబను వ-సంతమునం గుచసూనగుచ్ఛముల్॥ ౭౬॥

చ. లలితనవీనపల్లవవి-లాసవిశేషము విద్రుమారుణో
జ్జ్వలరుచి పక్వబింబఫల-చారుత రాకృతి బంధుజీవమం
జులసుకుమారవైఖరి వి-శుద్ధసుధామధురత్వమా చెల
జ్జలజదళాక్షి వాతెఱ దె-సన్ స్ఫురికింపఁగఁ గానవయ్యెడున్॥ ౭౭॥

చ. భువనములొక్కటన్ గెలిచి-పూవిలుదాలు పుకంబు రెట్టిగా
రవము వహించునం చుఁ జతు-రత్వము మీఱ మనోహరాస్యకై
రవహితుఁ డెత్తుసింగిణిలు-రామ బొమల్ని జమట్లుగానిచోఁ
డివిరికటాక్షబాణముల-తిస్ఫురణంబు ప్రసరింపఁజాలునే॥ ౭౮॥

ఉ. చందనగంధి మోముజల-జంబునఁ జారువిలోచనంబు లిం
పొందు సితోత్పలంబులస-మున్నతిఁ జేసి పయోజసంభవుం
డందము గాఁగ నచ్చటను-దాళులు తావికిఁ జేరి త్రొక్కినం
గందునటంచు నిల్పెఁ దగు-గంధఫలీ క్రియ నాస భాసిలెన్॥ ౭౯॥

మ అమలంబై తిలకాంక సంకలితమై-యబ్జప్రభాభంజనో
ద్యమమై సంతత వాక్సుధాపరివృతం-బై తారకాహృద్యమై

రమణీయస్మితచంద్రికాసహితమై-రాజత్కళాపూర్ణమై।
రమణీరత్నము నెమ్మొగంబు దనరున్-రాకేందుబింబాకృతిన్॥

ఉ. రేలు వసింప రాదు వివ-రింపఁ బవల్ మధుసేవ సేయుచం।
డాలుల మూకలిందివియ-నర్హములుం డుటకంచు తమ్ములం।
జాలపరిత్యజించి విల-సన్నయనాంబురుహాంతికంబులన్।
వ్రాలిన శ్రీల నానవన-వచ్ఛవిభాసిలె వీనులింతికిన్॥ ౧౦౧॥

సీ. ఆస్యేందుమండలం-బాక్రమింపఁగఁ బూని,
వచ్చిన వారిజ-ద్వయమనంగ।
స్మితకౌముదీసేవఁ-జేయ నేతెంచిన,
మత్తచకోరయు-గ్మంబనంగ।
శ్రవణకూపాంతవి-శ్రాంత్యర్థమై చను,
దెంచిన యనిమిష-ద్వితయమనఁగ।
ఫాలార్ధచంద్రవై-భవము జూడఁగ వచ్చు,
కలితోత్పలంబుల-కవయనంగఁ।

గీ. దనరు సుమనశ్శరాసనో-ద్దండకార్ము।
కాయతభ్రూసమీపని-ర్యద్దృగమల।
శాతనారాచశతసహ-స్రములనీను।
కామినీమణి నిడువాలు-కన్నుదోయి॥ ౧౦౨॥

సీ. బహుభంగములఁ జిక్కుఁ-బడు చునప్పులలోన,
సంతతంబును మంగు-శైవలంబు।
కలకాలమొకరీతిఁ-గలుగ దున్నతియని,
జీవనత్యాగంబుఁ-జేయుఁ ఘనము।
పారలేని విభవమె-ప్పుడు లేక తలవంచు,
కొనిలాగఁ బడియున్న-గూఢపదము।
ఇనకరస్పర్శనం-బున కోర్వఁగాలేక,
చెదరిగహ్వరములం-దొదుగు తమము।

గీ. భవ్యకాంచనమాలికా-ప్రావృతాతి।
శయమెఱుంగనిమత్తష-ట్చరణపఙ్క్తి।
సాటిరా నేర్చునే పరా-జయము లేక।
వినుతికెక్కిన శుకవాణి-వేణితోడ॥ ౧౦౩॥

సీ. చెలియ పాదములు రా-జీవచ్ఛవిఁ జెలంగుఁ,
బ్రపదముల్ కూర్మరూ-పమున వెలుఁగు।
కటిసీమ భూదార-పటిమ సన్నుతికెక్కుఁ,
బురుషసింహాకృతిఁ-బరగుఁ గౌను।
వివరింప వళులు త్రి-విక్రమోన్నతిఁ గాంచు,
క్ష్మాభృజ్జయఖ్యాతిఁ-జన్నులమరు।
రామచంద్రాకార-మై మోము రాజిల్లుఁ,
జూపు సితాసిత-స్ఫూర్తిఁ దనరు!

గీ. నీలజీమూతధామమై-నెగడు కేశ।
మతనుహయశీక్షణోద్వృత్తి-నలరు పలుకు।
నావెలఁదిసోయగంబిది-రావరావ।
తారదశకంబురీతిఁ జె-న్నారు నధిప॥ ౧౦౪॥

మ. అవికల్పంబులగుంగుచంబులరుణం-బౌపక్వబింబాధరం।
బవలగ్నంబు హరిప్రకారమునఁ జె-న్నారున్ ముఖంబబ్జబాం।
ధవమై భాసిలు హంసవైఖరినియా-నంబొప్పు భూపాలక।
న్గవసాఫల్యముఁ జెందెఁ దత్సుదతిసౌం-దర్యంబు వీక్షింపఁగన్॥

ఉ. పాదములబ్జవిస్ఫురణ-భాసిలుఁ జన్గవ కోకగర్వవి।
చ్ఛేదకమై తగున్ వ్విధుని-చెన్నున మోమలరున్సుధాకరం।
బైదశనాంశుకంబుదన-రారు సితద్యుతిఁ గన్నులొప్పనా।
హ్లాదకరంబుగా దెకన-కాంగివిలాసముఁ జూడ నేరికిన్॥ ౧౦౬॥

సీ. పరగనితంబబిం-బము విపులాకృతి,
లలితామృతఖ్యాతి-నలరు మోవి।

సిఖికలాపస్ఫూర్తిఁ-జెన్నొందె వేనలి,
గగనంబు కైవడిఁ-గౌను దనరెఁ।
ఖాలుపారె మారుత-మ్ములరీతిఁ గన్నులు,
కనుపట్టె నబ్జవై-ఖరిని మోము।
పొక్కిలి విలసిల్లెఁ-బున్నాగసంపదఁ,
కరములు భాసిల్లె-నరుణరుచినిఁ।

గీ. బూర్వవైరంబు మరువక-పుష్పబాణుఁ।
డభవుమూర్త్యష్టకంబును-నపహరించి।
కలికి నిర్మించెఁ గాఁబోలు-కలదె యధిప।
ఛాందసుండైన నలువకా-చతురిమంబు॥ ౧౦౭॥

మ. అలకానీకము శైవలంబయి ముఖం-బంభోజమై లోచనం।
బులు మీలై కటి సైకతంబయి కుచం-బుల్చక్రవాకంబులై।
కలితాంఘ్రుల్కమఠంబులై గళము శం-ఖంబై వళుల్వీచులై।
చెలి లావణ్యరసప్రవాహమున రం-జిల్లుక్ మహీవల్లభా॥ ౧౦౮॥

సీ. కచము ఘనాసిత-భ్రమరమై తనరారు,
నగుమోము విధుసమ-న్నతిఁ జెలంగు।
నయనముల్కమలాభి-నందితద్యుతి నొప్పు.
నూగారు చక్రిచె-న్నున వెలుంగు।
గురుకుచద్వయము మం-దరధరచ్ఛవిఁ బోలు,
వళులు త్రివిక్రమో-జ్వలతఁ గాంచుఁ।
గౌననంతాకృతిఁ-గమనీయమై యొప్పుఁ,
బిరుదు విశ్వంభరా-భినుతిఁ దనరుఁ।

గీ. బాదములు పంకజోదర-ప్రభఁ జెలంగు।
మేను ప్రద్యుమ్న దీధితిఁ-బూను మఱియు।
రాజశేఖరనిపను-రక్తి నిప్పు।
డాజగన్మోహనాకార-నరయ వలయు॥ ౧౦౯॥

చ. వదనము చంద్రకాంతము ప్ర-వాళము వాతెర జాతివజ్రముల్।
రదములు ముంగురుల్ దివిజ-రాజమణుల్ తెలిగోళ్ళు ముత్తెముల్।
పదములు పద్మరాగములు-బాలిక నెన్నఁ దరంబె భాసిలెన్।
మదనుఁ డమూల్యరత్నముల-మర్చి సృజించిన బొమ్మకైవడిన్॥ ౧౧౦॥

సీ. పాదంబు లబ్జభ-వచ్ఛవి భాసిల్ల,
శారదాకృతి తొడల్-మీఱుటరుదె।
కటియనంతాకార-గరిమ గన్పట్టంగ,
సారహిచ్ఛాయఁ జె-న్నారుటరుదె।
కౌను పంచాస్యవై-ఖరి నొప్ప వక్షోరు,
హములు దుర్గోన్నతి-నలరుటరుదె।
కన్నులు కమలాప్త-కాంతి రాజిల మోము,
పద్మానుగుణ్యమై-పరగుటరుదె।

గీ. కచము ధారాధరోజ్జ్వల-ఖ్యాతిఁ బరగఁ।
జంచలాకృతి సీమంత-సరణిఁ దనరు।
టరుదె లోకోత్తరంబు లా-సరసిజాస్య।
చారుసౌందర్యవిభవముల్-జనవరేణ్య॥ ౧౧౧॥

గీ. మోము హిమకరబింబాభి-రామ మనిన।
సంశయింపఁగ నేటికి-సరసమతుల।
కరయుత హిమకరబింబంబు-లై చెలంగు।
నబలరోమావళీజంఘి-కాధరములు॥ ౧౧౨॥

సీ. వనదవైఖరి నొప్పు-వనిత కొప్పు చకోర,
కములకు పెన్ప్రాపు-కలికి చూపు।
హిమకరద్యుతిదీము-హేమాంగి నెమ్మోము,
శంఖరూపవిరోధి-సతి శిరోధి।
పన్నగోన్నతి మీఱు-బాలిక నూగారు,
వసుధ సొంపందుజ-వ్వని పిఱుందు।

రంభాకృతిఁ జెలంగు-రమణీయోరువురంగు,
సారసాస్పదములు-చానపదము।

గీ. లబలపొక్కిలి దంతచ-యంబు జంఘ।
కలునడుము చన్ను లధరంబు-కరరుహములు।
నగవులాద్యక్షరోచ్చార-ణంబు మాన।
కచముఖావయవంబుల-కరణిఁ దనరు॥ ౧౧౩॥

మ. అనుచున్న ర్మసఖుండు మోదమునన-య్యబ్జాస్య సౌందర్యమున్।
వినుతింపంబులకాంకితావయవుఁడై-వేఱొక్క కర్ణంబునన్।
స్వనదున్మత్తలతాంత సాయకధను-ష్టంకారమాలింపుచున్।
వినియెన్భూవిభుఁ డొక్క కర్ణమునఁ ద-ద్వృత్తాంతమాద్యంతమున్॥

గీ. వినిన శేశ్వరుఁ డానంద-వనధిమగ్న।
మానసాంభోరుహుండయి-మందహాస।
మానసంబున మొలువహ-స్తాంబుజమున।
నతని కేలు గ్రహించియి-ట్లనుచుఁ బలికె॥ ౧౧౪॥

చ. సురుచిరరూపసంపదల-శోభిలు మాగధ దేవకాంతలా।
తరుణికి సాటిరారితర-తన్వుల నెన్నఁగ నేల యంచుచా।
తురిగ దియంగఁ దొల్లియతి-ధుల్ వినుతింపఁగ వింటనిప్పుడా।
గరిత యెనీవు గన్గొనిన-కామిని సందియమంద నేటికిన్॥ ౧౧౫॥

ఉ. ఆవనమెంత దవ్వు సచి-వాగ్రణి యచ్చటికెంత లోపలం।
బోవఁగ వచ్చు నాతలిరు-బోణులు గొల్వఁగ నెంత పొద్దురా।
జీవదళాక్షి యయ్యెడవ-సించు రహస్యము గాఁగ నన్నునీ।
వావిరిఁ బోఁడి చెంతకుర-యంబునఁ దోడ్కొని పొమ్ము వచ్చెదన్॥

ఉ. మానవతీవిలాసము స-మంచిత వైఖరి నీవు దెల్పఁగా।
వీనుల కయ్యె పర్వమిఁక-వేనను దోడ్కొని పోయి యాసఖిన్।
జానఁ జూపి సేయుము మ-దంబక పర్వము టంచు ధారుణీ।
జాని వచింప నింగితవి-చారుఁడు నర్మసఖుండు గ్రక్కునన్॥ ౧౧౭॥

శా. కేలుర్వీస్థలియందు మోపియతఁడు-త్విష్టాంగుఁడై కుండల।
ప్రాలంబాంగదకంకణంబులు చలిం-పన్ లేచి హస్తంబులాం।
దోళింపన్ లలి నింపురాంకవము పై-దూగాడ చిత్రాంచిత।
శ్రీలం జెన్నగు వాజిశాలకు సము-త్సేకంబుతో నేగుచున్॥ ౧౧౮॥

క. తురగాధ్యక్షునిఁ గనుగొని।
నరనాయకుఁ డేసు నివ్వ-నస్థలికీవి।
త్తరి నతిశీఘ్రము గనలం।
కరణం బొనరించి తెమ్ము-కహయంబనఁగన్॥

ఉ. చిక్కని కళ్ళెమాస్యమున-జేర్చి మణీమయమైన మేల్ హుమా।
పక్కి సిరంబు పైనిలిపి-పచ్చలటంగు బిగించి జాలుహా।
పక్కర వైచి చేయఁగల-భంగినలంకృతిఁ జేసి వేడ్కతో।
నొక్క తురంగరత్నమతఁ-డొయ్యన దెచ్చె నృపాలు పాలికిన్॥

క. అవనీనాయకుఁ డుచ్చై।
శ్శ్రవమునకెనయైన యత్తురంగము పైనా।
సవునిగతి నెక్కి చనియెను।
పవనమునకు భటులుఁ గొలువ-పవనజవమునన్॥ ౧౨౨॥

చ. నరవరుఁ డీవిధంబున వ-నస్థలికేగి హయంబు డిగ్గి కిం।
కరతతి నొక్కచో నిలువఁ-గానియమింపుచుఁ బాదచారియై।
యరిగెఁ గరంబు నర్మసచి-వాగ్రణి పాణి నమర్చి దాత్రిక్షుపం।
దిరులరహిం జెలంగు సర-ణిం దరుణీమణియున్న చోటికిన్॥ ౧౨౩॥

మ. చని చూచెం జెయిఁ జాచి నర్మసఖుఁడు-త్సాహంబుతోఁ జూపఁగా।
జననాథాగ్రణి భర్మపంజరవిరా-జత్కీరశారీకల।
స్వనసంవృద్ధవిపంచికామధురని-క్వాణప్రభూతప్రతి।
ధ్వనిసందోహమనేకవిద్రుమమయ-స్తంభోల్లసద్గేహమున్॥ ౧౨౪

చ. సలలితకుంజపుంజముల-చాటున నిల్చి ధరాధినాథుఁడా।
నిలయములోపలం గనుగొ-నెం గనకాంగినిఁ గందుక-స్త్రీల।

కలికిఁగరీంద్రయానకల-కంఠినిగంజవిశాలలోచనం।
కలితఘనాలకంగమల-గంధినొ కానొకకామినీమణిన్॥ ౧౨౫॥

మ. అనురాగోదకమంతకంతకధికం-బై పూరితాత్మీయహృ।
ద్వనజాతాకరమాచు వెల్వడి మెయి-న్వ్యాపింపఁగానంకురిం।
చినవాంఛామయబీజరాసులనఁదోఁ-చెన్ రోమహర్షావళుల్।
జననాథాగ్రణికవ్వధూటినిటులు-త్సాహంబుతోఁ జూడఁగన్॥

ఉ. నాతికచంబొ సంగెనుఘ-నస్ఫురణంబమృతత్వమిచ్చెన।
త్యాతతశీలమో వికమ-లాంచితవృత్తినొ సంగెఁ బాదముల్।
చేతులుకన్నులాస్యమిది-చిత్రమెయౌంచుకుటీరమారసం।
శాతిశయంబొ సంగెమను-జాధిపుచూడ్కికిఁ గానుకైవడిన్॥

సీ. పదపల్లవములపైఁ-బలుమారుఁ బొరలినఁ,
గందునటంచుజం-ఘలకుఁ బ్రాఁకు।
దరుణోరుకదళిపై-నిరతమనుష్ఠింపఁ,
జెడునటంచునితంబ-సీమ కేగు।
సతతంబు నాభికా-సరసిలోఁ గ్రీడింపఁ,
గలుగుభంగమటంచు-వళులకెగయుఁ।
గలకాలమునుబేద-కౌనుపై వసియింప,
నిలువదటంచుగు-బ్బలకుఁ బోవు।

గీ. సంతతము మోవిరతనంబు-చెంతఁ దిరుగ।
మాటవచ్చునటంచుల-లాటవీధి।
కరుగునృపుచూపు కానిచో-నంతలోన।
వదలనేయట్టి మోహనా-వయవములను॥ ౧౨౮॥

చ. ఘనకచవైభవంబు కటి-గౌరవమాన్యవిలాసమంచిత।
స్తనయుగళోన్నతత్వము వి-శాలవిలోచననైగనైగ్యమా।
జనపతిచూడ్కికిన్ ముదమె-సంగుటచిత్రమె శైశవంబుతోఁ।
గొనకొని తాఁగృశత్వమునఁ-గుందువలగ్నము విందు సేయఁగన్॥

సీ. అంగనవదనపు-ల్లాంభోరుహము మీఁద,
వనితలోచనకైర-వములమీఁద।
జందనగంధినా-సాంగథఫలిమీఁదఁ,
దరళాక్షిదశనకుం-దములమీఁద।
బాలరదాంశుక-బంధుజీవము మీఁదఁ,
గలికికుచస్తబ-కములమీఁద।
సుందరీమణిభుజా-సుమనోలతలమీఁదఁ,
బొలతిపొక్కిలిపొన్న-పువ్వుమీఁద।

గీ ఘనచికురహస్తసౌగంధి-కములమీఁద।
సంచరింపుచుమానవే-శ్వరునిచూపు।
లనిమిషములయ్యె సౌమన-స్యాతిశయముఁ।
జెందువారలకట్లౌట-సందియంబె॥ ౧౩౦॥

గీ. కొమ్మగళశంఖమునదంత-కుందములను।
బ్రపదకచ్ఛపములముఖ-పద్మమునను।
జంఘికామకరములభూ-జానిఁ జూచి।
హర్షమునఁ జెందెనిధులప్పు-డబ్బినట్లు॥ ౧౩౧॥

క. కన్నియచారువిలాసము।
లన్నరనాధునకురోమ-హర్షములొదవం।
గన్నులపండువు సేయఁగ।
సన్నుతులొనరించెనతఁడు-చతురతనాత్మన్॥ ౧౩౨॥

శా. చిందంబై కనుపట్టె కంఠము బొమల్-సింగాణులై యొప్పెఁ జె।
న్నొందెం దూణములట్లజంఘలు పిరుం-దూహించఁ జక్రాకృతిం।
జెందెం జూపులు తూపులైతగనశి-శ్రీఁ గాంచె నూగారహా।
కందర్పాయుధశాల కాదుగదయ-క్కంజాక్షి యూహింపఁగన్॥

సీ. అచలాతిశయలక్ష్మి-నలరునితంబంబు,
పటుసైకతమురీతిఁ-బరగుటరుదె।

చక్రవర్తులవిలా-సముగన్న గన్నులు,
భూమిభృద్వైఖరిఁ-బొలుచుటరుదె।
కమలాభిరామవి-ఖ్యాతిభాసిలుకన్ను,
లనిమిషవిస్ఫూర్తి-నలరుటరుదె।
చంద్రకాంతప్రభా-సలలితంబగుమోము,
మించుటద్దమురీతి-మెరయుటరుదె।
గీ. నీలకంధరసదృశమై-నెగడుకచము।
శిఖికలాపసమున్నతిఁ-జెలఁగుడరుదె।
కంటిమేదినివంటివా-ల్గంటినక్షి।
పర్వముగనీవిరించిప్ర-పంచమునను॥ ౧౩౪॥

క ఈ వెలఁదియౌవనపువ।
ర్షావేశఁ జెలంగుసజల-జలదముమాడ్కిన్।
లావణ్యసరసిఁదనరెడు।
శైవాలముచందమునఁగ-చంబలరారున్॥ ౧౩౫॥

మ. చెలినెమ్మోమునిజాకృతింజెలఁగరా-జీవంబులెల్లన్వనం।
బులలోఁబ్రొద్దులుబుచ్చుచున్నిదపసం-పూర్ణోడురాడ్బింబమా।
కులతంగన్గొనితన్ముఖభ్రమముణుం-గుంగాకఛండాంశుర।
శ్ములచేఁగందనిపూవువాడునెసుధాం-శుస్ఫారరమ్యద్యుతిన్॥

క. కంతునిశరములలోనా।
ద్యంతములగుకమలకువల-యములరుచుల్నే।
త్రాంతంబులఁగైకొనియి।
కాంతత్రియంబకునిఁజేసెఁ-గాఁబోలుఁజువిూ॥ ౧౩౭॥

శా. కౌనద్భ్రాకృతిభాసిలన్విషధరా-కారంబుజెన్నారుఁబెం।
పూనన్మోవిరసప్రదంబగుచుఁజె-న్నొందన్ స్మితాంకూరమున్।
నానాటన్ఘనసారవైఖరులనె-న్నంగొప్పమేఘుచ్ఛవిం।
బూనన్బాలపయోధరంబులిఁకజీ-మూతంబులౌటబ్రమే॥ ౧౩౮॥

క. అంగజునినీవిజాలెతె।
రంగునఁబరికింపరోమ-రాజిదనరుఁద।
న్వంగికుచకుట్మలములుమె।
రంగిడినపసిండిబొంగ-రాలౌఁగదరా॥ ౧౩౯॥

క. ఘనకుచకుంభాంతరసీ।
మనువెలువడిజాలుకొనిన-మదధారగతిం।
దనరున్నూగారిచ్చెలి।
ననవిల్తునిమత్తవార-ణముకాదుగదా॥ ౧౪౦॥

క. చన్నులకాఠిన్యమువా।
ల్గన్నులచంచలతబొమల-కౌటిల్యంబే।
కన్నియకానుగనుంగొని।
సన్నగిలెననంగమిగుల-సన్నంబయ్యెన్॥ ౧౪౧॥

క. పృథమినితంబముకాదా।
తొడలుహరితక్కరికరముల-తోసరిరావా।
నడుమభ్రమ్మగుఁగాదా।
పడఁతినవీనాత్మభూప్ర-పంచమ్మదగున్॥ ౧౪౨॥

మ. లలితాఖండవిభూతిఁబూనిమహిను-ల్లంఘించుచుంజక్రవ।
ర్తులవేషంబువహించునట్టికరభో-రుశ్రోణితోనక్కటా।
తులఁదూగంగలవేభయంకరకుభృ-ద్దోషస్పృహాలబ్ధకే।
వలదౌర్గత్యవినిందితంబులగుదే-వగ్రావముఖ్యాగముల్॥ ౧౪౩॥

ఆ బాలపల్లవముల-పగిదికోమలములై।
విద్రుమారుణచ్ఛ-వింబదములు।
గేళిసేయుమహిఁబ్ర-వాళాంఘ్రినామము।
స్వార్థమయ్యెనీల-తాంగియందు॥ ౧౪౪॥

చ. ధరణినితంబమూరులుమ-తంగజహస్తములబ్జమాస్యమున్।
శరధులుజంఘలస్త్రిములు-చారువిలోకనములుసుధారస।

స్ఫురణము మోవి గుబ్బలగ-ముల్వ సువంగము శ్రీల గుజ్జ్రుతుల్।
తరుణి నుతింపఁగా నగణి-తప్రతిభా ఘృవనక్షై వళక్య మే॥ ౧౪౫॥

ఉ. వాతెఱ బంధుజీవరుచి-వర్ణిత మైతగెఁ గన్నుఁ లుత్పల।
ఖ్యాతి వహించెఁ గుందముల-కై పడిదంతములుల్లసిల్లెఁ గం।
జాతము రీతి మోమలరె-సంపఁగి మాడ్కిఁ జెలంగె నాసయీ।
నాతి విలాస మొప్ప సుమ-నస్తుత మైస్మరశాస్త్రి మోయనన్॥ ౧౪౬

సీ. జలరుహంబులరీతి-నలరు చేతులు తూండ్లు,
కావుగదా నీల-కచ భుజములు।
తరగల గతి వళుల్-దనరు కాసారంబు,
కాదుగదా కంబు-కంఠి నాభి।
పరగుఁ బూగుత్తుల-పగిదిఁ జన్నులు లత,
కాదుగదా పద్మ-గంధి యూరు।
నగవు చంద్రికలాగు-దగఁ జంద్రబింబంబు,
గాదుగదా గజ-గమన మోము।
గీ. చూపులల రారు క్రొవ్విరి-తూపులట్లు।
కన్బొమలు గావుగదమారు-కార్ముకములు।
చంచలాకృతి సీమంత-సరణిఁ దనరుఁ।
దగు ణిక్రొవ్వెద గాదుగ-దా ఘనంబు॥ ౧౪౭॥

సీ. తరుణి వేనలి జల-ధర విభ్రమముఁ గాంచు,
సకియ ముంగురు లళి-చ్ఛాయ నెంచు।
నెలఁత ముఖంబిందు-నిభదీప్తిఁ జెన్నారు,
సుదతి బొమల్ ధను-స్ఫూర్తి మీఱుఁ।
గలికి పాలిండ్లవి-కల్పోన్నతులఁ జెందు,
బాలమధ్యము హరి-లీలఁ జెందుఁ।
గొమ్మ కటీరంబు-గోసంపదల నేలు,
రమణి జంఘలు మక-రముల బోలుఁ।

గీ. బరగు కాంతాంబుచరయుగ్మ-పటిమ కన్ను।
దోయి యతులంబులైన యీ-తోయజాస్య।
తనువిలాసంబులం గజో-త్సాహరాసు।
లవనిమూర్తి భవించెనో-యనఁ జెలంగె॥ ౧౪౮॥

ఉ. చన్నుల విచ్చువిన్ మొగము-చంద్రత వక్రత కన్బొమల్గొనల్।
క్రొన్నెలసూన నాకటిగు-రుత్వము నన్నఖముల్సితద్యుతిన్।
నెన్నడమందవైఖరిఫ-ణిప్రభ నారత నుధ్వజాకృతిం।
గన్నులు భాసిలుం గలికి-కైకొనెనో ఖచరోరుసంపదన్॥ ౧౪౯॥

క. తలిరులగతి నధరకరాం।
ఘ్రులు గుత్తులచందమునను-గుచములు రదముల్।
కలికల పోలికఁ దగు నీ।
లలనమహిం దిరుగు కల్ప-లత గాదుగదా॥ ౧౫౦॥

మ. అనిమేషోరగమర్త్యమానవతులీ-యబ్జాస్య కున్సాటిరా।
రనుచు న్భావిభుఁడాతలోదరిమనో-జ్ఞాకారముల్ మానసం।
బున వర్ణింపుచు నెట్టకేలకొ గినా-పూబోఁడి పైఁ బ్రాకుచూ।
డ్కిని బత్తిన్ మరలించి నర్మసఖునిం-గ్రేగంటనీక్షింపఁగన్॥ ౧౫౧

క. భావభవశరవిదారిత।
భావుండై తనముఖంబుఁ-బతి వీక్షింపన్।
భావజ్ఞుఁడగుట యప్పుడా।
త్మావల్లభుఁ జూచి నర్మ-సఖుఁ డిట్లనియెన్॥ ౧౫౨॥

క. ఆరామమల్లికాధర।
ణీరుహములవరుసఁ జూచు-నెపమున నుధరి।
శ్రీరమణా చని చూచెద।
మారామలభావమనిన-నమమతుఁడగుచున్॥ ౧౫౩॥

క. వనలక్ష్మిం గమఁగొనవ।
చ్చినమానవుఁ డోయటంచుఁ-జేతో వీధి।

న్వనపాలకులుదలంచఁగ।
జనపాలకుఁడరిగె నర్మ-సఖసహితుండై॥ ౧౫౪॥

క. ఈకరణింజనిచంపక।
మాకందామలకతిలక-మధుమన్మథబం।
ధూకాశోకాస్తోకా।
నోకహములపై ఖురులుగ-నుంగొనురీతిన్॥ ౧౫౫॥

ఉ. ఆరమణీలలాములన-మంచితవృత్తి వసించు కేళికా।
గారము చెంత నొప్పు శశి-కాంతశిలామయమైన భూమిఁజే।
న్నారుసమోరుభూరుహచ-యంబుల నీడఁబటీరభూమిభృ।
న్మారుతముల్ప్రథిశ్రమము-మాన్ప ముదంబున నిల్చెనిల్చినన్॥ ౧౫౬॥

సీ. చివురు వాతెరవాని-చిందంబుచందంబు,
నందనరారుకం-ధరము వాని।
నగుమోము వానిఁబ-న్నగరాజయుగరాజ,
దురుతరాజానుదో-ర్యుగము వానిఁ।
గోమరప్రాయము వానిఁ-గోమలశ్యామల,
ఘనఘనాఘనకాంతిఁ-గలుగువాని।
లలితాపువాని వె-న్నెలత్రేనివలఁ దేనిఁ,
బలుమాఱుదెగడు రూ-పంబు వానిఁ

ఆ. బసిఁడి చేలవాని-భాగ్యేందిరామంది।
రాయతాంబకద్వ-యంబు వాని।
నన్నరేంద్రచంద్రు-నాహ్లాదమొదవంగఁ।
జూచిరప్పుడచటి-సుదతులెల్ల॥ ౧౫౭॥

క. రాకామరుకామరుతమరు।
త్సేకముతోఁ గొమ్మలీగ-తిన్ గ్రక్కునవా।
లోకించిరే చిరధృతతు।
లాకోటీరవము దిక్కు-లంబికఁ బిలువన్॥ ౧౫౮॥

చ. తనచెలికత్తె లీగతిము-దంబున నేచుట కేమి హేతువో।
యనుచుఁ దలంచి హస్తజల-జాంచితహేమవిపంచిపార్శ్వమే।
దినినిడి లేచియానరప-తింబులకల్ మెయిఁదోపఁగన్నులా।
ననళిని సాక్రమింపలల-నామణికన్గొనె నిండువేడుకన్॥ ౧౫౯॥

క. రాజీవగంధియపుడా।
రాజవతంసునిదృఢానురాగమధూళీ।
రాజత్కటాక్షవీక్షా।
భోజంబులఁ గొఱ్ఱలలరఁ-బూజలొనర్చెన్॥ ౧౬౦॥

ఉ. ఆలలితాంగిచూపులునృ-పాగ్రణిపాదసరోరుహంబులన్।
ప్రవాలు నెడన్ ద్విరేఫముల-వైఖరినొప్పె వళిత్రయోర్ధ్వలం।
బేలునెడన్ ఝషంబులగ-తిందనరారుముఖేందుచంద్రికం।
గ్రోలునెడన్ సముజ్జ్వలచ-కోరకిశోరములట్లభాసిలున్॥ ౧౬౧॥

క. ఆరాజన్యునకపుడం।
భోరుహరాగోపహార-ములు చొక్కపుఁగ।
ర్పూరపునీరాజనములుఁ।
గైరవతోరణములయ్యెఁ-గామినిచూపుల్॥ ౧౬౨॥

సీ. పదపల్లవంబుల-పైఁబవ్వళింపుచు,
జంఘికాభవితోష-సరసమాడు।
సలలితోరుస్తంభ-ములకెగఁ బ్రాఁకుచు,
నాభికావర్తంబు-నన్ను నుంగు।
రోమరాజీలతా-సీమఁగ్రీడింపుచు,
ఘనతరోరస్థలం-బున వసించుఁ।
గమనీయబాహుశా-ఖల నధిష్ఠింపుచుఁ,
జెక్కుటద్దంబుల-చెంత నిలుచు।

గీ. మోవిరతనంబు పైకతిం-[illegible]
సాబ్జముల నాక్రమించు [illegible]

గూర్తుఁదిరుగుచు వేగముం-గురులకరుగు।
బాలికామణి చూపుచా-పల్యమునను॥ ౧౬౩॥

క. ఆనాతివీక్షణముధా।
శ్రీనాయకమూర్తిచిత్ర-రేఖానైపు।
ణ్యానూనత చేతనపూ।
ర్వానందమునం జెలంగు-ననిరుద్ధగతిన్॥ ౧౬౪॥

చ. ఉవిదవిలోచనాంబురుహ-యుగ్మమునన్ వికసింపఁజేయుభూ।
ధవుని నఖోడుదీప్తులు ప-దద్వయరాగరుచుల్ కచాంధకా।
రవితతులానసామృతక-రద్యుతులంచితహాసచంద్రికల్।
చివురుజిరావడేసునివి-చిత్రవిదగ్ధత నెన్న శక్యమే॥ ౧౬౫॥

ఆ. మంజులానురాగ-మకరందసహితంబు।
లైనయావధూటి-కావలోక।
నాంబుజములు గృహము-లయ్యెనరేంద్రుని।
లలితసౌకుమార్య-లక్ష్మికపుడు॥ ౧౬౬॥

క. నరపతియధరామృతరుచి।
తరుణపదాబ్జములు నఖసి-తచ్ఛవులాసుం।
దరిదృక్చకోరములక।
త్తరి విందొనరించె ముఖసు-ధాకరునిగతిన్॥ ౧౬౭॥

శా. ఆరేఖారమణీయుఁడాకువలయా-హ్లాదప్రదుండాకళా।
సౌరభ్యాన్వితుఁడా మనోజ్ఞకరుఁడా-జైవాతృకుండామహా।
నాగుండారిపుచక్రగర్వహరుఁడా-శ్యామామనోరంజనుం।
డా రాజాత్తదృగుత్పలంబులకమం-దానందముం జేయఁగన్॥

చ. తలఁపునఁగోర్కులున్ బహువి-ధంబులసందడిసేయుచుండఁగాఁ
బలుచనిచెక్కుటద్దముల-పైని శ్రమాంబువులంకురింపఁగాఁ।
గులుకుమిటారిగుబ్బలు గ-గుర్పొడువంగ నతాంగియమ్మహీ।
తలపతిఁజూచి మన్మథవి-శిఖప్రదరత్రుటితాంతరంగయై॥ ౧౬౯॥

క. సుమనోభూషితమైశ।
శ్రమణిచ్ఛవిరుచిరమై స-రసమైయుతను।
ప్రమదప్రదమైయీభూ।
రమణునిచికురంబు ఘనత-రస్ఫూర్తిఁదగున్॥ ౧౭౦॥

శా. కస్తూరీతిలకాంకసంకలితమై-గాంతామణీదృక్చకో।
రస్తుత్యస్మితకౌముదీముదితమై-రారజ్యమానాంశువై।
ధ్వస్తాంభోరుహచక్రగర్వచయమై-వైశద్యసంయుక్తమై।
యస్తోకచ్ఛవివీనిమోమలరునీ-హారాంశుబింబంబనన్॥ ౧౭౧॥

చ. కళలుకపోలపాలికల-కౌముదినవ్వునవాతెరన్సుధా।
విలసనమింపులో నెసఁగి-వీనిముఖాంబుజమాకృశేందునిన్।
నిలిపెనుగాకఁగ్రమ్మరవ-నీపకులైనహుతాశనాదిభో।
క్తలుగ్రసితాన్నమిత్తురెస్వ-దత్తము రాజు ప్రతిగ్రహించువే॥

ఉ. సందడిసేయుచున్మధుర-సస్పృహతేంట్లనయంబుఁద్రిమ్మరం।
బొందుగపద్మపద్మముల-పొంతవసించునెయంచుఁగ్రొత్తగా।
నిందిరకబ్జసంభవుఁడ-హీనచమత్కృతిలోసృజింపఁజె।
న్నొందునవాబ్జమందిరము-లోయనభాసిలువీనినేత్రముల్॥ ౧౭౩॥

గీ. అమృతరుచి నేలుకొనిమంగ-శానురక్తిఁ।
జెలఁగిబుధసుతమైబంధు-జీవసేవఁ।
దగిసితాజితమగువీని-తొగరుమోవి।
యరుణబింబంబురీతిఁజె-న్నారుటరుదె॥ ౧౭౪॥

గీ. మూఁడులోకములాకచాప-మునఁజయింపఁ।
దరముగాదనిచింతించు-చెరుకువింటి।
దొరకుచాపదరిద్రతఁ-దొలఁగఁజేయు।
నోయనందగనీతని-భ్రూయుగంబు॥ ౧౭౫॥

క. ఈనరనాథునికన్బొమ।
లానంగశరాసనంబు-లౌఁగాకున్నం।

బూనికుటిలంబులగుచును।
మానవతీమణులధైర్య-మహిమంగలఁచునే॥ ౧౬౬॥

ఉ. హిమకరునిఁ బసముల్లసద-హీనకళాంచితమై జయించిహా।
సమునవెతన్మయూఖధన-సంచయమెల్ల హరించువీనియా।
స్యమునకుసంభవించెరభ-సంబునమీసపురేకమచ్చతె।
ల్లముగలభించకుండునెక-ళంకహృతద్విజరాజరశ్మికిన్॥ ౧౬౭॥

ఉ. జానువరస్పృగంగుళులు-చందనపంకసమన్వితంబులం।
సానతకర్ణముల్ గుణకి-ణాంకితచారుతరప్రకోష్ఠముల్।
పీనములుద్ధతారినృప-భీషణముల్ వలయాంగదోర్త్రికా।
స్థానములీనశేంద్రునిభు-జంబులహీనతఁబూనవేమహిన్॥ ౧౬౮॥

గీ. రంగవల్లులపోల్కె-హారంబులలరు।
తెరతెరంగునఁ బైచేల-చెరఁగుఁదనరు।
యౌవనశ్రీవిలాసలా-స్యార్హనాట్య।
వేదిగాదుగదా వీని-వెడదయురము॥ ౧౬౯॥

క. అంగనలనేచఁదలఁచియ।
నంగుండీనృపతిసుంద-రాకృతిగోమా।
లింగన్నొమలంగ్రమ్మర।
సాంగుఁడుసగుణుఁడుసధర్ముఁ-డైతనరునొకో॥ ౧౭౦॥

చ. తొలఁగెనుబాల్యమింకపౌరఁ-దొట్రిలునంచునువామదక్షిణం।
బులకుమనోభవుండుసమ-బుద్ధివయోనుమతంబుగానుర।
స్థలమొగిపంచితెల్లముగఁ-దద్విధమేర్పడనిల్పువాసవో।
త్పలములచేతనాసరస-పద్ధతిభాసిలెనారువీనికిన్॥ ౧౭౧॥

చ. కనుఁగొనివారినెమ్మనము-కౌతుకమందఁగఁజేయమించుడా।
లునమిగులంజెలంగిమహి-లోనవకంబులచెన్నుదాల్చుచున్।
స్తనితగభీరనాదచకి-తప్రచురాహితరాజహంసమై।
ఘనతవహించెనీనృపశి-ఖామణికంధరకంధరాకృతిన్॥ ౧౭౨॥

క. కమనీయబాలశైవా।
లములగతినూగారుదనరు-లలితోర్ములచం।
దమునందగడివళుల్ భూ।
రమణునిపొక్కిలిసరోవ-రముగాదుగదా॥ ౧౭౩॥

క. దిగనేకపకరరుచిరము।
లగుచునితంబోర్విభార-మశ్రమమునఁబూ।
నఁగనోపువీనితొడలం।
దగనేమించంగబాహు-దండంబులకున్॥ ౧౭౪॥

గీ. తమ్ములకుతమ్ములీనృపో-త్తమునిమృదుప।
దమ్ములత్యంతసుకుమార-తానమృద్ధి।
తమ్ములీతనిపాదప-ద్మములకును।
తమ్ములధికప్రభాసంప-దలగణింప॥ ౧౭౫॥

సీ. వర్ణించుకచములా-వణ్యరసమ్మును,
నెమ్మోముపందువె-న్నెలలుగాయు।
కుటిలంబులయ్యును-కొమరారుకన్బొమ,
లమృతంబొసంగుబిం-బాధరంబు।
విషమాంబకునిమౌర్వి-విధమునఁదగునారు,
నాభికాసారసుం-దరతఁదనరు।
కృశతఁగైకొనియుశ్రీ-దశనొప్పులేగౌను,
తరుణారుణస్ఫూర్తిఁ-దనరుపదము।

గీ. లీఘనుండీకళాధాముఁ-డీసధర్ముఁ।
డీమధురవిగ్రహుండీయ-హీనుఁడీగ।
భీరుఁడీరాజసింహుఁడీ-సారసహితుఁ।
డమరులకునైనవినుతింప-నర్హుఁడరయ॥ ౧౭౬॥

క. చిందమ్ములకుందమ్ముల।
కందమ్ములగెల్చువీని-గళరధకచముల్।

కెందమ్ములకుందమ్ముల।
చందమ్ములదనరువీని-చరణము లెన్నన్॥ ౧౬౭॥

క. సలలితసౌందర్యమునన్।
వలభూంబరునిన్ సురేంద్ర-నందనునిం గ।
ల్వలరాజున్నలరాజున్।
వలరాజుం గెలువఁజాలు-వాఁడీతఁడగున్॥ ౧౬౮॥

క. అరుణములైయానరపతి।
చరణములలరారవిరహి-సతులమనోవి।
స్ఫురణములుగలపమరునకుఁ।
దరుణములగుపల్లవాయు-ధములిఁకనేలా॥ ౧౬౯॥

ఉ. వీనిముఖంబుచందురుని-వెల్వెలఁబారఁగఁజేయుచుండఁగా।
వీనివిలోకనంబులర-విందములన్ ముకుళింపఁజేయఁగా।
వీనిభుజాయుగంబుఫణి-వృద్ధునినొదలవంపఁజేయఁగా।
వీనివిలాససంపదత్రి-విష్టపసన్నుతమాటచిత్రమే॥ ౧౭౦॥

చ. కనుగవనూతనాంబుజయు-గచ్ఛవిఁగైకొనుకార్ముకంబులం।
గనుబొమలెన్నఁజక్కని మొ-గంబుమృగాంకునిఁగేరుమానికం।
బునకెనవచ్చుమోవిభుజ-ముల్భుజగంబులఁగేలిసేయునీ।
యనఘుఁడుసింహసంహననుఁ-డైజగతిన్నుతికెక్కఁజాలఁడే॥

క. ఈచందంబునఁజెలియా।
రాచూలివిలాసమాత్మఁ-బ్రశంసింపుచుఁదాఁ।
జూచెం గ్రమ్మరసుమనా।
రాచధనుర్నినదమంత-రంగముఁగలఁపన్॥ ౧౭౨॥

చ మదవతిచూపుభూధవుని-మైమహినాథవరేణ్యుచూపున।
మ్మదవతిమైవిచిత్రమహి-మంబ్రసరింపఁగఁజూడనొప్పెదు।
ర్మదుఁడయికన్యకాన్నృపుల-మానధనంబులుగొల్లలాడఁగా।
మదనుఁడువైచునైజచర-మప్రథమప్రదరంబులోయనన్॥ ౧౭౩

క. మానవతీమానవపతి।
మానసహారిణములతను-మదజృంభణమం।
పూనుచులజ్జాధీరా।
హీనాంకుశహతులమరల-వించుకయ్యెనన్॥ ౧౭౪॥

క. అన్యోన్యప్రకటీభూ।
తాన్యోన్యమనోనురాగు-లైకన్యారా।
జన్యులలరారిరయ్యెడ।
నన్యోన్యప్రణయగర్భి-తాలోకములన్॥ ౧౭౫॥

చ. పొలఁతుకసానురాగయయి-భూపతిఁజూచుటకున్ మహీశుఁడా।
సెలఁతెనుసాభిలాషుఁడయి-నేర్పునఁజూచుటకింతులాత్మలో।
పులకలరారమాగధిసు-భాషిణిఁగన్గొనిపల్కెనీతఁడో।
కలికిదిలీపుఁడన్యులకుఁగల్గునెయిట్టివిలాసమెన్నఁగన్॥ ౧౭౬॥

చ. దినకరవంశ్యుఁడీనృపతి-దిగ్విజయంబొనరించిక్రమ్మరం।
దనపురికేగుచుండమగ-ధక్షితిభర్తమదీయపట్టణా।
యనమునమీరురావలెన-టంచువిధేయతవిన్నవించినన్।
వనరుహగంధిపుష్పపురి-వచ్చివసించుటనీవెఱుంగవే॥ ౧౭౭॥

ఉ. కంతునికంటెనైషధుని-కంటెవసంతునికంటెయామినీ।
కాంతునికంటెదత్సుతుని-కంటెఁగుబేరునిపట్టికంటెఁబా।
కాంతకసూతికంటెలలి-తాకృతినొప్పుదిలీపమేదినీ।
కాంతుఁడటంచునీకుఁజెలి-కత్తెలుదెల్పరెపెక్కుభంగులన్॥

చ. కలికిదిలీపుఁడేతగిన-కాంతుఁడునీకనిమున్నునెచ్చెలు।
ల్పలుకఁగఁబూర్వజన్మకృత-భవ్యతపఃపరిపూర్ణులైనకో।
మలులనుగాకమత్సదృశ-మానినినాన్నృపమౌళిచూడఁగాఁ।
దలఁచునెయంచుఁబల్కితివ-తండెసుమీయితఁడంబుజాననా॥

చ. ముదమునఁజూచెనీన్నృపుఁడ-మూల్యతరావయవాభిరామసం।
పదగలనిన్నునీవితని-బంధురరూపవిలాసవైఖరు।

ల్పదఁబడిలోచనద్వితయ-పర్వము గాఁగఁ గొంటివల్పమే।
మదవతి నీ పురాకృతన-మగ్రతపఃపరిపాకమెన్నఁగన్॥ ౨౦౦॥

ఉ. వేడుక పువ్వుబోఁడులను-వెల్వలఁ బారఁగఁ జేయఁ జాలునీ।
లాలితరూపయౌవనవి-లాసము లారడిఁ బోవకుండనీ।
పాలిటి భాగ్యదేవత కు-భస్థితిఁ బుష్పపురంబులో నికన్।
బాలిక యీ దిలీపనర-పాలుని దోడ్కొని వచ్చెఁ జెచ్చెరన్॥ ౨౦౧॥

క. ఈ విధమున సుభాషిణి।
భూవరుని విధంబుఁ దెలుపఁ-బొలఁతుక మతిపూ।
ర్వావిర్భూతవ్రీడా।
భావజులకుఁ జిత్రకలహ-పద్ధతిఁ జరిగెన్॥ ౨౦౨॥

మ. చిరునవ్వొప్పఁగఁ గొంత వేఱొక తెరా-జీవాక్షులారాభయం।
కరశత్రుక్షితిపాంబకంబులఁ దొలం-గం జేసి తానక్షతాం।
గరథాశ్వధ్వజసూతుఁడై జయమనిం-గైకొన్న భూజానివే।
మరుకాంతాంబక మగ్నుఁ డయ్యె ననిన-ర్మస్ఫూర్తిఁ గాఁ బల్కెఁగన్

చ. గరిత మనంబు నాటనొక-కామిని నవ్వుచుఁ దేరి చూడనె।
వ్వరికి వశంబుగాని గరు-వంపుఁ బ్రతాపము గల్గియుండి తా।
సురుచిరదక్షిణాభిరతిఁ-జొక్కెనొకో యిపుడీయనుండుచూ।
పఘులవిలోచనంబులకుఁ-బర్వము సేయునటంచుఁ బల్కెఁగన్॥

సీ. జవ్వనులార యీ-సర్వజ్ఞుఁ డార్యాంత,
రంగకుండని యొక-రమణి బలుకఁ।
జెలులార యీఘనుం-డిలసితాపాంగోత్స,
వప్రదుండని యొక-వనిత బలుక।
వనజాక్షులార యీ-యినుఁడు పద్మిని వేడ్కె,
నలరించునని యొక-కలికి బలుక।
సఖులార యీ రాజు-శ్యామానుషంగుఁడై,
విలసిల్లునని యొక-వెలఁది బలికె।

గీ. భావజూపేందుముఖులార-యీసు రాగుఁ।
డీపహాలతనూవలాలించు-ననుచు నొకతె।
లలనబలుకంగ బలితంబు-లజ్జకతన।
తరుణి ప్రతిసీరచాటున-కరుగఁదలఁచె॥ ౨౦౫॥

ఉ. అత్తరిఁ బల్కె నర్మసచి-వాగ్రణి భూపతితో నెఱింగనీ।
చిత్తము తన్వి నీవలచి-చిత్తమెఱింగితి నీ కులాఖ్యలా।
చిత్తరితోడ నెచ్చెలులు-పెంపుగఁ దెల్పుదురంతకంటెమ।
న్నుత్తరలాక్షి మాగధియ-టంచు నెఱింగితి వీవు బుద్ధిమై॥ ౨౦౬॥

క. భావిశుభంబున కేనుమ।
హీవరమాగధుని పాలి-కేగదనీశా।
భూవరుఁడు కాకుదుండై।
వావిరి సిరి హరికొసంగు-వార్ధిగతిఁ దగున్॥ ౨౦౭॥

క. కావున విడిదికిఁ గ్రమ్మర।
వేవేగఁ జనంగ వలెఁ బ్ర-వీనత్వమెరా।
జీవాక్షులున్న యెడదా।
బ్రీవల్లభ తడవు సంచ-రించుటఁ జెప్పుమా॥ ౨౦౮॥

మ. అనుచున్నర్మసఖుండు దెల్పవినియా-యాసంబున స్వామలో।
చన పైచూడ్కి మరల్చి భావమున యా-చంద్రాస్య సౌందర్యమెం।
ద్యానవర్ణింపుచు నేగెఁ గ్రమ్మర తురం-గారూఢుఁడై వందులిం।
పునఁ గీర్తింపఁగఁ బూర్వగేహమునకా-భూనాథసింహుండొగిన్॥

గీ. చని నరేంద్రుండు పరివార-జనుల నిలిపి।
కామినీమణిరూపు రే-ఖావిలాస।
గతులు కన్నులఁ గట్టిన-కరణిఁ దనర।
నతను సంతప్తమానసుం-డయ్యె నపుడు॥ ౨౧౦॥

క. మానవతీలావణ్యప।
యోనిధిమగ్నాత్ముఁ డయ్యు-నొనరించె హితా।

సూనప్రార్థనమునను మ।
హీనాథుఁడుమజ్జనాది-కృత్యములెల్లన్॥ ౨౧౧॥

క. తానపుడొవరించినసం।
ధ్యానతిమొదలైననిత్య-మగుకర్మముదో।
డ్తోనరపతిమరచెమది।
స్త్రీనాక్షివిలాసమాక్ర-మించుటకతనన్॥ ౨౧౨॥

గీ. భావమొకరీతితత్తర-పడహితంబు।
గావటంచునుగసిగాటు-గాభజించి।
వేగఘనసారమధికంబుఁ-గాఁగనపుడు।
చేసెతాంబూలమారాజ-శేఖరుండు॥ ౨౧౩॥

ఉ. నూటిగనెమ్మదిన్నగుని-సూనశరంబులుమాటిమాటికిన్।
నాటవెనాటసాయకగ-ణక్షుభితద్విపరాజవైఖరిం।
బాటవహీనుఁడైచివురు-పాన్పుపయిన్మెయిగీలుకొల్పి యా।
బోటిఁదలంచుచున్నరచె-భూవరుఁడన్యములైనకృత్యముల్॥

సీ. ఉవిదలావణ్యాబ్ధి-నోలలాడకయున్న,
కాయజతాపమే-కరణిఁదొలఁగుఁ।
కలికివాతెరపాన-కముఁగ్రోలకుండిన,
నతనుదుర్దాహమే-గతినణంగు।
రమణివచస్సుధా-రసముబ్బకుండిన,
మన్మథోన్మాదమే-మాడ్కిఁదఱుగు।
నెలఁతలేనగవువె-న్నెలలుసోకకయున్నఁ,
జేతోజతిమిరమే-రీతిఁబోవుఁ।

గీ. బడఁతికుచశాతకుంభకుం-భద్వయంబు।
గైకొనకయున్నచెఱకువి-ల్కానివిషము।
మైనబునమెట్లుదీరున-టంచువిభుఁడు।
ప్రబలతరమైనచింతాభ-రమునఁజిక్కె॥ ౨౧౫॥

ఉ. చక్కఁదనంబునందనకు-సాధ్యుఁడుగానిమహీవిభుండుచేఁ।
జిక్కుసుదక్షిణాకృతివి-శేషవిభూతిని నేఁడటంచుఁబెం।
పెక్కినవేడ్కతోఁజిలుక-నెక్కుగుణధ్వనిపిక్కటిల్లఁగాఁ।
జక్కరవింటివాఁడుసుమ-సాయకముల్బరగించెఁగక్కునన్॥

చ. లసితవళక్షపక్షవిధు-లక్ష్మివిధంబునవాసరాపరా।
వసరవుఛాయపోల్కెగుణ-వక్త్రప్రభవిష్ణువిభూతివైఖరిన్।
రసయుతవార్షికాపగరఘు-రంబుతెరంగుననంతకంతకుం।
బ్రసవశిలీముఖవ్యథనృ-పాలునకగ్గలమయ్యెనయ్యెడన్॥ ౨౧౭॥

శా. తాంబూలంబుపయిన్మనంబిడఁడుగం-ధంబందమొప్పారదు।
వంబూయందువిపంచికావ్యనులనా-నందంబునంజెందఁడా।
స్యంబాదర్శమునంగనుంగొనఁడుభూ-షల్దాల్పఁడప్పంకజా।
స్యంబల్మాఱఁదలంచుచున్విభుఁడుమీ-నాంకాంబకభ్రాంతుఁడై॥

శా. అంతర్వాణులువేడ్కతోఁదెలుపుకా-వ్యాలంక్రియావృత్తులన్।
సంతోషింపఁడుగాయకాగ్రణిసమం-చద్గానమాధుర్యమం।
త్యంతప్రీతివినీనులంగొనఁడుగో-త్రాధీశసింహుండుతా।
త్కాంతాపీనపయోధరద్వితయల-గ్నస్వాంతుఁడైయయ్యెడన్॥

చ. నిరతముమాగధిన్నృపుఁడు-నెమ్మదినిల్పనతండునూతనా।
భిరతుఁడటంచునూతనతఁ-బెంపునమూర్ఛ పుమూర్ఛమాత్రమా।
నరపతికేగణంగనుగ-ణంగుననాకవివర్ణగాదెమా।
త్రిసుచిధొలంగదేనిదుర-ధీరతతోఁబ్రపకార్శ్యమందదే॥ ౨౨౦॥

సీ. బాలికామణిముఖా-బ్జమురీతిభాసిల్లు,
రమణీయురత్నద-ర్పణమెకాని।
కామినీమణిమేని-కైవడివాసించు,
చాంపేయకుసుమరా-జంబెకాని।
కలికిగళధ్వని-గతిమధురంబైన,
వల్లకీమృదులర-వంబెకాని।

కనకాంగిహస్తకో-కనదచ్ఛవిఁ జెలంగు,
లలితనవీనప-ల్లవమె కాని।

గీ. గళితపాలిండ్లగతినొప్పు-కందుకములె।
గానివిభుఁడు తదన్యంబుఁ-గన్నదోయిఁ।
జూడఁడాఘ్రాణమొనరింపఁ-జోరఁడు వినఁడు।
చేతనంటఁడు రమ్మనఁ-జేర్చుకొనఁడు॥ ౨౨౧॥

మ. సకలాశావిజయంబు గైకొనిన రా-జన్యుండనంగుండు మా।
ధుకరజ్యాసిహితేక్షుకార్ముకము పూఁ-దూపుల్ ప్రవాళాళికే।
తకకుంతంబెలమిన్ వహించి తనపై-దండెత్తి రాఁ పాత్త్విక।
ప్రకృతిన్వెల్వెలఁబారఁ జొచ్చె మెయికం-పంబంద చిత్రంబిలన్॥

గీ. కామినీమణిమోహనా-కారసహిత।
మానసాబ్జంబు మాతృక-యైనకతన।
ధారుణీపతి మగధసు-తాస్వరూప।
మొక్క ఫలకంబునను చిత్ర-మొప్పవ్రాసి॥ ౨౨౩॥

ఉ. కమ్మనివింటివాఁడు తమ-కంబున వైచు లతాంతబాణముల్।
సెమ్మెయి నాటకుండఁగను-నేర్పున నొడ్డుకొనందలంచు చం।
దమ్మున మేదినీవిభుఁడు-తత్ఫలకంబు వహించి వేడ్కతో।
గమ్మదళాక్షి చిత్రలిఖి-తాకృతిఁ జూచుచునుండెనయ్యెడన్॥

ఉ. కామినులున్న చోతడయఁ-గాఁదగదంచు సఖుండు దెల్పినన్।
భూమివిభుండు తద్వచన-ముల్విని కాదనలేక క్రమ్మరన్।
హేమవిభాసియౌ విడిఁది-కేగ మనోజశిలీముఖార్తుఁడై।
కోమలి వేడియూర్పులని-గుడ్చె వాతెరకందువాఁరగన్॥ ౨౨౫॥

మ. చివురుంగైదువజోదు రాచిలుకతే-జీనెక్కి సాంధావళీ।
శ్రవణద్వంద్వకఠోరమత్తమధురా-జ్యారావమంతంతకున్।
దివిముట్టన్వలయాకృతిం దనువువ-ర్తింపన్వినమ్రాంగుఁడై।
పువుములుక్కల్ విరిబోఁడిపైనిగుడిచెన్-పుంఖానుపుంఖంబుగన్

ఉ. ఆచిగురాకుబోణిహృద-యాంబురుహంబున శంబరారివా।
రాచములట్లు నాటగకు-రంగి తెరంగున ... ర్తయి దెసల్।
జూచుచు రాజమౌళికృపఁ-జూడక నేగనటంచు నిందపై।
వైచెన హో యుతండటను-వంచితుఁడౌటయెఱుంగదేమి యుబ్॥

ఉ. ముట్టదు చెప్పు పద్యముసు-మున్ వచియించిశుకార్భకంబులం।
బెట్టదు పంచదారతన-పెరపుడు శారికకెంతవేడినం।
బట్టదు మేళవించిన వి-పంచికరంబున పుష్పమాలికల్।
జుట్టదు క్రొవ్వెదజ్జెలియ-నూనధనుర్దళితాంతరంగయై॥ ౨౨౭॥

సీ. అలిశిలీముఖముకో-మలికయ్యె నెత్తమ్మి,
మృగలోచనకుఁ బుండ-రీకమయ్యెఁ।
దన్వికి వాతపో-తము ప్రభంజనమయ్యె,
శిఖియయ్యె బూర్ణేందు-ముఖికి నెమలి।
నీహారమయ్యె ప-న్నీరబ్జగంధికి,
గ్రహమయ్యె నబలకు-తుహినకరుఁడు।
పున్నాగమయ్యెను-పొన్నకొమ్మకు మాల,
యయ్యెకళావతి-కళరుదండ।

గీ. ముగుదకమృతంబు విషమయ్యె-మృగమదంబు।
మందయానకుఁ దరగని-మార్గమయ్యె।
చెలియకరియయ్యె శోకంబు-తలిరుబోల।
కతచు నిశితాసియయ్యెన-య్యవసగమున॥ ౨౨౯॥

చ. మొదలదిలీపభూరమణ-ముఖ్యనిఁ జూపితదీక్షణంబులం।
గుదురుపడంగఁ జేసి మది-కూర్మిజనింపఁ దదీయరూపసం।
పదవడివారకం బొసఁగి-బాలిక మానధనంబుఁ గ్రోధముం।
గదురమనోజుఁడన్మణియ-గాఁడు హరింపఁదొడంగె నుదతిన్॥ ౨౩౦॥

ఆ. అమ్మలయ్యె తమ్ము-లనిలపోతము భూత।
మయ్యె భారమయ్యె-హారమపుడు।

కొమ్మ కాంతరంగి-కుండైనచిత్తజుం।
డరసిజూడఁబగతుఁ-డయ్యెఁదుదకు॥ ౨౩౧॥

చ. గళనినదాభిభూతకల-కంఠమహాంగతిరస్కృతాళివా।
క్చలితశుకవ్రజంబుకర-కంకణనాదవిధూతశారికా।
కులమబలంగలంపగమి-గూడెనుదుర్బలులొక్క-వేళన।
త్యలఘుబలాఢ్యులౌదురుబ-లాఢ్యులుదుర్బలులౌదురేగదా॥ ౨౩౨

సీ. పాటీరగిరిజగ-త్ప్రాణపోతముమహా,
భూతమయ్యెనుపయో-జాతముఖికిఁ।
కమనీయచూతాది-సుమనఃకదంబంబు,
లతనుకదంబంబు-లయ్యెఁజెలికిఁ।
బృధులోపవనదన-ప్రియసమూహముపర,
భృద్వ్యూహమయ్యెజం-బీరకుచకు।
మకరందసంఘర్ష-మానభృంగములుసా,
రంగములయ్యెమ-రాళయాన।

గీ. కాంతరంగకుఁడైతన-రారుచిత్త।
సంభవుండభియాతియై-సరభసమున।
వనజలోచనపుడుమా-ఱొక్కఁదలంచె।
నింకఁదక్కినవారల-నెన్న నేల॥ ౨౩౩॥

ఉ. అంగజబాణభగ్నహృద-యాంబుజయైనిలుపోపలేకత।
న్వంగితదీయగేహముర-యంబునబాసిచనంగమత్తసా।
రంగములూర్పుతావికను-రాగముతోఁజనుదేరతన్మిళిం।
దాంగరుచుల్ఘనచ్ఛవుల-టంచుశిఖుల్గటియింపనుద్ధతిన్॥

క. తరుణీమణియపుడుపవన।
సరసవసుందరలయెడల-సఖిసఖులయెడన్।
కరమలిగివిరక్తిన్భీ।
కరకేతకబర్హమొకటి-కరమునఁబూనెన్॥ ౨౩౪॥

ఉ. తోవరుదెంచునెచ్చెలులు-తోయజలోచనతెంపుఁజూచిహా।
హానినదంబుసేయుచుర-యంబునబాలకరాంబుజంబునం।
బూనినకేతకీదళము-పొంకముగానటులుచ్చివైచియ।
మ్మానవతీలలామయగు-మాగధిఁగన్గొనిబల్కిరీగతిన్॥ ౨౩౫॥

సీ. తగునెసాహసమీవి-ధంబునన్నృపపుత్రి,
కలకుసేయఁగనంచుఁ బలికెనొకతె।
యడుగులుకరుకుపు-ష్పాడిగందనిచొచ్చెట,
మెలఁగనేటికటంచుఁ-బలికెనొకతె।
కంటకాన్వితకేత-కంబెట్లుకెంగేలఁ,
బట్టుకుంటివటంచుఁ-బలికెనొకతె।
మగధభూనాథుఁడీ-మాటవింటేమమ్ము,
పరిహరించడెయంచుఁ-బలికెనొకతె।

గీ. వలదువలవంతనీకని-పలికెనొకతె।
తలఁపులీడేరఁగలవని-పలికెనొకతె।
బాసదేటికిమమ్మంచుఁ-బలికెనొకతె।
ఫలితమాసితపంబని-పలికెనొకతె॥ ౨౩౬॥

సీ. పదపల్లవముబట్టి-ప్రతిమాలెనొక్కతె,
బోధించెఁజాబుకంబు-బుడికిరొకతె।
చక్కఁగఁబయ్యెద-సవరించెనొక్కతె,
దొరఁగెడుకన్నీరుఁ-దుడిచెనొకతె।
పాలుపొంగఁబ్రియవాక్య-ములుచెప్పెనొక్కతె,
యొరపుగాఁగేలూత-నొసఁగెనొకతె।
గొనబైనవిరులవీ-వనవీచెనొక్కతె,
తెచ్చిరాచిల్కనం-దిచ్చెనొకతె।

గీ. పేరిమతోశారికలనుజూ-పించెనొకతె।
పెచ్చిపారిలంబములచిక్కుఁ-దీర్చెనొకతె।

వేగిరించుటఁదగదంచు-వేగనొకతె।
కినుకఁబోడమినరీతివీ-క్షించెనొకతె॥ ౨౩౮

క. ఈరీతిఁజెలులు వేడిన।
నారీతిలకంబు సిగ్గు-నంబలుకంగా।
నేరకయున్న సుభాషిణి।
తోరంబుగనపుడు వారి-తోనిట్లనియెన్॥ ౨౩౯.

ఉ. పాటలగంధి నెమ్మొగము-పజ్జను వేడుకనూర్పు తావికై।
తేటులు తెంపుఁగూడిజను-డెంచినసంచలితాంతరంగయై।
సూటిదలిర్పనప్పుడొక-చొక్కపుకేతకబర్హమూనినన్।
మాటికిమాటికిన్నిగుల-మానినిదూరెదరేలగోలలై॥ ౨౪౦.

ఉ. ఈయబలావతంసమున-నంతటిలోనదిలీపమేదినీ।
నాయకశేఖరుండుకరు-ణన్వరియించులతాంగులారమీ।
ర్హాయవనీశుఁడీవనరు-హాక్షిపరస్పరమాళిసీమలన్।
జాయకజల్లులాడుతలఁ-బ్రాలుగఁజూచెదరింపుమీరఁగన్॥

ఉ. ఈనరపాలపుత్రికని-జేశునిఁగూడిముదంబుతోనయో।
ధ్యానగరస్ఫురత్కనక-హర్మ్యములన్ సరయూనదీపయః।
పానవిలోలగంధవహ-పాకములన్ సురతోదితశ్రమాం।
భోనివహంబుఁబాపికొని-బొల్పలరారెడుమీరుఁజూడఁగన్॥

మ. జయలక్ష్మీసహితుండుకీర్తియుతుఁడౌ-క్ష్మాభర్తభాస్వత్కళా।
ప్రియుఁడీమాగధిఁబెండ్లియాడునొకొదా-బెళ్లాడడోయంచునం।
శయమందంబనిలేదిఁకంబరిణయో-త్సాంజెందెడున్నాతనా।
ప్రియులుర్వీశులటంచుఁదెల్పరెకళా-భిజ్ఞాల్ సభాశ్రేణులన్॥

క. తననర్మసచివుఁడీకా।
మినిమందాక్షంబునేను-మీరుపకంఠం।
బున మెలగుకతనప్పుడీ।
వనితనుగాంధర్వవిధివి-వాహముమానెన్॥ ౨౪౪.

క. ఈరీతితోటిచేడెల।
నూరడిలంబలికివినయ-మొప్పారఁగశ్ర్యం।
గారవతియైనమగధమ।
హీరమణకుమారితోఁడ-నిట్లనిపలికెన్॥ ౨౪౫.

ఉ. భావభవాకృతిన్ నయన-పర్వముసేయుదిలీపుఁడీపురిం।
దావకపూర్వజన్మసుకృ-తంబుఫలోన్ముఖమాటఁజేసిరా।
జీవముఖీసిఖామణివ-సించెమదిన్వెతఁజెందఁబాడియే।
భావిశుభప్రకారములు-భావమునన్దెలియంగఁజాలమిన్॥ ౨౪౬.

మ. వెలఁదీవిగ్రహహీనుఁడై బతుకుపూ-విల్కాఁడుతన్మిత్రుఁడై।
యలరుంజైత్రుఁడజాతశత్రుఁడటకు-భ్రాంశుండదృశ్యాకృతిం।
గలయన్లోకములోఁజరింపనుజగం-త్ప్రాణుండువీరిర్వురం।
జెలులంగొందలమందఁజేతురెమదిం-జింతింపకేటికిన్॥ ౨౪౭.

క. భావజుఁడుభామినీమణి।
పూవిల్తుఁడుగాఁడెనీవు-పూఁబోడివిగా।
దేవిగ్రహించునానీ।
తోవిదుషియనంగఁదగువ-ధూమణివగదే॥ ౨౪౮

చ. రమణిరొయుష్మదుక్తులతి-రస్కృతమైనహయంబునెక్కునీ।
భ్రామలకునోడిపట్టిరిలు-బూనిభవత్కచభారనిర్జితా।
భ్రమరగుణంబమర్చివల-రాజుత్వదీయకటాక్షవంచితా।
స్త్రములననన్ జయించునెవి-చారముమానుముమానసంబునన్॥

ఉ. శంకరలోచనోదితకృ-శానుశిఖాభిహతాంగుఁడైనమీ।
నాంకుఁడుయుష్మదీయసము-దంచదపాంగవిలోకనంబులన్।
బంకజగంధిసాంగుఁడుస-బాణుఁడుసధ్వజుఁడౌటనీకుఁజే।
మంకరుఁడౌకృతఘ్నుఁడెర-మాతనరంగుండువిచారమేటికిన్॥

సీ. ప్రబలాగమాంతధ-ర్మప్రవీణుండవుట,
నమృతదీధితికిమే-నల్లుఁడౌట।

సుమనఃకదంబసం-స్తూయమానుండౌట,
మంజులసుగుణాళి-మాన్యుఁడౌట।
శుకముఖద్విజవర-స్తోత్రపాత్రుండౌట,
శ్రితవనప్రియగణ-సేవ్యుఁడౌట।
మనతరావిమిషలాం-ఛనసమేతుండౌట,
పాలితాఖిలజగ-త్ప్రాణుఁడౌట।
గీ. భువినిపురుషోత్తమునికిసు-పుత్రుఁడౌటఁ।
జైత్రునకుఁబ్రాణసఖుఁడౌట-సకలజనుల।
కాంతరంగికుఁడౌటనూ-నాంబకుండు।
తెగువసేయుఁదునీమీఁద-మగువవినుము॥ ౨౫౧॥

ఉ. నీమధురోక్తికీరములు-నీగమనస్ఫురణన్మరాళముల్।
నీముఖవైఖరిన్విధుఁడు-నీనటనక్రియలన్మయూరముల్।
నీమృదువేణితున్మదలు-నీగళనాదమునన్పికంబులో।
కామినివంచితోద్ధతులు-గావెమదిన్భయమందనేటికిన్॥ ౨౫౨॥

చ. గరితమనంబునన్వెతలఁ-గ్రాఁగకుగోలతనంబుమానుకా।
పురములుసేయవాపదలు-బోఁటులకోర్తియెభూషణంబువే।
గిరపుతువారువెయ్యేడసు-ఖింతురెనాపలుకాలకింపునీ।
వెరుగనిదానవాచెలుల-నేలగలంచెదవింతయేటికిన్॥ ౨౫౩॥

క. మీతల్లిదండ్రులంభో।
భాతానవభోజనావ-సరమగుటసఖీ।
వాత్రితముతోనీవచటికిఁ।
బ్రీతింజనకున్నమదిని-బెగడరెచెపుమా॥ ౨౫౪॥

క. తడయగరాదిచ్చోటను।
పడఁతుకనీవనుచువిన్న-పంబొనరించినే।
ర్పడరఁగనంతిపురమునకు।
వడిఁదోడ్కొనిచనియెపాటి-వనితలుబోగడన్॥ ౨౫౫॥

సీ. కందినరదశాంశు-కప్రవాళంబుమి,
క్కుటమైనిట్టూర్పు-గాలివేఁడి।
వికలీకృతములైన-మకరికాపత్త్రిముల్,
పయినుబ్బిపారిన-భాష్పఝరుల।
సడలినమణిమయాం-చత్కాంకణప్రము,
ఖాకల్పములుగోమ-లాంగకృశత।
వాడినగళవిభా-స్వత్పుష్పమాలికల్,
దీపించుహృదయసం-తాపపటము।
గీ. పారవశ్యముపంచాస్త్రి-బాణపీడ।
చూపరులకెల్లఁదెలుపుమో-హాపగాని।
మగ్నమానసయైయిట్లు-మగధతనయ।
జనియెశుద్ధాంతమునకుభా-మినులతోఁడ॥ ౨౫౬॥

క. భోజనభాజనహస్తాం।
భోజనభాంగుకులుదట్ట-ముగనంటుపడన్।
భోజనమొనరిచెనపుడం।
భోజనయనచెలులునేరు-పునవేడుకొనన్॥ ౨౫౭॥

క. వీణలవినగోరదుఘున।
గానముసేయదువిడెంబు-గన్గొనదొరలన్।
మానవతీతిలకముతన।
మానసమానరపతికిస-మర్పించెనొకో॥ ౨౫౮॥

చ. తరుణిప్రభాతదీపికవి-ధంబునశారదనీరదేందిరా।
స్ఫురణవశత్వపత్మినిశి-పాలికపుష్పితచూతయష్టివై।
ఖరిఁగుముదస్ఫురత్తటిని-కైవడికాంచనగర్భముక్తసా।
క్రూరిగమనాకృతిందవరి-గాటపుపాండిమమేనఁబర్వఁగన్॥
మ. కమనీయాకృతిచేతనన్నుగెలువం-గాఁబూనువర్తించుభూ।
రమణాగ్రేసరుఁడాదిలీపుఁడబలా-రత్నమ్ముచేతన్సరో।

జమునకా నిల్వనటం చుచిత్తభవుఁడే-చన్పాఁగతజ్ఞ దే।
శమునదైవ్వతికాసంగుచోనతనుఁడే-చన్పాను నేమానినీ॥ ౨౬౦॥

క. కనుఁగవఁదెరచిన వేళను।
కనుగవమూయ నెడఁదోఁచు-కామదిలీపా।
వనిపతులభేదమంగన।
వనవింట్రగహించియు-నయనము లెపుడుర్॥ ౨౬౧॥

క. తనుసంతాపము నైపక।
వనసజ్జను మేనుఁజేర్చి-నఁ మిక్కిలి వే।
దనఁగొల్పెనుదత్తల్పము।
తనుశరతల్పమయిశత్రు-తన్గోమలికిన్॥ ౨౬౨॥

చ. చిలుకలకెల్లఁబద్యములు-జెప్పుటమానిక రారునాద్యుతుల్।
సలలితనృత్తివీణెలకో-సంగుటమానివిశిష్టలాస్యముల్।
నిలయమయూరసంతతికి-నేర్పుటమానిమ్మదూపచారముల్।
కలుకులు జేయరాదెపుడు-కంటికినిద్దురముద్దరాలికిన్॥ ౨౬౩॥

మ. తనకుంసంభవకారణంబయినచి-త్తంబింతిభూజానికిం
చ్చినతద్దైర్యధనంబుమారుఁడలుకం-జేకొంటచిత్రంబుగా।
దనుమానింపకమధ్యవర్తియగుకా-ర్శ్యంబుదతింగంజలుల్।
చనసర్వాంగములాక్రమించిమణిభూ-షల్ జార్చుటబ్రంబగున్॥

క. మేనంధవళిమబూనెను।
మానవతీమణిదిలీప-మానవనాథా।
ధీనయశస్త్రిప్రతినిధి।
యైనెగడంద్దలఁచెనోప్రి-యానుకృతినవన్॥ ౨౬౪॥

సీ. దివిజాదినాయక-స్తవనీయవిభవుండు,
లీలావతీమధు-లిద్గుణుండు।
పద్మావధూమణీ-భవనాయితాత్ముండు,
వహవంచితనిశా-వల్లభుండు।

సుమనస్సమూహసం-స్తుతభుజాశౌర్యుండు,
ధారుణీజనసన్ను-తోరుయశుఁడు।
జానపదీభూత-శత్రురాజన్యుండు,
నిర్మలినస్వాంత-నీరజాతుఁ।

గీ. డేనరేశ్వరుఁడనుచునా-యింతిబలుక।
చెలులునవ్విత్వదుక్తవి-శేషణాది।
వర్ణవాచికనామ్యఁడే-వనితయనిన।
ముదితప్రత్యాగతిత్రప-మోముపంచె॥ ౨౬౫॥

చ. చెలులందిలీపభూవిభుఁడు-చేసినదిగ్విజయప్రభావముల్।
లలితగతిన్వచింపగవి-లాసవతీమణిమోమువంచిదు।
ర్బలుఁడునవంగుఁడుంగుసుమ-బాణుఁడుమార్గానియానరేంద్రుని।
గలఁగనోపునాయనుచుఁ-గన్నులనించుకవోష్ణబాష్పముల్॥

ఉ. పంకజనేత్రలాకమల-బాంధవవంశ్యునిసద్యశఃప్రతా।
పాంకితగద్యపద్యనిచ-యంబువచింపఁగఁదన్మయాత్మయై।
శంకవగంధినేత్రజల-జద్వితయంబాకకొంతమోడ్చిమా।
నాంకధనుర్విముక్తవిశి-ఖార్తిగణింపకయుండెనయ్యెడన్॥

సీ. కుడ్యచిత్రితములై-కోమరారునిఖిలని,
ర్జరయామినీచర-సంగరములు।
కలితవితానాంశు-కరచితంబైనపా,
రావారమదనీక-థావిధంబు।
ఫలకభాగలిఖిత-బలియజ్ఞవాటికా,
సంచరద్వామన-స్వామిమహిమ।
నాటకీకృతజగ-న్నాటకసూత్రధా,
రకుఁడైనపార్వతీ-రమణచర్య।

గీ. శంబరారాతికార్ముక-జ్యావిముక్త।
శాతనారాచపీడిత-స్వాంతయైన।

కామినీమణి కాశ్చర్య-కరముగాఁగ।
బోఁటులోఁగిఁ దెల్పుచునుబ్రొద్దు-బుచ్చిరపుడు॥ ౧౯॥

వ. అంత. ౨౦॥

శా. రాజీవాయత నేత్ర సేవితసుమి-త్రాపుత్రనీలాభ్రవి।
భ్రాజద్గాత్ర పురందరాన్వితసుప-ర్వప్రస్తుతక్షాత్రభా।
హాజానిస్తుతిపాత్రఖండితదశా-స్య ప్రేయసీమాత్రధా।
శ్రీజామానసపద్మమిత్రనుతచా-రిత్రాపవిత్రోదయా॥ ౨౧॥

క. సర్గస్థితివిలయోద్భుత।
మార్గనియామకవిరించి-మాధవభర్గా।
నిర్గతసన్నుతికారణ।
దుర్గమభుజశౌర్యదళిత-దుష్టనిశాటా॥ ౨౨॥

ఉత్సాహ. మానిహృద్వనీకరా-సమస్తసద్గుణాకరా।
ధ్యానశేంద్రభీకరా-నుతప్రభాదివాకరా।
భానువంశసాగర-క్షపాకరాన్వపార్శ్వితా।
హీనపక్ష్మణీకరా-గృహీతజానకీకరా॥ ౨౩॥

గద్య—ఇది శ్రీజానకీరమణ చరణార్పిత మనశ్శతపత్ర హరితసగోత్ర
పవిత్ర కొటికలపూడి వేంకటరామపుత్త్రి విద్వద్విధేయ సరస
కవితాధేయ వేంకటకృష్ణనామధేయప్రణీతంబైన దిలీప
చరిత్రంబను మహా ప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.
శ్రీమార్కండేయస్వామినేనమః.

దిలీపచరిత్రము.

చతుర్థాశ్వాసము.

శ్రీరంజితభుజసారా।
సూరిస్తుతదివ్యబాణ-శోణితపారా।
వారాకారాపారా।
హారాసారోగ్రప్రవక-టాక్షోదారా॥

గీ. అవధరింపుము శౌనకా-ద్యఖిలమునుల।
తోఁడనిట్లనిపలికెసూ-తుండుమగధ।
నృపకుమారికబోఁటులీ-రీతిఁబలుకు।
పూర్వవృత్తాంతములబ్రొద్దు-బుచ్చుచుండె॥

క. ఈరీతినాసుదక్షిణ।
మారానలసిఖలఁగ్రాఁగి-మసలుచునుండన్।
నీరేజాప్తుఁడుబశ్చిమ।
వారాకరతటముసరస-వర్తిలుచుండన్॥

మ. అబ్ధీశాశకు మందరస్థితి నచయుం-డై భాస్కరుం డేఁగఁగా
నిబిడస్ఫూర్తిఁ జెరంగఁ జొచ్చె నవని-న్వీక్షింపఁగా నీడదా
శబిరంబన్ కులీనుఁ డప్పుడు ప్రవే-శింపన్ స్మరప్రేరణం
బ్రబలంబైన సుదక్షిణావిరహతా-పజ్వాలచందంబునన్ ॥ ౪॥

చ. వెలవెలబోవుచున్ విరహ-వేదన నైపఁగలేమి చూపులన్
దెలియఁగఁ జేయు ప్రేయసుల-దీనత పైకరుదెంచు తేఁటియూ
ర్పులపొగ కందు వారినన-రోజముఖంబులు వచ్చు పద్మినీ
లలనల దైన్యముం గనిక-లంగు మనంబులు చక్రవాకముల్ ॥ ౫॥

ఉ. అంబురుహంబులెల్లనల-సాలసవైఖరి నార్తిఁ జెందఁ సా
క్ష్యంబున కైరవాభిముద-మందరధాంగ విహంగముల్ వియో
గంబు సహింపలేక మది-గంద ప్రతీచి క్రశీకృతాంశుఁడై
బింబఫలంబుఁబోలె కరవి-బింబము గానగ నయ్యె శోణమై ॥ ౬॥

మ. వనజాతాప్తుఁ కంతకంతకు బలై-శ్వర్యప్రభావోన్నతుల్
తనుతం జెందెను రశ్మిసంచయము మం-దంబయ్యె మం[illegible]
త్యని కాయవ్యథ సంభవించె భువిన-ల్లో నెంత తేజస్వికిన్
దనపూర్వస్థితి వారుణీనిరతి చే-తం దప్పి వర్తించుటన్ ॥ ౭॥

మ. ఇనుఁ డస్తంగతుఁడై చనం దలఁచినాఁ-డిచ్చోటికిం జల్వగా
ల్గిన రాజెవ్వటికేగుదెం మనోతమో-లీనంబుగా దేజగం
బనుచుం బక్షులరాజి కసలినవా-సార్తిన్ వనక్షోణిఘో
రనినాదం బొనరించె నోయనఁగ-నాక్రందించె నొక్కుమ్మడిన్ ॥ ౮

మ. ఉడికించం దనవారిధీకరకరో-ద్యోగప్రసక్తిన్ బడల్
పడ జేసెం జటులోదితింగువలయ-ప్రాబల్యమీ తండు దా
నొడయుండైన భరింపరాదను మకా-లోద్వ్యగ్రిద్రోపింపఁగా
కడలిన్ ముక్ గొని నుండనన్ముని గావే-గం బశ్చిమాంభోనిధిన్ ॥ ౯॥

సీ. ఆశాంతపరిసర్ప-దరుణ నటత్స్మహో,
నటపటుతరజటా-పటలమనఁగ।

యామినీశైలూషి-శాక్రకభాగస్వర,
తక్కల్పితమణితిర-స్కరణియనఁగ।
గంధినాయకబాణ-ఖండితమిత్రని,
రోధకమందేహ-రుధిరమనఁగ।
అస్తమయావస-రాంభోజబాంధవ,
త్యక్తనిజోగ్రప్ర-తాపమనఁగ।

గీ. భావితుహినకరక్షపా-పరిణయోత్స
వమున కాశావధూటికల్-కమలజాండ
గృహములనలంకృతిఁ జేయన-లిక్కుంచుసింధు
రంపుపూఁతయనన్ సాంధ్య-రాగమలరె. ౧౦॥

గీ. ఇనుఁడు వాయాసమునఁ దన-యింటికడకుఁ
దెచ్చినితఁడే నివరుణుండు-మెచ్చి సమయ
కార్యకర్తమదయుననఁగ స్వరక్త
రాంకవంబో యనన్ సాంధ్య-రాగమలరె॥ ౧౧॥

ఉ. హల్లకదంబుజాతము సు-రాగదహార్యము కుంకుమద్రవో
ద్వెల్లితసత్పథంబు మణి-సౌధగారము రక్తతాపమా
పల్లవితాగమత్సకల-పాదపమై ధరణీతలంబు భా
సిల్లెను సాంధ్యదీధితుల-శేషదిగంతములందుఁ బర్వఁగన్ ॥ ౧౨॥

చ. బట్టగను చీకువాటినని-పర్వమవారి నివృద్ధుఁడంచు వా
విరిబువఁడద్రోచిలోకమున-వేళ వహించిన దుర్యశంబునన్
వసోదరు దెంచు చుం జెలువంబుగ మజ్జనమాడి యామినీ
తరుణి తటాలునం దడియు-దంబున నార్వఁగ విప్పుకొప్పనన్ ॥ ౧౩॥

మ. దనరాజీకటియూర్తిమత్కమలినీ-దారిద్ర్యవిస్ఫూర్తిరో
జనకాన్వేషణ శేముషీందిరగు భా-స్వత్పుత్రి రోచం బదీ
ప్తిని వెస్నాడిజరుంచిత్రక్రమ్మరినమం-దేహాసురశ్రేణిన
ల్లని దేహచ్ఛవి యోఘటంచుఁ జను లె-ల్లన్ సందియం బందఁగన్ ॥

ఉ. రాజరుదెంచునంచు ద్విజ-రాజులు సూక్తులతెక్కింగి రాత్రి వి।
భ్రాజితబాండగేహమను-రక్తితమోహ్మగసాభినల్కి-ధా।
త్రీజను లెన్న దట్టముగఁ-దీర్చినముత్తెపుఁ బ్రుముగ్గులో యనన్।
రాజిలెనయ్యెడన్ సురుచి-రంబుగ తారకలంబరంబునన్॥ ౧౫॥

క. తనమణిగ గనముపశ్చిమ।
వనిధికి మున్నె సఁగియత ని-వలనందాన్గై।
కొనినలసన్మౌక్తికతతు।
లనఁగాఁదనరారె తార-లతిసాంద్రములై॥ ౧౬॥

చ. భములలరారెనయ్యెడ సు-పాంధులగల్వఁగ వచ్చుచూరుపై।
సమధికవృత్తిదిక్సతులు-జల్లినముత్తెపుశేసలో యనం।
దమసమ్మృతంబొసంగఁగ సు-ధాకిరణుండరుదెంచునంచు మా।
దమున సురల్ కరంబులను-దాల్చినరాజితపాత్రలో యనన్॥ ౧౭॥

చ. అమణితమస్కర త్సతమ-నాస్యవిలోకనతల్పమప్రదీ।
పమనధికాధరక్షతమ-బంధురబంధమకేళిమందిరం।
బమితభయాన్వితంబనఖ-రాంకమశీత్కరణంబనల్పసౌ।
ఖ్యమచిరము క్తమైసురల-కయ్యెడఁ బ్రజ్జ్వలితటీవిటాళికిన్॥ ౧౮॥

చ. కలితవినీలచేలములు-గట్టికటిం బిగియంగఁ గాంచినిః
శ్చలమతినిల్పియుం దెలకుఁ-జాతురిమూతతఁ గల్గఁజేసిచే।
తులమణికంకణంబులెగఁ-ద్రోఁచిమనోజసుమాయతెంచుపుం।
శ్చలులుపకాంతులన్ సరభ-సంబునఁ జేరఁగఁ బోగిరయ్యెడన్॥ ౧౯॥

ఉ. తల్పములయ్యె బాహ్యవసు-ధల్ విపులయ్యెశిలాలవంబులో।
కల్పములయ్యెకోరికెలు-కన్గవలయ్యెకరంబులుజ్జ్వలా।
నల్పతమిశ్రముల్ గృహము-లయ్యె ప్రదీపములయ్యెరాగముల్।
బోల్పులు తారుజారిణుల-పుష్పశరాసనకేళికయ్యెడన్॥ ౨౦॥

చ. పరుసదనంబటంచు నగు-బాటుగనంచు నరోగ్యముంచున।
స్థిరముగునంచు తల్పసుమ-దీపనికేతనగంధవీటికా।

విరహితమంచు కొందఱుప్ర వీణులు రోయరు తమ్మిచూలిజా।
రరతినవల్పసౌఖ్యము ప-రాకుననిల్పనొకో గణింపఁగన్॥ ౨౧॥

గీ. అమలినస్నేహమలినంబు-నౌటనిఖిల।
కజ్జలఛలమున నిజాజ-కంబుఁబూని।
మిగులసద్వర్తులగుటత-మిస్రముదయ।
ప్రోవవెలుఁగుగ తిందీప-ములు చెలంగె॥ ౨౨॥

క. ధవళిమఁగనఁదగె నంతటఁ।
గువలయహితగర్భభార-కుంఠితయగు వా।
సవదిగ్వనితకు ముఖమునఁ।
దవిలినదౌహృదపు తెల్ల-దనమోయనఁగన్॥ ౨౩॥

మ. కులటామానసపంకజంబులతిసం-కోచంబునంగందకే।
వలమోదంబఖిలప్రజానయనజీ-వంజీవముల్ జెందవ।
గ్గలమౌ చిత్తజవేదనంబధిక చ-క్రంబుల్ మదిం గందరిః
కన్నులశేఁడపృథుకాడనొప్పెనుదయ-క్ష్మాభృచ్ఛిరోరత్నమై॥ ౨౪॥

మ. తమమెల్లన్ రజనీవరస్ఫురణమ-త్స్వర్ణశ్రేణికిన్ మానసా।
బ్జమునంభీతిజనింపఁ జేయుచుఁ బ్రచం-చంచ్చాకిమిందంబరా।
క్రమమెప్పన్ సమయామరాంతకుఁడుత-ద్గర్వాంబుజాభిరంవరా।
స్త్రమువం దాల్చినచక్రమోయనఁదగెం-జందుర్భింబముగ్గౌరద్యుతిన్॥

క. సాంద్రమయూఖాన్వితుఁడై।
చంద్రుఁడు తనమౌళిమైల-సత్కళనిలుపం।
జాంద్రిధవళదుదయాద్రై।
లేంద్రంబా సమయమున గి-రీశతఁ బూనెన్॥ ౨౬॥

మ. కలితాంకంబుదుగా సమీపగతన-క్షత్రంబులెల్లన్ గణం।
బులుగా హారిదమార్గమంబరముగా-భూతేశునింబోలెఁ దా।
వలరారెన్ నెలచెంద్రికాధవళితం-బై రాజితాహార్యమం।
జులతంగైకొనిజూడనొప్పెనుదయ-క్షోణీధరాగ్రంబుపై॥ ౨౭॥

చ. ఖనదిమృణాలముల్ మెసఁగఁ-గాఁ జను చెంచుమరాళరాజమో।
యనఁగ సురేడ్డిగంగ నయ-శంబునఁ బూను మెఱుంగుటద్దమో।
యనఁగ సుముద్వతీకృతస-మంచితపుణ్యఫలస్వరూపమో।
యనఁగ సుధాకరుండలరె-యామవతీయువతీముఖాకృతిన్ ॥ ౨౮॥

చ. చెలఁగె చకోరముల్ వెతలఁ-జెందె రథాంగవిహంగమంబులం।
దొలఁగెఁ దమిస్రముల్ మణఁగె-తోయజముల్ వికసించె నుత్పలం।
బులుగ్రరగెన్ విధూపలస-మూహము దిక్కులఁ పిక్కటిల్లె వె।
న్నెలనెల వేడ్కఁ బూర్వధర-ణీధరశృంగ మలంకరింపఁగన్ ॥ ౨౯॥

చ. మరుఁడు జగంబు బాహుపటి-మన్ గెలువంగఁ బ్రయాణమై శుభం।
బురగతినల్లఁ గల్వలను-తూపులు కాలుభటుండు వెళ్ళి పై।
శ్వైరము వనీల్వి పాంథులు చ-లింపఁగ దెచ్చిన నిర్గమంబు వా।
బరిగను దర్శితాంకము యి-ప్రాచి సుధాకరబింబమయ్యెడన్ ॥ 30॥

వ. ఇవ్విధంబునఁ గ్రమక్రమవిముక్తోదయరాగంబై పొరపడి చీన చిలువరేని పడగ క్రైవడి శార్దూలచర్మంబు పరిహరించిన కాలకంఠుని కళేబరంబు పగిది, మృణాలపంకాంకిత దంచూచరణంబైన మరాళరాజంబు మాడ్కి, కాళిందీజలప్రక్షాళిత రక్తాంగరాగంబైన నీలాంబరుని శరీరంబు చందంబున, వివర్జితాసురాగంబై విష్ణుదేవుని విడువక పొలుగు మానిపుంగవుమానసంబు తెఱంగున ప్రకటితకళంకంబగుచు, కళానిధిబింబంబు మిళిందాన్విత కుందకందుకంబున నధిక్షేపించుచు, సారంగమదతిలకాంకిత శారదాముఖంబునకు సఖంబగుచు, నీలోత్పలశరంబు సంధించి శంబరాంతకుం డాక్రాంతంబుగా నాకర్షింపఁ గుండలాకారంబునం జెలఁగు కుసుమకోదండంబు పోలిక వలరార కొందఱంగనాపురుషులు గమిగూడి, దాక పందిరుల మండలాకారంబునం దీర్చుండి మధ్యప్రదేశంబున మదిరాభాండంబు నిలిపి మహనీయగంధపుష్పాక్షతలం బూజించి ధూప దీప నైవేద్యంబులొసంగి మంత్రపుష్పంబులు సమర్పించి తమతమ

వేల్పులకు మ్రొక్కులిడి, శకారిరాతులకు సాష్టాంగప్రణామంబులు సేయుచు శాక్తుల సన్నుతింపుచు తాళధ్వజునకు దండంబుఁ బెట్టుచు, వైదికాచారబహిష్కృతుల వర్ణింపుచుఁ బర్వమానందంబునం బాణితలంబులఁ బానపాత్రంబులు బూని రెండనెడ గోస్తనీఫలంబు లుపయోగింపుచు నపరిమితంబుగా నాసవంబు గ్రోలి కఱుత్తత తత్తరిల్లి వెన్నెల తొనిఁగన్నుగీటుచు చేమూఱ నడ్డంబుగా దాటుచు విపంచికల సుస్వరంబుగా మీటుచు వెలవెలం బోకపండ్లుగీటుచు సితాసితోత్పలకల్పిత తల్పంబులని పొడసీడలందనరు గోప్తసీకాయమాన ప్రదేశంబులం బొరలి పొరలి లేచు నవవరంబునఁ గచగ్రహణంబు సేయు కాములకు చగ్రహణంబు సేసి లికుచంబుల నిచ్చినని యుబ్బుచు వలదని వారించు వారి కుసుమదామంబులఁ ద్రుప్పుచు, వికృతంబుగా నాడుచు, విచ్చలవిడిం బాడుచు, విరపిరంచిన వారి వేడుకొనుచు క్రీడావిరహితులం గూడుచు విద్యాదగ్రహితంబులగు మాటలాడుచు వివిధప్రకారంబుల శరీరంబు లెఱుంగక విహరింపుచుండ రథాంగవిహంగాంగనలు విరహవేదనావిహ్వలాంతఃకరణలై విపులపులిన ప్రదేశంబులం బొరలిపొరలి సమీపంబునం జక్రవాకంబులం జూడక జలంబులలో నిగిరి జలప్రతిబింబితనిజాకృతులు పరాకృతులవైఖరింగనుపట్టఁ గన్గొని కాళ్ళు చేతులు సేయుచుండ మకరంద పానపారవశ్యంబున మార్తాండమండలంబు గ్రుంకు సమయంబున మరలక మంజులకంజంబులం జిక్కిన చంచరీకంబులహీనస్వరంబులు సమీపంబులందిరుగు చక్రవాకుల విరహవ్యథఁ జూచి సహింపఁజాలక పద్మినులు సేయు హరిస్మరణలో యనం బరగుచుండ మౌక్తికకలాపంబులు మణుంగుజీరెలు మల్లికాకుసుమమాలికలు మలయజజంబాలం బభిసారికా సమూహం బభిలషింపుచుండ చండాంశుకిరణసముదయ సంతప్తచకోరకోత్కర తృష్ణావపాన సందర్శనవాంఛానిరీక్షదంబు దేవతావికసిత విలోకనంబుల విధంబున వెలుంగు వినీలోత్పలంబుల వెడలు సముద్రాశ్రు బిందుసందో

హంబులోనయిన మకరందబిందువులుజాఱుచుండ జలజలసాలిరాలు గరంగుచుండ మంత్రించినమాడ్కి మహీధరకంధరంబుల నంధకారంబులు కృశీభూతంబులై వసియింపుచుండ సముచితభగీరథుండు శిష్యంజీవపితృప్రీత్యర్థంబు జేసికొనిమహీతలంబున కపరిమితంబులుగాఁ దెచ్చిన మందాకినీప్రవాహంబులోయనఁ జకోరార్భకాపనా ర్థంబు శరచాయనంబునఁ జంద్రబింబంబను కామధేనువుగనుపట్టు కమలభవాండభాండంబునిండ నిశావధూటి పిదికినదుగ్ధంబులోయనఁ బ్రపంచంబంధకారమగ్నంబుగాకుండ నాహ్లాదకరుండైయవతరించినవిధుని యశస్స్వరూపంబులోయన యామవతీ హరిణాంక పరిణయోత్సవంబున హరిద్రమణీమణులెడ తెగక దట్టంబుగాజల్లు లాడిన పటవాసపటంబులోయన మందారమాధవమతంగజ మల్లికామనోహరజితగర్భమానినీ మలయజమాధవాగ్రజ మందాకినీమనోహ్వరాచల మహాదేవమరాళమహనీయ విశదంబులై సమున్నత చంద్రకాంత సౌధోపరిభాగంబుల కొందఱుమందయానలమందానందంబున జెందంబులుగరంగఁ ద్రిపురతములంగూడి పెక్కుచందంబులఁగ్రీడింపుచుండఁ బండువెన్నెలలెల్లదెసలం బిండారబోసి నతెరంగున నిండుకొనియుండె నయ్యెడ. 31॥

శా. ఆనీహారమయూఖదీధితులుప-ద్మాక్షీవతంసంబునై।
స్వైనంజారుతరానిలాధ్వసరణిన్-మీనాంకసందాస్త్రికే।
సాంద్రైపుణ్యముఁబూనిసోకఁగదోషం-గన్ మానసాబ్జంబునన్।
దాహన్ లేక పరిత్యజించెపటుధై-ర్యంబెల్లనొక్కుమ్మడిన్॥ 32॥

ఉ. చిత్తజాఁడిత్తుకార్ముకము-చెచ్చెరకేలనమర్చిదిక్కులన్।
మత్తమధువ్రతప్రకర-మౌర్విరవంబుచెలంగఁజంద్రికో।
ద్వృత్తికేఁదోడుగాఁబటుగ-తిన్సుమబాణమువేయుచుండగా।
నత్తటిచిత్తరుల్పసరు-హాననఁగన్గొనితత్తరిల్లుచున్॥ 33॥

వ. అంత. 34॥

సీ. ముత్తియంబులుగోళ్ళ-నత్తించెనొక్కతె,
చిగురాకుపదములఁ-జేర్చెనొకతె।
కదళులూరువులచెం-గటనిల్పెనొక్కతె,
బిసములుభుజములఁ-బేనచెనొకతె।
కరతలంబులపల్ల-వములుంచెనొక్కతె,
కుచములగుచ్ఛముల్-గూర్చెనొకతె।
నూగారుపైనాచు-నూల్గొల్పెనొక్కతె,
చక్రవాకములు-జల్లెనొకతె।

గీ. చెక్కులనుకప్పురపునీరు-జిలికెనొకతె।
కన్నుగవనల్లకల్వల-గప్పెనొకతె।
పద్మమాస్యంబుచేంతను-బట్టెనొకతె।
చందనంబందముగమైన-లందెనొకతె॥ 35॥

శా. పన్నీరొక్కతెపైపయిన్ జిలికిని-బ్బంగిన్ లతాంగుల్ సముం।
ద్యత్స్నిగ్ధపుణ్యముశోభిలన్ శిశిరకృ-త్యంబుల్ దగంజేయఁగాఁ।
గన్నీరొక్కవధూటిపయ్యెదను-వేడ్కన్ గేలఁగీలించియుం।
జ్ఛన్నప్రౌఢిమనొత్తగాచెలియకిం-చత్ఫుల్లనేత్రాబ్జయై॥ 36॥

క. ఆనారీరత్నంబుప।
ధానముపైయిడుహస్త-తలమూనుచు లే।
గానించుక కౌటిల్యం।
బానగసజ్జన్ని విష్ట-యైబలుచింతన్॥ 37॥

ఉ. అంగనలోర్చితేనెలవ-రాబ్జమునందనజేర్చెగందరే।
ఖంగరమందుపైటపయి-కంకణదీప్తిదగంబ్రకోష్ఠము।
త్సంగమునందుబాదుకొన-చారుభుజాగ్రమునందుముద్రికా।
భంగరుచుల్ వెలుంగకర-భంబునముత్తెపునత్తువ్రేలఁగన్॥ 38॥

క. ఈసరణిలేచితామెద।
తాసకరకరాకరునిసు-ధాకరునిమనో।

భూసఖునిజ్వాలపదతి।
యాసుందరిజూచి కుపిత-యైయిట్లనియెన్॥ ౩౯॥

సీ. వనములోసతతంబు-వాసంబుజేయుత,
మ్ములసిరుల్గొన్నదు-ర్బుద్ధినీవె।
నిందకునోడిగట్టి-నిర్భయంబునగురు,
రమణిచేకొన్నదు-ర్నయుఁడవీవె।
విబుధసేవితుఁడైన-విశ్వేశ్వరునిమస్త,
కంబుద్రొక్కినధురా-గ్రహుఁడవీవె।
దినమొకరీతియ-ప్పనబుచ్చుచక్రిద్వి,
జతతినణచెడు-దుర్జనుఁడవీవె।

గీ. వసుధరాజపటంబుదై-వజ్ఞులిచ్చు।
కమునక్షత్రరుఁడందురు-గాదెనీకు।
గలదెయక్రూరవృత్తినీ-చెలిమికతన।
శశిజగద్వంద్యుఁడెక్రూర-సంజ్ఞదనరె॥ ౪౦॥

ఉ. గాపిలిభార్గవీశుఁడలు-కన్ధనలోపలనుండనీకను।
ద్వాసనజేయుటన్నినుప-దంపడిహాళినికాలకంఠుడు।
ల్లాసముతోవహించుటత-లంచగవేరొకరీతిదోచనీ।
శ్రీసహజాఖ్యకర్మువ-చింపగనేమిటికోనిశాకరా॥ ౪౧॥

చ. గరళముతోజనించితి-కంతునిమామవసించిచక్రవి।
స్ఫురణమణంచిపద్మినుల-సొంపుహరించిగురుప్రయారత।
స్ఫురతవహించిపాంథులదె-సన్గలహించిజరించునీకును।
ర్వరగలదేగణింపద్విజ-రాజతరాజితయామినీచరా॥ ౪౨॥

ఉ. నీకళమాళిశంకరుఁడు-నిల్పుటనేలయకారియయ్యెల।
క్ష్మీకమనుండునీవెడవ-సించుటనేవరసింహుఁడయ్యెర।

త్నాకరనీవువందనుఁడ-వౌటనెదానిషశాయియయ్యెనా।
లీకవిరోధిపాంథులఁజ-లిరింగఁజేయుటనీకువింతయే॥ ౪౩॥

సీ. జగతిలోసర్వభ-క్షకతయపూజ్యత,
కర్ణభీకరఛండి-కాసమాఖ్య।
విఘ్నకారిత్వంబు-విషపూరితానన,
భీకరత్వముసదా-నేకముఖత।
కువలయద్వేషంబు-క్రూరహాలాహలా,
హారతచటులదు-ర్గాభిధాన।
మంతకత్వమువిము-ఖాభ్యాసమున్నతి,
పూతనాప్రాణవి-ఘాతృకత్వ।

గీ. మరగహీనతఁగూఁగజఘ-న్యతతిలోన్వి।
తాంబురతిగల్గిపావకా-ద్యమరులెల్ల।
త్వాత్రపకుటిలకళానుభ-వమునగాదె।
మహినినిందితులైరితా-మరసవైరి॥ ౪౪॥

ఉ. చారుతరాకృతిన్జెలగు-చల్లనిరాజితుఁడంచులోకులిం।
పారుచుగన్గొనంగవల-యప్రియవృత్తిమహిన్వహించిబ్రు।
దారకసన్నుతోన్నతవ-దాన్యుఁడవైదవరారునీవుని।
ష్కారణమేలపాంథులదె-సన్గలహించెదవోకళానిధీ॥ ౪౫॥

క. తనకన్నతోడబుట్టని।
తనకన్నితనమదికిని-తనయుఁడననినున్।
దనపద్మమున్హరినిలిపిన।
తనుమధ్యలనేచనీకు-దగునెమ్మగాంకా॥ ౪౬॥

చ. అనుమతిసాధుచక్రహృద-యప్రియకారులయందుపాంథబృం।
దనుతచరిత్రులందువని-తాజనతావనతత్పరాళిధుం।
దనిమిషకోటికంచుబుధు-లందురురాజటవంచుచంద్రనీ।
ఘనుమతిమించినందివిజు-లందరునిన్నుకృశింపఁజేయరే ౪౭॥

శా. అన్నంబై పయవంబు సమ్మెజగిలగా-దైచక్రమైకాయమై
శక్రైపన్నగభూషుగొల్చుచువళీ-త్రన్యూర్తితో వందమి
న్నాన్నత్యంబుననీకళాలలితుడే-యంచుం జనుల్ వేడ్క-ని
న్నెన్నన్వన్నియకెక్కి-చంద్రదగునే-యేచంజకోరాత్ములన్ ॥౪౮॥

క. జాలిక నెలనీరీతిను
పాలంభించు నెడపంచ-బాణుడెదుటకుం
గేలవిలుబూనినిలచిన
పోలికదోచినను కోప-మునని ట్లనియెన్ ॥ ౪౯॥

ఉ. కౌంకకనాదిభిత్తుడ్రబతి-కూలచరిత్రు నధిజ్యచాపమే
యుంకువగాగ జేసియత-మాన్నతిగోరుచుసర్వమంగళా
లంకృతమూర్తి జేసినవ-లక్షయశోనిధివీవెనీవుమా
నాంకవియోగినీతతిను-దగ్రతనే చెదవబ్రమయ్యెడున్ ॥ ౫౦॥

చ. సురుచిరశౌర్యునిన్ గుహుని-సుందరమూర్తిజయంతుసద్గుణా
కరునలకూబరుంగ నిజ-గంబున శాంకరశక్రకిన్నరే
శ్వరు లెనభాగ్యలంచుమురవైరిమది స్వేతజెందువారిజై
ఖరివలరాజనీవునల-కైవడి పొంధుల నేచజాగిరన్ ॥ ౫౧॥

చ. అకుటిలచర్యయైనజల-జాలయయుండగ నౌరభక్తపా
లకుడగు విష్ణుడుండగవ-శత్రుయశోనిధియై చెలంగుపా
లకడలియుండనీకుబది-లంబుగనెక్కుడి మేనమామపో
లికలభియించెబాంధులజ-లింపగజేసెదవిత్తుకార్ముకా ॥ ౫౨॥

క. అలుకవియోగచక్రం
బులకరములుజాచి యేచ-బూనితివహహా
వలరాజానీవలుక
ల్వలరాజాంగూడి చెడద-లంచితివిగదా ॥ ౫౩॥

మ. సకళంకుండగుపారశాలినిసమూ-త్సాహంబునంగూర్చిజా
తికిబాహ్యుండగుచైత్రునిం బ్రబలమం-త్రిత్వంబునన్నిత్యకీ
లికిమిత్రంబగుగాలి చేలివనమా-లిన్ దేవికంకాశుమా
ధికపాతుండగదర్పసర్పధికపా-లింబాడియేయేచగా ॥ ౫౪॥

క. పండితులెల్లను నిన్నత
నుండనినుతియింపవారి-నుడిచెడసుమతో
దండాపాండగనలను
ఖండాలలగుణము బూని-చను నేరేచన్ ॥ ౫౫॥

చ. అలుగకుమాంతరంగికుడ-వంతియొ కాదుమనోజనీవురా
చిలుకహంసమావజీరుడవు-చిల్కలకొల్కి-ని నేనుపువ్వుధూ
పులనౌరవీవునేను ఫువు-బోణినివీవలి రాడ్గుణుండవే
వళికచనీవుమీనలలి-తాంకుడవేమనుమీనలోచనన్ ॥ ౫౬॥

చ. తనయుడుశార్ఙ్గకిన్ మధుర-ధర్ముడు సాధుకళానిధిస్సతుం
డనిమిషలాంఛనుండుస్వర-సాళివిభూషితసద్గుణుండుకో
భనచరితుండితండనిసు-పర్వులెన్నిన్నుసుతింపమీనకే
తనయతనుండవయ్యువని-తాతతినేచుటవీకుజూడియో ॥ ౫౭॥

క. రతిపతినీగతినాతీతి
పతిసుత బ్రతిమాలుచుండ-బాంధ్యవసుమతీ
పతిశేఖరోపవనపవ
నతతుల్ తనతను వుసోకి-నంబెనుగినుకన్ ॥ ౫౮॥

క. మలయాచలనిలయానిల
విలయాచలజాధినాధు-విభమునవిరహా
జ్వలనాకులకలనాదల
యెలనాగలమాటిమాటి-కేచందగునా ॥ ౫౯॥

మ. అరవిందాననలెల్లనీకుపగవా-రానిమ్ము పద్మారిదా।
పరమాప్తాఖ్యపదంబునన్నిలిపెనా-పాంథాంతకుం డైనశం।
బరవిద్వేషికి నీవు కింకరుడవా-మందుడవై పాంథసుం।
దరులన్ శీతలగంధవాహ దగునే-దండింపనీ కోటికిన్॥ ౬౦॥

చ. ఘనులదొలంగ జేయవె ప్ర-కంపమునందగ జేయ వేమహా।
ఘనతరులన్ సదాశుగత-గైకొన వేహుతభుక్సఖుండవై।
అనయమునమూర్తిభాజివయి-రెండనభూతమవై ప్రభంజనా।
నిను వినుతించినన్ విరహి-నీతతులన్ గరుణింప నేర్తువే॥ ౬౧॥

క. అలుకన్ దైమ్మెర నీగతి।
చులకంగానాడి చెవులు-సోకకలకం।
బులు కొంగుజోల్గి పెంపుడు।
చిలుకం గనుగొని లతాంగి-చిడుముడిపడుచున్॥ ౬౨॥

క. సకమా రాజ్ఞమలైయో।
పకమానుపరాకమాన-పికమాస్మరప్రో।
టకమాపధిక స్త్రీవం।
చకమాసుర ఫాలమాచ-షకమాశుకమా॥ ౬౩॥

మ. అనిమాటోజ్జ సమీరకీరములప-ద్మాక్షీవతంసంబుగా।
కున్నవిందించి సుభాషిణిన్ బిలిచి కా-యస్థాన్వయాంభోధిపూ।
ర్ణనిశాధీశుని చెంత కేగిమ్మదువా-ర్తెన్న పుణ్యామే పారయా-
తనిసంకల్ప మెఱింగి రమ్మనుచుకం-దర్పార్తయై బల్కెనన్॥ ౬౪॥

చ. పొలతుకయాజ్ఞయౌదలను-బూనువిధంబున చేతులెత్తి వే।
ల్పులకు స్మరించి మ్రొక్కి పువు-బోణి జనెందనతోటిచేడియల్।
లలనకు మన్మథవ్యథదొ-లంగదిలీపుని చిత్తవృత్తికిం।
దలఁపుజనింపజేసి శుభ-వార్తలు దెమ్మని దెల్పుచుండగన్॥ ౬౫॥

క. అతనువాతలతాంగులు।
భూతలపతితనయకులును-బుచ్చుటకై వా।

క్చాతురితములోపలతము।
రీతెఱఁగున బలుకఁ జొచ్చి-రింతి వినంగన్॥ ౬౬॥

సీ. భామ పైనృపునకుఁ-బ్రేమ బుట్టించునే,
ర్పరి సుభాషిణియంచు-బలికెనొకతె।
ప్రేమకెవ్వరినేర్పు-లేమిన ర్మసఖుండె,
ప్రథమకారణమని-పలికెనొకతె।
పరులఁ జెప్పఁగనేల-తరుణీమణివిలాస,
ముతెమ్మాలమరచును-బలికెనొకతె।
మనసిజుండను రాగ-జనకుఁ డెవ్వరికిని,
బహుభావలీలని-పలికెనొకతె।
గీ. పతిదిలీపుఁడె యీమాన-వతికటంచుఁ।
బద్మజుఁడువ్రాసినాడని-బలికెనొకతె।
తడవులేదింతలోనయీ-తన్వికలిమి।
పరిణయంబౌనటంచును-బలికెనొకతె॥ ౬౭॥

శా. శ్రీదామోదర పాణిపీడనకథో-త్సేకంబులా మీఁదటన్।
వేదాస్యాగసుతావివాహవిలస-ద్వృత్తాంతమామీఁదటన్।
వైదర్భీనలభూమిభృత్పరిణయ-వ్యాపారముల్ దెల్పుచున్।
మోదంబందఁగఁ జేయుమండిరతిశల్-ముగ్ధాశిరోరత్నమున్॥

క. నెలపూర్వసీతలప్పుడు।
దలచక చపలాత్ముఁడగుచు-దానవరాశన్।
మెలఁగెన్ వసుసందారలు।
దోలఁగుచునుండగుముద్వ-తులు కతనెందున్॥ ౬౯॥

చ. విరహిణులెల్ల మ్రొక్క-నరవిందములెన్నికకెక్క-గైరవో।
త్కరములఁ దేంట్లు జిక్కవిక-దచ్చవిదీనత నొక్క-తారకా।
స్ఫురణము వెక్కదోకక్క-నిశ పోడిమి సృక్క-రతాంతతాంతసుం।
దరులు సుషుప్తి జొక్క-కలితంబుగ వేగురు జుక్క-రాజిలెన్॥ ౭౦॥

గీ. విలసదపరానురక్తుఁడై-విధుఁడువిడువ।
ధవళిమచ్ఛలనమునుజ్యో-త్స్న యుద్రదీపి।
కలప్రవేశించెస్నేహసం-కలితలవని।
రమణివంచితమతులకా-శ్రయులు కారె॥ ౨౧॥

మ. సమయామాత్యుఁడినుండువచ్చునని ప్రా-త్యాభృద్వతంసాగ్రభా।
గమునన్నిల్పి నబంధురారుణపతా-కస్ఫూర్తివాకల్యవా।
గముగన్పట్టె విభాకరోగ్రవిశిఖా-గ్రచ్ఛిన్నమందేహదు।
ర్గమదేహచ్యుతభీషణక్షతజవి-భ్రాంతిప్రదాకారమై॥ ౨౨॥

క. తనపొందువిడచివిభుఁడే।
గినప్రాక్సతిమోముగోప-గించుచుఁద్రిప్పం।
గనుపట్టుతచ్ఛిరోమణి।
యనవేగురుచుక్క-బొడమె-యతిరమ్యముగన్॥ ౨౩॥

క. మొరసెన్ జరణాయుధతతు।
లరసెన్ గోకములుప్రియల-నభ్రిమునభముల్।
విరిసెన్ సుమశరవర్షము।
గురిసెన్ మారుండుప్రణయ-కుపితలమీఁదన్॥ ౨౪॥

గీ. అప్పుఁడినుతశ్మలకాంటి-మిప్పుఁడధిపు।
డైయతండేగుదెంచునె-ట్లోయనుచు।
భయముదోఁటిరిల వెలవెల్ల-బారెననఁగఁ।
బాండిమముబూనెభవనదీ-పవ్రజంబు॥ ౨౫॥

సీ. శోకవ్యథావల్లి-కాంకురరాగంబు,
తుహినాంశురుచిపక్వ-లోహరంబు।
ఫలితాబ్జినీప్రదీ-ప్యకూపద్వసుకృతంబు,
కైరవసంతాప-కారణంబు।
జనితచకోరక-క్షామప్రరోహంబు,
తారకాప్రాబల్య-వారకంబు।
రాజతాండజరవా-క్రాంతదిగంతంబు,
నిఖిలాభిసారికా-నిందితంబు।

గీ. పుణ్యపురుషసమూహప్ర-బోధకంబు।
జారచోరసముత్సవో-చ్చాటకంబు।
ముదితముక్తాంగనామనో-భోరుహంబు।
దగఁబ్రభాతంబువిద్వత్క-దంబమలర॥ ౨౬॥

చ. ద్యుమణికెలంగతమ్మిపద-తుల్ దొలఁగింపుముశీతయుగ్రజో।
కములువిమ్న వింపనను-కంపముసేన్ జనియింపఁ జెంపుననన్।
సముపభివసర్వరుండుదయ-శైలశిరఃబ్బుముపైఁబురందరా।
ద్యమరుఖలెచ్చునిల్పినమ-హాతరుణార్క ప్రమాత్రయోగాయనన్॥

క. జలజాప్తుండవ్వడుత।
మ్ములుశీతకచక్రములులోక-ములులోకులుని।
శ్చలతముదమందఁబ్రాజ్ఞ్మఖ।
విలసత్సిందూరచిత్ర-వృత్తివహించెన్॥ ౨౮॥

మ. అవయేభామమతీభవాద్రిపవయో-హర్యబ్జజాగాత్రనే।
రవరేపావనమూర్తయేద్యుమణియే-భ్రాజిష్ణవేబంధుర।
చ్ఛవియేధ్వాంతభిదేనమోయనియభి-జ్ఞశ్రేణిమొక్కంగఁబ్రా।
గవిపక్వాంబుజనీతపఃఫలముప-ద్మాత్ముండుభాసిల్లఁగన్॥ ౨౯॥

క, అకలంకాదయదీప్తి।
ప్రకటీభూతోజ్వలాను-రాగురవిస్మా।
ధుకరీక్షణములకమలిని।
వికసితకమలాస్యయగుచు-వీక్షించెఁదమిన్॥ ౩౦॥

ఉ. తాపకబింబధాముఁడగు-దైత్యహరుండనయంబుహాటక।
గ్రావముచుట్టునఁదిరుగఁ-గాఁజపలాత్తయటంచువస్త్రద।
జ్ఞావసథింసిరిన్ విబుధు-లందరుచిత్రమటంచుహేళికే।
శీవిధినాడిరంబుజను-లేయననొప్పెమధుప్రవతార్భటుల్॥ ౩౧॥

గీ. చెలులు ప్రణామాలన శ్వేత-జలజనయన।
కాల్యకరణీయములు క్రమ-గతిని దీర్చి।
కమలబాంధవవంశ్య ని-కటమునకు జనిన।
యింతి రాదయ్యె మిగుల బ్రా-ద్దెక్కె ననుచు॥ ౫౨॥

ఉ. శూహక మంత్రిభూపతిసు-మున్నతినింబరె జూడ జూడ సతి।
దేహగుణంబు నిశ్చయమ-నీషగలంపవధూటిచేటికా।
వ్యూహము దానునం బెదురు-చుండు సుభాషిణి జేరవచ్చి మా।
త్సాహము తోఫలించెనను-దక్షిణకోర్కులటంచు బల్కుచున్॥

మ. తమకుం గొర్న రసాయనంబులగుతే-ద్వాక్యంబులాలింపుమిన్।
రమణీరత్నము లాగు భాషిణిపరీ-రంభంబు గావించి మో।
దమునం జెందుచు దత్సరోజముఖితో-ధాత్రీశకన్యా సఖీ।
పమునన్ మెల్లెసన్ని విష్టులయి సం-భాషించిరీ శైఖరిన్॥ ౫౪॥

మ. తరుణీ నీ వెటులట్టులేగితివి త-ద్ద్వారికుల్ నిన్నటే।
కరణిన్ లోనికి సెగనిచ్చిరి మహీ-కాంతుండు విన్నంగనా।
విరహోద్వృత్తులు మున్ను గానడిగనో-వేవేగ నీవీసఖీ।
విరహోద్వృత్తులు విన్నవించితివొ పృ-థ్వీజానికిమ్మెయిగన్॥ ౫౫॥

క. వనపింటి వాడు సఖితన్।
వనరుహబాంధవకులోద్భ-వగ్రామణిసన్।
వనజాక్షి మగధపుత్రిక।
వ్యనుజాచినజూపుజూచె-నాయని పలుకున్॥ ౫౬॥

క. వ్రీడాలంకృతనయనా।
మ్రేడితచాంచల్యయుతని-రీక్షణయై యా।
వ్రీడావతి వినమోదము।
తోడ సుభాషిణి లలనల-తోనిట్లనియెన్॥ ౫౭॥

గీ. జలరుహానన యాజ్ఞయా-దలవహించి।
కరములను శిరస్సి ను-ద్గంబు జూప।

మానినీమణి లక్ష్యార్థమును స్మృతిగ్రాహకా।
హాయనైన్య ప్రసన్న ధీకరుడున్నిశీ॥ ౫౮॥

ఉ. హారిమి నెచ్చెలి స్మగధు-హారురి కేనను మన్నించిపడా।
వారిక లేగనిచ్చిరిన వరకుగ్గని చెంతకు మాగధీసఖుల్।
గారు నిరుదలంచు మొదలన్నలి దెల్ప గా బోలుగానిధో।
ద్వారనియుక్తులెరదు సెర-వారినిలోనికి నేగనిత్తురే॥ ౫౯॥

సీ. చిత్రార్పితాంగ సాంద్రత శత్రమ్ముల వాని,
జంచరీకస్తుత మానసంబు వాని।
జనిత నానావిధ-సంకల్పములవాని,
జాగరారుణకటా-క్షములవాని।
సుమకార్ముకాశుగ-క్షుభితాంగములవానిం,
దక్కితరప్రవ-ర్తనము వానిం।
బ్రబలనిశ్వాసప్ర-భంజనములవాని,
విస్మృతధీరతా-వృత్తి వానిం।
గీ. జివురుపాన్పునెమ్మెను-జేర్చువాని।
విరహతాపంబు సహియింప-వెఱచువాని।
నమ్మహీజానిం గనిహృద-యంబులోని।
సందియము వాని సంతోష-సరణిం బూని॥ ౬౦॥

గీ. నిమిషమాత్రంబు నిలుచుండి-నెలంత లార।
సమయమీక్షించి తత్సమీ-పమునకరిగి।
వినయమున చేతులెత్తి వం-దనము జేసి।
విన్నవించితి నీగతి-వీనులలర॥ ౬౧॥

ఉ. మాగధినెచ్చెలిన్ నృపకు-మార సుభాషిణి యుండు నన్నని।
నాగజరాజయాననయ-నాంబుజముల్ వికసింపజేసి వే।
వేగ జనస్థరుండునన-వింటనుకంటనుమంటలొల్కగా।
రాగపయోధి ద్రోచెజవ-రాలి మదాళిగుణంబమర్చుచున్॥ ౬౨॥

ఉ. అవిరిబోఁడిమ న్మధశరా-ర్తిసహింపఁగ లేకవమ్ను సం
భావనఁ జేసినీకడకుఁ-బంపెఁదదీయమనోరథంబుధా
త్రీవరనీసమత్సుమునఁ-దెల్పుడుసేయఁగ నేలతేగమే
నీవసురక్తితోడఁగరు-ణింపుకరగ్రహణోత్సవంబునన్॥ ౯౩॥

మ. అనుచున్విన్నపమాచరింపఁబరమా-హ్లాదంబునం జెందియా
జనవాధాగ్రణిబాలికామణిమనో-జాతార్తికిన్ మానసం
బునఁ జింతింపుచు బాలికావిరహవి-స్ఫూర్తుల్ దగం దెల్పవన్
వినుచుందానెతఁగించె వాత్తవిరహో-ద్వృత్తుల్ సమాసీనుఁడై॥

ఉ. అంతట భానుబింబము ప-యాచలకూటమలంకరింప భూ
కాంతుఁడు కాల్యకృత్యములు-గ్రక్కున నంతకమున్న దీర్చియే
కాంతమునందున న్వసిచి-వాగ్గణికిన్ వనుద్రేలుబాపియా
యింతిసుదక్షిణానుచర-యేయనిబల్కెన నాతఁడింపుగన్॥ ౯౫॥

చ. శుభమగుఁగాక నీకు పరి-శుద్ధచరిత్రయటంచు భామిణీ
విభునిమొగంబుగన్గొనిన-వెంట నెనీవటకేగి జీవస
న్నిభమతిరమ్మటంచు ధర-ణీపతిలోచనసంజ్ఞ దెల్పెఁగన్
రభసమునం జనెన్ సచివ-రత్నమలంకృతరత్నభూషుఁడై॥ ౯౬॥

క. ఆతరువాత మహీతల
నేత మదాస్యంబుజాచి-నీరజనయనా
మీతరుణీమణి చేతో
జాతోరువ్యథల కెట్లు-సైరించెనొకో॥ ౯౭॥

క. గుణము శిలీముఖమే మా
ర్గణమే విల్లాశుగంబె-రథమశ్వంబుల్
గణుతింపసపత్రములే
యణుమధ్యలనేచు నెంత-యతనుఁడకబలా॥ ౯౮॥

క. నక్షత్రపకిరణములగ
తక్షపనేరీతిమీసు-దక్షణకునుకా

లక్షేపంబయ్యెనుమగ
ధక్షోణీనాథుఁడీవి-ధంబెఱుఁగుఁగదా॥ ౯౯॥

మ. అనుచున్భావిభుఁడావతిచ్చెఁ తదీ-యాలాపముల్ వీనులన్
వినితాదృగ్విదనార్తయైన చెలికిన్-విశ్వంభరాధీశ్వరుం
డనురక్తిన్ నిమగన్గొనెం బరిణయం-బౌనంచుకాంతాళిదె
ల్పినతద్వాక్యమెదేవయామువిరహా-బ్ధిన్ దేల్చెనబ్బాలికన్ ॥౧౦౦॥

ఉ. రాజశిఖామణీవిమని-రంతరమత్యనురక్తిమానసాం
భోజమునందునిల్పి పిక-ముల్ శుకముల్ గొలువంగ వచ్చుచే
తోజనిధాటికిన్ వనకఁ-దొ్రక్కక కామినినిత్యనుల్కనే
యీజికి సేనచెంతనని-తాంతమఁజైవనివేశుదుండగన్॥ ౧౦౧॥

క. భాస్వత్ప్రతాపయుతుఁడువి
వస్వత్కులదీపుఁడార్య-వర్ణితుఁడతితే
జస్వి దిలీపుఁడటంచును
భాస్వద్గతి మేము విన్న-పము సేయంగన్॥ ౧౦౨॥

క. నీవె యినుండవటంచును
భావంబుననిన్ను నిలిపి-పడఁతి మరచెతో
తాప్సేనవిర్భూతవ్యథక
స్థావధిభూవరప్రతిక్రి-యాచరణమగున్॥ ౧౦౩॥

గీ మనుజనాథసుధక్షిణ-జననికేము
విన్నవించితిమంగన-విరహవేద
నావికారంబులాపద్మ-నయనవలన
వినఁగవచ్చునుమగధపృ-థ్వీవిభుండు॥ ౧౦౪॥

ఉ. కన్నియ చిత్తమాతనువు-కన్నుమిక్కిలికోమలంబు మా
కోన్నతతాపమింక మది-నోర్వఁగలేదని నేర్పుమీఱ నే
విన్నపమాచరించుతరి-వేగమెతత్సఖుఁడేగుదెంచి భూ
భృన్నుతచర్య మీకగును-రేపువివాహమటంచుఁబల్కెనన్॥ ౧౦౫॥

క. మానవపతి నెమ్మదినా।
మానసమపుడప్పుడింతి-మానసముభవ।
స్థానసములచందంబున।
నానందాంబుధినిదేల-నాడందొడఁగెన్॥ ౧౦౬॥

గీ. మందహాసంబు మోమున-గందళింప।
నంతరంగంబునను కోర్కె-లంకురింప।
లజ్జనయనాంబుజంబున-లంకరింప।
జనవిభుండిట్లనియె వర్త-సఖునితోడ॥ ౧౦౭॥

క. ఆమాగధుఁడేమనెనీ।
నేమనిపలికె విలగ్న-మెల్లియనుఁడదా।
నేమౌహూర్తికుఁడనియెసు।
ధీమణిపరులెవ్వరిపటఁ-దెలియఁగఁజెపుమా॥ ౧౦౮॥

క. ఈవిధముననుదిలీప।
క్ష్మావల్లభునాత్మసఖశి-ఖామణివడుఁగన్।
దేవావీనులకున్ సం।
భావనగావినుమటంచుఁ-బలుకందొడఁగెన్॥ ౧౦౯॥

క. భూలోకపాలభవడా।
జ్ఞాలంకృతమాళిగ్రైన-మంచితసరణిన్।
మేలగునిమిత్తములునే।
నాలోకింపుచును వేడ్క-నరుగఁగనచటన్॥ ౧౧౦॥

సీ. ఎలమి కుంకుమము గో-డలఁబూయువారును,
వరుసచిత్తరువులు-వ్రాయువారు।
కస్తూరిచే వేది-కలవల్కువారును,
చెంగటఁబన్నీరుఁ-జిలుకువారు।
తెలిముత్తియములముగ్గులు బెట్టువారును,
గడిమివితానముల్-గట్టువారు।

ప్రీతి సౌధములలం-కృతి సేయువారును,
గాయమానంబులు-వేయువారు।

గీ. నేర్పుగాఁబూర్ణకుంభముల్-నిలుపువారు।
సఫలరమ్యంబులగుపనుల్-సలుపువారు।
కోరకములుగవాక్షాళి-గూర్చువారు।
మార్గములతోరణంబుల-మగ్చువారు॥ ౧౧౧॥

సీ. పలుమారు సిబ్బకా-రులఁబిల్చువారుక,
శాదులఁజూచి చె-లంగువారు।
రూపజీవికలనే-ర్పునవ్వువారమా,
ర్దంగికులను వెంటఁ-దరుము వారు।
తూర్యాదివాద్యయు-క్తులమెచ్చువారుపం,
దిరులనాస్తరణముల్-బరచువారు।
తరులచందంబునఁ-జరియించువారుభా,
షించఁదీరకకోప-గించువారు।

గీ. యత్నములనప్రయత్నులై-యులరువారు।
నగుచుమగధప్రధానుల-యంతరంగ।
ములుశరీరాన్వితంబులై-మెలఁగుచాయ।
పనులుపరిచారకులువేడ్క-పడుచుఁజేయ॥ ౧౧౨॥

క. ఈరీతిన్ మగధునిపరి।
చారికలుజరింపుచుండ-సందిగ్ధగతిన్।
హారమయమైనదత్సభ।
చేరంజనికారణంబు-చింతించు నెడన్॥ ౧౧౩॥

క. నినురమ్మనియనుమగధా।
వనినాథుఁడులోనికనుచు-వడికంచుకిన।
న్ననుమతిఁదోడ్కొని చనె కాం।
చనఘటితోన్నతవిచిత్ర-సౌధంబునకున్॥ ౧౧౪॥

గీ. భర్మపాంచాలికాపాణి-పల్లవాగ్ర।
భాసమానప్రభాన్విత-పద్మరాగ।
పటలపరిహృతతిమిరప్ర-పంచమైన
తల్పమున్నతకలితసౌ-ధంబులోన॥ ౧౧౫॥

క. కనకమయోన్నతసింహా।
సనమునఁ దత్ప్రాంతఘటిత-చటులమణిరుచుల్।
తనతేజఃపుంజముచేఁ।
దనరవినికటస్థదీప-తతిగతిఁ బూనన్॥ ౧౧౬॥

చ. చెలఁగెడుసన్నివిష్టనివ-సిష్ఠునిఁ గన్గొని తత్పదాంబుజం।
బులకనురక్తి సొక్కి ముని-పుంగవునానతి తత్సమీపమం।
దెలమిని జాహ్నవీరివసి-యుంచినయమ్మగధేంద్రుచెంతని।
శ్చలతవసించియున్ననను-సంయమిగన్గొని పల్కె నీగతిన్॥ ౧౧౭॥

సీ. మనవంశ్యమాలియు-మ్మాత్ప్రయత్నంబున,
నారామవాటిక-కరుఁగుటయును।
సకియలతోడ నం-తకమున్నె మాగధి,
ప్రీతిన చ్చోటఁ జ-రించుటయును।
స్మరశరంబులుపర-స్పరదృగన్వితములై,
నరవరాంగనలమై-నాటుటయును।
విరహాబ్ధినిర్వృతు-వెడలఁ జాలకగత,
త్రపకన్నుమాయక-గడుపుటయును।
గీ మానినీముఖవిదితకు-మారికామ।
నోరథుండగుమగధమ-హీరమణుఁడు।
ప్రేమతో నన్ను మదిని స్మ-రించునపుడె,
దివ్యదృష్టిబలంబున-దెలిసియెటకు॥ ౧౧౮॥

గీ. వచ్చిమగధవసుంధరా-వరునిసంశ।
యంబుబాపివివాహప్ర-యత్నములర।

యంబునను జేయుఁడని యోద-వాప్తులకుమ।
దెలిపినతండతండుమ-దీయులగుట॥ ౧౧౯॥

క. మాకుం బ్రియశిష్యుండౌ।
కాకుత్స్థుఁడు భక్తుఁడీమ-గధనృపుఁడితఁడా।
రాకామరునకు నేగమె।
కూడుదుఁడౌ నింతకంటె-కుతుకముగలదే॥ ౧౨౦॥

చ. చెలఁగుచునీవుమీన్వపుని-చెంతకు నేఁగి భవద్గుయుండని।
శ్చలమతివైయెనమాగధుని-సన్నిధి నెల్లిమృగాస్యలగ్నమే।
వలయగనిర్ణయించెనువి-వాహముగమ్ముసుదక్షిణాకసము।
జ్వలగతిఁ బల్క్రమించునె-వత్సలతన్ననుజాచిభూవరా॥ ౧౨౧॥

గీ తానరుంధతితోడఁ ద-త్సమయమునకు।
వచ్చెదనటంచు మగధభూ-వరునితోడఁ।
బలికయంతర్హితుండయ్యె-భానుకులజ।
సంతసంబుననమ్మహీ-జానిదనర॥ ౧౨౨॥

గీ. ఇవ్విధంబురఘుఁడైన-యవ్వసిష్ఠుఁ।
డమలవాక్యామృతంబున-నంతరంగ।
మలరజేసితిరోహితుం-డైనమగధ।
భూవరునితోడఁ బలికితి నీవిధమున॥ ౧౨౩॥

క. కూకుదుఁడవీవువరుఁడై।
త్వాకుఁడరుంధతిసమీప-వర్తినితాఁ।
తాఁ కాంతుఁడయాజ్ఞకుఁడిల।
నీకన్నియభాగ్యముల్ గ-ణింపఁగఁదరమే॥ ౧౨౪॥

క. హరికసిరహారునకుమహిమ।
కరుఁకురోహిణినొసంగు-కంధిమహీభృ।
ద్వరదక్షులగతిరవికుల।
వరునకుఁ గన్నియనొసంగి-వరలుముకీర్తిన్॥ ౧౨౫॥

మ. ఆసుచు న్నేనువచింపభూమిధవుఁ డా-హ్లాదంబునం జెందమీ
జననాథాగ్రణిచెంతకుంజనివసి-ష్ఠప్రోక్తవైవాహికా
యనముల్ వేగమె నేర్పునం దెలుపుమీ-యం చున్ విడెంబిచ్చిపం
పినమీ చెంతకువచ్చి దెల్పితిఁ బ్రసా-మీ సైన్యమే పారఁగన్॥ ౧౨౬॥

క. యెల్లివివాహమయోగ్యా
వల్లభునకటంచు వేగ-వాహినికెల్లం
దెల్లంబుగఁ జాటించెద
నల్లుండవౌదువిఁక మాగ-ధాఖ్యునకనఘా॥ ౧౨౭॥

క. అనినర్మసఖుఁడుబల్కిన
వినిధరణీనాయకుండు-వేడుకతోనా
తనిఁగనిచాటింపుమువా
హినికనుచుంబంపిపలికె-నిట్లనినాతో॥ ౧౨౮॥

క. అనురక్తయైనమీజ
వ్వనివృత్తాంతంబునెల్ల-వడిఁ దెల్పఁగఁబో
మ్మనికడు వేడుకతోడన్
వనరుహదళనయనలార-వచ్చితినిటకున్॥ ౧౨౯॥

శా. ఆరాజేంద్రునివాగ్విచక్షణతవి-ద్యాప్రౌఢిమంజించితా
చార్థస్ఫూర్తిపరేంగితజ్ఞతకృపా-శాలిత్వముత్కృష్టదో
స్సారంబార్యనుతప్రవీణతవిలా-సప్రాభవంబున్నతో
దారత్వంబుగణింపఁగాఁగలదె యే-ధాత్రీశునందుర్వరన్॥ ౧౩౦॥

గీ. వినుతగుణశాలివిద్యక-బ్బినవిధమునఁ
దోడవునకుమంచిరతనంబు-దొరికినట్లు
భాగ్యవశమునఁగలిగెను-యోగ్యమైన
రమణుఁడీపంకజాస్యకు-రమణులార॥ ౧౩౧॥

గీ. యీవధూమణియాధరి-త్రీవిభుండు
పరిణయానంతరంబునఁ-బరిహసింపఁ

గలరుశాశ్వతసౌభాగ్య-గతులభార
తీవిధులుమావిధులరోహి-ణీవిధులను॥ ౧౩౨॥

క. అనుచుసుభాషిణిదెలిపిన
వినిముదమునమగధసుతను-వినుతాంబరచం
దనసుమభూషాదులమా
వినులునఁగుచుఁ బెండ్లికూఁతు-నింజేసిరొగిన్॥ ౧౩౩॥

క. ఆవైఖరిఁగనిమగధ
క్ష్మావల్లభురమణిమోద-మగ్నమనోరా
జీవయయియప్రమత్తత
వైవాహికయత్నములఁ బ్రవర్తించెదగన్॥ ౧౩౪॥

ఉ. సేనలకెల్లనర్మసఖు-శేఖరుఁడాగతిఁజాటఁబంచియ
మ్మానవనాథుఁడుండుమణి-మందిరబృందమమందవైఖరిం
బూనిరయంబునంజతుర-బుద్ధినలంకృతిసేయుఁడం చుఁదా
నానతియిచ్చెఁదత్తదుచి-తానుచరాళులకెల్లనేర్పునన్. ౧౩౫॥

ఉ. కుంకుమబూయుచున్ రుచిర-కోరకపఙ్క్తులముగ్గుఁబెట్టుచుం
బంకరుహంబులన్ సరస-పద్ధతితోరణముల్ ఘటింపుచున్
రాంకవముల్ విదర్చ్చుమఁగు-రంగమదాన్వితవారిజల్లుచుం
గొంకకపైవితానములు-గూర్చుచుచిత్తరువుల్ రచించుచున్॥

మ. మణిదీపంబులుకాయమానములనై-ర్మల్యప్రభన్ వెల్లతో
రణపార్శ్వంబులవారిపూరయుతపూ-ర్ణస్వర్ణకుంభావళుల్
గణికానీకపయోధరాకృతులవే-డ్కంబూనవారాన్నృపా
గ్రణివతిఁ జంచుగృహాంగణంబులుపరి-ష్కారంబుగావింపఁగన్॥

సీ. బాలికావీక్షణ-మాలికాచ్ఛవిబూని,
పుల్లాబ్జతోరణ-స్ఫురణఁజూచి
మాగధివక్షోజ-మంజులాకృతినొప్పు,
పూర్ణకుంభంబుల-పొలుపుఁజూచి

సుంగరీచరణవి-స్ఫూర్తిఁ జెందనరారు,
　　　　పద్మరాగప్రదీ-పములఁ జూచి।
కామినీనఖపఙ్క్తి-కైవడి-వెలయుమౌ,
　　　　క్తికలసద్రంగవ-ల్లికలఁ జూచి।

గీ. పంకజాననమూగాను-పగిదిఁ దనరు।
సలలితాగురుధూపరే-ఖలనుజూచి।
జనవరుఁడుసంతసిలె ధ-ర్మసచివుఁ డిట్లు!
గృహములగవేశ్మ-తోరణలం-కృతులఁ జేయ॥ ౧౩౮

సీ. సలలితవిద్రుమ-స్తంభాభిరామమై,
　　　　పద్మరాగోజ్జ్వల-పాళింతయగుచు।
మరకతసోపాన-మండపాకారమై,
　　　　గోమేధికాంచిత-కోణయగుచు।
మహితవజ్రచ్ఛన్న-మధ్యప్రదేశమై,
　　　　శక్రనీలాన్విత-శరణయగుచు।
స్ఫురదంతరంతర-పుణ్యమంగళతూర్య,
　　　　నాదమ్ములందుమం-డగతి జెలఁగ।

గీ. బరగుసౌధాంతరస్థశో-భనపువేది।
కనువరారోహలత్యంత-కౌతుకమున।
మంగళారతులొసఁగిస-మ్మాన్యలీల।
మజ్జనమొనర్చిరంతట-క్ష్మాపతికిని॥ ౧౩౯

క. అంతటరవిగ్రుంకినభూ।
కాంతునకుఁ గరప్రదీపి-కాశతముదిత।
ధ్వాంతప్రయుక్తబాధా।
శాంతిప్రదమగుచుమిగుల-సంతసమొదవెన్॥ ౧౪౦

సీ. భూవిబుధాశీర్వ-చోవిశేషార్భటి,
　　　　వందిమాగధశుభ-వ్యాహృతియును।

మధురనృత్యన్నటీ-మంజీరనినదంబు,
　　　　అలనామణీమంగ-ళస్వరంబు।
మార్దంగికోజ్జ్వల-మర్దలారావంబు,
　　　　ఘనవైణికవిపంచి-కారవంబు।
చతురవారాంగనా-సంగతనాదంబు,
　　　　సరసవాంశికవంశ-జస్వనంబు।

గీ. శంఖపటహమృదంగని-స్సాణకాహ।
ళముఖశుభవాద్యకోలాహ-లంబుమిగుల।
దత్స్వరంబునసతుదగ్ర-తం జెలంగ।
నచటిజనులకునిమిషార్ధ-మయ్యెరాత్రి॥ ౧౪౧

గీ. కాల్యకరణీయములుదీర్చి-కలితపుష్ప।
మాలికాగంధకాంచనాం-బరపరిష్కృ।
తాంగుఁడై భూవిభుండల-రారెనెమ్మో।
గంబునను వింతగాఁ బెండ్లి-కళజిగుర్ప॥ ౧౪౨

ఉ. అంతటభానుదీప్తులుద-యాచలకూటములంకరింపసీ।
మంతవతీమణుల్ చతురి-మంగయి సేసినరత్నమండలా।
క్రాంతసువర్ణభూషణప-రంపరనెల్లనలంకరించెభూ।
కాంతునిసుందరావయవ-కాంతులుచూపరులెల్లమెచ్చఁగన్॥

ఆ. భక్ష్యభోజ్యలేహ్య-పానీయచోష్యతాం।
బూలగంధమాల్య-ముదితపౌర।
జానపదసమూహుఁడైన ధ-ర్మసఖుఁడుభూ।
జానికవకవచ్చె-సంతసమున॥ ౧౪౪

వ. ఆసమయంబున నిజకులకలశ పారావారపరిపూర్ణసుధాకరుండగు దిలీపవసుంధరావల్లభుని వివాహ సుముహూర్తమహోత్సవంబు రయంబున రాగోరుచందంబున వారిజబాంధవుండు వారుణీముఖంబున కుంకుమబొట్టుచందంబునం గనుపట్టు కులగురుండగు శక్తి

గురుండును శక్తిసంపన్నులగు సంయములతో నరుంధతీసమేతుండై కల్యాణవస్తుసమూహంబులతోఁ గరుణాసమేతంబై చనుదెంచు మూర్తిమత్పరిపక్వ పురాణకృత పుణ్యఫలంబు పగిది నచ్చోటికేతెంచి సమర్చితుండగుచు మగధప్రధానప్రార్థితుండై భూసురాశీర్వాదంబులు పుణ్యాంగనాశోభననినదంబులు పంచమహావాద్యరవంబులేకీభూతంబులై మిన్నుముట్టఁ బెండ్లికొమరునకు మంగళస్నానంబులు జేయించి మలయజాద్యలంకృతులు సేయుమని నియోగించిన కొందఱుమందయానలమందానందసందోహ కందళితాంతరంగులగుచుఁ జందనం బందంబుగా మేనవలంది, కాలాగురుధూపమాలికా పరంపరాపరిమితవాసనావాసితాసితకచబంధంబునకు సుమమాలిక లలంకరించి మకుటాది మణిమయాభరణములు తత్తదుచిత ప్రదేశంబులం గీలించి పరిణయోచితభర్మాంబరపరిష్కృతుం జేసి పల్లవిత పారిజాతంబుపగిది భాసమానుండగు పార్థివేంద్రుఁ డుదయాచలాగ్రంబున నక్షత్రగణ పరివృతుండై భాసిల్లు రాకానిశాకరు చందంబున సచివపురోహిత బంధుసంఘంబులు తత్తదుచితప్రదేశంబులం గీలించి పరివేష్టింప భద్రగజారోహణంబు సేసి రాజమార్గంబున వెడలునెడ తత్కళానిధి సందర్శనార్థంబు చనుదెంచిన చందంబున యామవతి యేతెంచినం బొడము తమిస్రం బణంగ మిత్రకులోద్భవోద్వాహవీక్షణాపేక్షాసమాగత పావకానేక స్వరూపంబులో యని చూపరులగ్గింప కర్పూర కరదీపికాసహస్రంబులు వెలుఁగ, గాంచన కరకంకణ ఝణత్కారప్రవర్తమాన నటన్నటీపదపల్లవ బద్ధ మణిమంజీర శింజితంబుల మున్నె నిండుకొనియుండిన బ్రహ్మాండంబు మహిషవిషాణంబులు మగధ నగరీమందిర మంటప సౌధారామప్రదేశంబులం దనేక ప్రకారంబులం గనకలవంబులు కండూషింపుచున్న వని జానపదముగ్ధాంగన లబ్బురంబుగాఁ జూచుచుండ మొరయు బిరు

దుల భీషణారావంబుల బీటలువారం బోడమిన యావరణంబు బిందుసందోహంబులో యనం దనరారు తారకాసమూహములం జయింపంజను చందంబున రివ్వున తారాజువ్వలెగయ తదీయోదత్యంబు సహింపఁజాలక నరేంద్రచంద్రుని సమీపంబునకు శరణార్థులై వచ్చుచున్న తత్తారకాసముదయంబులో యన సమున్నత చంద్రకాంత సౌధోపరిభాగంబుల నచ్చరపువ్వుబోండ్ల తెరంగున మెఱుంగుదీగెలచందంబున కల్పవల్లికలపగిదిఁ గనుపట్టు కామినీమణులు కరాంబుజంబులం జల్లు ధవళాక్షతముక్తాఫలప్రసవంబులు దనరారఁ గనుంగొని సంతసింపుమ శర్వశరీరంబునుంబోలె సర్వమంగళాలంకృతంబై, మానిహృదయంబునుంబోలె మాలిన్యరహితంబై, చైత్రరథంబునుంబోలె త్రిరాజరక్షితంబై, మధుసూదను వక్షస్థలంబునుంబోలె మంగళదేవతాక్రాంతంబై, గగనమార్గంబునుంబోలె కవిబుధసురకళానిధి కమనీయంబై, చంద్రాభ్యుదయంబునుంబోలె శ్యామాన్వితంబై, బ్రహ్మలోకంబునుంబోలె మధురాజరమణీయంబై, సూరిసహనంబునుంబోలె సుదక్షిణాంచితంబై, రత్నాకరంబునుంబోలె లక్ష్మీజనకంబై, సురనదీప్రవాహంబునుంబోలె సువర్ణపద్మరాగసుందరంబై, పుణ్యక్షేత్రంబునుంబోలె పురుషోత్తమభూషితంబై, యమ్యతాతిశయంబయ్యును నమందరాగ ధురంధరంబై, సర్వజ్ఞసన్నుతంబయ్యును ప్రద్యుమ్నభాసమానంబై, రాజమండలోజ్వలంబయ్యును రహితకళంకంబై, భర్మపంజరబద్ధకీరశారికామంజులనినాదమందీకృత పరిచారికాసల్లాపంబును, కర్పూరకరదీపికా పరంపరాపరిహృత తిమిర ప్రపంచంబును, గవాక్షమార్గనిర్గత కాలాగురుధూపధూమమాలికా కాదంబినీ ముదితమందిర మయూరంబును, బాంధవాంగనాపరివృత రత్నదీపికారాజ్యమాన చంద్రశాలా సముజ్వలంబును నగుచు నేత్రోత్సవంబొసఁగు మగధనాయకు మందిరంబు

చెంతకుంజని సముస్నతాతిశయంబున సామజేంద్రంబుడిగ్గి కంచుకి
కరాగ్ర విరాజమాన కనకనేత్రవిభ్రమణచాతురీ విరళీకృతసరణిం
దరణికిరణిముదితబంధుచక్రుండై సముచితప్రకారంబున కన్యాం
తరంబులుగడచి వివాహవేదికాసమీపంబునకరుగునెడ. ౧౪౫॥

ఉ. ఆనరసాధకన్యకను-నంతకమున్నె తలంటిచంద్రబిం।
బాననలీపదుష్ణసలి-లాశ్రయగర్భములైనచారుజాం।
బూనదకుంభసంఘముల-పుష్కరముల్ మెరయంగమంగళ।
స్నానమహోత్సవంబుతగు-జాడనొనర్చిరి వేడ్కమీఱంగన్॥

చ. తనతనునీథితుల్ తటిను-దంచితవృత్తిఁ జెలంగుచుండన।
త్తనరతిసద్మబర్హినిక-రంబునకున్ జనియింపమేదినన్।
ఘనతవహింపుచుంగిమల-గంధినుచంబుపయఃకణంబులన్।
జెనుగుమణంగుదువ్వలువ-చేతడియొత్తిరికొండచుంగళల్॥ ౧౪౬॥

క. కాలాగరుధూపములను।
పాలేయకరాస్యయొకతె-బాలామణికిన్।
నీలాలకజాలాగ్రితఁ।
దూలింపుచుఁగొప్పుఁబెట్టెఁ-దొయ్యలులెన్నన్॥ ౧౪౭॥

చ. అలరెసముగ్రరత్నఖచి-తాభరణంబులపువ్వుదండలన్।
లలనలునేర్పుమీఱఁగన-లంకృతిఁజేసిరిబాలనీలమం।
తలమునవగ్రహంబులను-తారకలంబయిదాల్చివచ్చునో।
తొలకరిమబ్బుటంచుఁబరి-తోషముతోగృహకేకులాడఁగన్ ౧౪౮॥

ఆ. రాజుకంటెమిగుల-రాణింపనేరికిఁ।
గూడదనెడురీతి-కొమ్మయొకతె।
వ్రాగమదమునతిలక-మొగిదిద్దసాంకుఁడౌ।
విధునినుసరించె-వెలఁదిమోము॥ ౧౪౯॥

శా. ఆకర్ణాంతములైనయావనితనే-త్రాంతంబులందీరుగా।
రం గాచంద్రనిభాస్యవేఱొకతెచే-దన్వచ్చె వేడ్కన్ శలా।

కాకారాంజనరేఖలన్నిలుపఁగానచ్చోటవర్తించు మనా।
లీకాత్ముల్ నుతిసేయఁగాదొణగిరా-లీలావతీచాతురిన్॥ ౧౫౧॥

క. తాటంకాదిమణీమయ।
హాటకకర్ణాభరణము-నబలకుఁజెవులన్।
నీటుగనలంకరించెవ।
ధూటీమణియొకతెసాటి తొయ్యలులెన్నన్॥ ౧౫౨॥

సీ. మకరికాపత్రికల్-మగువచెక్కులనొక్కతె,
లీలకపోలపాలికలవ్రాసెఁ।
గుంకుమాన్వితగంధ-పంకమొక్కలతాంగి,
కులుకుమిటారిగు-బ్బలనలందెఁ।
గనకవర్ణములైన-కంచుకప్రముఖాంశు,
కములొక్కకైరవ-గంధిదొడఁగెఁ।
బరుణాంబుజారుణ-చరణంబులకునువే,
ఱొకలతికాంగిల-త్తుకయొసంగె।

గీ. మణిమయాఖిలమహితకం-కణములొకతె।
కాంచియొక్కతెకాంచనాం-గదములొకతె।
యూర్మికలొక్కతెకటకంబు-లొకతెయొకతె।
హారములలంకరించిరా-యతివకపుడు॥ ౧౫౩॥

క. ముత్తియపునత్తుముక్కున।
దత్తరుణీమణికినొక్క-తిన్విలిపెయా।
నత్తిధర కాంతికెంపుల।
నత్తుగతిన్ నెమ్మొగంబు-నందనరారెన్॥ ౧౫౪।

క. హల్లకపాణిజెలంగెన।
ముల్లసితాభరణరుచిస మూహాన్వితయై।
పల్లవితకల్పవల్లుల।
నుల్లంఘునసేయజాలు-నొయ్యారముతో॥ ౧౫౫।

క. కుందనపుటందియల మొరయ
యం దేవనమునను దెచ్చి-రంగ నలంచన్
మం దాక్షము బూనఁగ నర
విందముఖిం దద్వివాహ-వేదిక కడకున్॥ ౧౫౬॥

ఉ. దంతిముఖార్చనాదులు య-థావిధి యాజ్ఞికయుక్తిలోఁ బదా
క్రాంతయుఁ దద్రాఘవుఁడు-గ్రక్కునఁ జేసి చెలంగి రప్పుడీ
మంతవతీమణుల్ చతురి-మన్ ధవళంబు పఠింప జీరకా
క్రాంతగుడంబుఁ గైకొని ప-రస్పర మౌళుల లంకరింపుమన్॥ ౧౫౭॥

క. క్షోణీనాథుఁడు జెం దెఁగ్ర
పాణిన్ నాలంకృతాత్మ-పాణింబులిన
శ్రోణీపాణిగ్రహణా
క్షీణానలనంబు తద్వ-సిష్ఠానుమతిన్॥ ౧౫౮॥

ఉ. అంగుళులన్ స్పృశించి శుభ-మస్తు యటంచు మదిం బ్లవించఁబు
ణ్యాంగనలాత్తకంధరల-యందుఁ దగల్చనో సంగ వేడ్కతో
మంగళసూత్రమా మగధ-మానవనాథకుమారికా శిరో
ధిం గుతుకంబుతో వసుమ-తీపతి గట్టె సమంత్రకంబుగన్॥ ౧౫౯॥

చ. తలిరుల గేరు హస్తములు-దంచిత వైఖరిఁ గూర్చి పార్శ్వభూ
ములను మెలంగుచున్నతమ-ముద్దియ లంగమనీయకత్తుకాం
తులఁ గనకాభిషేకపరి-తోషిత చిత్తులఁ జేసి ముత్తియం
బుల తలఁబ్రాలు బోసెఁ బువు-బోణి నృపాలుని మౌళి వేడుకన్॥ ౧౬౦

మ. లలితానంద సముద్భవాశ్రుకణజా-లక్షాళిత శ్యామిక
జ్జలరేఖంబగు లోచనాంబురుహపా-ర్శ్వద్వంద్వమున్ వ్రేళ్ళక
జ్జలరేఖాన్వితమైన పోలికె సమం-చస్ఫూర్తిగావించుఘూ
మలతం గల్గి హేమవహ్ని చెలి ప్రే-మం దేల్చె లాజాంబులన్॥

ఉ. ఆగజగామినీనృపుల-కంగములం బులకన్ సువర్ణము
ద్రాగతరత్నరంజితప-రస్పర రమ్యకనిష్ఠకాంగుళీ

యోగము సంజలిం చెప్పాద-యోద్ధత రాగరసప్రసక్తి వాం
ఛాగుణబీజముల్ మొలవఁ-జాగెనటంచుఁ జెలుల్ హసింపఁగన్॥

క. చేరువ సభార్యుఁడై చే
న్నారుగ గురుం జూచి ముదిత-యైతా రాకా
రారుంధతి నివసిష్ఠుల
నారిగ నుంగొనెఁ దదాజ్ఞ-నాథుని తోడన్॥ ౧౬౩॥

శా. ఈరీతిన్ సుముహూర్తకృత్యములు వా-నీంద్రోక్తమార్గంబునన్
ధీరోదాత్తుఁడు తద్దిలీపనృపుఁడు-త్సేకంబువం జెందనా
నారత్నంబులు భూమిలుం బులకుమం-దస్ఫూర్తితో దానచిం
తారత్నంబగు మాగధుండొసఁగెనం-తర్వాణులగ్గింపఁగన్ ౧౬౪॥

శా. స్థాలీపాకమహోత్సవంబు భయసం-ధ్యావర్తితో పాసన
చ్యాలోలత్వము థాగణీసురసప-ర్యల్ వాద్యనాదంబు తాం
బూలస్రక్ఫలగంధదానసరణుల్-ముఖ్యాంచితాన్నంబు వే
శ్యాలాస్యక్రియలొప్పె నందఱకును-త్సాహంబు బుట్టింపుచున్॥

సీ. మాననియోగ్యోదక-స్నానమందఱకును,
దఱకు హేమాంబర-ధారణంబు
ఘనసారమిళితచం-దనములందఱకును,
దఱకును మణిమయా-భరణతతులు
షడ్రసోపేతభో-జనములందఱకును,
దఱ కేణమదవాస-నలవిడెములు
సలలితపుష్పవ్యా-జనములందఱకును,
దఱకుఁ గల్యాణబం-ధురగృహములు

గీ. కలితవీణామృదుస్వనా-కర్ణనంబు
లందఱకు నందఱకు నృత్య-దంబుజాన
నా నిరీక్షణసుమహితా-నందమంద
ఱకుఁ దదుత్సవశుభవాస-రములఁ గలిగె॥ ౧౬౬॥

సీ. గంధతైలాన్విత-కరదీపికాతతుల్,
పటవాసవాసనా-పటలములును।
కాహళప్రముఖమం-గళవాద్యనినదముల్,
కర్పూరములయజ-కర్దమములు।
మానితసరసాన్న-పానసౌఖ్యంబులు,
కల్పితనవపుష్ప-తల్పములును।
భూనాయకార్హతాం-బూలసౌరభ్యముల్,
సాంకవవనవాస-నాంకురములు।

గీ. పరిణయంబునకేతెంచు-ప్రజలకెల్లఁ।
బౌరులకు నెల్లమగధభూ-పాలమౌళి।
తవిరి వైవాహికోత్సవ దివసములను।
గలుగఁజేసెను బంధుసం-ఘమునుతింప॥ ౧౭౭॥

గీ. బంధువులకాప్తులకు వనీ-పకులకవని।
సుతులకును నాకబలినాఁడు-సురుచిరముగ।
మగధభూజానిరాంకవ-మదగజాశ్వ।
మణిగణాదులొసఁగిబహు-మతియొనర్చి॥ ౧౭౮॥

క. తనతల్లిదండ్రి మిథిలుం।
డనిధందుని గెలిచి తెచ్చి-నట్టిమకుటము।
ల్లునకిచ్చె మాగధుఁడుతన।
జనకునకుం దజ్జనకుఁడొ-సంగినరీతిన్॥ ౧౭౯॥

మ. తనముత్తాతసురాసురాహవమునన్-దైతేయులంగీటణం।
చినబృందారకులెల్లఁగన్గొనసునా-సీరుండు తద్దారుణీం।
దుర్నికుంభీతినొసంగినట్టిమణిసం-దోహస్ఫురత్తప్తకాం।
చనకేయూరయుగంబొసంగెమగధ-క్ష్మానేత జామాతకున్॥ ౧౮౦॥

ఆ. తనపితామహుండు-తపమాచరింపపి।
తామహుండు వాంఛి-తంబుదీర్చి।

కరుణనొసఁగురత్న-కంకణములుమగ।
ధావనీంద్రుఁడొసఁగె-నల్లునకును॥ ౧౮౧॥

చ. అనవరతంబు వేదవిది-తాధ్వరకర్మపరంపరం బ్రవ।
ర్తన మొనరింపుచుండఁదన-తండ్రికివీనులఁబూనుమంచుపా।
వనుఁడసుపావకుండుచెలు-వంబుగనిచ్చినకుండలంబుల।
ల్లునిచెవులందగన్బెసుది-తోమగధుండుముదంబుబూనుచున్॥ ౧౮౨॥

ఉ. అల్లుఁడటంచుముద్రమను-జాధిపమౌళివివాహవేళభూ।
వల్లభులెన్నఁగాఁదనకు-వారిరిఁగట్నమొసంగినట్టిర।
త్నోల్లసితంబులైనక-నకోర్మికలంగుళులందగల్చిరం।
జిల్లఁగఁజేసినమ్మగధ-సింహుఁడుభానుకులాబ్ధిచంద్రునిన్॥ ౧౮౩॥

చ. తనసఖుఁడైనపాండ్యవసు-ధావరుఁడిచ్చినతారహారముల్।
వినరుగవైచెసూర్యకుల-జోత్తముకంధరమాగధుండుసో।
మునివహసియించుగొప్పవెలి-ముత్తెపుపేర్లుతనూజమెచ్చనే।
ర్పునను పయోధికైటభవి-రోధిమెడందగిలించువైఖరిన్॥ ౧౮౪॥

చ. భవుఁడుదయాళుఁడైతనత-పస్సుకుదగ్రతకాత్మమెచ్చిగో।
రవమలరంగనిచ్చినశ-రంబులుచాపముచంద్రహాసమా।
హవజయదోజ్జ్వలాయుధము-లక్షయతూణములుంగుళిత్రముల్।
కనదమొసంగెమాగధుఁడు-గ్రక్కుననల్లుఁడుల్లసిల్లుచున్॥ ౧౮౫॥

వ. అంత. ౧౮౬॥

క. తానమ్మగధదిలీపుల।
చేనర్చితుఁడగుచునవ్వ-సిష్ఠుండంత।
రానంబయ్యెసభార్యం।
డైనాగరికప్రజంబు-లబ్బురమందన్॥ ౧౮౭॥

క. అపరిమితాజానేయము।
లపరిమితస్యందనంబు-లపరిమితానే।

కపములపరిమితధేనువు।
లపరిమితోత్సుకతమగధుఁ-డల్లనఁ గొసఁగెన్॥ ౧౬౮॥

క. అరణములు దిలీపునకీ।
వరణిమగధుఁడొసఁగ నర్థ-సఖుఁ డిట్లనియెన్।
బరిణయమయ్యె నయోధ్యా।
పురికేగన్వలె దిలీప-భూపతికనఘా॥ ౧౬౯॥

క. నరనాథతిలకబంపుము।
తరుణీమణితో దిలీప-ధరణీధవునిన్।
సురుచిరవృత్తినయోధ్యా।
పురికనుచుం బలుకమగధ-భూపతిమదిలో॥ ౧౭౦॥

ఉ. భానుకులాబ్ధిచంద్రునకుఁ-బట్టినొసంగితిభర్తతో నయో।
ధ్యానగరప్రవేశమగు-నాత్మజదీనికివంతయేలన।
మ్మానసమందటంచుధృతి-మాగధుఁడాత్మవహింపు మండన।
జ్ఞానములౌటనో వెడల-జాగితదక్షులనశ్రుబిందువుల్॥ ౧౭౧॥

క. పరిసరవర్తికరాగ్ర।
స్ఫురదమలినమృదుదుకూల-శుభీకృతసుం।
దరవదనేందుండైనా।
తురిచెంతకునేగిముదము-తోనిట్లనియెన్॥ ౧౭౨॥

గీ. వనితఫలియించెనీమనో-వాంఛితంబు।
వరునితోడను సాకేత-పురమునకును।
జనగవలెననిమదిలోన-సంశయింప।
కతివలకునెల్లపతియేని-యామకుండు॥ ౧౭౩॥

గీ. పరిణయానంతరంబున-భర్తృగోత్ర।
మిరవుగాఁబూనిజనకుమం-దిరముబంధు।
మందిరంబులలోనొక-మందిరంబు।
గాఁదలంచుటకృత్యంబు-కాంతలకును॥ ౧౭౪॥

క. పతియేపరదైవతమని।
మతిలోనూహింపవలయు-మానవతిపతి।
వ్రతలకునిహపరసౌఖ్యో।
న్నతులశ్రమమునఘటించు-నాళీకముఖీ॥ ౧౭౫॥

మ. అనుచుంగొన్నిపతివ్రతానుగుణయో-గ్యాచారముల్ దెల్పిన।
మ్మునిదాసీతతినిచ్చిమాగధుఁడుసా-మీచీన్యమేపారఁగాం।
చనచేలాదులరత్నభూషలసము-త్సాహోన్నతంజేసితా।
తనయంబంపెమభర్తతోడఁదనయం-తర్వాణులగ్గింపఁగన్॥ ౧౭౬॥

క. మంగళతూర్యధ్వనులుచె।
లంగనిజసైన్యకలక-లంబులునిఖిలా।
శాంగణములఁబర్వన్ స్వపు।
రింగనుగొనువేడ్కమదిగ-రిష్ఠతఁబూనెన్॥ ౧౭౭॥

మ. చతురంగంబులతోచమూపతులుప్ర-స్థానార్హనిస్సాణఘాం।
కృతికర్ణామృతవృత్తిగాఁగొనఁగసా-కేతప్రయాణోత్సవా।
న్వితులైరంచుసఖుండుఁదెల్పనిజప-త్నీయుక్తుఁడైమాగధ।
క్షితినాథుండువసించుభోటికసము-త్సేకంబుతోనేగుచున్॥

ఉ. మామకునత్తకుందమిన-మస్కృతిఁజేసితదాప్తపండిత।
స్తోమములన్ నిధీశ్వరుల-తోతులదూగఁగఁజేసియాచక।
స్తోమముహేమవృష్టిఁబెలు-చందొలఁగించుచునేగెదానచిం।
తామణితద్దిలీపుఁడును-దక్షిణతోడనయోధ్యపట్టణిన్॥ ౧౭౯॥

క. చతురంగబలంబులతో।
నతులితగతివివిధమున-నఖిలజనుల్ స।
మ్మతిమెచ్చదిలీపక్షితి।
పతినిజపురమునకుఁజనెస-భార్యుండగుచున్॥ ౧౮౦॥

క. మంగళతూర్యధ్వనులుచె।
లంగఁగనిజాగమనమున-లంకృతశైలో।

భంగ నుపట్టునయోధ్యఁ
నుంగొని నృపుఁడొసఁగె పురజ-నులకు ముదమొగిన్॥ ౧౯౧॥

ఉ. అంబరచుంబితాగ్రఘటి-తాంచితకాంచనకుంభభాసమా
నాంబుజరాగసౌధచర-దబ్జముఖీకరముక్తమౌక్తికా
డంబరసేవితాత్మకుట-సీతరత్నరుచిప్రరోహుఁడై
శంబరవైరియౌవనద-శం బలెసాత్త్వపురింజెలంగఁగన్॥ ౧౯౨॥

శా. పౌరుల్ బారులుఁగట్టి నేత్రములు సా-ఫల్యంబువం జెందశ్రృం
గారాకారసమన్వితుం దదవనీ-కాంతున్నిరీక్షించి త
చ్చారిత్రంబులు పెక్కు చందములవా-చాపాటవిద్వర్ణింపుచుం
జేగన్వచ్చిరివందిపుంగవులవా-చిత్వంబునం జెందఁగన్॥ ౧౯౩॥

క. మించి పురీజను లెల్లం
తెంచిననిజగృహమునకుఁబృ-థివిపతి జనియెన్
కంచుకికరాగ్రవిచల
త్కాంచనవేత్రప్రభాప్ర-కల్పితసరణిన్॥ ౧౯౪॥

క. నీరాజనములు పుణ్యాం
భోరుహలోచనలొసంగ-భూవరుఁడు నిజా
గారప్రవేశమప్పుడ
పారోత్సవమునఁ నొనర్చె-భార్యాన్వితుఁడై॥ ౧౯౫॥

శా. ఈరీతిం బురికేగి మాగధధరి-త్రీశావతంసార్పితో
దారస్యందనవాజివారణభటాం-తర్వాణివృద్ధాంగనా
వారస్త్రీపరిచారికాదులకు భా-వప్రీతిగా బంధురా
గారానూనదకతల్పసౌఖ్యములఁగ-ల్గం జేసి సంప్రీతుఁడై॥ ౧౯౬॥

క. కాలోచితకృత్యములన్
పాలుఁడు గావించి సరస-పద్ధతి మణిభూ
షాలంకృతయైచని యొను
కేళీగృహమునకుఁగంట-కితగాత్రముతోన్॥ ౧౯౭॥

సీ. కాంచనపాంచాలి-కాకరాగ్రస్ఫుర,
న్మాణిక్యదీపికా-మండితంబు
కస్తూరికాగరు-ఘనసారచందనా,
పాంకవవాసనాసలలితంబు
జలరుహేందీవర-చంపకాశోకహ,
ల్లకహ్వారతోరణా-లంకృతంబు
మానినీవిరచిత-మల్లికాశోకమౌ,
క్తికరంగవల్లికా-దీపితంబు

గీ. రత్నతాంబూలపేటికా-రంజితంబు
శాతకుంభకలాచికా-సంయుతంబు
సూనతల్పాదిసకలవ-స్తుప్రపూర్ణ
మయిన కేళీగృహంబు భూ-జాని జొచ్చి॥ ౧౯౮॥

క. అనుమతి సంతోషింపుచు
జననాయకుఁడొక్క సుఖిత-జాంబూనదశ
య్యను మేను జేర్చి మదిలో
వనితారత్నంబు రాక-వాంఛించు నెడన్॥ ౧౯౯॥

చ. చెలఁగి సుభాషిణీప్రముఖ-సింధురయానలు నేర్పుమీఱఁగాఁ
జెలువనలంకరించి నృప-శేఖరు చెంతకుఁ దెచ్చినిల్పఁగా
నతిగుణ మెక్కుబెట్టికుసు-మాస్త్రుఁడు ముంచెను గుంచితాంగసుఁడై
వెలఁదినిభూవిభుం జెఱకు-వింటసుమాశుగవృష్టిలోపలన్॥ ౨౦౦॥

క. ఈగతిఁ గేళీకమనీ
యాగారంబునను జలరు-హాక్షి నిలిపి వే
వేగఁ జెలులు వయి కరుగఁగ
మాగధిమందాత్మమగ్న-మానసయగుచున్॥ ౨౦౧॥

క. తతముఖసితకరతైయిగు
న్నతకుచయుగమధ్యహార-నాయకమణిడ

ర్పిత పతివిలాసమ్మైరతి।
పతిమోహనవిద్యారీతి-భాసిల్లంగన్॥ ౨౦౨॥

ఉ. గారుడరత్న సంఘటిత-కాంచనపంజరబద్ధశారికా।
కీరనినాదముల్ మకర-కేతనచాపసమున్నతాళివా।
ర్వీరవముల్ దిలీపవిభు-వీనులకప్పుడు రమ్యసంబులై।
తారసిలంగఁ జేసినము-దగ్రతబాలిక కేలుబట్టినన్॥ ౨౦౩॥

గీ. తనకరంబుకరంబున-మనుజవిభుఁడు।
బట్టుకొనియుండఁబల్లవ-పాణికప్పుడు।
లజ్జలజ్జింపగాతమా-లతికయుండుఁ।
బోడమోఁబులుకాంకురములుసం-పూర్ణముగను॥ ౨౦౪॥

ఉ. అంతట వేడ్కమీఱఁగన-కాంగినికయ్యకుదార్చ్యయామినీ।
కాంతునిఁగేరుబాలిక మొ-గంబుపయిన్ దనమోము జేర్చనే।
తాత్రింతిము లెట్టకేలకుఁబ్రి-యంబునచుంబనమాచరించిభూ।
కాంతుఁడు మోవిపానకము-గైకొనఁబాలకబల్కనీగదేన్॥ ౨౦౫॥

ఉ. ఆరసిపోల్కిభాసిలన-పాంగవిలోకనముల్ సితాంశుగా।
సారము లైదగంభోమలు-చాపములట్లజెలంగఁజరఘులం।
భోరుహనేత్రతతూగయుల-చోలివెలుంగుపిరుంధుచక్రమై।
మీరగమత్స్యపింఛపసేలు-మున్ మతినాజికిన్ బ్రబమమొన్బడిన్॥ ౨౦౬॥

మ. అనుకూలాగాన్వితవీక్షణంబులురుదతి-గాకర్ణముల్ గాంగతీ।
అనిశాగోరిణీయుకుక్రమణపే-యంబై ప్రవర్తింపగా।
మినియుష్టన్నధురాధర ధరసుధో-న్నేషంబునబంధురా।
తినుతాపంబణగించికొఁగిటసుమ-త్సాహంబునం జేర్వవే॥ ౨౦౭॥

శా. ఆకర్ణాంతిములైననీనయనపు-ల్లాంభోరుహంబుల్ తుదీ।
యాకారేందిరకున్ గృహంబులుగనీ-వర్పించితింగాకనా।
శ్రీకాక్షీమకరాంకచాపఘటితా-లిజ్యాలతాపేర్చిరా।
స్తోకానేకశరాతివృష్టిజనితా-త్తల్ గైపఁగావచ్చునే॥

ఆ. తావకాంశుకంబు-త్రపజారవిడువన।
జ్లాటలెస్స నీర-జాంశుకంబు।
నీరదముఖమాని-నీజారవిడువక।
చేతనములకెందు సిగ్గుగలదె॥ ౨౦౯॥

చ. చందనగంధితావకకు-చంబాలుమత్కరపల్లవంబులం।
గందుకశైఖరీ లికుచ-కాంతినిబంగరుబొంగరాలపో।
ల్కందరుణాబ్జకోశములు-లీలను పువ్వులగుత్తులట్లచె।
న్నొందినఁగాకనీనవవ-యోమహిమల్ సఫలత్వమందునే। ౨౧౦॥

క. బిసభుజనీయాధరసుదా।
రసధారాపూర్వముగను-రాజన్వత్యో।
జనువర్ణకలశలాసఁగుమ।
కుసుమాస్త్రనిరుణముదీర్చు-కొనిసుఖియింతున్॥ ౨౧౧॥

ఉ. కన్నులఁజూడకున్న ముఖ-కంజముముద్దిడకున్నరొమ్మునం।
జన్నులుచేర్పకున్న సర-సంబగుమోవియొసంగకున్న యో।
కన్నియయొన్నఁగానడవిఁ-గాచినచంద్రికనీవయోవిలా।
సోన్నతియొక్కచందమున నొప్పునుమీపలుమాటలేటికిన్॥ ౨౧౨॥

ఉ. గంధగజేంద్రయానముఖ-కంజముపైఁదనచూడ్కినొత్తపు।
ష్పంధయవృత్తిఁబూనఁగన్న-పాలకుఁడీగతిఁబల్కుచుంద్రపా।
గ్రంధిసడల్చిపువ్వవిలు-కాని తెరంగువహించికంచుక।
గ్రంధితనంతనేవిడిన-కైవడిఁజేతులఁజాచివిప్పుచున్॥ ౨౧౩॥

క. బాలికతనువుఃపులుకలు।
జాలుకొనంగాఁగఁదించి-జననాథుఁడునూ।
త్నాలింగనసౌఖ్యాంబుధి।
నాలలనయుఁదానునోల-లాడఁదొడంగన్॥ ౨౧౪॥

క. నూతనపరిరంభావి।
ర్భూతానందమున మేను-పొలఁతుకమరువం।

బీగింక నీవీబంధము।
శాతనఖాగ్రములన్ప్రుఁడు-సవలించు నెడన్॥ ౨౧౫॥

మ. కరగుప్త స్తనయుగ్మయై రదనరే-ఖాచ్ఛన్న బింబోష్ఠియై।
భరితోరుద్వయబంధగుంభితనితం బస్థానయై దోర్లతా।
వరణాగోచరకక్షయై భయజిత-వ్యాహారయై బాలశం।
బరభీతిన్ గణియింపదయ్యె మదిలో-బ్రత్యర్జితోరుత్రపన్॥ ౨౧౬

మ. అమితాయాసవిభక్తపూర్వఘటితా-న్యోన్యోరుబంధం బతి।
శ్రమమార్గాజితమంజులాధరసుధా-సారం బనూనక్రియా।
స్తిమితవ్రీడమహీనహస్తచతుర-త్వప్రాప్తవక్షోజమై।
త్తగుణీనూత్నసమాగమోత్సవము గో-త్రాజాని బూనెన్ రహిన్॥

శా. శ్వేదాంచత్పులకోపహేమకుంభమజహ-చ్చీత్కారసంరంభమై।
హ్లాదాస్రాన్వితనేత్రమంకురితరో-మాంచస్ఫురద్గాత్రమై।
స్యాదరోక్త్యవ్యగ్రతిమందహాసమతిల-జ్జావాసమాలింగనా।
శాదూరీకృతనిద్రమానవవధూ-సంభోగసౌఖ్యంబు గిన్॥ ౨౧౮॥

క. ఈవిధమున నుదిలీపో।
ర్వీవల్లభుఁడు స్వదనుభ-వింపుచునుండన్।
శేవెలఁదుక చూపోపకఁ।
బోవునన్ వేగుచుక్క-బొడమె న్బ్రాచిన్॥ ౨౧౯॥

క. భవనప్రదీపికార్జిత।
ధవళాకృతివిదితరమ్య-దయసమయుండై।
ధవుఁడు కనుసన్న సేయఁగ।
సవినయముగ లేచి చలిత-చరణాంగదయై॥ ౨౨౦॥

ఉ. జారినకొప్పుతో నిదుర-సందడితోఁ బలుగంట్లమోవితోఁ।
దీరనికోర్కెతో బెదురు-దీరనికన్గవతోఁ బొలంగఁగా।
నేరనిలజ్జతో నిలువ-నేర్చినకూరిమితో లతాంగి శ్రీ।
గారగృహంబుచే డెలకుఁ-గన్నులపండువుగాఁగ వెల్వడెన్॥

ఉ. భూరమణుండు శయ్యపరి-పూర్ణమనోరథుఁడై ముదిగ్గిని।
ద్రారహితంబులైన కను-దమ్ములకెం పువహింప నాహ్నికా।
చారవినోదవీతదివ-సశ్రముఁడై సుఖియించెఁ గామవి।
ద్యారతిరాత్రులందు మగ-ధాత్మజఁ గౌఁగిటఁ గారవింపుమన్॥

క. ఈరీతిఁ గొన్ని దినములు।
భూరమణుఁ డురతులఁ బ్రీతిఁ-బొందిన సతిశ్రీ।
గారవతి ప్రౌఢరతిఁ జై।
న్నారెం గందర్పవిదళి-తావిత్రపయై॥ ౨౨౩॥

సీ. విడివడియున్న నీ-వీబంధపటిమతో,
వలనొప్పు లజ్జబ-యలికిఁ జనఁగఁ।
గ్రొమ్ముడిగట్టిన-కుసుమదామములతోఁ,
బ్రాలంబములు వెన్క-పైనటింపఁ।
గనకకాంచీఘంటి-కారవంబులతోడ,
రతికూజితధ్వను-లతిశయిల్లఁ।
బలుదెరంగుల్కఁదోఁచు-పులకాంకురములతో
ఘర్మసీకరములం-గములఁ బొడమ।

గీ. మిగుకోర్కెలతోడ సీ-త్కారములరఁ।
బటుకళాభావసుఖముతోఁ-బారవశ్య।
మానహిల్లంగ విభునకా-హ్లాదమొసఁగెఁ।
బూర్ణపాయితవతులనం-భోజవదన॥ ౨౨౪॥

క. ఆ రామారత్నము శ్రీ।
గారాగారములఁ గేళి-కానగములఁ బు।
ష్పారామములఁ దిలీప।
క్ష్మారమణినితోడఁ గ్రీడ-సలుపుము వేడ్కన్॥ ౨౨౫॥

క. లేనెల ప్రతీచి విరియం।
బూనినచందమున నంద-ముగ శుభవేళన్।

బూనెన్ దౌహృదలక్షణ।
మానెలఁతుకసకలజనము-లానందింపన్॥ ౨౨౬॥

సీ. తినుబడివస్తువుల్-తెప్పించుటయెకాని,
తృప్తిదీరఁగ భుజి-యింపలేదు।
మేనువంచివిపంచి-మేళవించుటెకాని,
మించితంత్రులుగోట-మీటలేదు।
చెలులతోఁ బువ్వుతో-టలకేగుటయెకాని,
కోర్కె-మీఱఁగ విరుల్-గోయలేదు।
కవితచిత్రంబుగాఁ-గల్పించుటయెగాని,
వడిపుస్తకముబట్టి-వ్రాయలేదు॥
గీ. దిటముగారతిఁకుత్సహిం-చుటయెగాని।
విభునికమితోత్సవంబుగా-వింపలేదు।
లలనగర్భస్థశిశువువ-శత్వమునను।
విభునిగతిఁబూటబూటకు-వృద్ధిబొంద॥ ౨౨౭॥

చ. వదుముబయల్పడెన్ వళుల-నమ్రములయ్యెనవీనకాంతులే।
ర్పడెనుయికన్నులన్ నిదుర-పాదుకొనెన్ భరమయ్యెహారముల్।
నడజడమయ్యెచన్నొనల-నల్పతరశీంచెశ్రీంచెభుక్తియు।
ప్పడతికిగర్భమీశ్వరకృ-పంగ్రమవృత్తినివృద్ధిఁబొందగన్॥ ౨౨౮॥

ఉ. అంతవసిష్ఠమానిసము-దంచితవృత్తిదిలీపమేదినీ।
కాంతుఁడుసంతసిల్లఁదన-కాంతయుఁదానునువచ్చిప్రీతిసీ
మంతవతీశిరోమణిక-మానితపుంసవనంబొనర్చిసీ।
మంతమహోత్సవంబువిధి-మార్గమునన్ వడిపించెఁబిమ్మటన్॥ ౨౨౯

క. అతనువాతసుదక్షిణ।
ప్రీతిన్ శుభవేళగనియె పృథువిభునికుతన్।
శీతకరక్షేత్రరఖ।
ద్యోతాదులుతుంగసంగ-తులవనరారన్॥ ౨౩౦

చ. తనయునిఁగాంచెనిప్పుడెసు-దక్షిణయంచుఁ బ్రీతిపుణ్యభా।
మినులెటఁగింపవారలక-మేయధనంబులొసంగి రాజుకాం।
చనమణిరాంకవాభరణ-సామజసైంధవగోముఖారముల్।
జనులనుతింపవిప్రులకొ-సంగెముదంబుమదిం జెలంగఁగన్॥ ౨౩౧॥

మ. అవనీదేవులకామహీరమణుఁడా-హ్లాదంబుగానందనో।
త్సవవేళందనవిత్తమెల్లనొసఁగెన్-ధాత్రీశనీపట్టభూ।
దివిజశ్రేణికినింతకంటెఘనవృ-త్తిన్ విశ్వజాన్నామయా।
గవిధిన్ ద్రవ్యమశేషమిచ్చుననుచుం-దార్కాంతికుల్పల్కఁగన్॥

గీ. చంద్రుఁడుదయింపనుప్పొంగు-జలధిరీతి।
నందనుండుదయింపనా-నందమంది।
జనవిభుండొనరించెను-జాతకర్మ।
మఖిలజనులెన్నఁగావసి-ష్ఠానుమతిని॥ ౨౩౩॥

క. ఒకశుభదివసంబుననా।
మకరణసంభ్రమముసేయ-మదిఁదలఁపుచునా।
రకతనముఖంబుఁజూచిన।
బ్రకటముగవసిష్ఠుఁడవని-పతికిట్లనియెన్॥ ౨౩౪॥

శా. మున్నిక్ష్వాకుకకుస్థులున్నృపులలో-ముఖ్యుల్ తదీయాన్వయో।
త్పన్నుల్ వృద్ధితదాఖ్యతంగనిరత-ద్ధాత్రీశులంబోలియ।
తొల్యన్నత్యుండగునీసుతుండితఁడుర-ఘ్వాఖ్యాన్వితుండైనవి।
ప్పన్నుల్ రాఘవులంచుఁబల్కెదురునీ-పౌత్రాదులంబార్థివా॥

క. అనుచువసిష్ఠుఁడుబలికిన।
తనయునకునురఘువటంచు-ధరణీశుఁడువ్రా।
సెనునామకరణమనఘ।
ధ్వనులమృదంగాదినిఖిల-వాద్యములలరన్॥ ౨౩౫॥

గీ. నామకరణమహోత్సవా-నంతరమున।
దేవతలుమెచ్చఁగాదిలీ-పావనిపుడు।

ధారుణీసురచాతక-తతులకెల్లఁ
గనకవర్షంబుగురియుచు-ఘనతఁ గాంచె॥ ౨౩౭॥

క. ఉపధలు దెచ్చినన్నృపతులఁ
గృపఁ గ్రమ్మర వారివారి-గృహములకన్వ
ద్వీపముఖోచితబహుమతి
నపరిమితోత్సవము జేసి-యవనిపుఁడనిపెన్॥ ౨౩౮॥

మ. కవులుం గ్రథరాయణుల్ కథికులుం-గార్తాంతికుల్ గాయక
ప్రవరుల్ బ్రహ్మవిదుల్ ప్రశస్తచరితుల్-పౌరాణికుల్ పండితుల్
ద్రవిణార్థుల్ గుణవృద్ధులాగమపరుల్ తత్త్వజ్ఞులాధారుణీ
ధవుచేఁ బూజితులై రహింజనిరితద్దాతృత్వమగ్గింపుచున్॥ ౨౩౯॥

మ. అనుకూలావసరంబులన్నృపుఁడుడోలారోపణంబర్కద
ర్శనమజ్జారివిలోకనంబు గృహని-ష్క్రామంబు భూదేవపం
దనమీషన్నవనీతభక్షణవిధా-నంబన్నసంస్పర్శనం
బొనరించెం దనపట్టికిన్నిరుపమా-నోత్సాహసంయుక్తుఁడై॥ ౨౪౦

గీ. నృపుఁడు పండ్రెండుమాసముల్-నిండకుండ
శుభముహూర్తంబునను దన-సుతునకాప్త
సహితుఁడై పుట్టుజుట్టుల-సంబరంబుఁ
గర్ణవేధోత్సవముఁ జేసెఁ-గడుముదమున॥ ౨౪౧॥

క. ఆటలపాటలమాటల
శేటలనీటలరవసుమ-తీనాథునకున్
మాటికిమాటికిముద్దులు
మూటలుగట్టుచు సుధోత్త-ముఁడు తనరారున్॥ ౨౪౨॥

క. బాలునకైదవయేటను
జౌలము పవిత్రబంధనంబు-జరిగించెను భూ
పాలుండీ సంభ్రమమే
కాలంబునఁ జూడమనిజ-గజ్జను లెన్నన్॥ ౨౪౩॥

క. అపరిమితద్రవ్యంబుల
విపులాదిత్యులకు నొసఁగి-వినయాన్వితుఁడై
యుపనయనానంతరమున
నృపమౌళి వసిష్ఠుతోడ-నిట్లని పలికెన్॥ ౨౪౪॥

మ. భవదాశీర్వచనప్రభావమున భూ-పాలావళిన్ గెల్చి వే
దవిధిన్ మాగధిఁ బెండ్లియాడి సుతర-త్నప్రాప్తి మోదించి బాం
ధవులెన్నన్ ద్విజకోటికిం గనకర-త్నశ్రేణులర్పించి సం
స్తవనీయాతిశయంబుఁ గంటిమునినా-థగ్రామణీధీమణీ॥ ౨౪౫॥

శా. వేదాంగంబులు సర్వశాస్త్రసరణుల్-వేదంబులాచారము
ల్వేదండాశ్వరథాధిరోహణములు-ర్వీపాలనస్ఫూర్తినా
నాదివ్యాస్త్రవిధానముల్ వివిధజ-న్యప్రక్రమంబుల్ దను
ర్వేదంబీతనికబ్బునట్లుగఁ గృప-న్వీక్షింప వేమ్రొక్కెదన్॥ ౨౪౬॥

చ. అనుచు దిలీపభూమివిభుఁ-డాదరమొప్పఁగ విన్నవించినన్
మునివరుఁడా కుమారునకు-ముఖ్యములైన తదుక్తవిద్యలె
ల్లను దెలియంగఁ జేయఁ బ్రబ-లప్రతిభన్ గ్రహియించి రాజనం
దనుఁడు కళాధికుండగుసు-ధానిధికై వడి నొప్పెఁ జెల్వుగన్॥ ౨౪౭॥

క. నృపమౌళి సకలవిద్యా
నిపుణుండగు సుతునిఁ జూచి-నిర్భయుఁడై శే
రుపు మీర నశ్వమేధము
లపరిమితస్ఫూర్తి జేయ-నారంభించెన్॥ ౨౪౮॥

చ. సరయువు చెంగటన్ సవన-శాలలమర్చి సమస్తవస్తువుల్
గురుతరలీలఁ గూర్చి సుర-కోటిముదిం బిలఁగన్ సభార్యుఁడై
ధరణివిభుండు వేదవిహి-తంబగు దీక్షవహించె మంత్రులం
దరు నృపుఁ జూడవచ్చిన జ-నంబుల సుత్సవమందఁ జేయఁగన్॥

శా. ఆజానేయముతో సుతుండరిగి శౌ-ర్యస్ఫూర్తిఁ జూపింపఁగా
భూజానుల్ మణికాంచనోపధలు స-ద్బుద్ధిన్ సమర్పింపఁగాఁ

దేజోమూర్తి వసిష్ఠుఁడాధ్వరముఁ బ్రీ-తిం బూని వర్తింపఁగా।
శ్రీజెన్నారఁగ నశ్వమేధమఖము-ర్వీభర్త గావింపఁగన్॥ ౨౫౦॥

క. ఆరాజుమఖముఁ జూడని।
వారెవ్వరు లేరు జూచు-వారలలోనం।
గోరిన కోర్కు లభింపని।
వారెవ్వరు లేరు నాల్గు-వర్ణంబులలోన్॥ ౨౫౧॥

క. ఆతఁడు బ్రహ్మాధ్వర్యు।
ద్గాతల హోతను సముత్సు-కతను బ్రశా।
స్తాత మొదలైన ఋత్వి।
గ్వ్రాతములందని పెయోగ్య-గతి దక్షిణలన్॥ ౨౫౨॥

క. స్వాతీగతుఁడగు కవివి।
ఖ్యాతిం గురిపించు వృష్టి-గతి న్నృపుఁడాత।
ర్వ్యాత వర్షించె విప్ర।
వ్రాతంబలరన్ సువర్ణ-వర్షంబెలమిన్॥ ౨౫౩॥

ఉ. ఆరఘుశక్తి వైరినృపు-లశ్వము ముట్టఁగఁ జాలరైరి దే।
వారులు మంత్రశక్తి సవ-నావని ముట్టఁగఁ జాలరైరి పై।
వారు వసిష్ఠశక్తి నొక-వంకరఁ బట్టఁగఁ జాలరైరి గో।
త్రారమణుండు సేయు మఖ-తంత్రము జూచినవారు మెచ్చరే॥

ఆ. సకలజనులు జూడ-సరయూజలంబుల।
వారుణేష్టిఁ జేసి-వసుమతీశుఁ।
డధ్వరాంతరమున-నవభృథస్నానంబు।
తానొనర్చె దేవ-తలు నుతింప॥ ౨౫౫॥

క. అనఘుఁడు దిలీపుఁ డీవిధ।
మున వరుస శతాశ్వమేధ-ములు జేసి తనూ।
జుని రాజ్యంబున కభిషి।
క్తునిఁ జేసి మృదూక్తి నతని-తో నిట్లనియెన్॥ ౨౫౬॥

ఉ. నీకు వసిష్ఠమౌని నృప-నీతులు శాస్త్రములాగమంబులు।
త్నేకముతోడఁ జెప్పుటయుఁ-జెప్పిన వెల్లను నీవు బుద్ధిన।
వ్యాకులతం గ్రహించుటయు-నాత్మ నెఱుంగుదు నైనఁ బ్రీతితో।
నేకమతిన్ వినందగున-రేంద్ర మదుక్తహితోపదేశముల్॥ ౨౫౭॥

గీ. ధర్మనిత్యుఁడు బ్రాహ్మణో-త్తముఁ డభిజ్ఞుఁ।
డగు నుపాధ్యాయులను బ్రోవు-టర్హమగును।
వినయరతుఁడు బహుశ్రుతుఁ-డనఘకులజుఁ।
డగు పురోహితుఁ బూజింపఁ-దగును సుమ్ము॥ ౨౫౮॥

క. మతిమంతు విధిజ్ఞు బహు।
శ్రుతు నగ్నులయెడను భూవ-రులు నిలుపఁదగున్।
హుతహేష్యమాణ కాలము।
లతఁ డెఱుఁగకయున్నఁ గర్మ-హానియగుఁ జుమీ॥ ౨౫౯॥

క. భూవరుఁడు దేవతల పితృ।
దేవతలను గురుజనులను-దేశికులను భూ।
దేవతలను వృద్ధులవి।
ద్యావిధుల నుజనక సముల-నర్చింపఁదగున్॥ ౨౬౦॥

క. శస్త్రాస్త్రప్రాజ్ఞుని బహు।
శాస్త్రవిశారదుని సుగుణ-సహితు నృపాలుం।
డస్త్రగురుఁ జేసికొనిస।
ద్వస్త్రాభరణాదు లొసఁగఁ-దగు నాతనికిన్॥ ౨౬౧॥

క. శ్రుతవంతు లాత్మసములు నిం।
గితవిదులు జితేంద్రియులు సు-కృతు లతిశూరుల్।
హితులు కులీనులు నృపతికి।
సతతంబు ప్రధానులైన-సంపదలరు దే॥ ౨౬౨॥

ఆ. శాస్త్రవిదులు మంత్ర-సంపన్నులైన మం।
త్రులను గూడి భూవ-రుండు మంత్రి।

సరణిఁ జెలఁగవలయు జయమూలమగుసుమీ।
మనుజవల్లభునకు-మంత్ర మెపుడు॥ ౨౬౩॥

క. మేలనయము నిద్రింపమి।
మేలుచితంబైన వేళ-మేలుకొనుటభూ।
పాలసుతుఁడరసి నైపుణ।
మాలోచనఁ జేయవలయు-నవరతు పలక్॥ ౨౬౪॥

క. విను మొక్కఁడైన పలువురు।
మనుజులతోఁ గూడియైన-మంత్రంబాలో।
చన సేయరాదు చనరా।
దనఘా తన మంత్ర మెప్పు-డన్యుల చెవికిన్॥ ౨౬౫॥

గీ. పరమలఘుమూలములు మహా-ఫలములైన।
కార్యములు నిర్ణయించి శీ-ఘ్రంబె యొనని।
పోలుఁ డారంభ మొనరింపఁ-జాలఁ డేని।
యాతఁ డగు దుర్యశంబున-కాకరంబు॥ ౨౬౬॥

క. భువి నిశ్చితార్థములలో।
నవితథగతి నడుచుచున్న-భువిఫలితములై।
నవి దాచిన దాఁగ నే:
రవుకర్తవ్యము లెతెలియ-రాదితరులకున్॥ ౨౬౭॥

క. తనచేతను మంత్రులచే।
తనురక్షితమైన మంత్రి-తమునడుచు ప్రయో।
జనములచే నూహలచే।
జనులకనిర్ణీతమైన-సఫలము కాదే॥ ౨౬౮॥

క. వినుమూగ్ఘశతముకంటెను।
ఘనుఁడగు పండితుని మిగుల-కరిగింపఁదగుం।
జనపతికాతఁడు నయవ।
ర్తనమున సమకూర్చు కీర్తి-ధనవైభవముల్॥ ౨౬౯॥

చ. తనకు సహాయులై ప్రబల-తంత్రములన్విహరింప నేర్తురే।
ధనము హరింతురింతయును-తథ్యము మూర్ఖులఁ జేరనిచ్చినన్।
వినుమనుఁడొక్క మంత్రియె వి-వేకము విద్యయు శౌర్యమార్జవం।
బనుమతిఁ గల్గె సేనిపతి-కర్థసమృద్ధియొనర్చు నత్యుఁడై॥ ౨౭౦॥

క. ఉత్తమమధ్యమజనముల।
నుత్తమమధ్యములు నగు ప్ర-యోజనముల భూ।
పోత్తముఁడు నిలిపి యధము।
మిత్తంబులఁ జెప్పనెజు-మీ యధములకున్॥ ౨౭౧॥

క. పిత్రుపైతామహులు శుచి।
వ్రతులు సమస్తోపధావి-రక్తులు సుగుణా।
న్వితులగు సచివశ్రేష్ఠుల।
చతురత దగ నిలుపవలయు-సత్కర్మములన్॥ ౨౭౨॥

గీ. జానపదులీషదధికార-జనులొనర్చు।
క్రూరదండంబుచేఁ గడు-గుందకుండ।
వారి రక్షింపఁగాఁదగు-వారి నిలిపి।
చూడవలె రాజు తద్వృత్తి-సూక్ష్మదృష్టి॥ ౨౭౩॥

క. ధనలుబ్ధతకరమధికము।
గొనినం బ్రజలధిపు చెంత-కుంబోరు కులాం!
గనలంగ జార్తునకును।
జ్జనులధముని జేరబోని-సరణి కుమారా॥ ౨౭౪॥

క. శూరుఁడుపాయజ్ఞుఁడు పరి।
వారభయంకరుఁడు శాస్త్ర-వంతుఁడు నిజల।
క్ష్మీరక్షకుఁడగు మంత్రిని।
భూరమణుఁడు త్రుంపకున్నఁ-బొలియును తని చే॥ ౨౭౫॥

చ. కులమును బుద్ధి శౌర్యమను-కూలత ధైర్యము గల్గి దక్షుఁడై।
మెలఁగఁగ నేర్చువానికడి-మిం దన సేనకు నాథుఁ జేయఁగా।

వలయుజయప్రదంబుబల-వంతులుశూరులుయుద్ధకోవిదుల్।
విలసితవిక్రమాఢ్యులగు-వీరులనేలుటభూమిభర్తకుఀ॥ ౨౬౬॥

ఉ. కాలములఀయథోచితము-గానవిలంబితవృత్తిబూనిభూ।
పాలుఁడువేడ్కవేతనము-భుక్తముభృత్యులకిచ్చినఀబహు।
శ్రీలుజెలంగుచుండువిప-రీతమొనర్చినభృత్యులుగ్రవా।
చాలకులౌదురట్లయిన-సర్వమనర్థముగాదెరాజుకుఀ॥ ౨౬౭॥

గీ. కులమువారలుతనకను-కూలులైన।
తనప్రయోజనములయందు-మనసునిలిపి।
తనువులిచ్చెదరట్లౌట ధరణివిభుఁడు।
పూజితముదాస్వజాతినిఁ-బ్రోవవలయు॥ ౨౬౮॥

క. జానపదులభిజ్ఞులుప్రతి।
భానిపుణులుసత్యరతులు-పండితులధిక।
జ్ఞానులగుదూతలవనీ।
జానికివినుపింతురఖిల-జనచరితంబుల్॥ ౨౬౯॥

క. దౌరత్రీర్థాష్టాదశకము।
పరులదెసందనదుదెసను-బదియేనితరే।
తరమెఱుఁగనిముగ్గురుము।
గ్గురిచారులవలనఁదెలిసి-కొనఁగావలయుఀ॥ ౨౭౦॥

మ. యువభూజానిపురోహితుండుసచివుం-డుదోగ్యిదౌవారికుం।
డవరోధస్థుఁడుప్రాడ్వివాకుఁడుపురా-ధ్యక్షుండుసేనాధి।
ర్మవిధిజ్ఞుండుపురప్రదర్శకుఁడుక-ర్మస్థుండుకర్మాంతికా।
ర్యవిదుండార్యుఁగుదండపాలకుఁడురా-ష్ట్రాంతాధ్యుఁడుఀ
దూతయుఀ॥

క. ఇవిపదునెనిమిదితీర్థము।
లివియన్యులపక్షమంఁదు-నెఱుఁగవలెంబా।

రివుఁడుతనదెసపురోహిత।
యువరాట్సచివులనువిడచి-యూహింపఁదగఀ॥ ౨౭౨॥

క. తనువెడలఁగొట్టినంబుర।
మునుండకనన్యదేశ-ములుఁదిరుగుచుని।
రనుఁడైక్రమ్మరజనుదెం।
చినవైరులనృపుఁడువిశ్వ-సించినఁజెడఁడే॥ ౨౭౩॥

క. నాస్తికులవిద్యయాచియు।
పాస్తియొనర్చినసునృపుఁడు-పడయఁగలఁడెలో।
కస్తుతిపండితవేషుఁడు।
వాస్తవవిద్వేషుఁడగుచు-వర్తించుజుమీ॥ ౨౭౪॥

క. ఆనాస్తికులతిముఖ్యము।
లైనస్మృతిస్మృతులుజగతి-నలరుచునుండం।
గానోటిబలిమిధరణీ।
జానికిఁజూపుదురనర్థ-సరణిచతురులై॥ ౨౭౫॥

శా. వీరోపేతమువాజివారణరథా-న్వీతంబుసత్యాఖ్యమా।
చారభ్రాజితవర్ణమున్నతమహా-స్థాధంబమాత్యోత్తమా।
ధారంబర్కకులీనభూషితమువి-ద్వద్వర్ణితంబుజ్వల।
ద్వారంబేలుముథర్మపద్ధతినయో-ధ్యాపట్టణంబింపుగఀ॥ ౨౭౬॥

సీ. సకలాగ్నిచయనాది-సవనబంధురములు,
వివిధవిద్వజ్జన-విలసితములు।
దేవాలయసరోప్ర-పావర్ణితంబులు,
పశునరనారీవి-భాసురములు।
భయవిహీనంబులా-పద్వర్జితంబులు,
వృకముఖమృగవిష-ద్విరహితములు।
ఘనశోభితములుదు-ర్జనభయంకరములు,
రజితకాంచనరత్న-రాజితములు।

గీ. రమ్యగృహములు మత్పూర్వ-రక్షితములు
ముఖ్యనదీమాతృకలు తృణ-వనసమిత్స
మృద్ధములు జనపదములు వృద్ధిఁబొందు
పద్ధతిని నీవుపాలింపు-బుద్ధిమహిమ॥ ౨౮౭॥

క. తనకుం బ్రియులైనవణి
గ్జనులను వాణిజ్యసరణిఁ-జతురుఁడగుచుఁ బ్రో
చినదాఁక వృద్ధిఁ బొందునె
ధనముతనంతటన తాను-ధరణీపతికిన్॥ ౨౮౮॥

క. జనసంరక్షణమునకై
జననాయకు మహిస్సృజించు-జలజాసనుఁడా
జననాథుఁడు భోగేచ్ఛన్
జనులనురక్షింపకున్న-సద్గతిగలదే॥ ౨౮౯॥

క. మృదువచనంబుల ముదితుల
మదికుత్సవమెసఁగ విమల-మతిఁ బ్రోవఁదగుం
దదనుమతిఁ దిరుగుటం గూ
డదు కూడదు గుహ్యమేర్ప-డం జెప్పుటయున్॥ ౨౯౦॥

క. కరివనగుప్తి శుభంబగు
కరిణుల నార్జించుటంత-కంటె శుభము గున్
ద్విరదాశ్వరథసమృద్ధిని
ధరణీపతి తృప్తిఁ బొందఁ-దగదెన్నటికిన్॥ ౨౯౧॥

చ. అనుదినముం బ్రభాతసమ-యంబున లేచియలంకరిష్ణుఁడై
జనములకాత్మదర్శనమొ-సంగుచు భృత్యులు జేయుకార్యముల్
గనుఁగొనుచున్న వైఖరినిఁ-గన్గొనకున్న తెరంగునం జరిం
చినవసుధావరుండు విల-సిల్లు శరద్గుహరాజు కైవడిన్॥ ౨౯౨॥

మ. ధనధాన్యాయుధవీరయంత్రజలసం-దర్భంబులై దుర్గముల్
దనరారన్ వ్యయమల్పమైన ధనమ-ల్పంబైతగం దద్వ్యయం

బని మేషాతిథియోధమిత్రపితృవి-ప్రాభ్యాగతాధీనమై
కనుపట్టన్ నృపుఁడేలె నేనియది స్వ-ర్గస్ఫూర్తి వాటిల్లదే॥ ౨౯౩॥

ఉ. దొంగలు కానివారిఁ గడు-దొంగలటంచును దొంగలైనవా
రిం గరుణార్హులంచు బహు-రీతుల నమ్మికఁ బుట్టునట్లు బ
ల్కంగలరాయమాత్యులచ-లత్సప్రహధర్మపథంబు నూత్నదృ
ష్టింగని రాజు తద్వచన-దృష్టికి హేతువులూహఁ జేసినన్॥ ౨౯౪॥

క. పరికుభవిభ్రాంతిం ద
సక్కరుదలఁచు మనుజులొక్క-సమయంబునఁ బ
ల్కరెయుంచున్న పుఁడు శిక్షా
చరణమున విమర్శఁ జేయఁ-జనున య్యెడలన్॥ ౨౯౫॥

క. వృష్టుఁడు గృహీతుఁడవసర
దృష్టుండతిచౌర్యగుణప-రిష్కృతుఁడగువాఁ
డిష్టుండయినను శిక్షా
భ్రష్టుం జేయంగరాదు-పార్థివుఁడెపుడున్॥ ౨౯౬॥

క. వినుమపరాధిని శిక్షిం
చినవిధమున నిరపరాధి-శిక్షించినయ్యా
తని బాష్పబిందువులసం
ఖ్యను పశుపుత్రులు నశింతు-రవనీపతికిన్॥ ౨౯౭॥

క. ఇలబలవంతులకు నుదు
ర్బలులకు నుంబీశజరుగు-పట్లనుదనమం
త్రులు పక్షపాతమార్గం
బులు విడచి చరింపభూవి-భుఁడనుతికెక్కన్॥ ౨౯౮॥

క. బాలురు వృద్ధులు విద్యా
శాలురు ముఖ్యులనుమాన-సము చేమృదువా
చాలత చే దానము చేఁ
బాలింపఁగవలయు భూమి-పాలుండెపుడున్॥ ౨౯౯॥

క. గురువృద్ధతాపసాతిథి।
ధరణీదేవతలదేవ-తలచిత్తమునన్।
నరపతిపూజింపుచుయో।
గరహస్యములభ్యసింపఁ-గావలయుఁజుమీ॥ ౩౦౦॥

క. ధర్మంబర్థముచేతను।
ధర్మముచేనర్థమర్థ-ధర్మంబులన।
త్కార్మంబులఁగామముచే।
నిర్మూలముసేయరాదు-నృపుఁడెయ్యెడలన్॥ ౩౦౧॥

క. కాలజ్ఞుండైతత్త।
త్కాలంబులనర్థధర్మ-కామంబులుదా।
నాలోకింపుచుధరణీ।
పాలుఁడువిహరింపనాట-పట్టగుసిరికిన్॥ ౩౦౨॥

గీ. పౌరజానపదులు-బ్రాహ్మణుల్ధర్మశా।
స్త్రార్థకోవిదులుని-రంతరంబు।
తనసమృద్ధికోరు-కొనుచుండఁబాలింప।
వలయునింద్రియముల-గెలచినృపుఁడు॥ ౩౦౩॥

మ. అనికొక్కుమ్మడిసర్వదిగ్గమనమ-జ్ఞాలోచనంబేకచిం।
తనమాలస్యమునాస్తికత్వముప్ర-మాదంబింద్రియాసక్తిశో।
భనకార్యారతిదీర్ఘసూత్రతయగో-ప్యంబీర్ష్యబొంకార్యవం।
చననిర్ణీతముసేయలేమిన్నృపదో-షంబుల్మనుప్రోక్తముల్॥ ౩౦౪

గీ. వడిచతుర్వర్గమునుదశ-వర్గపంచ।
వర్గములుసప్తవర్గాష్ట-వర్గములుత్రి।
వర్గమునుదండనీతినా-వార్తనాత్ర।
యీయనందగువిద్యల-నెఱుఁగవలయు॥ ౩౦౫॥

సీ. అవనిసామాద్యుపా-యములుచతుర్వర్గ,
మననుండులుబ్ధుండు-నన్నృతవాది।

క్రూరుండుమూఢుండు-భీరుఁడసిరుఁడన,
యుండుప్రమాదిదూ-ష్యుండనంగ।
దశవర్గమపరాధ-వశమునసాపత్న్య,
మునమాటవలనస్త్రీ-జనమువలన।
ధనములవలనబు-ట్టినవైరములుపంచ,
వర్గంబునృపమంత్రి-దుర్గరాష్ట్ర।

గీ. సైన్యమిత్రధనంబులు-సప్తవర్గ।
మర్థదూషణమీర్ష్యద్రో-హంబసూయ।
సాహసముదండవాక్పరు-షతలుపిశున।
వర్తనంబష్టవర్గంబు-వత్సవినుము॥ ౩౦౬॥

ఆ. తనకశక్యమైన-పనిసేయఁబోవుట।
తనకుశక్యమైన-పనివిడుచుట।
శక్యమైనపనికి-సమయంబెఱుంగమి।
వసుధలోననిద్రి-వర్గమగును॥ ౩౦౭॥

గీ. మానుషంబునుదైవంబు-మండలంబు।
యాత్రదండవిధంబకృ-త్యంబుప్రకృతి।
సరణివింశతివర్గంబు-సంధివిగ్ర।
హములరీతులుషాడ్గుణ్య-మరయవలయు॥ ౩౦౮॥

గీ రాజుజొట్టాలచేయువ-రాజుచేతఁ।
బరులచేతనురాజులో-భంబుచేతఁ।
దస్కరులచేతవచ్చుదు-ర్దశలుప్రజకుఁ।
గాదెమానుషభయపంచ-కంబుమహిని॥ ౩౦౯॥

క. జలమువలనదుర్భిక్షము।
వలనహుతాశనునివలన-వ్యాధివలనఁజా।
వులవలనంబుట్టినభయ।
ములుదైవంబనగనైదు-భువిలోఁబరగున్॥ ౩౧౦॥

మ. పరమిత్రారిహితార్థులగ్రనృపతుల్-పార్ష్ణిగ్రహాక్రందులి
ద్దరయుద్ధారికిఁబ్రష్టభూపతులత-త్పార్శ్వస్థులాసారులి
ర్వురనేలున్ బయినుండిమధ్యముఁడుదా-రుండైయుదాసీనుఁడం
దరదూరస్థితుఁడౌచునేలునిదియో-న్నన్ మండలంబైతగన్ ॥౩౧౧॥

సీ. తొలుతపార్ష్ణిగ్రాహి-తో వైరిపైకేగు,
యానమెన్నవిగృహ్య యానమగును।
నృపుఁడుపార్ష్ణిగ్రాహి-శిష్టుఁడై జేసి,
యానంబుసంధాన-యానమగును।
సామంతసహితుఁడై-శత్రులపైకేగు,
యానంబుసంభూయ-యానమగును।
శత్రునిపైకేగ-సమకట్టివేఱొక్కఁ,
చో నేగుటయుపేక్ష-యానమగును।

గీ. అనికినొకవైరిమీఁదికి-నరుగవలయు
ననిప్రసంగించివేఱొక్క-పనికిఁజనఁబ్ర
సంగయానంబగునుయాన-సరణులైదు
సేనఁగూర్చుటదండవి-ధానమగును॥ ౩౧౨॥

చ. తనభటులందుశత్రువసు-ధాపతిలోభికిజీవితారమి
య్యనియెడక్రుద్ధుఁడైకుపితు-డౌనెడమానినిమాటమించనా
డినయెడనిర్భయున్ భయప-టిష్టునిజేయునెడన్ నృపాలుడా
జనులనుభేదపెట్టితగు-సంపదలిచ్చుటకృత్యమయ్యెడన్॥ ౩౧౩॥

గీ. రాష్ట్రధనమంత్రిదండదు-ర్గంబులైదు
ప్రకృతియనఁదగుసంధికా-రణముభేద
గతిసమాశ్రయములకువి-గ్రహముకార
ణంబగునుయానమునకాస-నంబునకును॥ ౩౧౪॥

సీ. దుర్భిక్షభయపీడి-తుఁడుబలవ్యసనసం,
కులుఁడదేశస్థుఁడు-కుజ్జవృద్ధుఁ

డతిలుబ్ధుఁడునలుబ్ధ-డామయసంయుతుం,
డింద్రియపరతుఁడుబ-హువ్యగ్రతుండు
సాధ్వసజనకుండు-జ్ఞాతిభీతుఁడుదేవ,
విప్రనిందకుఁడధ-ర్మప్రియుండు
దైవోపహతకుండు-దైవచింతుఁడనా,
శారియునానావి-చారయుతుఁడు

గీ. షడ్జితాంశుండువింశతి-వర్గమనుచు
సంధిజగడంబుయానమా-సనముభేద
కుశలతసమాశ్రయంబుషాడ్గుణ్యమగును
గ్రాహ్యమగ్రాహ్యమెఱుఁగనే-ర్పరులెన్నృపులు॥ ౩౧౫॥

క. మంత్రిచతుష్కంబైనను
మంత్రిత్రయమైననొప్పు-మాత్రంబునకా
మంత్రులలోనొక్కొక్కని
మంత్రమువేర్వేఱవినుస-మయములఁగలుగన్॥ ౩౧౬॥

గీ. దానమునభోగమునసగు-ధనముసఫల
మగ్నిహోత్రాదులనువేద-మగునుసఫల
మాలురతిసుతసంప్రాప్తి-నగునుసఫల
మతులితాచారమునశ్రుతం-బగుసఫలము॥ ౩౧౭॥

చ. తహతహమానిసంతతము-దానమురక్తినితంద్రియుండితా
మహుఁడునొనర్చుసద్వ్రతస-మాజమొనర్చునీతిమంతుఁడై
యిహపరసౌఖ్యదంబయినఁ-యీవచనంబులరీతిభూవిభుం
డహరహముంజరింపఁదన-రారుఁదదీయయశంబునిత్యమై॥ ౩౧౮॥

చ. తనయునకానరేంద్రుఁడుచి-తంబుగనీగతిరాజనీతు
ల్లనుదెలియంగఁజెప్పిహరు-లంగరులన్నరులంబ్రధానులన్
జనులనువేడ్కతోనొసఁగి-సాత్వికవృత్తిసభార్యుఁడైతపో
వనమునకేగిమౌనిగణ-వర్ణితుఁడైవసియించెనయ్యెడన్॥ ౩౧౯॥

క. వినుతింపనీదిలీపా।
వనివరుచరితముఁ జదివిన-వ్రాసినవినినన్ ।
జనులకు నైహికసౌఖ్యము।
లనవరతముగ నలుగు మోక్ష-మరచేతిదగున్॥ ౩౨౦॥

మ. అనిసూతుం డిటు శౌనకాదిమునిము-ఖ్యశ్రేణికోలిందిలీ।
పనరాధీశమహాచరిత్రము ననుసం-బంధంబుగాఁ దెల్పిన।
న్వని స్వేచ్ఛం జని నైజవాసములత-ద్వృత్తాంతముల్ జెప్పికొం।
చును సౌఖ్యంబున నుండి రుగ్రతపముల్-శోభిల్ల విజ్ఞానులై॥ ౩౨౧॥

మ. హరివంశాంబుధిసోమ సోమజితశౌ-ర్యప్రాభవస్తోమతో।
మరభీమారివిరామ రామ బలశుం-భచ్చైలసుత్రామతా।
మరసోద్యత్ప్రదధామధామ బలసం-పన్నాంబుదశ్యామసా।
మరశక్రస్తుతనామ నామయవపు-ష్పన్మౌనిరాట్సన్నుతా॥ ౩౨౨॥

శా. సీతాన్వీత శ్రుతిప్రణీత ముదితా-శేషాశ్రితవ్రాతజీ।
మూతాశ్వేత నుతేంద్రసూతనిశితా-మోఘాస్త్రసంఘాతఖ।
ద్యోతాతీతమహస్సమేత సరసం-ఘోపేత సామోక్తసం।
గీతప్రీత భవాబ్ధిపాతనత సు-గ్రీవాతపస్విస్తుతా॥ ౩౨౩॥

క. శరగాంభీర్యతిరస్కృత। శరధీకరధీరతాప్ర-చలితోడుపశే।
ఖరకార్ముకభార్యాసా। దరవత్సలతాప్రహృష్ట-ధాత్రీజననా॥

మాలిని. మనునృపకులదీపా-మర్త్యభావస్వరూపా।
దినకరనిభతేజా-దీనమందారభూజా।
కనకమణికలాపా-ఖండితోగ్రేక్షుచాపా।
సనమయగుణసాంద్రా-జానకీరామచంద్రా॥ ౩౨౪॥

గద్య—ఇది శ్రీజానకీరమణ చరణార్పిత మనశ్శతపత్ర హరితసగోత్ర
పవిత్ర కొటికలపూడి వేంకటరామపుత్త్ర విద్వద్విధేయ సరస
కవితాధేయ వేంకటకృష్ణనామధేయప్రణీతంబైన దిలీప
చరిత్రంబను మహాప్రబంధంబునందు సర్వం
బును జతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

మంజువాణీ పత్రికనుండి ముద్రించిన గ్రంథములు.

		రూ.	అ.	పై.
1.	ఆంధ్రచంద్రాలోకము—అడిదము సూర కవివిరచితము ఉపోద్ఘాతసహితము...	0	6	0
2.	రాజవాహన విజయము—కాకమాని మూర్తి ప్రణీతము. టీకా తాత్పర్యసహితము..	0	12	0
3.	సర్వలక్షణ సారసంగ్రహము—కూచిమంచి తిమ్మకవి ప్రణీతము.	0	12	0
4.	అప్పయ్యదీక్షిత చారిత్రము } శ్రీరామమూర్తి	0	4	0
5.	తిమ్మరుసు చారిత్రము... } ప్రణీతము...	0	4	0
6.	శకటరేఫనిర్ణయము — భారతము లక్ష్మీపతి	0	8	0
7.	ఆంధ్రపరాశరస్మృతి—ఆదిపూడి ప్రభాకర కవి విరచితము.	0	8	0
8.	వ్యవసాయము. రాజా భుజంగరావు ప్రణీతము	0	4	0
9.	ధర్మజరాజసూయము—నేతి వేంకటసుబ్బరాయశాస్త్రిగారిచే రచియింపబడెను..	0	8	0
10.	చమత్కారస్నేహ ప్రహసనము........	0	2	0
11.	మహాయోగరహస్య ప్రహసనము ...	0	2	0
12.	విధవావివాహ ప్రహసనము..........	0	2	0
13.	నిరపవాద ప్రహసనము	0	2	0
14.	అపూర్వకవి పండిత ప్రహసనము	0	2	0
15.	శిశుజీవ సంజీవని................	0	4	0
16.	వాసవదత్త వచనము గంగాధరశాస్త్రికృతము.	0	6	0
17.	కాగడా బ్రహ్మయ్యగారు. [illegible]	0	1	0
18.	దిలీపచరిత్రము ప్రౌఢప్రబంధము. వేంకటకృష్ణకవి................	0	10	0
19.	వైద్యుతలోహశాస్త్రము ప్రథమ భాగము డి. వి. శర్మగారు	0	6	0
20.	విక్టోరియా స్వర్గయాత్ర. రాజా భుజంగరావుగారు	0	1	0

END OF
TITLE